దానిఁ దాలిచి యనువున గాని యున్కి,
శ్రీ కోనప్పనయాశీషనక్కృతుంబు, నాటు
కాంకములు కీర్తి రసపుష్టి సలుపెఁ బెండ్లి. 210

వివాహానంతరము గృహప్రవేశోత్సవమునకై పల్లంకొల్లుగారి మామునకు గోదావరిలో నావమియుఁన నలుసుమ మూర్ఛమున వదించినది.

ఆ॥ మునుఁగు వేసి, మృత్యుముఖమునఁ జరియింతు,
నాయు వున్ననాళ్ళ నఖిలజనము;
లట్లు కాదె, యబ్ధి యూరిగాఁ గెలజలా
శయములందు, నోడనయాన మరయ ? 211

ఉ॥ పొంచ్చుచుఁ దగ్గుచు, న్నుఱుఁగు లేనుతరంగలవృద్ధగాత్రమిన్,
మెచ్చుగ నావ నర్వ్వన గమింపఁగఁ బల్లముకుర్తి కేసుచోఁ
బచ్చనిలంకతోఁ బుళును, శార్య్వములక్ సితసైకతంబులుం,
బచ్చికపట్టులుం, కలుతవల్లెలు, వింమ లోన గ్చెఁ జూచ్కి కెన్. 212

ఉ॥ కూలముఁ గోయునేటెదరి, గొప్పమహీజ మొకండు, భూమిలో
వేళులు పైకిఁ గానఁబడ, వెల్లువన కను వ్రాలి భాసిలెన్,
నేలకు నెక్కు డీవు; జననీ! ననుఁ బెంచితి; నేఁడు కూల్చెదే?
వాలఁ బోలంగి కావు'' మని వంటనమస్కృతి సల్పునట్లనన్.

—• గృహాశ్రమివేశప్రుటూరువేగింప్రు •—

తే. పురుషులకుఁ బోడ్డసట్టి చెప్పులును, స్త్రీల
కలఁదనట్టి పాదాలియు, నయ్యో నసలు,
నవవధూవరు లూరేగువాఁ డోకింత
దాలఁ జనకో, పల్లంకులుగా మనుండు. 214

—• బాంధవ్యవిషయము •—

శా. పల్లెకో క్షేత్రసారి మాచితిని మున్ బాల్యంబునం; దన్నా డీ
యుల్లాసంబు ఘటింపదయ్యె మది కీయూ; రిందుఁ బ్రీతిత్వాత్తు లా
నెల్లాపెద్దగవారు లాంతు లలనాఁ; డీనాఁడు మాబంధు త్రై ;
పెల్లుంకుం, జటిమన్నాం, లనుజుబి, జ్ఞానంద హేతుల్ గదా. 215

తే. ప్రథమమున నెల్లపెగ్గడవల్ల వెలయఁ
గాంచెఁ గొచ్చిక్కొట, యీగ్రాముమందుఁ;
గోట తనబుణమును దీర్చుకొనియె నప్పుడు,
పెగ్గడకులము నవిచ్ఛిన్నముగను నిలిపి. 216

—• వరునికాశీర్వాదము •—

తే. మొలకమానిసికన్న మున్నన్న తోఁట,
జంటిపచి నించుపం జ్జీచ్చ న టుమాంవి;
గనుక, వేంకటనారాయణునికతమున,
నెల్లపెగ్గడాన్వయం బింక వృద్ధిఁ బొందు. 217

శ్రీరాజా

వాడ్రేవు విశ్వసుందరరావు బహద్దరు జమీందారు.

మ॥ తలిదండ్రుల్ మును వారణాసికిని యాత్రం జేసి, యాపుణ్యమే
కులనిస్తారకపుత్రు నిచ్చె నని, నీకున్ గాశికాధీశని
ర్మలనామాద్యపదప్రయుక్తి నిడఁ దన్మాతామహాఖ్యన్, జనం
బులు నిన్నుం గని,విశ్వసుందరుఁడ! రూపుంబట్టి యండ్రజ్ఞుల్.

ఆ॥ విశ్వసుందరాఖ్య, వెలయించె నొకరీతి
మొదల, నితఁడు లక్ష్మీపుత్రుఁ డగుట;
వేఱురీతి దాని వెలయించె నిప్పు, డ
మ్మమ్మవలన నగుమహార్థలబ్ధి. 219

ఆ॥ విశ్వ వీర వ. సులు వీరు వాడులు మూరు,
విజయకాంక్షు లగుచు వెలయువారు;
వీరిలోనె తానుఁ జేరి యుండును గాని,
విధి యెటుల్ తదన్యవృత్తి యగును? 220

తే॥ ముదుకసోమాసికౌఁగిట మునుకురంభ,
ధనదసునుతుసంగమునఁ బోలెఁ, దవ్వత్సమాగ
మార్తిఁ దనవన్నెచిన్నియ లన్ని దోఁప,
విశ్వసుందర ! యిందిర వేడ్క సలుపు. 221

శా॥ వద్దున్ హద్దు నిబద్ధిఁ దోఁప, గృహనిర్వాహక్రియోద్యోగమం,
దద్దంక్యన్వయు సత్యశర్మ, వసురాయస్యాలకున్ జేరిచెన్;
బిడ్డం గస్తురినారసింహపితకు, గావించెన్ నిజాస్థాని మేల్
దిద్దు ల్పెన్నియొ విశ్వసుందరుఁడు, మాతృఖ్యాతికిన్ వన్నె దే

ఉ॥ "ఎన్నఁడు నేరిచెం బెళుకు లీచెలికన్ను" లటన్నవద్దియాం
పున్నడికార మొందుఁ దలఁపున్, గుణబంధుర విశ్వసుందరున్
మొన్నె వరించి ముద్దిడినముగ్ధను రాజ్యరమన్ గనుంగొనన్;
వన్నెలుఁ జిన్నె లయ్యుచితభావముదారత వింత గొల్పెడున్. 223

క॥ నిష్కంటకముగఁ దగవు ప
రిష్కృత మయ్యెఁ గద తుదిఁ బరీవృఢుచే; నా
విష్కృతవిజయుఁడ వైతివి;
దుష్కృతు లడల, నిఁక నేలు దొడ్డమపేటన్. 224

క॥ శ్రీరంగమరాజ్ఞి! క
స్తూరియుగంధరుఁడ! విశ్వసుందరవిజయో
దారశుభవార్త యిదె, హ్రా
ద్వారంబున దివికి మీకు వ. సుఁ డందించున్. 225

క॥ నవకోనసీమ యిది యనఁ
దవుదొడ్డమపేట, రాజధానిగఁ, బదియూ
ళ్ళవిభక్త మేలు వాడ్రే
వువిశ్వసుందరధరావిభుఁడు భృతవసుఁడై. 226

తే॥ మేటిదొడ్డమ్మపే, టుట్రుమిల్లి, మతుకు
మిల్లి, కుడుపూరు, కుఱకాళ్ళపల్లి, నేల
టూరు, గుడిగళ్ళ, మఱి గుమ్మిలేరు, మిర్తి
పాడు, నిడసనమెట్ట, నాఁబడుఁ బదూళ్ళు. 227

తే॥ రాణ్మహేంద్రపురీవరప్రాంతమందు,
రాతికంకరగనిమెట్ట గ్రామ మొకటి
గలదు బొమ్మూరు; దాన సగము, జమీను
దారు వాడ్రేవువిశ్వసుందరుముతాది. 228

ఉ॥ అన్నలు సీత ముప్పు; నసలన్న దనెం దివి; నమ్మయక్కది
ష్టేన్న విరోధి; తొంబ్ది నను నంచును వ్యాఘ్యేము లాంటి యోాశె సీ
ము; న్నినుఁ గన్న తొల్లి సీనుసమాంస్యతో నెయ్యావ్పుటన్న యూాన.మున్,
నన్నిథి ను మకరొఁ నలఁమసాన్యతో న్హాన్యము విశ్వనుం దరా.

శా॥ మాన్వృష్టిప్రిపితామహుఁ నిర్మిత్కో మాంన్యలు మున్ ప్రతిష
పాప్రిపిందానసకుఁ బండితోపప్రిభు విదిచ వారె ప్రసోమన్వగా,
శ్రీవృష్టిప్రపితామహుం; శివ్పుడు నీ మొ ప్పాంచునాక్షై తక్షై,
యూ వేయూవిపి విశ్వనుం దర; తాత్రీ! గారవింతో నమున్. 230

—• సీస్త్రశాలాసమాలబంధతిలాస్థానము •—

శా॥ శీప్రిమ నసుల తమప్పుటు కొండలు కృతార్థభావ ముంపన్, మహా
ఘోమిమానములుకున్, స్వనాపదల నివ్వన సనరక్షోన్యము
పాప్రిముభ్యలు సుశీలతను, నిర్వనిదమాంధ వ్యాంతర ప్రిరంగా
సామన్యలముగ, నిస్త్ర కార్యముగ ప్రత్నవ్యాన్మసుం దోముతన.

చ॥ మనుజులు కెద్ద నీవి మహిమాత్రనసంబులు బరాష్ప్రసంపు, దా
నిని బహుళ్యేనా పతికలు నిండి, గతించును శోముదు నుం; న
ష్టనముఁ, తల మనసం నగము సర్వము స్త్రీయు నేటు లు మంపు, దా
నను బహుల నసోమగ ముసుప్ప, జగత్పతి యిచ్చుఁ దాంచు మున్.

ఉ॥ గం పోరి దంకేఁ నిద్దుగకొని, నిద్దును నంపిన దేశేఁ బూలి, పి
ల్వనింపను మేను తోఁ, సమనంగను సప్తిన తేకి సూలుమం,
పంపితన స్ఫూర్తి, యునా పంపి గట్టి, సగిద్చకొంచు, ము
ష్టింపు దూలు టిచ్చి నుసఁ ‹‹ఆ! పోవ›› మునకలవార లుందరే?

ఆ॥ సస్యములకుఁ గాని జలదంబ దేటికి?
జ్ఞానమునకుఁ గాని చదువ దేల?
మానమునకుఁ గాని మగతనం బేటికి?
భిక్షుకులకుఁ గాని లక్ష లేల? 234

ఉ॥ కొమ్మను వ్రేలఁ గట్టి యొకగుడ్డను, బుట్టినబిడ్డ సందులో
నిమ్ముగఁ బెట్టి, వేసవుల నీచవిగాడుపు రాఁగ నాఁచవిన్,
సొమ్ములు వోయి, రథ్యలను జూడఁగ నయ్యెడు బిచ్చగాండ్రదై
న్యమ్ముఁ గనుంగొనన్, గడుపులక్కట! చుమ్మలు చుట్ట వేరికిన్?.

ఉ॥ వ్రేలుచు మీఁదఁ దోఁచు తలక్రిందుఁబులుంగులు వోలెఁ, గ్రింద, లేఁ
జూలులుఁ దాము, నాండ్రు, వడ సోఁకి నిదాఘపునాళ్ల భూమిపై
బ్మాలములన్ వటించు వెడమోముల భిక్షుకులం గనుంగొనన్,
జాలిఁ గరంగదే హృది, విషాదము పుట్టి కసాయి కేనియున్?.

సీ॥ సరి మూఁడుపదులవత్సరములనుండి నే
నెఱుఁగుదు రాజమహేంద్రవరము;
నెన్నియో మాఱుపు లీలోన, మంచికిఁ
జెడ్డకుఁ బెక్కండ్ర చేత నయ్యె;
గ్రాసవాసంబులు గలిగించుజతనంబు,
బిచ్చగాండ్రకుఁ దలపెట్ట రెవరు;
నేనాఁటి కెందుండి యేమి పుట్టించునో
యీశ్వరుం, డెవ్వరి కేమి యెఱుక?

తే॥ యబ్బురం, బిప్పటికి భిక్షుకార్తిహరణ
చింత, యచ్యుతరామయ్యస్వాంతమందు
సంకురింపించె భగవంతుఁ; డది నిరంత
రాయశాఖోపశాఖలఁ బ్రబలుఁ గాత. 237

ఉ॥ శ్రీమను రామనామము స్మరించుట భిక్షులు, వారిఁ దన్పు శ్రీ
రామనవమ్యుపోషణము, రాజమహేంద్రమునం దతిత్తి ముం,
రామహాసియానస్మృతీనె, యచ్యుత రామమనోజ్ఞము దిటుల్
[illegible] ములకిత్తె, వారికిఁగూ ధర్మగృహంబును గట్టుబుద్ధియున్. 238

మ॥ సోంపుగ [illegible] కోనఁ [illegible] జనుల్ ! చెట్లొక్కట్ల, గట్టొక్కట్లఁ, బం
[illegible], [illegible], సాధకాలు పుణ్యావళ్ళయొక్కట్లన్; వెతల్
[illegible] కోరి మేలు [illegible] వినిపించుతున్, రాజమహేంద్రం
[బునన్
ములు [illegible] యచ్యుత రామయాఖ్యుఁడు గృహంబుం గట్టు మిక్కుం
[గృపన్. 239

ఉ॥ నానుడు [illegible], [illegible] సలించుచు, నెండల కెంపుచుం గడున్,
గాసిల మాత్రోళ్లు బయలఁ గాసఁగ వచ్చుచు, జాలిగుండె యా
మాసిన [illegible] ఆయువెట్టు [illegible] గాండ్రె, కిం
[illegible] నురచాయు [illegible], సువిఖ్యాత రామయ ధర్మశాలలోన్. 240

చ॥ [illegible] వారికిఁ, గానయినన్ విదుర్చ, నె
[illegible] గట్టనయి రామహాకలిన్,
[illegible] వేసనే, [illegible] బిచ్చపువాండ్రకు వెచ్చపెట్ట, ముం
[illegible] యచ్యుత రామయ మెచ్చఁగాంచఁడే?

సీ॥ [illegible] దండా, [illegible] తెవ్వరియూద
[illegible] ? స్మృతి మూలంబులారా !
[illegible] చెప్పరిత్తు
[illegible] ? [illegible] లారా !
[illegible] తెవ్వరికుంటె
[illegible] యుక్తా? [illegible] లారా !

వాన కెండకుఁ గాచు పాఁతుపెన్గొడుగు లౌ
దురు వేరి కిఁక మీరు ? తరువులార !
రాణ్మహేంద్రవరమ్మునఁ బ్రథితుఁ డైన
ప్రథమపురందరగతిన్యాయవాది, ముల్లు
కట్లయచ్యుతరామయ్యాఖ్యుండు, కృపను
గట్టఁ బెడధర్మశాల, బికారు లుండ. 242

ఉ॥ గ్రాసము, వాసముం, గొఱఁత గావున బీదల, కందు వెన్క దా
వాసము, ముల్లుకుట్లకులపావనుచే నొసఁగించె ముందుగా ;
గాసికి నెక్క నంచు, భగవంతుఁడు తొల్తటిదాని కెవ్వనిం
జేసినవాఁడొ, చిత్ర, మిఁకఁ జేయఁగలాఁడొ, యెవం డెఱింగెడున్

సీ॥ కలము చేతను బట్టి, గద్దియఁ గూర్చుండి,
మహితగోదావరీమండలమునఁ,
నగరపులవారియుఁ, దప్పిదంబులవారి,
తలల నిరూఢంపుబలుపవ్రాఁతఁ,
బరిశీలనము చేసి, ప్రకటించున్యాయాధి
పతి, యెడ్విచ్ హ్యామ్నెట్టుప్రభువరుండు,
కాసీవనల గారఁ గైకొని యొకవెండి
తాపితో, మూలబంధశిల నదుక,
తే॥ కుంచె, ముల్లుకుట్లాచ్యుతరామశర్మ
నిర్మితంబగుచున్న యీధర్మశాల ?
తెల్లనఁగ నేల ? ధర్మకార్యంగ మేది,
నేపనికి నైన నుడను లాయిత్తపడరె ? 244

ఆ॥ ధర్మశాల, నేఁడు తలపెట్టఁబడినది;
దానిఁ గట్టుదాత ధర్మవాది;
ధర్మరాజు వేయు దానిపునాదిరా;
యెవఁడుఘటనపఱిచె నీత్రియంబు? 245

చ॥ నను మునిషీ యటంచనుఘృణానిధి, హ్యామ్నెటుధర్మభర్త, తా
పిని గొని మూలబంధశిలఁ బెట్టఁగ, నాతెలుఁగొజ్జనంబుఁ గాం
చినములుకుట్లవంశమణి చేసెనునిర్మలధర్మకార్యముం
గనుఁగొనఁ గల్గె; నీవ. మునికన్నన నల్పనభాగ్య మేమొకో! 246

క॥ పదునెనిమిదివందలయిరు
వదియాఱు శకంబు, క్రోధి, భాద్రపదము నె
న్మిది యగుతిథి, శనివారము,
చదు రచ్యుతరామధర్మశాలకు జరిగెన్. 247

అమెరికా లూథరన్ జనానామిషన్ వైద్యశాలాగృహప్రవేశ సమయమున జరిగినసభలోఁ జదివినవి. (20-6-1911)

చ॥ సిరికిని జన్మదేశ మగుసింధుపురం, బృథుకర్పరంబుపైఁ
దరిమల దిద్దిరం దిరుగఁ, దాల్చి మహాకమఠాకృతిన్, రుజా
హరణుఁడు వేల్పువె, జ్జమృతహస్తుఁడు గల్గఁగ మూఁ మైనశ్రీ
హరి, కృప రాణ్మహేంద్రమహిళార్భకభైషజశాలఁ బ్రోచుతన్

ఉ॥ ఎక్కడిపశ్చిమార్ధభువి? యెక్కడిరాజమహేంద్రపట్టణం?
బక్కటికంబుతో నిచటియాఁడుజనమ్ములసచ్చికిత్సకై,
చుక్కలఁ దాఁకుమేడ నిడెఁ జుల్కన లూథ్రనుక్రైస్తసంఘు; మ
మ్మక్క! మతాభిమానము, మహాద్భుతకృత్యము లాచరించుఁగా.

చ॥ తడవులఁబట్టి డెందమునఁ దాల్చినయీపృథుసౌధభారముం
బుడమిని డించె నక్కటికపుంగని, వార్నరువైద్యరా; లిటం
బడలిక నిండువేఁకటిని మందగతి న్నడయాడుమానినుల్, [తో
గొడుకులఁ గూతుఁలం గని, యకుంఠితమోదముఁ గాంతు రామె

చ॥ పురిటికి నెల్లవారలకుఁ బుట్టినయిల్లగు, దొడ్డతల్లి వా
ర్నరుదొరసాని కట్టినవిరాజితహర్మ్యమ్ము; దీనికోసమై,
గరితలు, చిన్నవాం, డ్రమెరికాఁ జెమ రూడిచి పంపినారఁ ట
ద్దిర! రజతప్రవాహమును; దేవుఁడు వారికొసంగు దీవనల్. 251

చ॥ నులిసిననుల్కమంచమును, నూనియ, కుంపటి, పాఁతచెప్పు,భూ
తులసియు, నుల్లిపొట్టుపొగధూపము, నెన్నెమునుద్ది, చీఁకటిల్,
వెలిమిడిదివ్వె, లేకె, ప్రసవించి యిటం జెలు లొప్ప, నమ్మల
క్కలు కని తల్లిపిల్లలను, గ్రుక్కన ముక్కన నుంతు రంగుళుల్.

॥ అంబకు శారదాంబ జగదంబ బలెన్, నగుమోములన్ సహా
యంబుగ*రొహ్రిరుఁ, నెలసనమ్మయు,వార్నరు కుంద్రువెజ్జురాం
డ్రిం బడరం బ్రజాతతికి నిక్కడ, నుగ్రగదానురాసునా
శంబు, మహౌషధాస్త్రముల శస్త్రములన్ సలుపంగ నొచితిన్.

చ॥ సతులకు మానరక్ష, శిశుసంతతిపాలికిఁ బ్రాణభిక్ష, రు
గ్ణత కురిఘోరశిక్ష, మలినంబులకుం జొరరానికక్ష, యీ
యతివలక్షీరకంతులయునౌషధశాలనిరీక్ష, వారు వా
రతులితదీక్ష సల్పుసుకృతాళి ఫలించినదాక్ష, యీక్షితిన్.

ఉ॥ పూరుషు లంద ఱీయెడన పోయి యథేచ్ఛముగాఁ గనం దగుం,
ధారిణి నుద్భవించినసుధారసపూరితకుంభ మైనయీ
సారతరౌషధప్రకరశస్త్రభరోన్నతసౌధరాజముం,
గోరిన నిందు దుర్లభ మగుం గద ముందు ప్రవేశ, మందుసన్.

---

*పైయమెరికావెజ్జురాండ్రు మువ్వురును నాయొద్దఁ దెలుఁగు నేర్చుకొన్నవారు.

చ॥ ఘనకరము, నగరగ్రహిత మనగాతము వేంచిటిభగాదిమండపం
బున, కెలివెన్ విభుండు నెలుపుం డొంటనే, మహిళామధాలమం
గళకర గృహప్రవేశమహమున్ దగి. రాత్న సమైద్యరా, న్నమా
ఘనము తొంగరా యసం జరిపె, సౌగము నింక మొలు గుండొం
[ఫ్లో౯స్. 256

ఆ॥ ఇంటి, యొకటి, తొమ్మి దొక్కటి కి గ్రి స్త
శకము, జూలయి యిరువదవదినము
నగర రంగ వసుధ నవరత్నముల వి
ధాన మొసగె వైద్యశాల కిలను. 275

—— బాపు నృసింహరావుగారి పత్రిక ——

ఉత్పలమాలిక.

శ్రీయుతరాజమహేంద్రపురి స్త్రీలకు బాలుర కర్హమైన వై
ద్యాలయతన, బుదారబుద్ధియుక్తము సాగంగఁ గట్టఁ గొన్ని యే
డ్లె, యమితోపకారవిదితాఖిల చార్వుమనెజ్ఞ రాలు; దే
శీయులు దానిలాభముఁ జెందఁగ బాపనృసింహరావు, ర
మ్యాలయమందిరద్వయి దదంతికభూమిని స్వాదుతోయ భూ
సహాయి మొసంగఁ గట్టెను, దనుం గని పెంచినయట్టివారికి
న్నాయువుభాస్కరస్థిరము వైతగ నిప్పుడు: భైషజ్యమై
యారామొసఁ కేగుదెంచుపరిలిందు నింకం దనుయుంతుల బలెక్
హాయిగ నుండి పోవుటకునై, యొలివెన్ ప్రభురాయకంబుగాఁ
జేయుగృహప్రవేశమిది: చేరెడురోగులకు న్నిరామయ
ప్రాప్తియతయుం, బ్రదాతలకు భవ్యమహత్తరకీర్తియున్ సదా
యాయుర, దయామయుండు పరమేశ్వరుఁ డిచ్చి యనుగ్రహించుతన్

30–7–1908 కీలకగోదావరీపుష్కరసన్నాహపత్రికాపద్యములు.

శా॥ [illegible] విద్యుల్లత నా [illegible] గదరి, పాత్రివ్రత్యనుసౌభాగ్యశ్రీయు
[illegible], భావనావనక్రియ, [illegible] కాంత [illegible]
[illegible], మరువాణ్మహేంద్రపురి రక్షించుచున్, సహరాం [illegible]
[illegible] పుష్కరాఖిలదిగంతప్రాప్తయాత్రాప్రజల్. 259

ఉ॥ పాలు, పెరుగు, వెన్న, నెయి, బానల నిండుగ [illegible]
పాలునిచ్చుచు వర్ధిలుచు, భాగ్యమునుండియు, [illegible]
[illegible] సల్పిన వేదభూమి [illegible] [స్మృతులు.
[illegible], రాజమహేంద్రపురిం [illegible] చుతు, [illegible]

శా॥ [illegible] పయింబున [illegible]
[illegible] పాండవప్రస్థానము [illegible] సహాయత [illegible], [illegible]
[illegible], నా [illegible] నోసర్చిన [illegible]
[illegible], రాజమహేంద్రనగరిన్ [illegible] [illegible].

మ॥ [illegible] మండినతల్లి, కన్నకొడుకున్, [illegible], [illegible]
[illegible] గంగ [illegible] [illegible]; [illegible]
[illegible] యంత్రం [illegible] గదియం, [illegible]
[illegible]

[illegible] చేతుల నంటి; పావనధుని! కల్యాణి! గోదావరీ!. 262

మ॥ [illegible] నీమహిమం? గోదావరీ! [illegible]
[illegible] గీలకనము [illegible] సేరన్, సురలక్,
[illegible], దీక్షము [illegible], ద్వాదశదినమ్ముల్ నిచ్చి, నిన్ [illegible]
[illegible] గొలువంగ వచ్చునగదా, [illegible];
[ధుని!. 263

క॥ ముప్పదిమూఁడుకోట్లక్రతుభాగులు, సార్థత్రికోటితీర్థములున్,
గొప్పమహర్షిసంఘములు, గుంపులుగుంపులుగ నీ కొల్వఁగ రా,
నెప్పుడిదిం భరింపఁగదవో, యొంటి కిమిడించితువో, యనుచు శంకమా
కుప్పతిలంగ రాదు; కొన యుండును సిద్ధులు కొందఱు? గౌతమీ.

ఉ॥ నీయుత్సంగతటంబునం బొలఁగునను, నీ నావను స్నానమును,
నీయమాధారతఁ బైనఁ బంపఁగనుమ, నీ ముఖ్యపుం బ్రాణం
బాయు ద్దించపనీ, నీదు తీర్థనుల కత్యాతిథ్యము దే, మహాక
స్థాయులున్ గాతనపుష్కరప్రచురసన్మాహాప్రభున్? గౌతమీ. 265

॥ శివుఁడు సింహరాశిఁ జేరఁ జేకుఱుపుష్కరపర్వమందు, గో
దావరి! తానకాలమునఁ దానము సేయఁగ నచ్చువారికి, క
టి పౌర్ణమి యొసఁగుసుఖ, మిం దిపుడే నుతింతుము, నేఁడు! త్రి
పావని రాణ్మహేంద్రపురి, సార్థక నామ విహారతీర్థమా. 266

॥ తారణపుష్కరంబును, బసంపసి దుష్కృతపుష్కరంబు, గ
న్నారఁగ నిందుఁ గంటి; నవి యాదరణను సరి రావు దీనికిం;
గారవ మొప్పఁ దీర్థికసుఖంబున కిష్ట బహుళు వేలు న
ర్కాటున నెచ్చపట్టవె పిరాశమురా? వియదాపగాగ్రజా! 267

॥ రాజత్కావికమండలోత్తమనిరగాహ్రిప్రసాదంబునం,
జేజే లుబ్బఁగఁ గోటిలింగమహితక్షేత్రంబుగా, బుష్కరాన్,
న్యాజానం బ్రభవించదే పురము వాక్యంత్రంబుతో, బ్రాహ్మణు
రాజుల్, వైశ్యులు, శూద్రులు డఁ, నిఁవస్త్ర క్షేమంబు? గౌతమీ.

॥ కోటిలింగాలప్రక్కఁ గోటికి నొక్కటి ప్రక్క,
బుమ్మ నసిద్ధ ధర్మమునకు నిలువ;
నా త్రిపురి కోటనాకప్పు తా గాంపురం,
బదిమట్టఁ జూచెనగం బదుముదు;

శ్రేణు లిర్వదమూఁడు, శ్రేణికిఁ బదు చేను
శాలలు, మఱి శాలశాల కాఱు
చదర మైనట్టివిశాలంపుగదు; లేమి
చెప్పుదు సద్దాని చెలువ? మహాహా!
కాలు తడి గానిబాటలు, గాలి కెక్కు
తేనిపీఠులు, బుగ్గలు వోసినవరలు,
నూనె వోయనిదీపియల్, గాన వచ్చుఁ;
“జెల్లుబిడ్డకుఁ గన్నులు చేర్చఁజేసి.”

సీ॥ అసలు రూపఱి, కాలి కెనుక మొత్తగ పోకు
చుమను దేరినరత్యచక్క్రదనము,
వరియుఁ గట్టినకూపవారి, వీథిని సుంత
బిరడఁ దిప్పఁ, బారంగునురపూరంగు,
నిసి పట్టుపగిలుగా, నెఱుపుబుబ్బురపుబూ
పిరిడి వ్రేవింతలాంతరులయొఱపు,
లెలు గుబ్బగులఁ బచ్చిలి నీరు, వెలిచామ
రమునొపుఁ గేయుకారంకతీరు,

తే॥ పలసెనపదార్థములు చేసనవని లభించు
మంచిమంగళ్ళనుం గాంచి, యెంచుకోఁద
పాత్రతప్పుని మెచ్చ పామ్యదర్పణమునకుఁ,
గాఁపురము సేయ నిటుఁ బోరగణము? త్రటకస. 270

సీ॥ స్నానయులాభము, బ్రాహ్మణక్షేమంబుఁ గా, దివా
రంబునారలు చాలసంబునందు
నన్నిశాఖల నేర్పఱించి, ర వన్ని
పామ్యదర్పణసౌఖ్యమునకుఁ బూని;

నేలిక తలంచిన, నిత్తానికిఁ గొఱంత?
పుట్టదే ఘుమ్మరఘుమము తుప్పిటిని ?
ధర్మవైద్యము సోఁకెఁ; బంతి వచ్చెఁ దపాలు;
పారిశుధ్యము, రసు, పల్లెబలఁ జొచ్చె;
ఆ॥ మొట్టు లమరె నేటిగట్టు జాఱక యుండ;
నెండఁగట్టె తోఁట వెనుకఁ బ్రోలు;
జనపదాధికారిసహాకరగ్రాహులు,
కంటికెప్పవైరి కమరెఁ బల్లెకు. 271

సీ॥ “తపనకగుహాగ్ర తోరణములు ప్రద్వారములు, ప
ట్టింపని ఖిసలకుడ్యములు గాఁగ,
గనులు నాడెవ్వ దేకుంగళ్లెలు, నాకు బ
టములు లక్ష్యప్రదక్షిణములు గాఁగఁ,
బులపాఁచాడలికొలఁగాలు పాలగమ్మెఁ, బ
స్పన లష్టదిక్కులోఁదొలు గాఁగ,
సందన పెట్టులు బంగారు తాళపుంబాలుఁ, జెక్క
గాలిసాయులు గవాక్షములు గాఁగఁ,
తే॥ జయముఁ గాపుత, మహిమ నేమిట్లెఁ జైనఁ,
గిట్టునటి కట్టినట్టు ప్రతిష్ఠాపించెంబు,
నైనతత్త్వకామ్మరింపులసాటి గాక,
స్తవవచ” సటంచు దీవింపుఁ గ్రామజనము. 272

ఉ॥ పుట్టిన యున్న మేలగువు బుద్ధిలేక విక్రమనిహాన్యుడై; నా
కొట్టిక! సర్వాంగములను గొల్చిన వెలిస, నెట్టిదురంత
పట్టువనో సిరు, నడుము వగ పాటిలు నాకు మనమున్నతోసు; న
నట్టిన మంచిలోకముల కాలాకలిత్వము జాడగా నలెన. 273

ఉ॥ పచ్చవిషెట్టుకిరింపఁ బ్రమటి పండినమే ల్మెజనంగ లేనిమే
యచ్చపుమానసాఖ్యమున "యాపి" యు "బక్కెటుఁ" గాఁగ
[హాంసముల్ ?
వచ్చెను తైత్తిరీకపరిజనుఁ బాకలుఁ, బండిళ్ళు, త్రిప్పసాఖ్య, మి
ట్టిచ్చట సంఘటిల్లుటను, నీవార లిప్పుడుఁ గాంచె కాంచనుల్?. 274

ఉ॥ మేటికిరీటమై నభమున, మించినవజ్జ్రిని బాహ్య నాంధకన్,
పిట్టిని గట్టి, నైర్ఘతుల నిల్చుకతెచ్చుపమాని, బక్కెటుం,
జటుల నాడి, ఋంచు దయచేసిననభ్యుల, నీనభ్యార్థిని,
బాలసఁ గన్నపద్యములఁ, బద్యకవిన్ వసు, నీవుఁ దామునన్.

—• కలకత్తా ప్రముఖవర్ణనము •—

శా॥ శ్రీసత్కాలము నిత్యసహాయయుక్తికిఁ బహ్నుటిలుగా వోఁగ, న
త్రో వేదస్థశిలాకమహాత, కృపదానుండు దన్నుఁ గావింపఁగా,
"నాశిష్టాస్మృతిషిక" యుం చనులసన్నాశ్రయంబునం, భూమిజక్ర
ద్యానం బూని, ప్రసాదిఁ బ్రోమననుండుందంత్రీన్ స్మరింపుమీ
[హారిన్. 276

చ॥ చెవులను బట్టన గతులు చేర్చిరిఁ బద్దెములందుఁ దొల్త; న
య్యవి యొటుతే ఘటిల్లుటకు నచ్చిన వంచుచు, వెంకియున్ ముని
తుపనయ మైనప్రముఖరపి శేషము లిచ్చుటఁ ముద్పటింపు, నా
నవు నని రిచ్చి, మూర్ఖ మిటు నట్టు కపల్పుచు నాలకింపఁగన్.

చ॥ శెలటుము శీఘ్రత్తాపురమున శాలలు నాలుగుమైన; లింతప
ద్యాంక నిలునాత్మురథ్య, మహుఁ గొప్పచుఁ బముఖరతీర్థ రాజుకి
నంగ్లతు లోనదర్పన ట్టిలకెఁ, బూజ నవేష్టననో త్తమాంగముల్,
నకలజనంబులం దనుకి పల్లిన కాలనినాదరిత్రం బుకిన్. 278

ఉ॥ సుంత కొంచెంతగా బురము జుట్టినపట్టుల నెట్టి మోహిత, యు
ద్రాంతము బెట్టి బల్చిమనినం ప్రవహించెననేటి ప్రేమోత్తర, నెనా
రంతము సంగి పిక్కటిలు సౌప్రికబృంగముప్రేమోదక, బ్రహ్మప్రేమో,
తంతువ నిన్ను, పుష్కర మహాత్మ్యము జూడు నిరంతరంబులన్.

ఉ॥ ఎల్లరయుండ్రె బెట్టి వసు, గేహముశూన్యమున సుఖింత్రి న
[illegible] లుండే బుడు; కిక్కిటిసెం బ్రజ సూరుపాకలన్,
నెల్లవ పోత్రగ ప్రాంతసి నే ప్రవహించెను గౌతమినాసరి [నన్.
[illegible], రాజమహేంద్రపురి, తల్లియుఁ బిల్లయుఁ గొంతెఁ నోఁపఁ

ఉ॥ పుట్టక పోవు పత్రములు "పుష్కరపర్వదినంబులన్ మొదల్
ముట్ట ఋణాంబుఁ దీర్ప" మని ముద్రలచే; నవి యెట్టు లీయునో;
చెట్టులక్రిందటం బసలు, చేతుఁ సామ్ములు శోకఁ జేసియు,
బిట్టియు జూడ నోరము గని చింతిలువారలఁ గాన మెచ్చటన్.

ఆ॥ ఉక్కఁ బెట్టు లేల? చిక్కఁ దోసము లేల?
[illegible] లేల? [illegible] లేల?
[illegible] నాస, బుగ్గ [illegible]
[illegible] మన్న? 282

సీ॥ ఈ సేతుశీతాచలాంచలసీమాత్రిక
వాహినీతతి, సర్వంబు నోర
నవలీల [illegible] గాని [illegible],
రాజమహేంద్రపురీవరంబునకును
నేమహాపుష్కరతోయమాన్యఫలము గల్గె,
బలియుఁ, దాన [illegible]
[illegible], పజనింబుఁ ప్రకృతిజనానురా
గముఁ గాంచఁ గాత; దేశము సుభిక్ష.

తే. నాయి మహోన్నత [illegible] మహారాజ రాజ;
రాజపుత్రుల పాలి, స్వాములు పాఠశాలను
పతిని [illegible] యని, [illegible] [illegible] రాజ?
బ్రహ్మ [illegible] దేశభక్తి [illegible] రాజ.

—✦ శ్రీ [illegible] ✦—

15–9–1905 న [illegible] బాలికా పాఠశాల స్థాపించిన సమయమున చదివిన పద్యములు.

〰〰〰

మ. [illegible] బాలికల [illegible], [illegible] పాలింపఁగా,
[illegible] [illegible]: [illegible] [illegible] స్వీయ
[illegible]యుత్
[illegible] స్త్రీ [illegible], [illegible] ?
[illegible] బాలికల [illegible] బాలికల్.
మ. [illegible] [illegible], [illegible]
పతి [illegible]గా నలయు, బాలుర బాలిక; [illegible],
[illegible] విద్య నేర్పిన [illegible], [illegible]
పతి, [illegible] గృహస్థులనం [illegible].
సీ. "పరదేశమున కేగి, యరుదెంచు నెల కేన;
వచ్చు [illegible]; [illegible]
[illegible]" యని, యిల్లాలి [illegible]
[illegible] సర్వ [illegible] యేగె; [illegible],
[illegible] నిలుచున్న [illegible]
మాట [illegible], [illegible]
[illegible], [illegible], [illegible], [illegible]
[illegible] [illegible], నేన [illegible]

ఆ॥ చదువుకొంచు వచ్చి, చావడిఁ గూర్చుండ,
"ఎవరు మీర?" లనియె నింటియాపె;
"సాధ్వి! యెఱుఁగవమ్మ? శ్రావణభాద్రప
దముల" మనిరి మాయదారు; లంత.

ఉ॥ వారల కర్ఘ్యపాద్యములు బ్రీతిగ నిచ్చి భక్తి నోసంగి "వల్లభుం
డూరను లేని దొక్కటియె యొచ్చెము; వారును వత్తు; రంతకున్
మీ రిట నుండఁ గోరి" కని మేకొనఁ బ్రార్థన సేసి, కూడునుం,
గూరలుఁ, బిండివంట, లొడఁగూరిచి, ప్రేమఁగ మేప సాగినన్.

సీ॥ శివుని బూజింపఁగాఁ దవునట్లు పంచి, గం
పల నించుపారిసంగుఁబాలు చెల్లెఁ;
జింతకట్టలఁ జీల్చి, చిఱుతకట్టియలుగా
నఱికి, పేర్చినవంటచెఱకు తఱిఁగెఁ;
నోలిచినట్టులు బద్ద లొప్పఁ, జెరిగి కోడి,
పానఁబోసినచాయపప్పు నయ్యెఁ;
జేమున్కయూటలోఁ జేవ దేరుచు నుండఁ,
గడవఁ బెటినయూవకాయ వోయె;

ఆ॥ వేఱువేఱ యేల వివరింప? సర్వభో
జనపదార్థచయము సమసెఁ; దిండి
కష్టు వచ్చె; నింటియాతఁడు చనుదెంచు
గడువు వచ్చె; వానకారు వచ్చె. 288

తే॥ అది యెఱిఁగి ధూర్తు, లింక నోయమ్మ! మేము
పోయి వత్తుమె? పెక్కునా ళ్ళాయె వచ్చి;
మఱవ మెన్నఁడు నీమేలు; మరల వత్తు;
మనుచు నల్లల్ల సురిఁగి; రయ్యమ్మ యంత. 289

ఉ॥ ఇంటను భర్త గూరిచినయెల్లపదార్థము నెచ్చ మాటచేఁ,
దింటకు లేక తా బయలుదేఱెను, జోరున వాన మొత్తఁ బ
య్యంట ముసుంగు వేసికొని, యందఱియిండ్లకుఁ జేటయుప్పకై;
వంటను మానుకో వలసెఁ, బాఱుత కెం నది నాఁడు పుట్టమిన్.
తే॥ బురదకాళ్ళను, తడిపుట్టములు, వడంకు
మేను నై, యాకటిన గృహమేధి వచ్చి,
పస్తుపడి యున్నసతిఁ జూచి, కస్సిఁ జెంది,
యామెచే నింటివృత్తాంత మంత దెలిసి. 291

క॥ "మాఁడుకడుపునకు మండెడు
బూఁడిద" యన్నట్లు వెడలఁ బుచ్చి మెటో యా
నాఁడు తమభోజనము, లతఁ
"డాఁడుది మొద్దగుట యింటి కాపద" యనియెన్. 292

చ॥ వెలుతురు తోడుపాటునను, వెల్పలికన్నెదురం దనర్చువ
స్తువుల నెటు చూడఁ గల్గు, నటు చూడఁగ నేరుచు ముజ్జగంబులన్
వెలయున శేషచిత్రముల, విన్యసహాయత లోనికన్ను; లో
పలివెలుఁ గైనవిద్దియ, యవశ్యము గాదె యదృశ్యమధ్యకున్ ?.

క॥ వ.సు.రాయఁడు శ్రీవిద్యా
పరిసక్తి, సభ వ్రాసి చదివెఁ బదిపద్యంబుల్,
రసికులు, విదుషులు, దొరలు, దొ
రసానులును, జడ్జి, జడ్జిరాణి, చెలంగన్. 294

ఈపై పద్యములువ్రాసినకాగితము కొంతకాల మెంత వెదకిన నగపడక పోయెను. ఆకాలములో నొకహరిదాసు, భద్రాద్రినుండి యాపద్యములలో నేడుపద్యములు, తనకుఁ గంఠపాఠముగా నున్నవి, వ్రాసి పంపి, మిగిలినమూఁడుపద్యములను గూడఁ దనకు బంపవలయు నని, లేఖాముఖమున నన్నుఁ గోరఁగా విషయమునుఁ

స్థితికిఁ దెచ్చికొని, యీక్రిందిపద్యములను నూతనముగా వ్రాసితిని. ఇట్లు మరల రచించుటలోఁ బూర్వపద్య మొకటి లోపించుటయుఁ, గొన్నిపద్యములు మాఱుటయు, నొకపద్య మధిక మగుటయుఁ, దటస్థించెను. మరల రచించిన వీక్రింద వ్రాయఁబడినవి.

సీ॥ పాఱుఁ డొక్కఁడు తొల్లి పరదేశ మరుగుచు,
వచ్చు శ్రావణభాద్రపదము లిఁక;
నిబ్బంది పడు'' దని, యింట నన్నియుఁ గూర్చి,
యిల్లాలితోఁ జెప్పి, యేగె; నప్పు
డీమాట విని ధూర్తు లిర్వురు, మఱునాఁడు
తావళాల్, సిర్కాపిదోవతులును,
సాలులు, దర్భాసనాలు, జారీల్, భూతి
పెండెకట్లు ధరించి, వేద మొత్తి

ఆ॥ చదువుకొనుచు వచ్చి, చావడిఁ గూర్చుండ,
నెవరు మీర? లనియె నింటియాపె;
జంకుఁ గొంకు లేక, శ్రావణభాద్రప
దముల మనిరి, మాయదారు; లంత. 295

ఉ॥ వారల కర్ఘ్యపాద్యములు బ్రాహ్మణి భక్తి నొసంగి, మేలు చే
కూరిచె మీదు రాక'' యని, గొబ్బున సిద్ధము సేసి కూరను
గూరలుఁ, బప్పుఁ, జారువరుగుల్, వడియంబులు, నప్పడంబు, లిం
పారఁగ నారగింపు లిడె నయ్యల, కాజ్యదధిప్లుతంబుగన్. 296

ఉ॥ ఓరగ నిల్చి వారి కనె నుగ్మలి ''మాయజమాను లూర లే;
రీరలు వారు వచ్చువఱ కిచ్చట నుండుఁడు'' నాఁగ మేకొనం,
గారవ మంతకంత కధికంబుగ, నట్లను, బిట్లు, బూరెలం,
గారెల, బాఁపలం దినము గట్టునఁ ద్రేఁపఁగ, నాపె మేపఁగన్.

సీ॥ శివునిఁ బూజింపఁగాఁ దవుసల్లు దంచి, గం
పల నించుప్రాసంగుఁబ్రాలు సెల్లెఁ;
బెసలు విసికి, మెండఁ బెట్టి, పొట్టెడలించి,
బానఁ బోసినచాయపప్పు సెల్లెఁ;
జేమునక్కయూటలోఁ జేవ దేరుచు నున్న
కడవలలో నావకాయ సెల్లెఁ;
గిమ్మగా వెన్నను గాఁచి, పెందుత్తల
నిండఁ గూర్చినయావునేయి సెల్లెఁ;
తే॥ సన్నముగఁ జల్చి, యట్టుక వెన్నవఱకు
నిఱుకుగాఁ జెరిచినవంటచెఱకు సెల్లెఁ;
దోస, సై వెచ్చమున కిడ్డదుడ్డు సెల్లె;
నేమి సెప్పెదు; సంబార మెల్లఁ జెల్లె.
ఉ॥ గడ్డపెరుంగుఁ, గమ్మనెయి, గజ్జము లాదిగ దొడ్డబండముల్
వడ్డన కబ్బమిం, గొలఁదిపాటిగ నాఁకటి కున్న దేదియో
యడ్డము వేయునెడ్డెకడ, నత్తులువల్ సెల వొంది, వెండియుం
జడ్డన వత్తు మంచుఁ, జలచల్లగ దాఁటిరి సల్పి దీవనల్. 299

1888 ఫిబ్రవరి 1 తేదీని రాజమహేంద్రవరములోని హైస్కూళ్ళు
మూఁడును గలిపివేసినసందర్భమున రచించినవి.

శా॥ శ్రీ చెల్వొందఁ, బ్రపంచ మంతయును సృష్టిం జేసి, దానన్ గుణ
ప్రాచుర్యంబు సమంచితైక్యమునఁ దోఁపం జేయుసర్వేశ్వరుం,
డాచంద్రార్కము రాణ్మహేంద్రపురవిద్యావృద్ధసంయోజితా
ర్వాచీనోన్నతపాఠశాలను, గృపన్ వర్ధిల్లఁగాఁ జేయుతన్. 300

ఉ॥ అచటఁ గీర్తిశేషుఁ డగునార్ట్సనుపాదిరి, కాలెజీకిఁ దో,
డాదిని నిల్పెఁ దా మిషనుహైస్కు; లిటీవల నంత నిల్వ, కేఁ
డాదికి నొక్కఁ డొక్కఁడుగ న వ్వ్యయించుటఁ, బాఠశాలలం
జేవటికంబుతో నడుగఁ బెట్టెను, పేర్కొన రానిభిద్రిముల్.

క॥ మాన్యతరమర్కటకిశో
రన్యాయము, గురుకుమారరత్నంబులసా
జన్యము, మార్జాలకిశో
రన్యాయం బయ్యె, బహుతరము లౌట బహుల్. 302

మ॥ మును పేకాశ్రయ మై, కుమారచయమున్ ముక్తాఫలప్రాయముం,
గనుపోర్నోన్నతపాఠశాల, ఘను మెట్కాఫు బెడం బాసి, వ
ర్తన వేత్తై చెడ, దానియాధునికదౌర్భాగ్యస్థితిం బాపి, ప్రా
క్తనసౌభాగ్యముఁ గ్రమ్మఱించుట, మహాకార్యంబుగా నెంచుచున్.

సీ॥ ప్రిబలు లిన్నిస్పేటుపాఠశాలైక మో
గక్షేమకర్త లౌఘనులసభయు,
నాలూథరన్ మిషన్ హైస్కూలు నాఁపిన
యుక్కుఁగంబంబు, డిటిబ్రిక్కువారయు,
బలిమి థియస్టికక్కబకిని సంస్థాపించి,
మి ౦ మసేలూంరిలక్ష్మీనృసింహా,
మింక నీరాజమహేంద్రిబసంపలి
భాషాభిమాను లౌపండితులును,

తే॥ బాఠశాలలదుస్థితిఁ బాప్రటకయి,
తా రొకనమాజ మేర్చఱి, దాని కిచటి
కాలెజినాథుఁ డైన మెట్కాఫుదొరను
శ్రేష్ఠ సగ్రసనాథుఁ జేసికొనిరి. 304

శా॥ ద్రోణాచార్యుఁడు, తొల్లి హస్తిపురియందున్ వింటికిం బోలె, నీ
హూణాచార్యుఁడు రాజమహేంద్రపురిలో నుండంగ, నేదారి ని
ద్రాణంబయ్యెడు వాణి నాఁ బ్రజ, దరిద్రాణంబు తాబళ్లు, క
ల్యాణశ్రీఁ గనఁ జేసె మూఁడిటిని నైక్యం బొంద, మెట్కాఫు
[తాన్.

శా॥ అంతశ్శ్లీతము మాని, నెమ్మి నఖిలోపాధ్యాయ లోకంబుగా,
నంతేవాసులవాసరాంతకరదోఘానస్థితుల్ దూలఁగాఁ,
జింతాశల్యము వాసి, తద్విభు లెడం జేఁ జేర్చి సిద్రింపఁగాఁ,
నెంతే వేడుకఁ బాఠశాల లవి మూఁ డేకీభవించెన్ బుకిన్. 306

తే॥ జరుగువిధివసునిధివేదసంఖ్యకలిని,
సర్వధారిని, గరిదగ్దిశాశశాంక
సంఖ్యహూణాబ్దమున, నేకసంఘమై చె
లంగె, నున్నతపాఠశాలాత్రయంబు. 307

సీ॥ అచట నాంగ్లేయభాషాధ్యాపకుఁడు మేలు,
గణితంపుటొజ్జ యిక్కడ నలంతి,
భూగోళచారిత్రబోధకుం డట లెస్స,
ప్రకృతిశాస్త్రగురుఁ డీపజ్జ బాగు,
దేశీయభాషోపదేశకుం డిట మిన్న,
యమరభాషాచార్యుఁ డచట మేటి,
యంగపరిశ్రమోపాధ్యాయుఁ డట దిట్ట,
సాధనసామగ్రి చక్క నిచట,
తే॥ ననుచు, మును పెందుఁ జదువుద మని, విచార
డోలికారూఢచిత్తు లౌ బాలకులకుఁ,
గొండ యెక్కుట కాదె, యాకొలఁత లడఁగ,
మూఁడు నొకపాఠశాలగాఁ గూడు టిప్పుడు? 308

సీ॥ కొలఁదిగొప్పలఁ దూఁచికొనక, ముప్పాఠశా
లల నొక్కతూఁకాన నలఁచినారు;
వలయు, నక్కఱ లేదు, నలఁ, తలంతి, యటంచుఁ
బలుక, కంచఱపనుల్ నిలిపినారు;
తగ్గు హెచ్చని చెప్పి, తార్మ్యాఱు సేయ, కె
ప్పటిజీతములె, యొఱుపఱిచినారు;
తనవారు, పెఱవారు, నని చూడ, కమ్మ్యాఁటఁ
దేట, పాడిగఁ బైకిఁ దేర్చినారు;
తే॥ ఉచితముగ నేర్చువేదల, నుసురు పెట్ట,
కసలు వారికిఁ దగుసాయ మొసఁగినారు;
కరుణ గలవారు, ధర్మంబు గలుగువారు,
పాఠశాలాసమాజ మేర్పడినవారు. 309

శా॥ విద్యాబుద్ధుల నొజ్జ లర్భకులకున్ వేనోళ్ళ బోధించుతన్;
సద్యత్నంబున మంచివా రయి, పరీక్షం బాలకుల్ నెగ్గుతన్;
గూడోద్యోగంబులు సేయుదుర్మతులు, శూన్యోత్సాహులై కుందు
[తన్;
విద్యాశాలను దత్సమాజము నవోద్వ్యాప్ వేగ నిర్మించుతన్.

క॥ మంగళము పాఠశాలకు;
మంగళము తదీయఘనసమాజంబునకున్;
మంగళము గురులసమితికి;
మంగళ మభివృద్ధిహేతుమాణవతతికిన్.

12-డిశెంబరు. 1911. శ్రీజార్జిచక్రవర్తి ఢిల్లీ
నవరత్నమాల.

సీ॥ శ్రీరామవిక్రమస్థిరచిహ్న మైనట్టి
సేతువు, తనకు మంజీరముగను,
మేరుమాత్సర్యాన మినుమానికము నాఁగి
ప్రాలినమల, మొలనూలు గాను
వసుమతీధేనువువత్స మైనఘనాద్రి,
చేర్చుకట్టరత్నాలచేరు గాను,
సింధుగంగానదీజీవనభర్తలౌ
కూపారములు, కేళకూళులు గను
తే॥ గ్రాలుభారతఖండసామ్రాజ్యలక్ష్మి
నెనయ, ఢిల్లికిఁ దర్లి వచ్చినవిభుండ;
జయము ! విక్టోరియాజగజ్జననిపౌత్ర !
సప్తమైడ్వర్డుసుత! జార్జిసార్వభౌమ!.
సీ॥ భానూదయంబునఁ బద్మాకరంబట్లు,
చంద్రోదయంబున సంద్రమట్లు
చైత్రోదయమున రసాలాదివనమట్లు,
జలదోదయంబున సస్యమట్లు,
శారదోదయమున శశిబింబము, ట్లగ
స్త్యోదయంబున నాపగౌఘమట్లు,
యౌవనోదయమున ననయవచయమట్లు,
హాసోదయంబున నాస్యమట్లు,

తే॥ తావకాభ్యుదయమున నూతనవిభూతి
హిందుదేశము బహుధా రహించు; దేవ!
జయము! విక్టోరియారాజగజ్జననిపౌత్ర!
సప్తమైడ్వర్డుసుత! జార్జిసార్వభౌమ! 313

సీ॥ నీమునే గద కీర్తిశేష లీయింక్యాకుఁ
బట్టాభిషేకంబుఁ బడసినారు,
గతకాలమున భవత్పితృపితామహులు; లిప్పు
డేలిక కారుణ్య మేమి చెప్ప?
సపరివారము వచ్చి, సకలసామంతరా
ణ్మండలి చుక్కలవిధము వోల,
వెన్నెలతోడిజాబిల్లిచందము నొంది,
మహితమేరీపట్టమహిషితోడఁ,

తే॥ బాండవాగ్రజుఁ డేలినపట్టణమునఁ
దాల్చెదవు రత్నముకుటంబు; ధర్మరాజ!
జయము! విక్టోరియారాజగజ్జననిపౌత్ర!
సప్తమైడ్వర్డుసుత! జార్జిసార్వభౌమ. 314

సీ॥ ఉదయశృంగారూఢు నుష్ణాంశుఁ దలఁపరే,
మణికిరీటమ్ము నీమౌళిఁ జూచి?
బాలేందురుచిఫాల, భారతిఁ దలఁపరే
శోభనా పూనునీకొమ్మఁ జూచి?
యమసూతిరాజసూయసవంబుఁ దలఁపరే,
నీమ్రోల రాచకానికలు సూచి?
దిక్పాలవేష్టితు దేవేంద్రుఁ దలఁపరే,
మన్నీలు సేవించునిన్నుఁ జూచి?

తే॥ నీకతంబునఁ గా ప్రభూ! నేఁడు మళ్ళి,
ఢిల్లిఁ దొల్లిటిసంపత్తు వెల్లి విరిసె?
జయము! విక్టోరియాజగజ్జననిపౌత్ర!
సప్తమైడ్వర్డుసుత! జార్జిసార్వభౌమ! 315

సీ॥ గృహసమూహము, భూమిఁ గలసికొన్నట్లు తోఁచు
మూర్ధాభిషిక్తులమూఁకఁ జూడఁ,
తారాగణము, వసుంధర డిగ్గినటు తోఁచు
రత్నోపహారహారములఁ జూడఁ,
గొండ లెన్నో, గుంపు గూడినట్టులు తోఁచు
గంధసింధురమహాంగములఁ, జూడ,
శరనిధుల్, ధర వెల్లి విరిసినట్టులు తోఁచు
సకలదిగ్దేశప్రజలను, జూడ,

తే॥ నవి యివన నేల? నేలశ్రీ లన్ని, చూడఁ,
గనరె, నీదుపట్టాభిషేకంబుఁ జూడ?
జయము! విక్టోరియాజగజ్జననిపౌత్ర!
సప్తమైడ్వర్డుసుత! జార్జిసార్వభౌమ. 316

సీ॥ ఆసేతుశీతాచలావనీఖండంబు,
దా నుండునన్నాళ్ళుఁ, దానకీన
శుభసమాగమమును సూచింప, నుత్సాహ
పారవశ్యము నొందు భక్తితోడఁ;
నలపెట్టె నీపేర ధర్మకార్యంబులు,
కోటానఁగోటులు గురియు ధనము;
సత్రముల్, సావళ్లు, సంతకూటంబులుఁ,
బాఠశాలలు, సభాభవనములును,

తే॥ పేటలును, కోటలును, మంచినీటివసతు,
లెన్నియో యింక, నయ్యె నుత్పన్న; మహహా!
జయము; విక్టోరియాజగజ్జననిపౌత్రి!
సప్తమైడ్వర్డుసుత; జార్జిసార్వభౌమ! 317

సీ॥ దూరదేశంబులు చేరువయూళ్ళయ్యె,
మరుభూము లన్ని వార్మయము లయ్యెఁ,
కాటిపట్టులు శాలిసస్యగర్భము లయ్యెఁ,
బాధోనిధానముల్ పథియ లయ్యె,
గంభీరనదు లనౌకపరితార్యము లయ్యె,
విపినాద్రు లురురాజవీథు లయ్యె,
సమితయోజనవార్త లంగలోనివి యయ్యె,
సంధులు చదువ వ్రేళ్ళతుదు లయ్యె,
నీదుపూర్వులయేల్బడిఁ; నీదుప్రభుత,
నిన్నిటిని మీఱు మేళ్ళు మా కెసఁగ కున్నె?
జయము ; విక్టోరియాజగజ్జననిపౌత్ర !
సప్తమైడ్వర్డుసుత ! జార్జిసార్వభౌమ ! 318

సీ॥ "ఢిల్లికి ఢిల్లియుఁ బల్లికిఁ బల్లి" యన్న
లోకోక్తి చను మా తెలుంగులోనఁ!
గొండంతదేవరకు నొసంగ నేర్తురే
కొండంతపత్రిరి ? కువలయేశ !
రాజమహేంద్రివరము, శక్తి లోఁచైన,
భక్తి ఢిల్లికి సరి వచ్చుఁ; బ్రభువ !
నీపేర నిర్మించు నాపణశ్రేణి, గో
దావరిదరి నిప్డు, తావరముగ;

తే॥ నన్నదానముల్, మెఱవడు, లాటపాట,
లదురువేట్రులు, దీపాడు లడుగ నేల?
జయము! విక్టోరియాజగజ్జననిపౌత్ర!
సప్తమైడ్వర్డుసుత! జార్జిసార్వభౌమ. 319

సీ॥ ఐదుఖండముల రాజ్యాధిపత్యముఁ గాంచు
నాంగ్లోప్రభుండ! దీర్ఘాయు వగుము,
భారతఖండసర్వస్వామ్యము వహించు
చక్రవర్తి! నీకు స్వాగతంబు,
సౌందర్యరాశ్యలగ్జాండ్రాసతీగర్భ
శుక్తిముక్తాఫలా! శుభము నీకు,
సత్పుత్త్రికాపుత్త్రసంతానబహుతాన
కరుణాంతరంగ! మంగళము నీకు.

తే॥ ననుచు, భూప్రజ దీవింప, నఖిలగోత్ర,
యేలు మేకాతపత్త్ర మీవే; పవిత్ర!
జయము! విక్టోరియాజగజ్జననిపౌత్ర
సప్తమైడ్వర్డుసుత! జార్జిసార్వభౌమ! 320

తే॥ రాణిహాంజాబిలికి నవరత్నములను
నూడిదగ నిడ్డవడ్డాదిసుబ్బరాయ
సచివకవి, యిప్డు, పంచమజార్జిచక్రి
వర్తిమాళికి నిడె నవవసుసరంబు. 321

చ॥ క్షమ, యుగమూర్తిదిగ్ధరణిశాలి విరోధికృదబ్దమార్గశీ
ర్షమునను, గృష్ణపక్షమున సప్తమి, భూసుతువాసరంబునన్,
యమునదరిన్ ధరాపరిక్షిత మహాపురి డిల్లిని, సార్వభౌమతా
గ్రమమునఁదు, మహాళిఁ దాలిచెను బంచమజార్జి, మహోర్జితంబుగన్.

చ॥ ప్రజలను సీమనే విడిచి, పట్టపుదేవియుఁ దాను, హిందుభూ
ప్రజలపయిన్ దయన్, బహులభంగసమాకులభీకరాంబుధిన్
గజిబిజి కోర్చి, పట్ట ముటఁ గట్టుకొనం బ్రభుజార్జి ఢిల్లికిన్
విజయము సేసెఁ, గ్రీస్తుశకపృథ్వ్యచలానిధిచంద్రమస్సమన్. 323

కృతివిమర్శనాదికము

తే॥ వెలకుఁ గొనరానిద్ద్రైఁ యొక్కవిభునిచేతఁ,
చిక్కి, నిశ్శంక. భర్త్రాజ్ఞచేత బుధుల
కరములను గూడ నలరింపఁ గలుగు చొప్పఁ,
గుంతికుచమును బోలె, శాకుంతలంబు. 324

తే॥ ఏను గంటి సరస్వతి; పానుగంటి
నారసింహా! తలఁచుకొంటి సూరసుకవిఁ;
వెలుఁగున ము త్తెద్ది దానికిఁ గలుగ మద్ది;
యుద్ది యగునో కళాపూర్ణసుద్ది యొకటి. 325

చ॥ పదముల వింతవన్నెల, భవన్నవశిల్ప మెసంగ సాహితీ
సదనున వ్రాసినట్టిమనశారదచిత్రపటంబు, విభ్రమా
స్పదము, ముదావహంబు; వహవా! బళి! దానికిఁ బారితోషికం
బిదె కొను, పానుగంటిసుకవీ! నరసింహ! వ. సూక్తపద్యమున్.

క॥ పరిశోధకనందనతరు
వరసుమ మందుం ద్వాదాంధ్రవాఙ్మయచరితన్;
సురభీకరించె నాంధ్రో
ర్వర నద; వంగూరిసుబ్బరాయామాత్యా!

క॥ వేమన్నఁ దెగడునాల్కలు,
వేమన్నను బొగడు చుండు విపరీతముగా!
నేమన్నను, బ్రాహ్మణుల్కల
దామన్నన నెగడుపలుకు, లట వాలఁదుఁ గదా. 328

క॥ హిందూమహీయందున్, వే
మ్ముం బోలుత భుజించుదినసమునను, భజించెం
దుందుభి, వసురాయనికవి
తేందిర, వేమన్న; నాంధ్రి కిది యుచితమ కా. 329

క॥ మీ దేశమాతృపూజప్రి
సాదము, సంవత్సరాదిసంచిక, యింకన్
రా: పండె జాబు; వేతుఁ ద
దాపిగ, నద్దానిఁ గనుల నద్దుకొనంగన్. 330

క॥ ఆరోగ్య మడిగితిరి; నా
యారోగ్యప్రార్థనంబు నాలించెఁ గృపా
పారుం డీశ్వరుఁ; డైన, శ
రీరము నొగులుచు మనగపరిశ్రమ; మార్యా! 331

తే॥ ఆంధ్రమునఁ బుట్టి, గిట్టి, ననంతపత్రి;
లంబకష్టసుఖంబుల కైన దేది?
పాపబాధలఁ దల్లికిఁ బాపుతాత్కృలి
నట్టు, నెగడు మీ చక్రితో నాంధ్రపత్రి. 332

ఉ॥ చక్కెర మెక్కి చేఁ దనురసజ్ఞులు కల్గుదురయ్య యెందు? జే
రక్కజముం ఘటించె భవదాశుకవిత్వపటుత్వ; మీశుఁ డో[ముల్
కొక్కరి కిచ్చు మెచ్చుఁ దగునా కొక్కకవిద్విషయఁ; ద్రోసి లోప
ప్రక్కకు, మిమ్ము నెన్న వసురాయఁడు కుండినపుంగవీశులన్.

— 2–3–1921 ఏలూరు. —

తే॥ కలముపద్యము, వింటి, నుఁగరపుఁబద్య,
మాశుకవితయుఁ గంధిజాహారులకెంప్లి;
వానిపదభావకల్పనల్ వసుమనోహ
రములు; కొప్పరపుంగవిప్రథితులార!. 3

శ్రీపిఠాపురము రాజాగారు రాజకీయకళాశాలను సందర్శింపవచ్చి,
నేను, బాఠము చెప్పుచున్నతరగతికి విచ్చేసినసందర్భమున
నాయనకు వ్రాసి యిచ్చినపద్యము.

ఉ॥ "శ్రీనరసింహకృష్ణనృపశేఖరుఁ డేలెడునాళ్ళనుండి, కా
నీనసమాను, భోజనిభునిన్, సభ నవ్విభుఁ జూడఁ గన్న న
న్నానను లెంత ధన్యులో" యటన్ వగ, మా కిట మానె నిన్ గనన్;
మానితరావువేంకటకుమారమహీపతిసూర్యరాట్ప్రభూ!. 335

భిషక్ప్రియసమ్మేళనము.

ఆ॥ బాపనయ్య, శ్రీనివాసుండు, పేరయ్య
లింగ, మొకటి గాఁ, ద్రిలింగమునకు
బాపనయ్య, శ్రీనివాసుండు, పేరయ్య
లింగ మేక మది యెఱుంగఁ బడెను. 336

క॥ హరిహరులు మిత్రు లనుచున్
వెరవున లీశ్రీనివాసపేరయలింగా
లిరువురు నగదంకారులు,
స్ఫురియింపం జేయు చుండ్రు చూపఱ కెప్పుడున్. 337

ఆ॥ అగుదు వీవు భావి నమృతహస్తుఁడ వంచు
నెట్లెఱిఁగి కొంకొ, యిడిరి నీకు
నుచితమైన పేరు యుష్మజ్జనకులు, సం
జీవరాయదాస! శ్రీనివాస!. 338

మిత్రసంభావనము.

ఉ॥ పాలను బంచదార యిడి, పాయసముం బొనరించి క్రోలుచోఁ
నాలుక వొందుసంతసము, నాసికకుం ఘుటియిల్లె రేయి న
ల్లాలును, మాలతీకుసుమసౌరభమిశ్రపుహోస్నహోన (నైటుక్వీ
ను) [పూఁ
బాళులకమ్మతావులను బాలెపుసత్కవితోఁటలోఁగిటన్. 339

ఆ॥ వంశపురుషుపేర వాడుదు రెల్లవా,
ర్లక్క-రాజుసుబ్బరా వటంచు,
సతతన్యాయవృత్తియార్జన మెఱుఁగువా,
ర్లక్షురాజు సుబ్బరావు నారె? 340

ది 28_9_1884. ఆశ్వయుజ శు॥సప్తమీశనివారము రాత్రి దాక్షారామక్షేత్రమందలి భీమేశ్వరుని యుత్సవమును గూర్చి వ్రాసినవి.

శా॥ నెమ్మిం దొడ్డమపేటరాణి, వరమాణిక్యాంబికాసన్నిధా
నమ్మందుం, దసరామహోత్సవము విన్నాణంబుగా సల్పుచం
దమ్మ్ం, దారణవత్సరంబునను మోద మ్మార వీక్షించి, నే
త్రమ్ముల్ గల్గినలాభ మందఱముఁ బొందం గంటి మక్కోవెలన్.
సీ॥ గెలలు వేసినయనంటుల, గుచ్ఛములతోడఁ
గొని తెచ్చి కంబంబులను ఘటించి,
చిలిచి, క్రొన్నారికేళంపుమట్టలఁ,
గాయమానమునకుఁ గప్పు వేసి,
కెలఁకుల వెదురుబద్దలమెరాబాల, నం
దపుఁగల్వపూఁదోరణములు గట్టి,
కాగితపుంబుట్టగాజుకొప్పెరలది
వ్వెలఁ, బందిరికిఁ జాల వ్రేలఁ గట్టి,
తే॥ ప్రక్కలను, మల్లికలను దీపములబార్లు
వెలుఁగ, నభినయమున నాటవెలఁదు లాడ,
మేటికోవెల, భీమేశుబోటియెదుట,
జరుపునుత్సవ మానందజనక మయ్యె. 342

శా॥ దాక్షారామమునందు, దేవినవరాత్రశ్రీమహాం బింపునై
వీక్షింపం జని, వచ్చు చూరిబయిటన్ వేగాయమాంబాపురి.
నక్షత్రంబులు వేగుజామునను మింటం బోలె, ఖద్యోతముల్
క్షంబాదు మినుక్కుమి న్కనుచు వెల్గన్ ముచ్చటయ్యెం
[నన్. 3

కం॥ వృక్షంబునఁ బచ్చనిపూల్,
ఋక్షంబులు నభమునందు, నిరులున దివియల్.
క్షంబున మిణుఁగుఱులను
వీక్షించినతఱి స్ఫురించె వేగుంబోకన్. 3

—— దొడ్డమపేట ——

క॥ దాక్షారామముతూర్పున,
సుక్షేత్రము, విజయవిశ్వసుందరవిభునం
రక్షిత, మగుదొడ్డమపే,
టిక్షురసాలాదివనసమృద్ధిఁ దనర్చున్. 34

ఉ॥ గడ్డియుఁ గట్టెపుల్ల, లుదకంబు, సమృద్ధము; తెల్లవారికిం,
దొడ్డిని శుద్ధగంగ; యది తోఁడను బారెఁడుత్రాడు; పంటఁ జె
ర్వడ్డరసాలముల్ దములపాకులు, రాజనముల్, ఫలించు, మా
దొడ్డమపేటలోఁ; గడమతోఁటలఁ బైరులఁ జెప్ప నేటికిన్?. 34

ఉ॥ దక్కనమందుఁ, బాలకులు త్రవ్వినకాలువ; యూర, రాణి ర
గక్కపతిష్ఠ యాగుడితటాకము; గేస్తులయింటికింటి, కొ
క్కొక్కటి, రెండు, మూఁడు మధురోదకకూపము; లేఱు లెండి
[నన్.
నిక్కము, నీటిమొద్దడి జనింపదు దొడ్డమపేట కెన్నఁడున్. 347

చ॥ వలకొడకాల్వ కుత్తరపుఁబ్రక్క దివాణపుటంటుమామిడిమొ
క్కలచెలుతోఁటపశ్చిమపుఁగట్టవఁ జూచిన కేతకీసుమం
బులు వెద చల్లుకమ్మవలపుల్, దనుపుం, గుడిఁ జేరువారినా
సల, వకుళాదిసౌరభముసంగతి, దొడ్డమపేట, సంజలన్. 348

సీ॥ కంకరఘట్టనల్ గలుగుబాటలకన్న
గరుపవీథులె కౌతుకం బొసర్చె;
సుందరసకలవస్తుప్రదర్శనశాల
కన్న, హజారంబె హర్షమొసఁగె;
గౌతమీఘూర్ణనౌకావిహారముకన్నఁ,
గాల్వ సంగడి దాఁటఁ, గలిగె ముదము;
ఆకాశ మంటుమహాహర్మ్యములకన్నఁ,
దాటాకుటింట్లె మోదము ఘటించెఁ;

తే॥ ప్రస్తుతము కాఁపురం బున్న రాణ్మహేంద్ర
పురముకన్నఁ, బూర్వులజన్మభూమి యైన
పల్లె, దొడ్డమ్మపేటయే, యుల్లమునకుఁ
గూర్చె వేడ్కను; బ్రేమకుఁ గొలఁత లున్నె? 349

క॥ పాదంబులు పాతాళస
భోదేశము తేరి, కాద్వీపమూర్తులఁ గొలుతున్
భేదంబు లేనిమతి నా
కాదరు వై యుండు సందు నానంద మిడన్. 350

చ॥ మెలఁకువ, నిద్ర నేవికృతి మే నెటు లెట్టులు మార్పుఁ జెందునో
తెలియును గాని, వింతలకుఁ దొంకి, తదాంతరయంత్రగోళ; మం
దుల నగుమార్పగోచర; మనూహ్యమి, దేకొలముట్లతోడ లో
పలివెలి యంగముల్ నుసుమపాత్రికి నీ వొనరించి? తీశ్వరా.

తే॥ వివిధవిషయప్రసక్తిని వేఱువేఱు
తఱుల రచితంబు లైనపద్యములు కూర్పఁ
బడినవసురాయచాటుప్రబంధమందుఁ
బ్రథమ మిది ప్రశంసాంకితప్రకరణంబు. 351

శ్రీరస్తు

శ్రీపరమాత్మనే నమః

351

వసురాయచాటుప్రబంధము

ప్రకృతిప్రకరణము.

మ॥ అరుదానైకనవీనకల్పనము లేకాంశంబునం గూర్చి, తా
విరచింపన్ శతకాదికంబుఁ, గవిప్రావీణ్యంబు వేనోళులన్
సరసుల్ మెత్తురు; వృక్షపక్షిముఖనానాజాతిభేదంబులన్
బరఁగున్ గోటులు తాదృశంబు; లభవా! త్వత్సృష్టి నెన్నొంతురో.

ప్రభాతము.

శ్లో॥ అరుణకరసహస్రై రంబరం రంజయంతమ్,
ఘటితదళకవాటాన్ ఘట్టయంతమ్ నలిన్యాః,
నిబిడతిమిరరాశీన్ నిక్షిపంతం గుహాసు,
భ్రమహర ముదయంతం భానుమంతం నమామి. 2

క॥ తొగరుంజిగిమయిజాలు,
స్నిగనిగ గలసరిగపూలనీలాంబరమున్,
సొగసుగఁ దాల్చి, యుషగప్రభ
భగవతి, భాసిల్లు మున్న్యుపాసిత యగుచున్. 3

క॥ కమలములకుఁ బ్రాణులహృద
యములకుఁ బన్నయనములకు, నమరించి వికా
సము, ముకుళన మినకరములు
సమకొలిపెను గుముదములకు, జనకరములకున్. 4

ఉ॥ సృష్టిని బుష్టి నష్టి నొనరించుఁ ద్రిమూర్తులయిక్క యామమహో
త్కృష్టపువేలు పీతఁడు; గతించెఁ ద్రియామ; యటన్న భావముల్
స్పష్టముగాఁ, ద్రిభంగిఁ గృకవాకులు గాములతేనిచోఁపుదా,
స్పష్టదిశాముఖమ్ముల నహర్ముఖమం దెలుఁగెత్తి కూసెడున్. 5

ఉ॥ ప్రాణము లేనికొయ్యగడియారము సేయుట మూఁడు గొట్టఁగా
మానవనిర్మితం, బది ప్రమాణమె యంచుఁ ద్రిశుద్ధ మెచ్చున,
త్ర్యానిమిషంబునందె చతురాననకల్పితకాలయంత్రముల్,
పూనెను గొక్కురో యనఁగ భుగ్నగళమ్ములఁ దామ్రచూడముల్.

ఉ॥ కేకులుఁ, గాకకోకపికకీరములుం, జటికాకపోతశా
రీకృకవాకువుల్, భరతభృంగము, లేకముఖంబుగా రొదన్
వేకువ సల్పెడున్, గమలినీఖరభానుకరగ్రహోత్సవో
త్సేకముహూర్తసూచకవిశిష్టతతాదినినాదవైఖరిన్. 7

క॥ జక్కవదారపయిఁ బద్మిని,
బుక్కా గుప్పిళ్ళఁ జల్ల మొరయుతుతూరా
లొక్కొక్క యనఁ, గుక్కుటములు
గొక్కొక్కొరొక్కొ యనియెఁ గొంతుఁగ్రోవులు నిక్కన్. 8

శా॥ నీడప్రోద్భవసంకులారవము లెంతే మ్రోఁగుతూర్యధ్వనుల్;
తూఁడుంబుట్టులపుప్పొడుల్ తనువులందుం జల్లుబుక్కాము; రే
పా డాపాడిలురాగ మంబరమునన్ భాసిల్ వసంతంబు; దం
డాడింపుత్సవ, మబ్జినీరవివివాహాంగంబు వర్తిల్లెడున్. 9

ఉ॥ ఆ వెలుఁ గేగుదెంచునొకవేళను మాత్రమె కాని, తెల్పునే
ఈవతె బంధుమిత్రులసమాగమకాలము నల్లగుక్కుటా?
ఆవిధిఁ గాలవేదు లనునెక్కుడువే? రవి దాని కర్హమౌ
అవని, చాటుకై నడిని, గాకులు వేకువఁ గావుకా వనున్. 10

తే॥ ఆఁతవచ్చిక నల్లి, సాలీఁడు నడుమఁ
కూరుచుండినగుండ్రనిగూఁడు వోలె,
నాకసంబున వేకువ నపరదిశను
బొలిచె, నేణాంకబింబంబు తెలివి దూలి. 11

చ॥ తడవులనుండి గుట్టునను దాల్మిని దాఁకొని యున్నప్రేమ, మ
ప్పుడు వలకాఁకచేఁ గరఁగి పొంగి తనుం దలిమంబు వాపి, నె
వ్వడిఁ బ్రియునిక్కఁ జేర్పఁగనె, బల్లున వేగినఁ దెల్లవోవున
ప్పడఁతుకమోముచాయ, శశి భాసిలెఁ బున్నమనాఁటివేకువన్.

ఉ॥ విన్ననునందనంబునను, వేకువయచ్చరలేమ, చుక్కలన్
క్రొన్ననలన్ వెలుంగుకొనగోరులఁ ద్రుంచుచు, నించువొడిస
జిన్నవిధంబునం బొలిచె నంబుజవైరి బలారిదిక్కునం,
బున్నమ పోయినట్టిపదుమూఁడవనాఁటిప్రభాతపుందఱిన్. 13

క॥ వల్లభుఁ డగుశశితో నిసి
యెల్లను జాగరము చేసి, యిది యలసతఁ గ
న్నల్లల్ల మూయు నిపు డస,
హల్లకములు మొగుడుచున్నయవి త్రొంగితీఁగన్. 14

తే॥ “చందురునితోడ వేడుకఁ జనెను దార;
లంతరిక్షభూసఖ్య మన స్వర్గ; యకట !
నాథుతో నేగుభాగ్యంబు నాకు లేద”
యనుచు నలువాత మూర్ఛను మునిఁగెఁ గలువ. 15

ఉ॥ స్నాన మొనర్చి శ్రోత్రియజనమ్ములతోడఁ బవిత్రగాత్రమిం,
దానిపొలంబుముస్తల మొద ళ్ళగయుం దనుచాళ్ళ మెట్టుచు౯,
జేనను బంతిచల్దులు భుజించెడుశారులయిష్టగోష్ఠు లెం
తే నిగిడించుచుం, బయలఁ ద్రిమ్మరుఁ బొల్కరివేగుఁ దెమ్మెరల్.

క॥ తెగి పోక, కొనలు సాఁగుచు,
మిగులను సుకుమార మగుచు, మేనులు సాగియన్,
సొగసుగ రవగాలులు చ
ల్లగ వేకువ విసరె విరులు లతికల నురలన్. 17

ఉ॥ మల్లెలు విచ్చుకొన్ననల, మావులు ముగ్గినపండ్లఁ, బద్మినుల్
ఫుల్లసరోజగంధములఁ, బుల్గులు శ్రావ్యము లైనపాటలం,
గొల్లగఁ గాన్క లీయ, నివిగో వఱువాతను బెండ్లిపెద్దల
ట్లల్లన రాఁ బొడంగె మలయాచలశీతలవాతపోతముల్. 18

చ॥ నెలఁతను గూడ నెంచియును, నిద్దురమంపునఁ గన్నుమూసి, తాఁ
బలపల వేగ మేలుకొని, చాళిని దత్తఱ మొందుశ్రోత్రియుం
దలఁపఁగఁ జేయుచున్నయవి, ధామమునన్ మలయానిలాంకురం
బులకుఁ జలించుచున్, రజనిపోకకు వెల్వెలవోవుదీపముల్. 19

ఉ॥ కుమ్మరి పచ్చికుండపయి గూటముతోడను గొట్టినట్టుగాఁ,
గొమ్మలలోన దాఁగుకొని కూయఁగ సాగెను, వేకు వాది వృ
క్షమ్ముల జంటలై చెమరుఁగాకులు, కోకిలకూజితంపుగీ
తమ్ముల కంగుదార్లగుచుఁ దాళము వేయువిధంబు దోఁపఁగన్.

ఆ॥ కొసల మంచుబొట్లు, గుచ్చినముత్తెంబు
లట్టు మెఱయఁ, బైని జిట్టిపిట్ట
లూఁగు చుయ్యెలల బహుశ్రావ్యముగఁ గూయ,
రేపకడను దేజరిల్లు ఱెల్లు. 21

ఆ॥ పొడుపుఁగొండమీఁదియడవి, మండెడు నాఁగ,
నరుణకాంతి ప్రాచియందుఁ దోఁచె;
నందుపైని, నింగి నావరించినధూమ
పుంజమో యనంగఁ, బొలిచె మొగులు. 22

తే॥ నిగ్గు లీనెడుసరిగంచునీలిచీర,
యూఱఁ గట్టినతీరున నందగించె,
వెనుక నుదయించి ప్రాఁకుభానునివెలుంగు,
తొదలఁ దుఱఁగలించుకాళాభ్రమాల. 23

తే॥ ప్రాతరుదితార్కరశ్మిసంపర్కమునను,
మణిరుచుల మించుమంచుతుంపరల వఱలు
చిప్పపులువెన్నఁబువ్వులఁ, జెప్పఁగాఁ
ద్రొక్కఁగ బయళ్ళ, మనసు చివుక్కు మనదె ? 24

ప్రదోషము

ఉ॥ మాయలమారివాని కుపమానము సూసరవెల్లి చెప్పుచుం;
ద్రాయది యప్రసిద్ధవిషయం; బుదయాస్తమయంబులందు మిన్
లాయపువజ్రివాహనములన్ నిముసంబున కెన్నొ వేసముల్
వేయుచు నుండఁ జూతు; రవి పేర్కొన రేటికి వానిసాటికిన్?.

చ॥ కనకపుఁగాంతు లీనఁ, బులికాపొనరించినయారకూటపుం
బనఁటులు, గౌతమీమధురవారిపరిపూరితముల్, వహించి మూఁ
పునఁ, గటి, మూర్ధమందుఁ, బదముల్ గలుగల్లనఁ, దారుమత్తకా
శినులు, మనోజరాజునభిషేకకరేణులు సాంధ్యవేళలన్. 26

మ॥ సతతోద్యానవిహారిభిల్లవనితాచారుస్తనోర్వీధర
ప్రతిరుద్ధోరుభుజంగవేష్టితపటీరద్రుప్రసక్తాచలో
న్నతకూటాగతసౌరభాన్వితలసన్మందానిలాంకూరచా
లితగోదావరిశీకరప్రకరముల్ చిత్తంబుఁ బొంగించెడున్. 27

శా॥ తల్లీ! బిడ్డల మేము సంజతతి సంతాపంబునం జేరని,
న్నుల్లోలాత్మకరంబులం బొదివి, మమ్మయ్యాల లూఁగించుచున్,
గొల్లల్లాఁ గలనీపయస్సుఁ దనియం గ్రోలించు చాడించె దీ,
వుల్లాసంబునఁ దేలఁ; బావనచరిత్రోదార! గోదావరీ! 28

సీ॥ మిను వ్రాలుచో నుదీచిని దళుక్కని క్రాలు
మెఱుఁగులతో, నీలమేఘమాల,
యద్దానిక్రింద, దావానలజ్వాలరే
ఖలతోడినల్లనిగట్లచాలు,
దానిముందఱ దట్టమైనకావిరి క్రమ్మి,
యెడములు కబళించువృక్షరాజి,
దాని కివ్వల దృఢస్తంభపాళీశిరో
భాగనిర్మితమైనవారధియును,
తే॥ దానిపైదారి, దిగువ లోఁతైనవారి,
నాయుగతిఁ బాఱునావిరిబండ్లుఁ, బడవ,
లేటిదరికి వేసవిసంజ నేగువారి
కెల్లఁ, గనువిందు, రాజమహేంద్రమందు. 29

సీ॥ గుండ్రనిపెనుగాజుఁగుప్పదీపము వోలెఁ
బశ్చిమాంబుధిఁ దేలుభానుఁ జూపి,
పలురంగు లద్దినవలువచెన్నున, వన్నె
వన్నెమబ్బులఁ గ్రాలుమిన్ను చూపి,

డాఁగినచీఁకటుల్ తల లెత్తుచుందాస,
మసకారుతోఁపులు దెసలఁ జూపి,
నీలాలవలెఁ దేఱి నిర్మలం బగునీట,
విడిసంజఁ గ్రొంజాలుబెడఁగుఁ జూపి,
తే॥ చండకరుధాటి మూర్ఛిల్లుజగతిమీఁదఁ,
జిఱుతకరువలి చలిమిరుల్ చిలుకు చుండ,
నాన లనుతూఁగువేత్రాసనములఁ బోలుచు
గౌతమీతటి, యలరించుఁ గన్నప్రజల. 30

చ॥ పడమరవాలుఁగంటి, తను భానుఁడు చేరఁగ, గావిచీనిపా
వడ ధరియించి, జిల్గునలిపంబు పయిన్ వలెవాటు వైచె నాఁ,
గడపటిసంజ కెంజిగిని గాసెను బల్చనిలేఁతవెన్నెలల్;
పొడమెను జుక్క లంత, వలపుంజిఱుచెమ్మటబొట్టులో యనన్.

క॥ నల్లనినీళ్ళను, గౌతమి
తల్లి, కనులపండు వగుఁ నిదాఘపుసంజన్,
దెల్లనినురుఁగుల విఱుగుచుఁ,
గల్లోలము లుబుకు చుండ గర్భమునందున్. 32

తే॥ పసరుటాకులలోఁ గప్పు వడినపెద్ద
గుండ్రగుమ్మడిపం డెంచుకొండ్రు మదిని,
బశ్చిమాంబుధికరడులు పైకొనంగ,
మాటు వడఁ జూచి మార్తాండమండలంబు. 33

తే॥ తలలు క్రిందుగ గవులఁ మ్రాఁకులను, బగలు
వ్రేలుకొండగబ్బిలములు, బైలు వెడలె
నిరులుతోఁ గూడఁ గడసంజ నెల్లకడలఁ,
దల్లివెనువెంటఁ బఱతెంచుపిల్లలట్లు. 34

ఆ॥ కొండగబ్బిలములు, కుతు కెంజి, పయి తెక్క-
లార్చుకొనుచు డాయ, నలలచేతు
లెత్తి, వానినోరి కిడు నందికగ నీవు,
ప్రేమవెల్లి గౌతమీమతల్లి.

సీ॥ అరచందురునకు సుందరహాససాహసప్రి
ములు ఘటిల్లఁ జలించునలలనలువు,
నలలమీఁదను తళతళలు తేరఁగ, వెండి
జలపోఁత నలుపువెన్నెలల చెలువు,
వెన్నెలలకు నుంత వింతజా దోనగూడఁ,
జదలఁ బర్వినయుఱసంజసంచు,
నెఱసంజ మెలమెల్ల నినువంక దిగఁ జాఱ,
నిజనాథు నలరించు నిసిబెడంగు,

తే॥ నిసి ధరించినసువ్వాకసన్నిలిచీర
కరణి రాణించునంతరిక్షంబుడంబుఁ,
గాంచుచును, జల్లగాలి సేవించుజనులు,
రేయిమొగమున నదియోరఁ బోయఁ గలరె?

చంద్రతారకలు

ఆ॥ దివ్వె యుంచి, గాలిఁ దేల విడిసకాకి
తంపుబుట్ట, చెట్లగుంపుమాటు
నుండి వోలెఁ, జంద్రుఁ డుదయాద్రిచఱినుండి
బయలు ప్రాఁకు, వింత ప్రజకుఁ దోఁప.

క॥ పేదకు సిగి యెత్తుకొనుం
బైదలి యొక్కొకతె చెట్ట పట్టినదానం;

దూఁదివలెఁ దోఁచుశీతల
పాదుఁడు వెలుఁ గొందఁడే కుపాయోగమునన్?

తే॥ కాల మనుకంచరి, చకోరపాళి చంద్రి
కాసుధను జుర్రి సలుపుచొక్కంపువెండి
కంచమును, గాఁచి చల్లార్చి మించు వెట్టె
సనఁ, బొడిచి తేజరిలెఁ బ్రాచి, నమృతరోచి. 39

ఆ॥ కాఁడు చందురుండు, గట్టిగా రుబ్బిన
మినుపపిండిముద్ద; మిన్ను గాదు,
పఱచునీలి-చీర; స్వర్ణాదు లిడువడి
యములు గాని తారకములు కావు. 40

క॥ లోనం బలుమీనంబులు
లీనం బగుఁగగనధునివలెం గ్రాలెం, గో
టానంగోటులు చుక్కలు,
కానంబడ కుండఁ గాయుకౌముది, రాకన్. 41

ఉ॥ తారకలార! తండ్రి మిము దక్షుఁడు చంద్రున కేయుగంబునన్
ధారను బోసెనో, విభునిదగ్గఱ నింకను సిగ్గె మీకు; మేల్!
తూరుపుఁగొండపై నతఁడు తోఁచుడు, దగ్గన లేచి, లోనగన్
దూఱితి రట్టె; పుట్టునగ తొయ్యలికిం బతిపజ్జ లజ్జగా. 42

తే॥ కలువపుప్పొడిగారశర్కరను గూర్చి,
చుక్క లనుద్రాక్షపండులు పెక్కు చేర్చి,
ప్రకృతి సమకూర్చువెన్నెలపాలయనుకుఁ
బాసెముఁ, జకోరములు ముక్కుబంటి మెక్కు. 43

ఆ॥ పిన్న పెరుఁగుఁగడవ; వెన్నెల తక్రంబు;
వెలుఁగుచలివెలుంగు వెన్నముద్ద;
చిన్నిచుక్క లన్ని చిందులు; రే, యూపి
గోవుపాఁడిదచ్చుగొల్లభామ. 44

తే॥ అవనిఁ బ్రాఁకిలి మేలుకట్టుంబరంబు,
చిన్నమటలు గొట్టి నేర్పడ్డచిల్లు లవియ;
యవలివెల్తురు దోఁచుతదంతరముల,
రిక్క లం డ్రరయక విపరీతమతులు. 45

ఆ॥ "జింకపిల్ల గాదు, చెవులపిల్లియుఁ గాదు,
పాలవెల్లి నంటుబాఁకె గాదు,
చందమామలోనికందు, నే ననుకొందుఁ,
బ్రీతిఫలించినట్టిక్షితి యటంచు." 46

ఆ॥ కడుపు నిండ మంచుకాలకూటం బుండు
కడలి గవర, నిన్నుఁ గన్నవాఁడు;
తండ్రిపోల్కి నీకుఁ దప్పునే? చంద్ర! నీ
యందుఁ గందు, నిజము హాలహాలము. 47

మత్త॥ మారుఁ డాడుసిపాయి చందురుమామ, పుష్పడిమాఁదు, కే,
కైరవంపుజజాయి నెట్టన గట్టనం బొనరించి, మొం
డౌరవంబునఁ దేఁటిగుం డెగయంగఁ, జేయు నగాదు, దు
ర్వారుఁడై వధియింపఁ బాంథుల రశ్మిజాలకినిప్పుకన్. 48

వేసంగి నొకనాఁడు సాయంకాలము తెలుఁగు నేర్పుటకై నే నొకపాదిరీవారయింటికిఁ బోయి రాత్రి వేళమీఱి యిల్లు చేరితిని. అప్పుడు నాయాలస్యమునకు వయస్యుఁడొకఁడు హేతు వడుగ నుత్తర మిచ్చినపద్యము.

చందురుమామ మింటను ఘనంబుగఁ గాసెడుపండువెన్నెలల్,
గ్రిందిలుగాతమీనదితరంగలసంగతి వీచుతెమ్మెరల్,
మిందెసఁ గంచు బండలను మేనులు వాల్చుబికాన్లపాటలున్,
ముందుకు సాగ నీక పదముల్, మసలించెను నన్ను మిత్రమా.

క॥ పిండార్లఁ బోసినట్టులు
పాండురచంద్రాతపంబు భాసిల నిలపై,
మెండుకొనె బొంతకాకుల
పిండు లనఁ, బవనచలితవృక్షచ్ఛాయల్. 50

ఆ॥ నిలువఁ జోటు లేక నింగి నేమూలను,
జుక్కలందు నేల కొక్కకొన్ని
వలస వచ్చె ననఁగఁ బొలిచెను మిణుఁగుఱుల్,
మినుకు మినుకు మని తమిస్రలోన.

ఉ॥ చీఁకటిలోనఁ బోయెదరు చేఁపలకుం; గగనంపుదారి నే
యాఁకలు లేవు గాని, యెటు లధ్వ మెఱుంగుట? కొంగలార! మీ
యాకృతి నాకుఁ గానఁబడ; దైన, భవన్మృదులప్రసంగముల్
సోఁకు జెవిన్; బవల్ రవికి జుగ్గెకులాయము లంటి యుంటిరో?

నసకారు

తే॥ మాఘ మాదిగ నాల్గెసి మాసములను
బలుక వలయును, నసకారు, వానకారు,
సీతుకా రని; నస, వానఁ, జేరి యుండు
నెండకా; రిట్లు ముక్కారు నెఱుఁగ నగును. 53

క॥ "చలువలు కడు వెదఁజల్లెడు
నెలవులకును జనక, జనులు నిలఁ జాలరు రాఁ
గలనెలల" ననుచుఁ దెలుపనో,
నలినాప్తుఁడు తిరిగె శిశిరనగమువలనికిన్. 54

క॥ పయిపుట్టంబుల నెడలిచి,
మయిపులకల జన్నిగట్లు మాఘస్నానం
బయి నిలుచునట్టు, లాకం
తయు రాలిచి, నన మొటికలఁ దరువులు పొలుచున్.

సీ॥ అర్కపత్రములు కర్కంధువుల్ మూర్ధంబు
నం దూని నదిఁ దాన మాడువారు,
బృందముండఱ నేఱుపిడకదాళులు పెట్టి,
గిన్నెలఁ బాలు పొంగించువారు,
చేఁ జూపి రవికిఁ, బాసెముఁ జిక్కుడాకుల,
బిడ్డలకును బేర్మిఁ బెట్టువారు,
వ్రతకథల్ విని, మేలు వడయ షోడశఫల
ప్రభృతు లౌనోములఁ బట్టువారు,
తే॥ పొంగుపాల గుస్తెళ్ళఁ ద్రాళ్ళోయువారు,
పార్వఁ గని కేలు మోడిచి మ్రొక్కువారు,
నగుచు రథసప్తమిని, నియమాతివినయ
వేషలై, కనువిందుఁ గావింత్రు సతులు. 5

క॥ వనిచిన పెనుముఖ్ఖులు, ప్రా
చిన మోదుగు, లాకు రాలిచిన రావులు, కా
చినమావు, లాడి యగునా
మనిదోరసిరిఁ బాడుఁ, బంచమశ్రుతిఁ బికముల్. 5

ఉ॥ అంకురముల్, చిగుళ్ళు, పసరాకు, ముదాకులు, పండుటాకులున్
జంకుచు నాలికిన్, నటమునం బొలిచెం, "భువి మృత్యుభీతి స
ర్వాంకష; మెప్పుడుం గలదు; ప్రాయము నమ్మిన మోసపోదు; రో
మాంకుజనంబులార!" యని మాటికిఁ జాటుచు నున్నకైవడిన్.

ఆ॥ ఫాల్గునంపుబహుళపక్షంబుహరివాస
రమునఁ, గడన నగమురాత్రి, వింటి,
మధునిరాకఁ దెలుపుమంగళకాహళ
యులివుఁ, గాళయుక్తి, కోలుతకుహూలువు. 59

తే॥ బహుళపక్షంపుఫాల్గునప్రతిపదుదయ
మునను విన నయ్యెఁ గోలికిస్వనము రెండ్రఁ;
"ప్రజలు! నేఁడు వసంతోత్సవం బొనర్పుఁ;
డామ్రమునుమభక్షణము సల్పుఁ"; డనెడుమాటక్కె. 60

తే॥ వేకువను నెత్తుపాగలమూఁక, గరిడి
రంగము చొరంగఁ బూరించుగాచబూర
తోఁడ నురుదండుకాహళతోఁ ల్కుహూలువు,
మాఘ మేగినతదియ, దుర్మతిని వింటి. 61

తే॥ లలితమధుమాసమునఁ జూతలతలకొనల
వింతగాఁ బుష్పమంజరుల్ వెలికి నిగిడె,
విజయసూచకముగ, ననవింటిజోదు
బోనలఁ, దమయంత నెగసెడుతూపు లనఁగ. 62

క॥ సుమనసగపల్లవతతులకు
సమకూరదు మైత్రి, యనుదు; సహకారములన్;
సుమనసగపల్లవతతులకు
సమకూరమి మైత్రి యనదె సహకారములన్? 63

క॥ రాలిచి, ముదురా కంతయుఁ
దాలిచ లేఁజిగురు చింత, తఱి యిదె గోయన్;
జాల మొనరిచిన రుచి చెడు;
నాలస్యము విషము సేయు నమృతము ననరే? 64

క॥ పూవునకుం శివురున కెం
తో వైరము మావి; నుండ వోకచో రెండున్;
గోవెల తేంటుల కిడెదవు
నీవే సహాపంక్తిం, దింత్రిణీ! వేసంగిన్. 65

క॥ బంతుల సంతర్పణముల
గొం తెత్తి ద్విజుల్ భజింతురి గోవిందుం గడున్;
చింతలం గోవెల తేంట్లు వ
సంతు నుతింతుం గుహూంగుర్ఘుంకారములన్. 66

మ॥ తనుం బట్టం బసివాండ్రు వెంటం బరు వెత్తం, గ్రిందికిన్ మీందికిన్
జనుచుం బేశలఘాత కేసరశరీషంబో యనం, గాలి నూం
దినసేపాళ్ళపుంబాలపెన్బడగమాదిరిం దోంచుజిల్లేడుదూ
దినసన్, భిన్నఫలోద్గతంబుం, గన నెంతే వేడు కౌ వేసంగిన్. 67

ఉ॥ కో యనుకోయిలల్ చెవులకుం, జలదాతపఖండశీతల
చ్ఛాయలు మేనికిన్, విరులు చల్లుసువాసన నాసకున్, ఫల
శ్రీయుతనమ్రశాఖికలు దృష్టికి, స్వాదురసంబు జిహ్వ, కా
ప్యాయ మొనర్చునామ్రతరు లామని తేనినిదాఘసత్రముల్. 68

ఆ॥ మరునివిల్లు తీపి, మలయానిలము తీపి,
మల్లెపువ్వు తీపి, మధువు తీపి,
మావిపండు తీపి, మదకోకిలము తీపి,
మధురతామయంబు మాఘవంబు. 69

క॥ పరిమాణచ్ఛాయాకృతి
పరిమళరసమాధురులను బహుభేదంబై
యరు దగుటను, ఫలరాజను
బిరు దిడిరి రసాలమున కభిజ్ఞులు సుకవుల్. 70

ఆ॥ రసము గడ్డ కట్టి, రసనపైఁ బడునంతఁ
గరఁగి, చల్లగాను గళము దిగును ;
మఱిదిమ, పసిమి, తావి, మాధురి, గలవింత
మంచుఁగరడు, మంచిమావిపండు. 71

ఉ॥ మట్టలు రాలి, కాపుడిగి, మఱింది, విహాయసకాయమానపుం
బెట్టపునిట్టరాళ్ళొ యన నిల్చినకొబ్బరమోళ్లనెట్టెపుం
బట్ట్రులబూలతొట్ట్రాలను, బాలలుఁ జిల్కలు గుళ్లు పెట్టి, మే
ల్కట్టున బొమ్మలట్టు, లటఁ గావలియై కనుపట్టు వేసవిన్. 72

ఉ॥ చేడె, మగండు, వంతుమెయిఁ జిద్దులు ముక్కున నేఱి తెచ్చుచుం,
బాశిదచెట్టుకొమ్మపలవం బదిలంబుగఁ గూర్చి, యంతతో
వీడక, కాళ్ళఁ గుఱింగి, యరవిచ్చిన ఱెక్కలఁ జక్కఁజేయుచుం,
గూఁడదె పన్నఁ గాకిపులుఁగుంగవఁ; జూడుఁడి పేదదంపతుల్.

ఆ॥ నాడికేడమంచు నీడంబు పన్నకా
కోలయుగముగోల వీఱిలుచెవుల
కూఱటగ శుకోక్తు లాదవె, సత్తెచెట్టు
కెలన జామచెట్టు కలుగఁ బట్టి. 74

చ. అఱచుచు జీఱకంఠమున, నార్చుచుఁ జక్కనిరంగుఱెక్కలం,
దఱుముచుఁ గాకిగ్రిద్దల, నిదాఘదినంబుల నిప్పుటెండలో,
నెఱకలు మగ్గునో యనక యేదెసఁ ద్రుస్సలఁ బాల, ద్రోడుఁగొ
బ్బెరతల నిల్చుచుం; గడుపుఁబ్రేమ సహింపనికష్ట మున్నదే? 75

ఆ॥ లేకలేక రేయి చేకూఱునాకూడు
కేగుపెండ్లి నెడలు టెంత? నేఁడు
కుంభకర్ణనిద్రఁ గూరుతెమ్మెరయుఁ దా
మెల్లమెల్ల దీన మేలుకొనియె. 76

తే॥ కొట్ల నింపఁ గోట్లకొలఁది రొక్కము బున్న,
నేమిఫలము, బీగ మెడప కున్న?
జగతి నెందు గాలి సంపూర్ణముగ నున్న,
కదల దేని దానఁ గలదె సుఖము? 77

చ॥ తళతళ వెండికేకులవిధంబున, వెన్నెలలోన మట్ట లా
కులు మలయానిలంబునను గొంచెముగాఁ జలియింప, సందుసం,
దులను దళుక్కు మంచు నెల తోఁపఁగ, నేలను నీడ లాడఁగాఁ,
నెలమి జనించు రాత్రిరి శయింపఁగఁ గొబ్బరచెట్లక్రిందటన్. 78

తే॥ వృక్షశాఖలఁ బలక్రిందు వ్రేలుకొండ
గబ్బిలమ్ములు గఱు లార్చుక్రమము తోఁచు,
వేసఁగిపగళ్ళఁ బన్నిండి విడక జనులు,
విసనకఱ్ఱలఁ గదలించువిధముఁ జూడ. 79

తే॥ జాతిగోలెంబులను దోఁచునూతినీళ్ళు
స్నానమునకును, మంటికూజాలఁ బోయు
నేటినీళ్ళు పానమునకు, నెంతొ చల్లఁ
దన మొసఁగు, మండువేసగిదినములందు. 80

సీ॥ గూఁడుఁదొట్లలలో శకుంతపోతములకుఁ
జెట్లకొమ్మ లుయ్యాలచేరు లయ్యె,
మహితధాత్రీరజోమంత్రవిభూతికి,
వాయసాదులు మోళివార లయ్యె,
ఘాతనిష్కుటతృణద్రుమపాళిసివసత్తు
లకు, డప్పు లయ్యె జాలకపుఁదలుపు,
తెలవారిత్తోఁటఁ బక్షివిడుబాలురకు, దోర
పండుగాయలు జోరుబంతు లయ్యెఁ

తే॥ శాంతు లనునోడలకు, నాతపత్రిచయము
సర్వవిధములచేఁ దెరచాఁప లయ్యె,
మెఱపుదావంపుఁబోఁగ యయ్యె మేఘపటలి,
పిఱా మ్మనుచు హీవఁ దీవ్రఘూషణామరుత్తు. 81

ఉ॥ కాటక మంతకంత కధికం బగుచుం గడుపుల్ దహింపఁగాఁ
బాటకపుంజనంబులవి పర్ణకుటీరము లగ్గి గాల్చె; న
ప్పాటులఁ దీఱనే; చినుకు బంగరు వైనదినాల, నప్పు డా
చోటను గల్గెనో, శరణసౌమ్యుల వారల మొత్తె వర్షముల్. 82

ఉ॥ వేళ యతిక్రమించుటను విస్మృతులొంద్దను గోల పెట్టియుం
"జాలు, మహాప్రభూ! యిఁకను జాలు, సమృద్ధి, సుభోజ్య" మం-
చు, వి
ప్రాళి నుతింప, జారిఁ గొని, సామ్రాజ్యము నంచు మహోన్నదాతయ
క్షేలినవాఁడు వానఁ గురియించెను మూఁడవ తేదిఁ జూలయిన్. 83

శా॥ గర్భస్రావము లయ్యెఁ జిన్నగుడులం, గాదంబినీ! నీకు మా
దౌర్భాగ్యంబున, క్షామముల్ ప్రబలె నంతన్; మాకిఁకన్ క్షే-
మముల్;
స్వర్భూభోగిజగాలు భస్మముగ నల్పం జాలు వేసంగి ప్రా
దుర్భూతం బగుదుర్మతిం, గని ప్రాణ్ణల్ నిండ, మేల్కొల్కరిన్.

క॥ ఖరదుర్మతినామకన
త్సరములనై చాఘతీవ్రతమ తాపంబున్
భరియించి, బ్రతుకుమర్త్యులు,
నరకు గొనదు ద్వాదశార్కసన్నరసనులన్. 85

క॥ రోహిణి, లోకి మొనర్చెను
దాహం; "బత్యుచ్ఛ్రియశ పతనహేతు" వనన్;
రాహువుకిరియు నిను మ్రింగ మ
హాహామికన్ మిహిర! పొంచినది మృగశిర నూ. 86

సీ. పిట్టలట్టుల యిండ్లపెంకు లెగిరెఁ బైకిఁ,
బెంకులవలె రాలెఁ బిట్ట లిలను,
పల్లిఁ బోచ్చెను గొన్నితరు, లుల్కి దాయకు,
నుపతంత్రిఁ బోలెఁ గొ, న్నులకె యెడిరి,
ప్రకటించె నరఁటిఁ రంభారావణక్రీడఁ,
జోడాటఁ సలఁపించె బొండలములు,
ప్రళయనాటకప్రంజవనిక యయ్యె దుమార,
మంగుడాపగఁ దోఁచె నభ్ర మందుఁ,
తే. చుక్క లెల్లను బట్టబాడి, యొక్క పెట్టు
నల్లిన ట్లగునడగండ్లజల్లుతోడ,
గోడలును మేడలును నూఁగు లాడునట్లు,
చండతరభంగి వీవ ఝంఝామరుత్తు. 87
క. శ్రీరామనవమి కే పన,
మారుతవేగమునఁ గూడి మబ్బులు దివి, గ
ర్జారవములతో, మెఱుముల
తో, రుధిరోద్గారి రాల్చెఁ దొలకరిచినుకుల్. 88
ఉ. మించెను మించు, లింటిమటిమేడను వర్షనరాచపెండ్లి వా
ల్గాంటులు, మిర్మిటుల్ గొలుపఁ గన్నుల, మబ్బులు దప్ప లష్ట పి
ప్రంటను ప్రక్కలింపఁ, దనుతాపవధూవరచిత్తతాపముల్
నెంబనె పో, ఘటిల్లె రెయి వృష్టి, కరగ్రహతుష్టి, వేసఁగిన్. 89
చ. కురిసెను వాన, మూఁడు పిడుగుల్ పడె; నుప్పలవారిగొప్పయా
స్పదిగ నగల్చె నం దొకటి; వజ్రికి రాజమహేంద్రమందు మ
త్సరమొకొ? బోధనాభ్యసనధామసు సౌధము వ్రచ్చెఁ గొన్ని న
త్సరములకిందఁ; బౌండ్రికనిశాచరుఁ డంపు మహేంద్రు నక్షి-
యేన్. 90

తే॥ అగ్గి చెఱుగుగాలి, యీనాలుఁ గాఁడాలు
గుండె గొట్టుగాడ్పు, గొంప తేర్పు
చిచ్చుమంట, ఒళ్ళు చీలుచుబిఱ్ఱెండ,
దావపావకము, నిదాఘసఖము. 91

మ॥ కలయస్థంబును ధార వోసి తమ కాకాశంబునన్ నట్టి వా
జలదాలన్ బురుడింప, నైకవిధసస్యంబుల్ ఫలంబుల్ జలం
బులు, సర్వంబిడి భూతతృప్తికిఁ, బొలంబుల్ మాన్పులున్ బావులున్
దలఁపించెన్ గృతవిశ్వజిన్మఘు రఘున్ ద్రాఘిష్ఠపుంబ్రోద్ధులన్.

—• వానకారు •—

తే॥ నీలిమేల్కట్టుఁ దలఁపించె నింగి మబ్బు,
తెరమఱుఁగుదీపమును బోలె ఖరకరుండు,
గాలి చల్లాఱిపెన మయ్యె నేల, రోళ్ళు
చీలురోహిణి చని మృగశిర చేరంగ. 93

క॥ మండెడురోహిణినిప్పుల
గుండమునకు నిండునీటికుం డయ్యెను, గ
న్పండఁగనె, లేడియానల,
కొం డంటినయెండమంట గుంటు నడంగన్. 94

ఆ॥ సన్నచినుకు రాల్చి చల్లార్చె, రోహిణి
మిన్ను ముట్టుమంట, మృగశిరస్సు;
కన్నుబొమ్మసన్న గడగడ లాడించు,
శక్తి యున్నయన్న శత్రువులను. 95

ఆ॥ నీలనీలమేఘమాలమోరిలను, గల
ఘాతఘాతబకవితతి తనర్చె,
నల్లపట్టుసెల్లయుల్లడ, నిడువెల్ల
నమ్మిపూలదోరణమ్ము వోలె. 96

తే. ప్రావృడంగన, కబరీభరమునఁ జెరువు
మల్లెమొగ్గలదండ నా మల్లెసిల్లె,
పల్లబల్లను సీమసున్నంపుగీఁటుఁ
బోలుకెలికొలంకచాలు, కార్మొగులు మొఱ్ఱల.

ఉ. కోవలు, పల్లపుసారలను గుర్రిచ్చినసోగవి దాళ్ళనో ని
వ్రిఁవను భూమిదేవి, బహుకీర్తుల నీలపయోనమాలికల్
శ్రీ విలసిల్ల నిండి నలుగ్రేవను వ్రేలుట గాంచి, యుం చనన్,
దోరిన పోలంగ నుండ నడుము జలిచీమలబారుల దొల్కఁ దిరన్. 9

క. తొలకరిని బంగరులఁ దిరిగి
గలమంపుటాలు వేర గర్త్తము నిలువం
జలిచీమలచాల్తెపమున
నలవడి నలసల్ల నగుచు నా కేర్పడియెన్. 9

సీ. నలకడనుండి దాకడకుఁ బ్రాచిని, భాసురనీలమేఘమం
డలమున ప్రాలుప్రొద్దుకిరణంబులు పర్వటఁ, జిత్రివర్ణమై
యలరుచుఁ దోఁచె నింద్రధనుఃవంద ఘటించినయుజ్జ్వలాస్త్రము
బలెఁ, నొలుకానఁగొఱ్ఱెమ్మెఱుఁగు మధ్యమునందుఁ మొఱసెం—
దళుకు్కనన్. 10

మ. ఘనరాకంగమి కప్పువెండ్రుకలశోభం దూల, ఘంటఘానిలుం,
ఘనకృష్ణస్రకమస్తసప్వనుల స్నేహాసం దలంటుకన్, లస
ద్విసితం బంచితశింజితంబు, చపలల్ రత్నప్రభల్ గా, రసా
విసరాంతంబుగ దిమ్మరించె జలముల్, వృక్షాలఁ గావింబినల్.

తే. పానసోనల మేనులు సాన కుండ,
జను లుచితసాధనంబులు సంతరింప,
ఋతువు మాదిరు లిటు పరిదర్శించె ననఁగఁ,
బలుఁదెఱఁగువింతఛత్రాకములు జనించె.

క॥ సిగ నడియ కుండ, వన్నెల
జిగిపట్టుంగొనుగు లెత్తుశ్రీమంతులటుల్,
గగనమున మొగులుగమిఁ గని,
నిగనిగ ననుపురులు విచ్చె నీలగళంబుల్. 103

క॥ మానుతశిఖను, వారిద
ధారలు నాట్యంబు సేయఁ, దదసూయ బలెన్,
బ్రారంభించె నటింప, మ
యూరతతుల్, వాని మించనో యన మించుల్. 104

ఉ॥ పొదపుగ మీఁది కెత్తి మెడఁ, బుట్టుఁదురాయి చలింప గాలిచే,
గొడుగును విప్పి నట్టు వెసఁగుంచురి గ్రాల మెఱుంగుఁగన్నులన్,
జడిగొనునమ్మదాశ్రుపులజాలున నుర్వినఁ, దెల్పు, గొల్కులం
బడరఁగఁ, గేకి, మేడ నిడె యంబుదసన్నిధి నల్పుఁ గుండలిన్.

మ॥ అనుఁగు న్నీలపయోదమున్ బదల శుక్లాపాంగముల్ చూచి, వి
స్ఫురపింఛంబులు నెత్తి నర్తనము గావింపంగ, నవ్వానిక
న్గొనలన్ జాఱుమున శ్రుబిందువులు పెంటుల్ క్రోలి గర్భంబు దా
ల్చునఁ; జీవంపువిధాన మొంస్త్ర కట నీశుం డేల కల్పించెనో.

ఉ॥ పించెముఁ జక్క విప్పుకొని, ప్రీతి నెమిళ్ళు మహీతలంబునన్,
మించులు కాంచనప్రభల మింటను, నాట్యము సల్పునట్లుగా,
మంచిమృదంగకృత్యమున మబ్బుగమిన్ నియమించి, నానకా
రంచితరీతి సర్వమిఘనాళికి శోభనముల్ ఘటించెడున్. 107

క॥ “ఎప్పుడుఁ గనఁబడనిన్నుల
నొప్పెడు మానిస్పుపించ; మొక్కొక్కయెడన్
గప్పెడు నీతారక,” లను
నుప్పరమును, నిక్కుమెడ మయూరము గేకన్. 108

సీ॥ దీప్రోచ్చహారోర్మ్యపరిప్రణాళీముఖాం
బూరుధారాప్రభిన్నోపలంబు,
గేహాగ్రవలభీసమూహాకీర్ణాపసం
పాతోత్పతత్కణాపహృతతాప,
వాఘట్టితప్రతోళీఘనోభయపార్శ్వ
లఘుఝరీలోలబాలకఘనంబు,
తళతళచ్చంచలాఖేళఖేళద్గర్జాము
కలితప్రగుప్తచతుశ్శ్రవంబు,
తే॥ వివిధసవిధాశ్మనోన్నతోర్వీసమాగ
తప్రవాహప్రకలుషపాథస్తటాక
పతితధారాళధారాప్రభవదనేక
బుద్బుదస్థూలముక్త మిహాప్రద్దువాన.

ఆ॥ వానపేటఁ బడ్డవర్షధారలగుంట
లందు నుబుకునీళు లందగించెఁ,
దులసికోటలొద్దఁ వెలిఁగింప, గుడగుల
వైచి యుంచుపూవువత్తులట్లు.

ఆ॥ పఱప్రఁదామరాకుపై, జలదేవత
మేనఁ బచ్చడంబు వోసిదాన,
వానచినుకు, లంబువాహంబునను బుట్టుఁ
జినుకుఁబూస లనుట, మనకుఁ జాటు.

ఆ॥ తామరాకులం దుదకబిందువులు కంధ
రుండు రాల్ప, మణులరూపుఁ దాల్చెఁ;
నవ్విధంబు, దివ్యుఁ డగుదాతమహిమంబొ,
పావనాత్మపాత్రవరమహిమమొ.

తే॥ ఉక్కఁగాఁగెల దిక్కులు, లోనఁ గాలి
పల్లు నొగ్గుంచె నానసమయమందు,
నీటిబొట్లును గిన్నెల నిలువఁ బోసి య
టాలకిండులు, ముత్యాలుఁ బల్లులట్లు. 113

ఉ॥ గాడుపు పట్టి బనిదొరగట్టినను బనుపానసోనలుం
గూడి, బుడుపట్ట్వగు నుదుఁగను గూడుట, భూనభి సస్యగిన్న గా,
నోడక నాడు దొరుఁడి యున్న సగంబులు, నున్న నేలలుఁ,
జూడఁగ, నోర వానలసముదిను, గొను నెంచుఁ, దోఁచెనన్.

తే॥ ప్రాఁతభిల్లానిమలు చిట్టికొమ్మలసను,
నుతెని నోనపాయలు కోలలసను
బోలె, నగఁబడఁ జూన్నమున్నమునిగ
గంటిగోలు, ముకిళ్లులసను బ్రాఁకనములు. 115

ఆ॥ చిలుకబొక్కఁ బోలి నను బన్నెట్టను
దాళి నానె కినఁడ గాదనోడ
వానఁ బోఁకె, నందె నచిన ముగిపాలు
నన్నెడాలునోలు నాడ్యనాన.

శా॥ నాహాశ్చర్యము నేగనమిశ్రితకీవాహిణులును, మానసఁ
బోహాయలు నిసిలగ్నన యనుగుబద్, సద్యస్థ యుగవాగ్యఁ గను
ళ్లానఁ జిన్నఁగ పిట్ట మట్టినిడి, భయ్యాంబయ్యఁ గ గాండివ;
హా! హా! ప్రిప్రిప్రిబ్రి ప్రిప్రినునాఁ ప్రిద్ది సరిగదుర జానూ.

ఈ దినము నా తప్తనాత్మతియుడి తిరిమనాళ్లని బుధిగుకొంటిని.

1-11-1885 వ ॥ నే నామాంతికటో యు, దుయికనాఁదు కాలువ సముద్రపు

సమిగఁగా, దానిసాముతోనుండి చేలువులోనికిఁ బోవు కాలువదారిని

విశేషముగా సిరి పోవుచుండెను. అప్పు డా చిన్న కాలువనమొదఁ జేరి

బహుజనులు చేఁపలు పట్టుచుండిరి. ఈ సంవత్సరము రాజమహేంద్రవ

రమున నధికముగా విషూచి వ్యాపించి జననష్టముఁ గలిగించు చుండె
ను. ఈచేఁపల యవస్థ యాజనులయవస్థను స్ఫురింపఁ జేయ నీక్రిందిసీ
సము రచించితిని.

సీ॥ మాలఁ ద్రొక్కుడుఁ దాసమై దేవులాడుచు,
వట్టిచేతులఁ గొన్ని పట్టు చుండె;
మునిఁగి నీళ్ళఁ గిరాతి మొలకచన్నులు దోఁపఁ,
బైఁటకొంగునఁ గొన్ని పట్టు చుండె;
మోఁచేతివల సాఁచి వీచి వైచుచు, బెస్త
వాఁ డొక్కఁ, డొకకొన్ని పట్టు చుండె;
నీళ్ళమోరను బొంచి, నిడుపాటిమెడ వంచి,
బకము ముక్కునఁ గొన్ని పట్టు చుండె;
తే॥ నైన సకితిగండము లన్ని గడచి,
చేఁప లెన్నెన్నొ సారణిఁ జెఱువు చొచ్చె;
వేయిమొగముల మృత్యువు వెదకు చున్న,
నాయు వుండినవారికి హాని లేదు. 118

క॥ ఈదుందుభిమార్గశిరము
నాఁడఁ పదియఁ జవితి, భువియొ యాకసమో, లే
యో దినమొ, దేశకాలవి
భేదము తెలియంగ రానివృష్టి ఘటిల్లెన్. 119

క॥ మాదాక్షిపత్రిక నందున,
నేదొంగలో పాఱవైచి రెన్నో నగలన్
భీ, దుందుభివానరెయిన్;
వా దర్థాసువుల కైనఁ, బ్రాణమె గెలుచున్. 120

క॥ పోలున్ రుధిరోద్గారి
స్థిలాలోద్గారి యనుట; నేలయు, నింగిన్,

గోళులు, నేళులు, నేకం
బొలాగునఁ గురిసె వాన, లాశ్వయుజమునన్. 121

క॥ ధారాసారము, రుధిరో
ద్గారిసమాశ్వయుజమున, నఖండతనైదా
ర్వారము, లభ్రము, నిర్గ
ర్జారవఝంఝూతటిత్ప్రచారము, గురిసెన్. 122

తే॥ నభము చిల్లులు వడినట్లు, నాలు గేను
నాళ్ళు, లుఱుమని మెఱుమని గాలివాన,
కార్తికంబునను రుధిరోద్గారిఁ బట్టెఁ,
బంట లని నోటిమోరవి, మంటఁ గలియ. 123

క॥ ఇరుసంజల రాగము పెం
పరయఁగఁ గార్తికమునందు నంబరమునఁ, జూ
పఱకున్ సార్థకనామం
బుర రుధిరోద్గారి యనెడుబుద్ధి జనించెన్. 124

చ॥ వెలుతులనుండి పైపగటివెల్తురు, లోనికి విచ్చునచ్చుపుం
గలువలతోరణాలవలెఁ గప్పునఁ దోఁపఁగఁ, దన్మరందధా
రలో యన వానసోనలు దొరంగునొకానొక పెంకుటిల్లు, మి
క్కిలి శిథిలత్వ మొందియును, గ్రిందికి వాలుప నీడ తెప్పలన్.

సీ॥ శ్రావ్యమర్గళమృదుస్వనమనోహరములై,
యుప్పరంబున మొయి ల్గుఱుము చుండఁ,
చిమ్మచీఁకటిలోనఁ గ్రిమ్మించు లెడనెడఁ
దోతెంచి, కిటికీలఁ దొంగి చూడ,
మర్మరధ్వనులతో మబ్బుపైగాలి, క
మ్మనివానతావి నుస్పనుచు వీవ,

ముత్యాలజాలరుల్ ముసుఁగు వేసినదారి,
నుదకధారలఁ జూరు లొప్పు చుండఁ,
తే॥ బట్టెమంచముఁ, బానుపుఁ, బందిరియును,
జాలరును, దోమతెర, పూలు, మేలుకట్టుఁ,
బచ్చడము, నడపముఁ, గల్లుపసుకటిల్లు,
ముదిత దప్పుల నుండిన ముల్లు గాదె? 126

—• సీతుకాలు •—

ఉ॥ ధారిణి సస్యవృద్ధికి, నిదాఘదినంబుల సేకరించుని,
రారవి లోకబంధుఁ డపు డప్పుడు సర్వము గ్రుమ్మరించి, యి
ష్టారక తోఁమి బోరగిల నుంచుమహాయసపాత్రిమో యనం,
జారుశరద్విహాయస మెసంగు, వినిర్మలమై విశాలమై. 127
సీ॥ తతఘనాఘనకర్దమితచంద్రికాంబువుల్,
వెలిమబ్బుఁబటికచేఁ గలఁక దేఱఁ;
గలుషవార్మలినసైకతసుధాకుట్టిమ
స్థలి, చంద్రికాపూరధౌత మయ్యె;
వలస వోయినకపింజలరాకకల్మిచే,
సుప్రసన్నత సరసులకుఁ గలిగె;
దుర్దినవశత నాథునిఁ గానమిని, సాశ్రు
ముఖి యైనతమ్మి యామోద మొందె;
తే॥ మున్ను దా నీరు మోసిక యున్నఱెల్లు,
సురుచిరంబుగఁ బ్రసవవిస్ఫూర్తిఁ దనరె;
కేయివలెఁ గారుకొనువర్షఋతువు వోయి,
వేసవను బోలుశారదవేళ వచ్చె. 128
ఉ॥ దట్టముగా విశాలసికతాతల మంతటఁ గారు గ్రమ్మి చూ
పట్టెడుఱెల్లు, పూచి మృదువాతహతిం జలియించు టొప్పెఁ, బై

[illegible] తరంగమాలికల్
[illegible] నడిచెన్.

క॥ శర[illegible]
శర[illegible], నదీ
శర[illegible]
శర[illegible] శారదవేళన్. 130

శా॥ [illegible] మీనావళుల్ క౦,
[illegible] వేగం బేగుచున్ మీఁదికిం
గ్రా[illegible] మునికి, వెన్క౦ బాసలం గుంక, యా
గ్రా[illegible] లనన్. 131

ఉ॥ మొన్న[illegible] సంచుఁ, బాలు గో
య[illegible] యబ్బ దయ్యె, నా
[illegible] లిప్డు; హా!
వెన్నల [illegible] జేసిన దీశరన్నిశన్. 132

ఉ॥ [illegible] చిల్కప
[illegible] మిందుదూర్వలం,
[illegible], సంభవజ్జరా
[illegible] కలాపయమ్యె నాఁ. 133

చ॥ [illegible] స్థలిన్,
[illegible] భాసితం,
[illegible] సాంద్రిమై
[illegible] నడిచెన్. 134

తే॥ [illegible],
[illegible],
[illegible] తమునను,
[illegible] గురిసె. 135

క॥ ఇలుముంగిటిపున్నమది
వ్వెలనీడలు, కార్తికమున వెలిజలదార్లక్,
గలధౌతవికచకమలం
బులభ్రాంతిని, వింత, ప్రజకుఁ బుట్టించె నిసిన్. 136

క॥ జనులకు యమసదనమె యీ
దినముల శరణం బటంచుఁ దెలుప ననంగా,
దినకరుఁడు దిరిగె దక్షిణ
మునకుం, బ్రభ దఱిఁగి దివసములు కుఱుచలు గాన్.

చ॥ తఱచుగఁ జూచుచెందొగలతం బిహితం బయి, రేవునందె చూ
పఱకును స్వచ్ఛవారిఁ గన వచ్చెడునిచ్చెఱు వొప్పెఁ బొద్దుటం,
గఱచెడుకోఱ లేనిపులి గా చలి; గావునఁ గప్పుకొన్నదో
యెఱపుఁబచ్చపచ్చడము, నీజలదేవత నాఁగ, సీతునన్. 138

ఆ॥ అక్కఁ డోజ దఱిఁగి యస్తమించుచు నుండఁ,
జీకువాలు వోలె సీతు బలియు;
నుదయ మగుచు నుండ నొదిఁగెడునిరులుఁబో
సురుఁగ వలదె? పెచ్చు పెరుఁగు; నేల? 139

ఉ॥ అట్టిపుశీతబాధ నుదయాచలభిల్లుఁడు లేచి వేకువన్,
జెట్టులక్రిందియాకులముఁ, జెత్తె చెదారముఁ, బ్రోవు చేసి, యా
మట్టున నిప్పు బెటి, చలిమంటకు నూఁడఁగ, ధూమరాశిఁ జూ
పట్టెడుకీలి వోలె, రవి ప్రాచిని దోఁచె హిమానిలోపలన్. 140

ఉ॥ జంపతులార! మీనసమునం దినుమంతయుఁ దోఁప నీకుఁడీ;
కంపిలఁ జేయు మిమ్ము ననకాశము లేశము చిక్కె నేనియుం;
గొంపలఁ దూఱితూఱి వెదకుం బొలయల్కలవారి సీతు; చిం
తింపుఁడి పార్వతీభవుల, నిత్యహిమాలయశృంగధాములన్. 141

మ॥ పదితల లున్న రావణుఁడు, బాహుసహస్రము గల్గు బాణుఁడున్,
మొదవులు వోలె నేనుఁగుల మ్రింగు మహోదరకుంభకర్ణుఁడున్,
మొదలగు రక్కసుల్, భువనముల్ వణఁకించి నటింద; నైన, నెం
త్తని యనవారిని చెన్నరు, మరాగితమూనమ్ణిసి తెత్తించిరన్ :142

కం॥ "బిడ ... సరివిక బతికి నను
నుడికిరి, ... సీతువు, బ్రమాణంబుల్;
పడివేసఁగి వేఁడ్కొ ఆని
యొకనెపమ్, నది ... సాక్ష్య మెటు గ్రాహ్య మగున్. 143

తే॥ పుష్యమాఘఫాల్గునములు మూఁడు నెలలు
న్యవధి యుండెఁగనే వసంతాగమమున
కే మిపుడు ... ... నీవేమి? తెలిసెఁ:
బూ వుగానిది సిద్ధంబు గానలేఁగద. 144

—• మకరసంక్రాంతిపండుగ •—

ఉ॥ చిన్నను, మున్నఁ, బేదకు సుభిక్షముగా నొనరింపఁ జాలు, నన్
సన్నిధి గన్న నీమకరసంక్రమణంబు; బతిఘోరపాతకుల్
చన్న, మొగులు ద్రోణింగి, యట స్వర్గసుఖంబు ఘటిల్లు; గంజి యోఁ
దిన్నగఁ ... జేకుఱనిదీనులకుం బరమాన్న ... నిటన్. 145

ఉ॥ అల్లురు సత్తలిండ్లకు, నమ్మలయిమ్ముల కాఁపుబిడ్డలం,
బిల్లలతోడఁ జేర్పు: ననఁ బెల్లయి? నోభులు గట్టులేఁగలం,
దల్లులపాగు సర్వమును దాఁచఁగ నిచ్చును; బందిశృంఖలల్
సళ్ళగఁ జేయు; నీమకరసంక్రమణంబు మహామహం బహో!146

చ॥ అహిమరుచిన్ గ్రసించి, తలయంట్లతతిం బాగమంచు మించెఁ గ
న్నెర యగు పండుగం బ్రజకు, నింగికిఁ బ్రాఁకునినుండు నిండుచం
దురుఁ బురుషింప, భూరుహతతుల్, సహజాతరసాలసూనమం
జరులకు దానశీలి యనుజాలిని, బాష్పకణాళి రాలుపన్. 147

ఉ॥ వెల్లలు గోడ లన్నిటను; వీథుల ముందు నెగళ్ళు; లిండ్ల నా
కీర్ణను ముగ్గులుం బ; ట్టుపుంగుంజేరిన లసన్నవు బొట్లు, జేగు; జు
త్తుల్లపుం బూసగుల్, పసుపుం బూంతలు, ద్వారములందుం గుంకు-
మముల్;
పల్లెలుం, బట్టణాలుం, గనుంబండువు సంక్రమణంపుం బండుగన్.

ఉ॥ కొమ్మలు చెక్కి మొల్చిరిగి క్రొవ్వుపిశాచేళులుం, జిత్రవర్ణప
ర్ణమ్ములమేల్నుత్రిములు, రమ్యశిరస్త్రము, లూనుతామ్రచా
పమ్ములు, శుభ్రచీంకటికొలం దలంపించుచు, గోపురిన్ యదే
చ్ఛమ్మ చరించు, నీమకరసంక్రమణమ్మున, శౌర్యధుర్యముల్.

చ॥ కడచెను దక్షిణాలయనపుఘాతుకకాలము; వచ్చెం బెండిలుల్,
పసుగులుం, జేయుశోభనపువాసరముల్ గలయుత్తరాయణం;
బెడలెను నల్లభూజనుల కెల్ల ఘుటిల్లినశాకినూ పిఁకం;
గడగుడి జాయం గంటి: మొఱగంటియుగాది శుభాది గావుతన్.

—• 23-10-1882. ధూమకేతువర్ణనము •—

సీ॥ చవలుక్కదారిని జనియెడు కాలంపుం
బొగబండియావిరిపుంజ మనంగ,
శరదృతు విడి గాన, సురసరిత్తీరానం
బూచి వ్రాలిన జెల్లువూ వనంగం,
జనగాడ్కుతోడియుద్ధమ్ముకై పరిధావించు
మందేహు తేజిచామర మనంగం,
బగ్నినీపరిణయపరత వచ్చెడుభాను
ముందు గాల్చెడుచిచ్చుబుడ్డి యనంగ
తే॥ నెసంగి యాందోంకగాం, దూర్పుదెసకు శిరముం,
బడమరకుం దోంక వ్యాపింపం, బ్రాచియందు

వేకువను దోఁచుచున్నది, లోకభీతి.
హేతు వగుదీర్ఘతరధూమకేతు వొకటి. 152

క॥ మినువాఁకఁ దేలుహంసాం
గన, గ్రుడ్డను బట్టి, పొదుగఁగను వాసిపయిం
బానసరం గూర్చుండినమా
డ్కిని, సంతతస్ఫారధూమకేతువు పోలుమా. 153

ఈతోఁకచుక్క నానాఁటికిఁ గాంతియందు క్షీణించుటను గూర్చి వ్రాసినది. చిత్రభానుసం॥ ఆశ్వ బ. ౨ స్థిరవారము.

సీ॥ పరిగృహీతస్వర్ణపంకేజసారితా
ఖండలశుండాలతుండ మనఁగ,
వైజయంతాగ్రదీవ్యత్త్రిలోకైకాధి
పత్యసూచకసితధ్వజ మనంగ,
నుదయపర్కప్రదీపోన్ముఖాయాతమై,
సజ్జస్థితం బైనశలభ మనఁగ,
హిమనామసప్తాగమముఁ దేఁప, నాకసం
బునఁ దోఁచినయిసుక్కపుఱు వనంగ,
తే॥ మొదట నిబిడప్రకాశమై, పిదపఁ బిదపఁ,
బలుచనై, ధూసరం బయి, తెలివి మాసి,
త్రిభుజరూపంబుతోఁ దల క్రిందు గాను,
వేకువను గానఁబడుఁ బెద్దతోఁకచుక్క. 154

1882 చిత్రభానుసం॥ ఆశ్వయుజమాసము, పగలు జాము ప్రొద్దుండగాఁ బడమరఁ గనఁబడుచు వచ్చినశుక్రునిఁ గూర్చి

ఉ॥ వేకువ నేను వచ్చుదెస, నే యాకరుం డొకపెద్దతోఁకతో
రాక యొనర్చెఁ, దన్నె ప్రజ ప్రిబ్బనయబ్బురమునం గనంగ; నా
కాకడ నున్న, గౌరవ మిఁక బ్బ దటంచు, నుపాయశాలినై
పోఁకులయొజ్జ, వింతఁ దనుఁ జూడఁ, బ్రతీచిని దోఁచెడుం బగల్.

—— శిశువు; వృద్ధు ——

తే॥ అంగిరస్సు, గర్భమున జీవుఁ డారఁ బండి,
యిలను రాలును దొమ్మిదినెలలు నిండఁ;
బుడమిసై వెండి నా జబ్బములకుఁ బండి,
దేహమును వీడి, తేజమై దివికి నెగయు. 156

తే॥ అడుగుఁదమ్ముల నంజలియట్లు గూర్చి,
హస్తకమలంబులను వలయంపిఁ జేసి,
మూసి కాటుకకన్నుఁదమ్ములను, బొత్తి
కలను వెలికిలునానెకం దెలియుఁ గొలుపు. 157

కం॥ తలిమంచబునఁ బొత్తుల వెలి
కిలి, వెనుకకు ముందుకును గేలుచుఁ గాళ్ళే
త్తులు గదలుచు నిను, పిథవ
జలనిధి నీఁదంగ నబ్బెనము నల్పు ననన్. 158

తే॥ వెన్నెలను జిమ్మగిల్లుజాబిల్లిమణుల
కీల, లాలను నానెమలేఁతెవాల
బుగ్గలం, గిలకిల వేళఁబోక నగుచుఁ,
గెమనసిపాప హృత్తాపహారి గాఁడె? 159

కం॥ ఊఁయన, నాఁయన, నెన్నో
కాయంబునఁ గిలుగుఁ గదలికల కంమున; కే
యేమాంతరయత్నంబుల
నామాన్పర మొకవు, వేద్య మది యోగులకున్. 160

కం॥ జిలిబిలిపలుకులు నుడి, చేఁ
బులుముకొనినకాటు, కగులుబొ, ట్టికంబున్,
గిలకిలనవు వెన్నెల, వ
స్త్రల మగునీచినుఁగు మొగము త్రాగ చెలిఁ దారయున్. 161

చ॥ బిలిబిలి తేనెపట్టులను జొక్కుచు కమ్మని ముద్దుగారుచుం, గెం
పులతులకించు పన్నిదపు పూవున్, జిగిదంతపుం బాలబుగ్గలున్,
గలువల నేలుకొను చూపుగన్నులు, నల్లని చుక్కబొట్టునుం,
గలవిరి బున్నన నవ్వు పసికందు మోముగం, బలరింపదే మదిన్? 162

ఆ॥ సారహీన మయ్యెనంసారము, ప్రియుం డ బ
టేమొ కాని పూలు గోముచాలునే;
చాలు నీలు తేనె నోరు, కొలుచుకొని నోరు,
బాల సుద్దులు జాలించు మనసు. 163

ఉ॥ చక్కని కొక్కతీర్చె, మా అక్కయ్య పట్టియుఁ బ్రక్కవేలు, వే
ఱొక్కరు ఇచ్చిన నొక్కటియు, నొక్కరు పట్టియుఁ గల్పి, నోటిలోఁ
గ్రుక్కిన, తప్పిదమ్మును క్రొత్తసుర్వెని సంతసంబునన్
గుక్కలు చూచుచూ నిసుగు లాగినఁ, బాలగనె యంతరంగముల్.

ఆ॥ పాలతీర్థకన్నఁ, బటికి బెల్లముకన్నఁ,
బక్వఫలముకన్నఁ, బట్టుకన్న,
పానరసము కన్నఁ, బసిపాపలకుఁ దీపి;
కల్పవాంఛ ప్రియుడ్డ నీకు. 165

ఆ॥ శిల్పములును, సృష్టి, శిశువుల నలరించు;
శిశువుపొత్తు, లలరఁ జేయు మనసు;
నేవి సిరిలోన సౌఖ్యమంగ నంతయు?
శాస్త్రి పంత, పోతి నేత, ముక్తి. 166

తే॥ పసిపాపలమనసులును నవ్వి పోలి యుంటఁ,
బఱపుడాకిలఁ బలకించు, "భాయ" లనును;
సాన్నిహిత్యం బట్టుఁ "బక్షము" కొనును; మధుర
భావనిర్భరములు పాలపాపలకులు. 167

తే॥ దేవునలమారు తలుపులు దెఱచి యుండ,
సర్పకుండు మూయుచోఁ, గండ్రి యూఁగ, వాఁడు
"మూయ కున్న దేవుఁడు పాఱి పోవు" ననియె;
ముగ్ధతాస్వాదుమధురముల్ బుడుతనుడులు. 168

తే॥ పొడిచి, పడమర దెసఁ బొడకట్టు పూర్ణచంద్రు
"బువ్వఁ దిని వొచ్చి, డొక్కాయి, బొబ్బకొత్త
మెల్లుతూ వుంది గాడాది, కదిగో బాట"
యనునపభ్రంశపుశిశూక్తు లమృతరుచులు. 169

తే॥ తోఁకఱ్ఱనుడువుల, నంత మేదో తెలుపుచు,
నడుమ నడుమను దొంటకక, "నాకు రాదు,
నీవు చెప్పు మామా" యనునిసువుముద్దుఁ
బలుకులకుఁ జేసెచినుకులు చులుక గావె. 170

శా॥ బాబీ యటంచును, బాబిగా యనుచు, బాబా, బాబుగా, బాబిగాఁ
డా! బాబాయి యటంచు, బిడ్డపిలుపుల్ నైకంబుగాఁ దోఁచు నా
రాబం బెచ్చుకొలంది; మానసశరీరాలం బలెన్, రాగ మిం
న్నేఁ బొందించు వికారముల్, నుడువులన్ స్వేచ్ఛాగతిం జేష్టలన్

తే॥ తనదునీడను జేతియద్దమునఁ జూచి,
"పండుకోఁ బెట్టు మమ్మ! పాపాయి" ననుచుఁ,
గాళులను బాఱఁ జాఁచెడు పాలపాప
ముగ్ధభావంబు, ముద్దులు మూట గట్టు. 172

ఆ॥ మఱక పసరుటాకుఁ గొఱుకుటఁ గని, "మేఁక
తమ్ములమ్మ నేయు నమ్మ!" యనును;
గాగితమున గీఱఁ గని "దార"మనుఁ; బాల
కందనుడులు భావగర్భితములు. 173

"ఎట్లు లోఁతునీళ్ళఁ జెట్లు పాఁతిరి, తలల్
క్రిందుగా" నటంచుఁ బృచ్ఛ చేయుఁ,
గాంచి వానినీడఁ గాల్వఁ, దండ్రిని బిడ్డ;
శిశువుసంశయములు సృష్టి నిట్లె. 174

ఆ॥ సూర్యుఁ డస్తమించి చుక్కలు గానరాఁ,
గ్రొత్తసినిమసాలగోడ, నప్పుడె
వెలుఁగుమెఱుపుదీపములఁ గాంచి, "యవి పిచిఁ
గనుఁగొనంగ వచ్చె" ననె నిసుంగు. 175

చ॥ కనుఁగొని బాలుఁ డాఁడుఁబసికందును "వీనికి నూడ కుండ గోఁ
చి నెవరు కట్టిరో" యనియె, స్త్రీపురుషాకృతి గుర్తెఱుంగమిన్;
మును, వని ఋశ్యశృంగుఁడు "తపోధనులార! యొకండె నాకు మో
మున, నఱి కెంపుకొమ్ము లెవ మొల్చెను మీ" కన లేదె వేశ్య-
లన్. 176

ఆ॥ బలిమిచెలువములకుఁ బదునాఱు, నఱువది
తద్విరుద్ధములకుఁ దనువు మార్చు;
"మంత్రిశక్తిఁ గలుగు మరలఁ బొల్చితి" వని,
షష్టిపూర్తిమహము జరుపుకొంద్రు. 177

ఆ॥ అఱువదేండ్లప్రాయమప్పుడు, మానవుల్
మృదుపదార్థములను మెసఁగ వలయుఁ;
గఠిన మఱుగఁ జేయఁ గడు పోప దని, యప్పు
ప్రాయికముగ సృష్టి పండ్లు డుల్చు. 178

ఆ॥ పాలపండ్లు లూడి, పడుచుపండ్లు వచ్చు;
ముదుకపండ్లు రాల, మొలవు వెండి;

కోడెకానిజఠరకోశంబు, కను బలి
ష్టంబు: దుర్బలంబు జఠరవహ్ని. 179

ఉ॥ మరణము, నిద్ర, రెండును సమానములు; నిద్రకు చేయువంటి దే
జర, మృతి: కంఠ పుష్టి కడసంత; శరీరము బుద్ధినిద్రవేళ: యీ
శ్వరుడు తన, జీవితకాలము సర్వము నీయగ నేర్పరించె; న
శ్వరుణమునందుఁ గోరుదురు శాశ్వత, శాంతసదానినందమున్.

చ॥ అవయవముల్ వరస్పరము నంటుకొనంగ గిట్టినరబ్బరట్టిర
జ్జువులు నరాలు: వృక్షములకు మొక్కలను శాఖలను శాఖలు; గానఁ; గ
ట్టిని వదు వాటు కొక్కెము, గమనామములఁ దూలును వారివేమను; ల
య్యవసరమందు దండము సహాయము నూతపకాల్, ముసళ్ళకున్

చ॥ కలువము, ముబ్బుతోలుపదుగంపస్తు, ముడిచిన నరికలుబ్బహారను చ
స్తలు, "చివ్రు కూడి చేవ" మాటునకొంకు నశ్యనివస్తు; క్రూరజం
తులకును లోతుపాతులకునున్, వెనుకంజయుఁ, బిక్కజంకుఁగాం
కొలయునిసాహసాంకము, మహాశక్తిబలిష్ఠుఁడగా; లబ్రమ్మ మే.

ఉ॥ చాల ముసళ్ళ కంగమున నత్తుని నస్న ముసుం గిడా; ముసలా
త్తాలపుఁదాళమందు బలెఁ, దక్షిణదీపక దోమ ధ్వస్త్రసంః
దాలములోన వాని కడియాలము తప్పని సాల నరాటకున్
మూలము, చేనఁబట్టి యముపోలికయో యమునుండ దలంచెదన్.

—• పోలములు, పిట్టలు •—

సీ॥ పూవుపిందెల, వేపిలుపొదవ్రుగాయలఁ, గొమ్మ
తోరగి పచ్చగ నున్న మిరపచేలఁ,
దెల్లపూగోలలచేఁడిగె, తొంగి చూచి
నెవసి, వాసన గొట్టుననుపచేల,
గవ్వగుత్తులవంటిపువ్వగుత్తులు పూచి,
గమగమ వలచుకొత్తిమిరిచేల,

మొక్కలై రెక్కొని ముదిరి, తేఁబా కొన
మిగుల గమాయించు మెంతిచేల,

సీ॥ నలుపు జడ గట్టి కాచిన యావచేల,
వట్రనునుగింజ వెన్నిను వరగచేల,
నలుఁదదుబ్బులు పెనఁగొన్న యులవచేల,
లక్ష్మి! నా, నోయుచు నుండె లంకపొలము. 184

గీ॥ చేడియలకాలివ్రేలిపిల్లాడిపిరాఁది
వెండిమువ్వలగుత్తితో నెయ్య మొంది,
యావపలల బొండుమల్లెల ట్లుసపపూలు
నుల్లసిలు మళ్ళఁ, బచ్చలియుల్లికోళ్ళు. 185

సీ॥ తలను సన్నబెజ్జములరవపూఁ జెక్కి
నట్టిమరకతంపుగొట్టమున్న
చిన్నితమ్మికె పుఁబన్నిరుఁగొప్పె, నా
నొప్పె, దొసపతోఁడియుల్లికోసు. 186

సీ॥ కూరపై యుండి యుండి గుణవంతుఁ డైనట్లు,
గొజ్జిగాన్ని చూలుగొన్నయట్లు,
కాలమహిమచేతఁ గాఁబోలు, సయ్యారె!
రాజనంబు లూసరమునఁ బండు. 187

గీ॥ క్రొత్తనిట్రాటి పెనుఁజుట్టుగుడిసెలట్లు,
కోసి పనఁ గట్టి, చేలలో వేసినట్టి
గొప్పవరిపప్పగములచే నొప్పెఁ బొలము,
లూరు చాలక కట్టినయూరవంగ. 188

ఉ॥ ఇంతులనిద్దపుంగురుల కైదసునల్లనిమేనికాంతితో,
నంతము విచ్చుకత్తెరపహాయమున్ తలఁపించెడుపోఁగతోఁకతో,

దంతలమీఁద మేటిరవుతుల్ బలె నిల్చి, పొలాలఁ బొల్చున్నవే
క్రౌంచలఁ గన్న, నాగరులడెంద మమందముదంబు నొందదే?

సీ॥ అభిజనప్రీతిఁ, దోయములతోఁ గేదార
ములఁ గొయ్యగాలున నిలుచునవియు,
నంతరాళమునఁ బాఠీనకీటముల వె
న్నాడి, చిత్రముగ వేఁటాడునవియు,
గడ్డి గాదము మేయుగొడ్డగోదలమీఁద,
హారాళముగ గుఱ్ఱ మెక్కునవియుఁ,
బీలిఱెక్కలకుప్పెకోలలట్టులు, మోపు
మెఱకలై, జివ్వున నెగురునవియుఁ,
తే॥ వెంటులను బట్టి తమలోనఁ గంటు పుట్టి,
కలియఁబడి మల్లయుద్ధంబు సలుపునవియు,
నగుదుఁ, బొలములు నానావిహారములను
నేటిరింతలు చూపఱ కింపు సేయు. 190

ఉ॥ పొంగుచుఁ గ్రుంగుచుం, జనెడుపోతుకరళ్ళకు సాటి వచ్చుచుం,
గ్రుంగిలువేళ నీలలను గొట్టెడునట్టులు, నూఁత వెట్టుచున్,
ఱెం గనుఱెక్కలన్ ముడిచి, జివ్వున పున్వెడుజాలపోలికన్,
ముంగల గడ్డిపిచ్చుకలు ముచ్చటగా నెగురుం బొలంబులన్. 191

తే॥ అడ్డవల సన్ని యొగుబంతి బిడ్డ లాడఁ
గని, యిరుక్వల, నిసి, సంజఁ గట్టి, యచ్చె
యూపు నన, జివ్వ జివ్వన నీడములకు
మొగిచి గఱు, లూరఁబిచ్చుక లెగయుచెంచు. 192

మ॥ చలదీపద్విశదస్వపక్షపుటులై, సంభోగసంవాంఛతోఁ
గలచుంచుంకరణస్ఫురన్మణితముం గావించుచుం గ్రుంగుని

క్కలవింకిం, బలుమాఱు పైకొనుచుఁ జొక్కం బోతు క్రీడించి, మై
పులకింపన్, మెడ మల్చి దిద్దుకొను లావుల్, ముక్కునం బెంటి-
తాన్. 193

తే॥ బురదఁ జలిచీమ లకట! కుమ్మరపురువు ను
దఱిమి, యొడ లెల్లఁ దా మయి కఱచి పట్టఁ,
ఒంచుపుటె వానిపోరాట చటక ముడిపె;
జాతివైరంబు సృష్టి నైసర్గికంబు. 194

తే॥ పచ్చనాకులగుబురునఁ బర్హసమితి,
తొగరుఱిగిపూలచాలునఁ ద్రోటి, డాఁగు,
నీవు తిన దొంగతిండి దానిమ్మకొమ్మఁ;
జిటుపటలు డాఁగునె వేద? చినఁటిచిలుక! 195

తే॥ జామముక్కునఁ బచ్చనిజామపిందె;
గరుడపచ్చలమెడఁ గెంపుఁగంఠమాల;
చిలుక! నీరూపు తీ; పైనఁ జెద్దు చేఁదు;
కడుపుసకుఁ దిను; తునుమ కే కసరు లన్ని. 196

ఆ॥ ఆకులందు నైక్య మందు రెక్కల పక్కి,
పూలఁ గలసి పోవుముక్కుతోడ,
పలితదాడిమీఫలతాఫలబీజర
త్నములఁ జిలుకిముచ్చు తస్కరించు. 197

ఉ॥ చల్లనిగాలి నూఁగుచిఱుశాఖల హాయిగఁ గూరుచుండి నీ
పిల్లలతల్లితో, నగరుఁబిండెలుఁ, బండులు, దోరగాయలున్,
సల్లపనంబులం దినుచు, జామల, మామిడిదానిమ్మనే
రేళ్ళ, నజీవహింసతఁ జరింతువు; ధన్యుమ వీవు కీరమా! 198

క॥ పోలీసుభటులు, గస్తీ,
నీలలమాలుపుల నెట్లు గ్రహింత్రు, తటు తిర్య
గ్జాలము, ధ్వనిభేదాదుల
మూలమునం దెలియు భావముఁ, బరస్పరమున్. 199

—• చటకపరామర్శము. •—

మాచావడిదూలములో నొకపిచ్చుక గూఁడు కట్టుకొని తన పెంటితోఁ గలసి కొంతకాలము నివసించెను. అందుఁ బిచ్చుక కొన్నాళ్ళకుపిమ్మటఁ గనఁబడదయ్యెను. మగది, పెంటి లేక యొంటిగా గూఁటనుండ నోల్లక కొఁబోలు రాత్రులు చావడిగంటసూరు క్రింద నున్న గోడబొమ్మమీఁద విశ్రమింపఁ జొచ్చెను. ఆపిచ్చుక నుద్దేశించి యీక్రిందిపద్యములు వ్రాసితిని. పద్యరచన మారంభించి ముగించునంతలో నది మృతి నొందెను. ఆదినములలోనే మిత్రులై మహాపండితులైన బ్రహ్మశ్రీ ఆకుండివ్యాసమూర్తిశాస్త్రిలుగారు పరమపదించిరి. ఆకాలములోనే యొకవిద్యార్థి విషము త్రాగి మృతి నొందెను. ఈకడపటి రెండంశములు, వేఱొకవిషయము గూడ నిందుఁ జివర సూచింపఁబడినవి. 19-2-16

తే॥ నీలకంఠాభిధానంబు నీవు దాల్చి
యునికి, నీ కయ్యె నతిఁ బాయు టారఁబిచిక;
యైన నవునో పునస్తదవాప్తి, యనకు;
"చీఁక యబ్బుఁ గా, కబ్బదు సిరి" యటంద్రు. 20

ఉ॥ నీవెల దిం దమిం గదిసి, నీడమునన్ నిదురించునీకు, మా
చావడిగంటసూరఁదగునన్నపుబొద్దునఁ గాలు మోపి, యూ
తావుగ నారచిత్రవిధంబునఁ దోఁచుచు, నోంటిఁ గూరుకం
బైనము వ్రాసెనే? యెటులు దాఁచెద నీదురవస్థఁ? బిచ్చుకా

ఉ॥ పాటులు చెప్పినన్, వగపు శాంతిని బొందును గొంతకొంత, య
ప్పాటను నిన్న నూఱడిలఁ బల్కెడు వన్నను, మీకులంబునం
బోటులఁ బాసి గాసిలినపుల్గుల వేసిని నే నెఱుంగ; నే
మాటల గాటపున్నగులు మానుప వచ్చును నీకుఁ? బిచ్చుకా. 202

ఉ॥ గూఁడును, నాలుబిడ్డలను, గోపమునన్ విడనాడి యొంటిమై
నేఁ డిటు లుంట కాదు కద నీ? వటు లైన, శమించుఁ బాప, మా
యాఁడుఁబులుంగు నీకొఱకు నై, యెటు లారట మొందుచున్నదో;
మూఁడుదినుల్ గతించె; నిఁక ముద్దియ ముచ్చటఁ గూడు; పి-
చ్చుకా. 203

ఉ॥ కోపమొ, దైవలోపమొ, యగున్ మఱి యేదియొ కారణం,- బిటుల్
మాపులు జోడు వాసి, బయలం గను మోడిచి, నిల్వఁగాళ్ల
ల్లోపుపుటకుం, హృదీయవిరహోజ్జ్వలకీలిశిఖాలి వేఁడిముల్,
మాపఱకొ నుదుస్సహము; సోలక నీ వెటు మందొ? పిచ్చుకా

చ॥ అడవిని మోసపుచ్చి నలుఁ, డంగడి నమ్మె త్రిశంకుపట్టి, గో
ల్పడి రిపుచేత రాఘవుఁ, డిళాతనయుం దలిగించియున్, నెపం
బిడి పరికించి భర్తృహరి, యింతిని బాసిన ఘోరదుఃఖపుం
గడలి మునింగి; రిం దెవరికై వడి నైతివొ నీవు? పిచ్చుకా. 205

చ॥ వనితయు నీవునుం, బెరట వాకిట, గడ్డియు గాడ మేఱి, ము
క్కునఁ గొని వచ్చి వంతుమెయిఁ గూఁటిని బన్నుట, నెత్తుఁగం-
దులం
బెనుపను, గీటకాదులను బెంటియు నీవును జివ్వుజివ్వునం
జని కొని తెచ్చు, టిట్టి వెస జ్ఞప్తికి రా, నెటు లోర్తు? పిచ్చుకా.

చ॥ కనులకు నిన్ని యాఁడుఁబిచుకల్ గన వచ్చుచు నున్న, వానిలో
గొన వొకదాని నాలుగ; నీకొండవునుం బవ లాడ [illegible]డకాఁ

జని, కడు పోముకొంచుఁ, గుడ్డసంజకుఁ జావడి సేరి, గోడబా
ధ్ధునఁ దల వాంచి, పుత్రగ్రహిం, దుర్లభ మీపవిత్రచర్య ;-
పిచ్చుకా. 207

చ॥ ఎఱకలు మొల్చి, యీఁకతోడు గేర్పడి, కన్నులు విష్ణకందువుల్,
కొఱయెగుబోదలై, వెడలి కూఁ, డీల ప్రాలుడు, నీవు పెంటితోఁ
బఱచుచుఁ దమ్మిఁ గావఁ నిలఁ బై, గఱు లాడ్చుచు సవ్వ చూ-
త్కృతిం
దెఱచెదునోళ్లఁ, మే పిడుసదృష్టము నీకిఁక లేదె? పిచ్చుకా. 208

ఉ॥ నిన్నను నేఁడుఁ జావడిని నీతలదాఁచుట కాన రాదు ; గో
డ న్నిమరింపఁ గష్ట మని, దాపున వే ఱొకపంచఁ జేరితో ?
మున్నుగఁ బెంపుడువారమును మూసిన, లోఁ జొర రాక, దొడ్డిలో
నున్నయరంటిమోకమొవుటోవరిఁ దూఱితో మెచ్చి? పిచ్చుకా.

చ॥ పుడుపులు, గింజ, లేఱుకొని పొట్టను బోసికొనం, బెరంటిలోఁ
దిరుగుచు, మొన్న మీకులముడే సుగప్పు, గ్రొకపాదునుమ్మలిఁ
జగణము గూరుకో విధివశంబున, సంకట మొంచుదాని దు
ష్కరటము పట్టె; నీవె యదిగా వగతుం; దురదృష్ట! పిచ్చుకా.

చ॥ ముదిసి పరిభూపకారభృతిఁ బొంది సుఖించుసుహృత్తుస్వర్గతిఁ,
జదువుచు, జన్వనంబున విసంబు మొసంగినశిష్యుదుష్కృతిం,
బొదలి సమర్థ గా, గ్రిహము పూనినబంధులబాలసంస్థితిన్,
హృది దురపిల్లె నీనిహతి ; నిర్వృతి నొందితె నీవు? పిచ్చుకా. 211

—• షట్పదాదులు •—

క॥ గళే, మాదల, పీ, పెఱకలు,
నలుపు, కడుపు పసుపుఁబచ్చన, జిలుం గెలుఁగై,
వెలికిలి, దానిమ్మసుమ
మ్మల తేనియ, సూదిముక్కుఁబులుఁ గదె యూనున్. 212

ఆ॥ సూదిముక్కుఁబులుఁగు, చూఱ లాడెను దేని,
నీ కిఁ కేది? సీతకోకచిలుక!
మోపి సన్నగాళ్లు, పూవుపూవునను జొ
న్పెదవు తొండ; మేమి నిండుఁ గడుపు? 213

ఉ॥ బాలికతొల్సమర్తతఱి బట్టికిఁ, జిత్రవిచిత్రచేలముల్
దాలిచి, పేరటాండ్రు బలె, ధాతృనిశిల్పముఁ దెల్పుటక్కలం
గ్రాలుచు, సీతకోకచిలుకల్ చనుదెంచెను, నాగగొల్లు మా
పూలవనంబులో మొదటిపూగొల లెత్తఁగఁ, దేనెవిందుకై. 214

తే॥ రేకులను బోలునాలుగురెక్క లెత్తి,
యకరువులయట్టికాళ్లు నవని మోపి,
కొఱలుఁ బసుపువన్నియసీతకోకచిలుక,
లవనిదాదుల, గేలపూలలమినట్లు. 215

క॥ వహావా! విరోధికార్తిక
బహుళేతరపక్షదశమిఁ, బంగుదినమునన్, (2-11-1889)
బహుళశలభసైన్యంబులు
విహాయసముఁ గప్పె, జనులు వింతగఁ జూడన్. 216

క॥ ఈయేఁడతివర్షములకు
సాయక, బీమిమతదండు సమకూరె; నయో!
యీయీతిబాధలకు, నిర
పాయము లగునే యొకింతపండినపైరుల్? 217

తే॥ ధాతననో యీశ్వరనో కాని దాడి వచ్చె;
నొక్కమఱి వెన్క శలభంబు లక్కజముగ;
నప్పు డీక్షించుభాగ్యంబు తప్పె నన్న
వగపు హోఁ, గంటి నేత్రోత్సవముగ నేఁడు. 218

ఉ॥ వెన్ననిశార్ఙ్గమందు, రఘువీరుని ఘోరశరాసనమందు, వే
గన్నలవేల్పునాత్మజుని గాండివమందు, జనించి, శత్రులన్
మున్నుగ నూఁపు మాపి, భువిఁ బూనుఖగంబులు, చిత్రజల్లుగా
నిన్ని తెఱంగులన్ శలభబృందములై వినుఁ గప్పి నిక్కలిన్. 219

తే॥ పసుపుఁబచ్చని, వెఱ్ఱని, పలుదెఱంగు
వన్నెమిడుతలు, లత లల్లుచిన్న దోఁప,
నెగురుచుండంగ నిట్టట్టు, గగన మొప్పె,
నంబరం బౌటఁ జిత్రితం బైనభాతి. 220

తే॥ చిత్రకార్తికి మెండగుజెనలగండ
కంబు లంబులఁ దేలెడుకరణి, మిడుత
పిండు బయ లావరించిన, బెస్తవాండ్రు
పోల్కి, వేఁటాడఁ దొడఁగెను బులుఁగుగములు. 221

ఆ॥ తోలు మోటు వైనదంతటకేఁ, గిటా !
దుస్సహంపుఁబోటు, దోమకాటు;
మనుజసహ్య మగునె? మశకనిట్చొరబాధఁ
దొలఁచుటకును, మందు తోఁపదెందు. 222

క॥ దోమలఁ దొలఁగింపను రే,
యేమందును లేదు తాళవృంతము దక్కన్;
గామను జే నిడుకొని, త
త్సామమునకుఁ జాలనంబు దక్షిణ యిడుఁడీ. 223

ఆ॥ రామచంద్రపురిని దోమలు ముసరంగ,
విసనకఱ్ఱపైకి వెడలెఁ దలఁపు;
వచ్చెఁ దలఁపులోన, వైద్యుతవ్యజనముల్,
గఱులతటతటలను గబ్బిలములు. 224

ఉ॥ పాములుఁ, దేళ్ళు, జెఱ్ఱు, లిటువంటివి దాఁగి చరించుఁ జీఁకటిం;
దా మొఱజోలికిం జనవు, తా మ్మలిగించక యున్న; నక్కటా!
దోమలు బందిపోటుగజదొంగలు; చొచ్చి వెలుంగులోనె యు,
ష్ణేమి తలంక, కొఱ్ఱుచుఁ బయిం బడి దొమ్మి, హరించు రక్తమున్.

తే॥ మాపు నలుబాలుఁ దొగ నుండి, రేపు దాఁటఁ,
దూఁటుపోఁటునఁ దలఁ దూర్పుదోమఁ జూడఁ,
జెఱఁ బడినవాంగ, బోనునఁ జిక్కునెలుక,
బందెఁ బడుగొడ్డు, నిలిచె నాఁడెందమందు. 226

చ॥ పశువుల మేనిశోణితముఁ బానము సేసి మదించి చొచ్చె, దో
మశకమ! సందుమార్గమున మాయలు; తెన్నున నిన్ను బోఁటులన్
విశసనముం బొనర్ప, వల వేసిన లూతను గాన; వౌదు వీ
వశనము దానికిం; దగిలి తయ్యెరి; నల్లదె దాయ వచ్చెడున్.

క॥ చెంపలు వాయించుకొనుం,
"గొంపకుఁ జేరువను నుంచుకో నే కొంపిన్
గం"పని, యుఱఁగ్గె, దోమల
గుంపుం గుఱ్ఱఁగఁ దోలుకొనెడు నెపానన్. 228

క॥ దోమా! యేమే నీ
ప్రేమాతిశయంబు మాచెవిన్? మన్మథుపి
ణ్ణొమ్ముదుగానామృతమున్,
నీమైనదె కాదె గోలలేడుచు? నరుఁడా. 229

క॥ "నే నానెప నీనె; శ్రీ
వానము నా మధురగాన;" మనునది నోలెన్,
మే నెరియఁ గఱచు, గుఱ్ఱని,
మానిసిచెలిచెంతఁ బాడు మశకంబు నిసిన్, 230

ఆ॥ శోణితంబుఁ గ్రోలుసోఁకులబాధ, దం
డకవుఁ బాచి, మునుల నాఁడు ప్రోచు
దయను, మశకబాధఁ దలఁగి రక్షించుత,
రాణ్మహేంద్రిజనుల రాఘవుండు. 231

నలసంవత్సరమార్గశిరశు ౯ ఆదివారమునఁ బుత్రుఁ డీశ్వరప్ర
సాదముఁ జనించిననాఁడు వ్రాసినపద్యము.

క॥ శిశు వుదయం బగు నాఁటికి,
మశకంబులు మూసరు నెందు మాగృహమందున్
నిశల; నిఁక మీకుఁ దొలఁగెను
నశుభము లనునట్లు పిదప నవి గూపత్తియెన్. 232

క॥ చీమలు కదలి, పయోనిధి
లో మొదలం దాఁగి, దైత్యులున్ సుర లత్తన్,
భూమిఁ గన కభయ, మమృతం,
బామరలోకమున కరిగె, హాయిగ బ్రదుకన్. 233

తే॥ బొక్కియయిలు గట్టుకొనుచీమబుద్ధి చూడు;
మొక్కపని నది యిదుఁగొఱక్ చక్కఁబఱుప,
ముక్కునఁ బెకల్చుభూరేణు వొక్కటొకటఁ,
గలుఁగుచుట్టు నీర్చొరదు గోడ గట్టుఁ గట్టు. 234

తే॥ గుత్తపనిఁ, దూర్పుమూలల మొత్తె మొట్టు,
మోఁతలో నల్పుదురు రాకపోకడలను,
తీము తెర కంటెఁ బడె నేని, చిటికె దానిఁ
గలుఁగునకుఁ జేర్చ, నట్టులు కష్టపడును. 235

తే॥ తలబరువుతోడ నెగఁబ్రాఁకుతఱి, నొకప్పు
డాను బడు, నొకప్పుడు తనదుబరువు;

చీమ దాన నిరుత్సాహ మేమి గనదు;
నిండుపూనికఁ దనపని నిర్వహించు. 236

ఉ॥ కంబములోనిమొక్క-చిటుకన్నము దూరిని, బారు దీరి వే
గంబునఁ జీమముక్కలను గ్రాలెడుముక్కలఁ గొన్నిచీమ తే
గం బయికిన్, సడస్య మని కానులకుం బరు గెత్తుపాటువాం
ఛం బలెఁ, గొన్ని వాని గని, సాకలక్రై దిగుటల్, నగించె నన్.

తే॥ రేయి గూడను పగలు విహరించినట్లు
సంచరించెదు, పొట్టకో, జాతిగుణమొ?
జంతువుల కన్నిటికి నాల్గు సహజ మంఘ్రు;
క న్నెపుడు మూయవా సిన్ను? చిన్నిచీమ. 238

ఆ॥ కడమజీవు లొకఁ డొకానొకటిని జంపి,
భక్షణంబు సేయుఁ బ్రాయికముగ;
నదియు నిదియు ననక, యన్నింటిశవముల,
గీము పావనముగఁ, జీమ దినును. 239

ఉ॥ గోడలమీఁద బల్లులును, గొంగళిపుర్వులు, నింక నన్నియో
కూడను బాఁకు; విట్టె యది గొప్పది గా; దెటు పట్టు పట్టునో,
చూడఁగ వింత యయ్యెడును; నంతయు జాఱక పాఁకుచాడెడున్,
నీడలు గాన నౌనిలువునిర్దపుటద్దముపైఁ బిపీలికల్. 240

తే॥ కలసి రెం, డొక్కగతి దివ్వెకడను బాఁకు
కండచీమలఁ గన, వింత గలిగె నాకు,
"వేర్పడనియనుసరణము వీని కెట్లు
గూడె" నని; చూడ, నం దొండు నీడ యయ్యె. 241

ఉ॥ ఈఁగను గండచీమ, మడియించి భుజింపఁ దలంచి పట్టఁగా,
లోఁగక మక్షి, యట్టు లిటులుం బలిమిం బెనఁగాడ సాఁగుటన్.

లాఁగకు లాగ లేమి గని, లాఁతిపిపీలిక తోడు వచ్చి, వే
వేగ కలుంగు చేర్చి చనె; వింతర చీమలదైకమత్యముల్. 242

ఆ: జీవు లెన్నొ కలవు సృష్టిలోపల; నైనఁ
బగలు రేయి యనక, పాఱిలుమాల,
కలఁపు, విశ్రవిరామములు లేక, పనుఁ బాటు,
జంతుయుగము, చీమ సాటెవ్వరుగను. 243

సీ: దారి కాల్వ సాలించి యరుగుచోఁ, దమతమ
గములలోపలనుండి బెదరిబెదరి
తొంగి చూచుచు, బైలఁ దోఁతెంచుచున్న సే
వకులట్లు, లాకాశభాగమునను
గ్రహరాజు క్రుంకుచోఁ గన వచ్చుచున్నవి,
మినుక్కుమినుక్కు మటంచు మెల్లమెల్ల
కొక్కఁడొక్కఁడు గాఁగఁ జుక్కలు; నీ వింకఁ
బనుగుపేకలు సరి పఱచుకొనుచు,
తే: గదులు చేర్చి, సోమరివి గాక మగ్గ
మల్లుచున్నావు; నీకు నియంత యెవఁడొ?
శిక్షకుం డెవ్వఁడో? యింతజిలుఁగుఁబోఁగు
సంజచీఁకటి నెటు గాంతొ? సాలెపురుగ! 244

చ: పలువెలిముండ్లతోడివిటపంబులు, నంతట సాలెగూండ్లు పె
ల్లలమఁగఁ, గాల్వయోర నుదయంబునఁ దోఁచెను దెల్లతుమ్మకు
ప్పలు, చలి ముస్గి, నిక్కి నిడుపాటినరల్, మెయి భూతిపూఁతతోఁ,
జలువముసుంగునం జపము సల్పెడుభూసురవృద్ధులో యనన్. 245

చ: ఒకచిఱుఁదుప్పనుండి మఱియొక్కటి, కిట్టులు తెంపు లేక య
ల్లికగాని, కాల్వకట్టఁ గొఱలెన్ మిహికాస్రపుసాలెప, ట్లటన్

మకరము దాఁట కుంభగను మాఘపుఁబానము లాడి, వార్చి, య
గ్నికులజు, లంగవస్త్రములు రాజిగ నాఱఁగఁ గట్టిరో యనన్.

క॥ నాలుగునాలుగుగా, నిరు
పైలం, గయినన్న వేళ్లమాదిరి నుంగుం
గాళులు చెలఁదికి; నైసం
గాళులకున్ నాలుగేసి కనఁబడుఁ గనుపుల్.

ఉ॥ పన్నినవాగురం బగిలి, ప్రాణముతో నవలం బడంగ నె
న్నెన్నివిధాలఁ బన్నుకొనుసీఁగను బిర్రింగను, విచ్చనోటితోఁ,
గ్రిన్నన దాయ వచ్చి, నిడుకాల్కొనగోర్మొనసూదిపోట్లఁ, దా
ని న్నఱుమాంసలూతఁ గని, నెమ్మది యూఁగెను ఖర్మకోలికన్.

తే॥ ఉఱికి పైఁ, బల సాలెపుర్వాకిసి పట్టి,
యీఁగ నీపుచ్చుక పోవుచో, నెగసి వచ్చి
కఱుదు, రక్తాసిఁ గొనిపోయెఁ గాళ్ల నిఱికి;
జీవి జీవికి నన్నంబు సృష్టిలోన. 249

ఆ॥ సూర్యరశ్మి మెఱయుసూక్ష్మతంతుల నల్లి
వలను, దాన నిలుచు చెలఁదిఁ జూడఁ,
జిత్రవిశ్వ మిది సుచిత్రియి నిర్మించి,
యందు వెలయునీశుఁ డాత్మఁ దోఁచు. 250

ఉ॥ దీపము తేఁగనే తను వహించు నటుం డని, నింపుభీతిచే
వే పసు వెత్తి మత్కుణము, వెంబడి యతం డటు మేను వాల్పఁగా
నే, పఱతెంచి, పైఁ గఱచి, నెత్తురు పీలిచి, బిడ్డుఁ; బ్రాణపుం
దీపియ కాని, నీ! బ్రిమకు దెప్పు నెఱుంగదు దుష్ప్రవర్తనుల్.

చ॥ మొలపున, నింటివా గ్నిమర మేల్కొనకుండఁగ గ్రోచ్చి గోడలం,
గలుములు దోఁచి పాఱుచుచు కన్నపుదొంగలు రాత్రిలందు; న

ళ్లులు, శయనాసనాదులకలుంగులలోనన డాఁగి, నిద్ర మే
ల్కొలిపిమె వింతతస్కరతఁ గోళ్లు నొడళ్లులనల్ల శేవగల్. 253

చ. చులకనఁ బాఱఁ కెదుఁన్, మెఱుఁగునున్నముఁ జేసిన మిద్దెక్రిఁగడెఁన్,
వెలికిలి, పెద్దబల్లు లతివేగమునం, గబళింపఁ బుర్వులన్;
దలఁప మహాద్భుతం; బెటులు తచ్చరణంబులు పట్టు పట్టునో
యులఁ బడకుండ? నీశ్వరునికృత్యము లెన్న, మహేంద్రజాలముల్.

—♦ చెట్లు ♦—

ఉ. వేసవిఁ గాఁగుటూయెలల వేసవ సాఁగుచు, గాలిపాటలం
బాడుచు సంతసంపత్తులవచ్చని మెచ్చులదొంగతిసౌధముల్,
నీడ నొసంగి, యధ్వగవనీపకతిర్యగనీక మొప్పఁగా
పాడువిధాతృధర్మపురుషార్థకశాలలు, వృక్షసాలముల్. 254

శా. గ్రాం తెండన్ శరదాతపంబునను నక్షుల్ వ్రాక్కఁగా, నంతెనన్
శాంతిన్ గాల్నడ దాఁటి గౌతమిని, జేరన్ రాఁగఁ గోప్రాంత, తత్
ప్రాంతంబందు వసించి సల్పితివి తాపం బాఱ నాతిథ్యముం;
దింతాహంత్రికి నీవుఁ బెట్టఁ దగునే చింతాభిధం? దింత్రిణీ. 255

క. మాతాయాత్రజనులకీ
యాతపవర్షార్తిఁ బాపునధ్వాగమ! యీ
యాతిథ్యఫలము నీదో,
ధాతదియ న్నిన్నుఁ బెనుచుపుణ్యాత్మునిదో? 256

చ. తెరపయిఁ దోలుబొమ్మలను, దీపపువెల్గున సూత్రధారి రా
త్రిరేతిరి నాడ్చువేడ్కఁ, బఱతెంచి జనమ్ములు గాంత్రు వింతగాఁ;
గనుడి, చెట్లనీడలఁ బగల్ రవిదీప్తిని గారుడాశ్మభా
సురతృణసాంద్రనందనవసుంధర నాడ్చుచు హాయియల్, గనరో గదా!

బోధనాభ్యసనకళాశాలలో నే నుపాధ్యాయుఁడఁగా నున్నదినములొకప్పుడు దేహ మనారోగ్యముగా నుండి, సెలవు నడుగఁగా, బ్రిటిషి వైస్‌ప్రిన్సిప లంగీకరింపనందున నతికష్టమునఁ గాలేజి కరిగి బ్రకీమేడహాలులోని దక్షిణపుఁగిటికీయొద్ద శ్రమముతో నిలువఁబడి యధికారినిర్దయత్వమును దలంచుచు నా కెదురుగా నుండి కన్నుల జల్లఁదన మిచ్చునరుణశిరీషచ్ఛాయామృతము నీక్షించి రచించినది.

చంపకమాలిక.

అరుణశిరీష! నీబటువుఁబోదలనుండలిరాకుజొంపపున్
పురటులఁ, జల్లగాలి మొయి సోఁకఁగ వీచుచుఁ, గన్నుదోయిఁ దృ
ప్తమరకతకాంతిపూరము నుదారతఁ జిల్కుచు, నన్ను గ్రంథమం
దిరమున సౌధపాళి నడఁ దేర్చితి రుగ్ణు; మహోపకారకా!
నరులకు నున్నతస్థితి మన స్సుపలం బగుఁ బ్రాయికంబుగం;
రువర! యెప్డు నీదుసుమన స్సతిపేశల; మీవసంతపుక్
రులను నిట్లు వర్ధిలుదు, సేవను దర్శనమాత్రఁ దీర్ప కక్
రి గొనునాకు; నీజనకుదీనదయాళుత నిన్నుఁ జెందెనో;
నరులకు భాష వేఱు పడినం గనుపట్టదు సానుభూతి" యం
రరు; తరు వీవు: నేనరుఁడ; దుస్సహబాధ మదీయ, మేగతిం
రఁ జెనో నీయెదం? జెఱిసగంబుగఁ జె, ల్పెఱు, పున్నకద్రుమకే
రముల నీవిరుల్, పనసుఁజాయలపల్లవపాళిఁ దోఁచి, నా
ంటి సెమకన్నుదోయి ఘటియించెడుఁ జల్లఁదనంబు; నంతమ్మొఁ
నుఁ దాము వేచి, కోకిలముఁ, దఘుకపక్షియుఁ, గీరశారికల్,
నతఁ బల్కరించు, మది చల్లగఁ, న్వాత్సహావాసు లౌట నక్;
సెమ! నీదుసచ్చరిత దిద్దును గా నుపకారశూన్యులన్. 258

మ॥ అకటా! నేరేడులార! మీదెసకు నేనత్యంతము న్గుందెదన్
వికటంబౌ దళియీయమునింశిగమికిన్ మీపాట్లు లే; నొంగదా;
యకృతజ్ఞుల్, ఫలదానశీలురను మి, మ్మశ్మాదులం గొట్టిరే?
సుకృతుల్, కష్టముపాలు కావుటకె యీతక్షోణిస్థలిం బుట్టుటల్

దీనికి సంస్కృతము.

శ్లో॥ జంబూద్రుమా! హతవశాంప్రతి వో ఽతి దూనో:
న ప్రేక్ష్యతే నికటముష్టిషు కష్ట మీదృక్;
నిఘ్నంతి వః ఖలజనాః ఫలదాన్ శిలాద్యైః;
లోకే సతాం భవతి జన్మ బత శ్రమాయ.

పై తెలుఁగుపద్యమునకు, రాజమహేంద్రపురమున యూనియన్ హైస్కూలుసంస్కృతపండితులౌకుండి వ్యాసమూర్తిశాస్త్రులుగారు

శ్లో॥ జంబూభూమిరుహా! బతాహ మధికం శోచామి వో దుర్దశాన్
కింపాకా నికటస్థితా నదధతే యుష్మాక మీదృగ్దశాః
అశ్మాద్యైః ఫలదాయినః కిమనఘాన్ నఘ్నన్ కృతఘ్నా న వో;
దుఃఖాయైవ పరోపకారనిరతా, జన్మాప్నువంతి క్షితౌ.

ఆర్ట్సుకాలేజీలో వర్నాక్యులర్ సూపరింటెండెంటు వావిలాల వాసుదేవశాస్త్రులుగారు.

శ్లో॥ జంబూవృక్షా, బత భవదవస్థా న్నిరీక్ష్యాతి దూయే;
యేనాశ్మాద్యై రకృతమతయో ఘ్నంతి వో దానశీలాన్;
యుష్మద్భిన్నం సహి నికటజే దృశ్యతే ముష్టిపుంజే;
ప్రాయస్త్వేవో భువి సుకృతినాం క్లేశ ఏవానుభోక్తవ్యః.

పై కాలేజీ సంస్కృతపండితులు కస్తూరి శివశంకరశాస్త్రులుగారు.

శ్లో॥ అమృతరసశాలి జంబూతరవః కుజనావళీకృతాం బాధా
మనుభవత భవతి మహతాం పరబాధా నాస్తి జగతి నింబానాం.

మ॥ అనుఁగా! యీశ్వర! రామచంద్రపురధాత్రీరామమధ్యస్థర
థ్యను జంబూతటి, కేసరలం బ్రసవ మొందం, దత్ఫలంబుల్, ఘనా
ఘనయోగంబున సంభవించుకతనం గాఁ బోలు నీపోల్కి నాఁ,
దనరారెన్ హరినీలగోళకమిళింద వ్రాతరమ్యాకృతిన్. 261

మ. సరసాగ్రేసర! రామచంద్రపురిజస్థార్ రామలింగేశ్వరా!
పురబాహ్యంబున నున్న నేరెడులు, నీపోల్కిన్ సదా నమ్రితం
బరమాతిథ్యము సత్ఫలాదుల నిడుం బాంథాళికిం జేరరా;
గురులో, శిష్యులొ, నీకు నవ్వి? తెలియం గోరెన్ వసుం; దానతీ.

మ॥ ధన మెం తున్నను, దాతలైనను, జమీందారుల్ మహోద్యోగులుం,
జనసామాన్యులలోని దాతలకు నెంచన్ సాటి రారే కదా;
పనసల్ మావులు, నారికేళములు, లేవా పండ్లతో బాటలో?
ననుఁగా; యివ్వి ఫలించు నేరెడులతీరా? రామలింగేశ్వరా! 263

తే॥ భూమనోజ్ఞావిహారకుతూహలమునఁ, (22–2–1918)
ధారణాబ్దంబునందు, గోదావరిపయి
సబురు నల్పిననాకృతిచంపకమునఁ,
జిన్న లేరు; కాలేజిసీమచింతలార! 264

తే॥ ఇనుపపట్టాలయీవెలుఁగిప్పుడు గాని,
సొగసుగాఁ గత్తిరించినసిగల, నాఁడు,
బాట నీరుకాలువలట్లు, మీరు రక్ష
సేయరే కాలేజికి? సీమచింతలార! 265

తే॥ బోధనాభ్యాసనపుబడి, నేం దొకప్పు
డిందు నిలుకుట, మీమైత్రి హెచ్చె నాకు;
నెంతబలఁగంబు మీది నాఁ; డిపు డిదేమి,
యింత క్షీణించితిరి? సీమచింతలార! 266

తే॥ ప్రాఁత కాలేజివ్మృతి కానవాలు గాఁగ,
నీడ, నాకొక్కఁ జాడాడ, నీడజముల,
కజముల, కజసౌ మిటఁ బ్రౌజ, కతిథిపూజ
నేయ, మిగిలితి కే! సీమచింతలార! 267

తే॥ ఉత్కటం బగుబంధువియోగదుఃఖ
మొదవ, జడ లూని, కొందఱు వోగు లగుట
కలదు; మీ రట్టుకాదు గా; తలలు పెరిఁగి,
యింతగా మాఱితిరి: సీమచింతలార! 268

తే॥ మజ్జు లున్నవి; నేరేడుమ్రాఁకు లున్న;
వెజ్జదిరిసెను లున్నవి; యెన్ని యున్నఁ,
గన్న మీమీఁదఁ బడెఁ దొల్తఁ; గాన, నాకు
స్నేహ మెచ్చు మీచో; సీమచింతలార! 269

తే॥ శ్రీమికిఁ, గాలేజవెనుకవసారగదని,
లేదు పంకా: య టన్న వెల్తిని దొలంచి,
నాకు ననవీనసలు వీచుమీకు, నే ని
తాంతముఁ గృతజ్ఞుఁడను; సీమచింతలార!

తే॥ ఓ. జె. కూల్డ్రియిదయను, గాలేజి కేను
వచ్చి, వత్సరత్రయము కా వచ్చె; నైన,
ముచ్చటింప మున్నెన్నఁడి; ట్లిచ్చ యున్న,
స్సద్ది విధిహస్తగత; సీమచింతలార! 271

తే॥ రాజకీయకళాశాల, రాణ్మహేంద్రి
మందుఁ దెలుఁగొజ్జ వసురాయఁ డష్టకంబుఁ
గాను కిడెఁ గొండి; గౌతమీకంకణార్ద్రి
శిఖరవీజనములు! సీమచింతతరులు! 272

బాదాము.

క॥ అంతస్తులుగాఁ జుట్టు స
మాంతరముల నాకులొమ్మ లడఁగెను బాదా
మెంతో సుందరము, మరు
ద్భ్రాంతం బగుచోఁ, దదన్యతరువులకంటెన్. 273

క॥ పూచినదాడిమ యదిగోఁ;
జూచియ తీఱ వలె దానిసొగ; సెట్టినిపూ,
లేచినరివటలకెంజిగు,
రాచిక్కనిపసరుటాకు, లందపుఁబిందెల్. 274

క॥ పరిపాకదళితదాడిమ
తరుఫలబీజాళి, సుస్మితప్రియబింబా
ధరవీటీరసరుచిభా
సురరదపంక్తిని విరించి చూచి సృజించెన్. 275

ఆ॥ పచ్చనాకు నూఱి, పారాణి వెట్టినఁ,
గెంపుఁజాయ పట్టి, యింపుఁ గూర్చుఁ;
బచ్చలోనఁ గెంపుఁ బ్రకృతి యేగతి దాఁచె?
సృష్టి నెఱిఁగి యెవఁడు చెప్పఁ గలఁడు? 276

క॥ కలభమునకు నిరుగెలఁకుల,
సెలవుల మొలకెత్తు తేఁతజిగిదంతములుం
బలెఁ, గొబ్బెరగున్నకు మ
ట్టలసందునఁ దోఁచె నిరుగడం దొలుబాళల్. 277

ఆ॥ పచ్చిదోరపండ్లఁ, బ్రథమ మాకుంబచ్చ,
యిరుదెఱంగు లైనయీఁతచెట్లు;
నడిమి దెఱుపు, కడది నలుపు చిట్టిని; పెద్దఁ,
బసుపుఁబచ్చ, యెఱుపు; బళిర! సృష్టి. 278

క॥ చిట్టీతకు నేరేటికిఁ
జుట్టజెక మదేమొ, వానిసూనులమేనల్,
పుట్టినపుడాకుఁబచ్చన,
నట్టీడున నెఱుపు, ముదిమి నలు, పెట సృష్టిన్. 279

ఉ॥ పాలును నీళ్ళు మిశ్రమగు పాత్రను, నీరముఁ ద్రోసి, క్షీరముం
గ్రోలుమరాళమున్, కవివరుల్ కడు మెత్తురు; కర్మలంపుఁగీ
లాలమునం గ్రహించి విమలంబును, రుచ్యఫలమ్ము నైశ బుం
జాలునరంటికె, చె నది శ్లాఘ్యమె? యహార! స్వనామపక్షతల్.

క॥ అళికిం బిల్లలు, పీఁపు వి
దళించుకొని వెలలు, టమ్మతం బని కనుచో,
గెల, నేఁడు మా పెరంటికి
పళికిం, బ్రాదుర్భవించెఁ దత్సామ్యమునన్. 281

క॥ కుఱుపున భృగుకులుఁడు, గుహా
దరమున్ మాంధాతృకచులు, స్తంభము నరకే
సరి వోలె, నరఁటిబోదియ
పొరలం బెకలించి, నడుమఁ బూ పుడయించెన్. 282

క॥ ఏనుంగు, పుష్కరంబునఁ
బూసినశోణారవిందముకుళము తలఁ పౌ,
సీనినబొంతనఁటికిఁ దాం
డానం గొన వ్రేలుపెనునవం గానంగన్. 283

తే॥ పుచ్చియె దాఱు నల మైనబోదెపొరలు,
నీడ దేరెడునరఁటితుండెమున, గొలువు
దిండు సేయరె నైదాఘదినములందుఁ,
జలువగాను దోడు దానఁ గోమలత యున్న? 284

తే॥ మారుతుండవ నైన, దగునె దుర్మార్గ మింత?
నీమహాబలవిఖ్యాతి నిందితముగ,
నష్టకోఁ బిల్ల, లనఁటిఁ జక్కఁడి, తీను
తరుణమున, పోకుదయ్యామా! కరుణ దొఱఁగి. 285

క॥ నాముద్దుఁగానుపుఁబూనె
మోమ్మముం, దుమ్మెదలు నెమ్మి ముద్దాడుఁగదా!
తా మెఱిఁగి నరులు ధర్మము,
హా! మెడఁ దునిమెద రిదేమి? యనుకొనునో లతల్. 286

క॥ "గోముఖశార్దూలంబులు
నూ మానవు; లస్మదీయసూనుల, నకటా!
మాముం దె చీల్చి తిం;" డని,
భూమిజలత లేచ్చఁ, యన్నవోయి సొసమిసన్. 287

—♦ చెఱువు ♦—

1892 సం॥ రామచంద్రపురముతాలూకా ఆలమూరులో సబురిజిస్ట్రారు ఆఫీసుక్లర్కుగానున్న మదీయానుజునిఁ జూడఁ బోయి యక్కడకుఁ జేరువనున్న చింతలూరుగ్రామము బంధుదర్శనార్థమరిగి వచ్చుతరుణమున రచించిన పద్యములు.

ఉ॥ ఎక్కడఁ జింతలూరిచెఱు? వెక్కడ నే నిపు డేగునాలమూ?
రిక్కమలంబుతోఁ జెలిమి, నెందనుకం జను దెంతు? తుమ్మెదా!
"చెక్కులు గల్గ, నెంతదవు? జీవ్వన వెన్కకుఁ బోదు" నందువే,
నక్కట! "దారి తప్పి తిరుగాడెదొ తుప్పల" నంచుఁ గొంకెదన్.
ఉ॥ ఎక్కడ జాడఁ గట్టితివొ యీవెలిదమ్మిని నే గ్రహించుటన్?
విక్కుచు వెంబడించి నను వీడవు; చోరునిగాఁ దలంచితో?
గ్రక్కునఁ బొమ్ము; నీకు నిటఁ గల్గుస్వతంత్రతకన్నఁ, దుమ్మెదా!
యెక్కుడె నాకుఁ గల్గు; వినవే! వనరాయుఁడ, నేఁ గవీశుఁడన్.

ఉ॥ చక్కనికాంతి, సౌరభము, సాంద్రమరందము, సౌకుమార్య, మిం
దొక్కఁ డొకండె చాలుఁ గవియుల్లము నాఁచికొనంగ; నన్నియుం
దక్కువ లేక యున్ననిను దారిని గాంచి, గ్రహింప కేఁగ, నా
కక్కట! శక్య మౌనె? విజితాఖిలలోకమ! పుండరీకమా! 290

సీ॥ కచ్చితం బగునంచగఱులకుంచియచాయఁ
గచ్చుదొంతర యెంతొ మెచ్చు సేయఁ,
గొనల ముత్తెములు సుటినగుమ్మతీలకు
చ్చులు వోలె, నకరువుల్ సొంపు మీఱ,
విడికెంపుఱాలు దాపినకుందనపుసుంద్ర
దుద్దుమూదిరి, మిద్దె ముద్దు గులుకఁ,
బసిఁడిపిస ళ్లంటుపట్టెడకడలక్క
తెలివిఁ, బుప్పొడిలోనఁ దేఁటి దసర,
తే॥ నఖిలమానోజ్ఞకముల కేకాస్పదంబ
వైననిన్ గాంచునపుడు, మే లైనపంక్తి
లోన మే లేర్చికొనఁ బూనువానిపోల్కిఁ,
బుండరీకమ! చపల మౌ చుండెఁ జూపు. 291

ఉ॥ కమ్మనిటార్లతోడఁ జెలికారము హెచ్చి, కొలంకులచ్చి, బల్
తుమ్మెదనాదు గ్రమ్ముకొనఁ, దూం డ్లనునేకులతోడఁ దంతున
గ్గ మ్మనుసన్ననౌ ల్వడికి, కాఁడకదుళ్ళను బోసె నాఁగ, సం
దమ్మగఁ గాన వచ్చె వెలిదామరమొగ్గలు, ప్రొద్దుగ్రుంకఁగన్.

చ॥ కలకల నవ్వుకల్కి తెలిగన్నులడాలు హసింపఁ జాలు మే
ల్వెలివిరిదమ్మిపూలు కనువిం దగుపల్లముకుత్తిచెర్వునం,
గలగొడుగాకులం జినుముకాఁడల, బంగరుఁబిచ్చుకల్ నిలన్,
"మొలచెనొ పైఁడిదామరలు మొగ్గలతో" నని, తోఁచెఁ
బ్రొద్దుటన్. 293

విరహాశరనిధి నీఁదెడుతరుణులను వ
శించువెర వాత్మ నెంచి, నిర్మించుకొన్న
సూనధన్వునిబంగారుదోనె గాని,
కాదు కా దిది కేతకీగర్భదళము. 294

పసిఁడిగేదంగితీయనిపరిమళమున,
జలరుహంబులచల్లనిసౌరభమున,
ఘ్రాణతర్పణ మొనరించు గంధవహుఁడు,
సంధ్యలను జెర్వుకడఁ గూడుజనుల కందు. 295

పచ్చపట్టుకాంతి పై, వెలిపట్టుజా
లడుగుకెలన, నీనె లంచుచుట్టు,
నడుమ నాళ, మొప్పునళినిపెన్పటువాకు,
కొలఁకులచ్చివిచ్చుగొడుగు, ఛత్రము. 296

రవలు, ముత్తియములు, పాదరసము, కప్పు
రంపుబెత్తులు, సరిగఁ దలంపు వచ్చుఁ,
నాలన వేర్వేఱుతామరాకులను, వివిధ
గతులఁ దులకించునుదబిందువితతిఁ గనఁగ. 297

స్థానభేదంబుచే నవస్థావిశేష,
మావహిల్లుచు నుండును జీవులకును ;
జెఱువుకలువాకుపై వానచినుకులకును,
దామరాకునఁ బడువానితళుకు గలదె? 298

ఎఱ్ఱగలువలచేతను నింపు మీఱు
చెఱువునకుఁ, దెల్లగలువలకొఱఁత దీర్చె,
నీళులను దేలునాకులఁ గాళు లూని,
నిశ్చలధ్యానపరత నుండినబకములు. 299

— గోదావరి —

తే॥ జనుల దేహాత్మమాలిన్య, మనుదినంబు
నీవు లోఁగొనుదానవు గావె? జనని!
గౌతమీ! దానికతమునఁ గాఁ దలంతు,
నలుపుగనను దావకీనతోయముల కసలు.

క॥ దరిసెనపుంబువ్వు భక్తిని
దరిసించెద నందుకొనుము దయ; గౌతమి! యూం
తర మగునీమూర్తికి నిది,
హారు వసుకస్తావతంస మయ్యెడుఁ దల్లీ!

క॥ మిన్నాగడపలు దాలిచి,
కన్నుల కింపగుటఁ జూచి కాంబోలు, నటుల్
మన్ననుఁ జెన్నారె ననన్,
సన్నసుకను నీటియలలజాడలు పోలిచెన్.

క॥ తల్లి తలరుద్ద రాఁ, బసి
పిల్లలు పరు వెత్తునట్లు, ఫేనముతో నీ
కల్లోలము తేతేరఁగఁ,
దల్లడపడుమమ్ముఁ బట్టి తల నూటుదు గా.

సీ॥ ఘాతనానాతపస్త్రాత మాకస్మికా
యాతమై వాతము స్సనుచు వీవఁ,
జాలఁగా, నాన కల్లోలినీవీచికా
మాలికాపాళి నుయ్యాల లూఁగ,
త్రై.సగోత్ర.ప్రవిత్రీ.పణోత్రి స్తవా
తూలశీతాంబువుల్ దొప్పదోఁగ,
"నీరము జేర, దేదారి? గోదావరీ
వారి లోఁ" తని, నావవారు బెగడ,

తే॥ గుండె జల్లు మనంగ, గగ్గోలు పడుచు,
నోడలు వడవడ వడఁకంగ, నడలు బొడమి,
మేటిగండంబుఁ జిత్రాంగిమేడఁ గడచి,
దరికిఁ జేరితి మిరులులో దైవకృపను. 304

చ॥ మగనికి దీనికిన్ సవనసమాగమవేళ యటంచు, నైజపు
న్నగ లెర విచ్చె భూమినతి నాఁ, గనుఁబండువు లౌచు, నొడ్డున
న్నిగనిగలాను చేలు, తనసీమఁ గుత్తుకబంటి ముస్తి పై
నగపడఁగా, స్వభానునభమందును గౌతమి పొంగె రమ్యమై.

క॥ తల్లిని నెన్నాళ్ళకో కను
పిల్లలయుల్లములు వోలెఁ బెల్లుగఁ బొంగెం
దల్లియొడిఁ దాఁకె సూతులు,
కల్లోలవతీమతల్లి గౌతమి రాకన్. 305

గౌతమీమహాజలమహిమానువర్ణనము.

(చంపకమాలిక 304 పాదములు)

ఎలమి శరాబ్దభాద్రపదకృష్ణచతుర్దశినాఁడు, § పద్మినీ
కలనపుఁ దప్పకై యపరకాంతపదంబున వ్రాలుభానున
గ్గల మగురాగముం, జూడుచు గౌతమి యన్ ఘనదర్పణంబులో
పలఁ దిలకించుచుం, బలిదపై ఖరి నారయఁ, గోటిలింగముల్ *
గలదిశ నద్దగట్టుదనుకం జని, క్రమ్మఱి వచ్చుచుండ, రా
చిలుకగుబ్బాల నెక్కి, తన చెల్వయుఁ దాను, నిజాధికారమున్

§ నేను వరదను జూడఁబోయిన దినము చతుర్దశి; వరద దోకొవశినాఁడే యారం
భమయినది.

* రాజమహేంద్రవరమున నుత్తరపుదెసను గోటిలింగక్షేత్రమును, దన్నానుమున
నక్కడ నొకపేటయు నున్నవి. దానిదక్షిణ కక్కడ నొక యద్దగట్టుపోసియు
న్నారు. అసట్టు తెగినదేమోయని చూడఁబోయితిని.

నలుపఁగ బైలుదేఱె నొకొ చక్కెరవిల్తుఁ డనంగ, నత్తఱిన్
బొలఁతియుఁ డానుహ్యామ్నెటువిభుండు, †నరూపములున్, సమోన్నతం
బులు, నగునుత్తమాశ్వముల ముచ్చట నెక్కి మెదు ర్పడంగ, నేఁ
జెలఁగి నలా మొనర్పఁ, దమన్నెహాపువెల్లికి నుద్ది యాచు రం
జిలుర్షురిఁజూచి, నన్ను "మునిషీ! ♦ నదిపై నొక చిన్నకబ్బముల్
నలుపు" మటంచు, లేనగవుఁజంద్రిక నక్షిచకోరముల్ ప్రికా
శిల, దయ నాన తిచ్చుటయుఁ, జిత్త మటంచును వీడుకొంటి, నీ
బలమున; నో పరాత్పర! కృపామతివై ప్రభుచిత్తమున్, రస
జ్ఞులహృదయంబు లేక మయి, క్రొత్తగ హాస్యపునెల్లు వీనభా
స్థలిఁ దలమున్కగాఁ బఱవ, ధారనఁ జారువచస్సుధారుధా
రలు గురియింపవయ్య రుచిరంబుగ నేవకు జిహ్వనుండి; యో
కలుషవిదూర! నీదుపదకంజములన్ హృదిఁ బాదుకొల్పితిన్;
దొలుత నొకప్పు డే సఖులతోడను, దారణవత్సరంబునన్
దొలకరివేళఁ, గట్టు కెగఁదొట్టినగౌతమిసొంపు ధూమపుం
గలమునఁ బోయి చూచి, యటఁ గల్గువిశేషము తేర్చి తెచ్చి కా
శలమునఁ గూర్చినాఁడ నొకచంపకమాలిక; నాఁటి కద్దియే
బలితపుఁబొంగటంచుఁ దలఁపంబడెఁ గాని, యిటీవలన్ గటా!
యిలు సొర వచ్చె నాన* పదునెన్మిదివందలయెన్బదాఱులో;
నలధవళేశ్వరంబుకడ నప్పుడె కా యొగిరెం గల్గింగ; య
క్కొలఁదికి మించ దెన్నఁ డనుకొంచును, మాఱిచి రింజనేర్లు లా
కులు మొద లౌపనుల్ తదనుకూలముగా; నతివృష్టిఁజేసి యా

---

† ఈయన మా రాజమహేంద్రవరములో సబుకలెక్టరువారవారు.

♦ హ్యామ్నెట్టువారగారు కొంచెముకాలము నాయొద్దఁ దెలుఁగు నేర్చికొన్నందున నన్ను మునిషీయని పిలుతురు. ఈయన దొరలలో సుంధరుఁడు,

* "ఆన" ఇది క్రీస్తుశకమునకు గుఱుతు,

యలజడి గల్గె నప్పు, డిపు డద్భుత మీ ఖరవత్సరంబునం
గలిగిన వేసంగిం బొగిలి, గ్రామము లాహుతు లయ్యెఁ; నెయ్యెడన్
గోలఁకులు శూన్య మయ్యె; మసంగుల్ బయలయ్యెను; వంకలింకె; క
య్యలు వృథ యయ్యె; బావులను గంటెను; గుంటలు, నూతులుం, [దొనల్,
చెలమలు నట్టె; నేళ్ళినిరెఁ; జెఱువులు, దొరువులు శోషిలెన్; మహా
ప్రలయమునందుఁ బోలె జలభాగము లన్నిటు చూపుమాయఁగా,
మలమల మాడె సస్యములు; మంగలమందలి పేలగింజలుం
బలెఁ బెటిలెం బశుపక్షిజనము; పాఁడి నశించెను; జెట్టుచేమ లా
కలలను వాడెఁ; నవ్వగులు తల్లడ మందిరి; వేయు నేల? బి
ట్టలముటఁ జెంది యట్టుడికిన ట్టుడికెన్ వడ గొట్టి సర్వభూ
వలయము; శాలిపాలికలవాలుఁగనుంగవనుండి తక్క, నే
పాలమున మింటనుండి యొకబొట్టు పొటుక్కున రాల దయ్యెఁ; గే
వల మిటు లగ్నిపుంతగఁ బ్రపంచము తోఁచుటఁ జూచి, పెద్ద లా
కులపడి, "నెండి నచ్చె నివిగో ఖరనందన లర్వ దేండ్లకున్;
గలిగెడుఁ దొంటి పెన్గఱవు; గాడిదగుడ్డ లటంచు పీనకిం
దెలివిగఁ జెప్పెఁ బేరెవఁడొ, తిన్నగఁ బోవివి" యనెను; "కట్టిపె
ట్టలపుటవగ్రహంబునను, గౌతమిలోపల స్నానపానముల్
సలుపుట కైన, నిన్ని సలిలంబులు నిల్చునొ నిల్వవో కదా:
చులుకగఁ దాళఁదప్పు మగుచో ట్లగుచున్నవి జానుదఘ్నముల్;
తలఁపఁగ నెంతవారికిని దైవనిబంధన దాఁట శక్యమే?
పులినకటీరమున్, మసంగుఁ బొక్కిలి, గండకుచంబు లిప్పిటుల్
నలుగురుఁ జూచి నవ్వఁగ, బలాత్కృతి, గ్రీష్మమలిమ్లుచుండు దోఁ
గిలెను గభీరవాఃపటము; గీల్కొనె విన్నదనంబు గౌతమీ
లలనకుఁ; నక్కటంతను దొలంపఁ గడంగిరి గాని చాకితల్,

కోలఁదవి వైనయందదుకుగుడ్డల నే మగు నాము? కర్కాటా!
"తలఁగునె యెన్నఁడైన నవనిదైన్యము? పాయునె దేహతాపములో?
కలకల నవ్వునే వసుధ? కానల నాఁటునె నెమ్మిగుంపు? శా
ద్వలముల మేయునే పసులు? పంటలు పండునె?" యంచునుండ, బెం
గలు దొలఁగం, బయికొ మరి కన్నుఁగవ న్మిఱుమిట్లుగొల్పు చం
చలలుఁ, గులాచలప్రతిమసౌభాగ్యమహాప్రతినాదకారిగ
ర్జలు, ఘరణీరజఃపటలతిరస్కృతభూతకదంబకాంబకా
నిలములుఁ, జాతకప్రథమనిస్స్వనసీతవిసృష్టనీరధా
రలుఁ, బరిషిక్తశోషితధరాప్రమదోచ్ఛ్వసితాఘసౌరభం
బులు, వరుసం బ్రభూతములు, భూమిపయిం జిఱుసూదితీఁదృణాం
బులవలె, బ్రోహములం జివురు మొలకలట్టుల్, గలిగించె జీవితా
శలు మరలన్ సమస్తమనుజంతుప్రాంతకసీమబందు; ని
ష్ఫలుపున నైంద్రచాపమును బూని, శిఖండియఖండతాండవం
బలర, నవీననీలజలదాష్టమఁ బొక్కె మొగిన్ మహాశరా
వళిఁ గురియుచుఁ, జాతకము వ్రాలువిస్ఫుటితపత్త్రశిష్టమై
నొలికెమురక్తబిందువులనో యన, నెత్తుర శక్రగోపముల్
నలుఁగడఁ దోఁచె; నాఘనుఁడసంతరమాశుచిమప్పి దీర్పఁగా,
నలవున గాఢముక్తభయదాశనితిగ్మశిలీముఖంబుచే
నిలను బెట్టిల్లినం బగుల నేయుచుఁ, దోన, గుబెల్లునన్ రసా
తలమునసుండి వెల్లుబికి, ధాత్రి నెసంగినగంగపొంగు నాఁ,
గొలంకులు, నిర్ఝరద్రవులు గోసులు మూఁడును మోసి, తాఁడియా
జలఁ గలమొప్పకౌకకోసఁ దాఁకుచుఁ ధారప్రబోఁతగట్లయం
చుల, నలలందుకోఁ బెఱిఁగెఁ, జోద్యము గాతము; యట్లు గాక, యిం
గలపుమకెండచే, మిగులఁ గాలుచినంబును బోలు నేలపై,
నలమక, చుఱ్ఱుచుఱ్ఱు మని యప్పుడె యింకిన వాననీళ్ళు దేఁ

గెలుఁగునె యింతయే? తెప్పునఁ గాసరఁ బెవ్వఁడు దీనిసాటి మున్;
బళిబళి! “వానలేనిపెనువ” య్యనుసామెత సత్య మయ్యె; హా!
తెలియునె దైవకృత్యము? లతీంద్రియదివ్యచరిత్రుఁ డాతఁ; డీ
యిలపయిహేతు వాతని కహేతు, వహేతువు హేతు వయ్యెడున్;
వెలుపలికారణంబు లొకవేయును వత్సభు లిచ్చి మూర్చనే?
తులయు వెండిబంగరులుఁ దూఁగెడివాఁడు, తదిచ్ఛలోపలం
దలఁచినయంతమాత్రమున, ద్రాగను గంజియు లేక పోయెడున్;
గలియును గంజి ద్రాగుకొని కాలము పుచ్చెడివాఁడు, బంగరుం
గొలుసులతూఁగుటూయెలల, గోమలితో సతమున్ సుఖించెడున్;
వెలయఁగ నిట్టి యాతనిప్రవీణతచేత నె, ‘‘బండు లోడ, లో
డలు నగు బం”; డిట్టుల్ చిరతటస్థమువార్తనధర్మమై, సుపు
ష్కలతనుదర్శనీయ యనుగాత్రమి యన్నకుమారికన్, మలత్,
కలిగినయంతలో, నెమిలికన్నులు, మారెకుఁబండు, లేమదుం
దములుఁ, బులిగోళ్ళుఁ, గస్తురి, పునుఁ, గగలుం, గొఱకొమ్ము, లభ్రక
మ్ములు, గుహవెందపూసలును, బుర్వులగుత్తులుఁ, దాండ్రిబెత్తులున్,
వెలపొడు గైనజా, లవుసవేళ్ళును, జిల్లలు, పటిగింజలున్,
గలములు, భూర్జపత్రములు, గైరికధాతులు, గచ్చకాయ, తే
కలములకొమ్ములన్ వెదురుఁగన్నుల ముత్తకరింద్రమస్తకం
బుల నహిరాట్ఫణంబులను బుట్టినముత్తియముల్, సితాసితం
బు లయినచామరంబులుఁ, బ్రభూతమహత్త్వములైనమాలికల్,
ఫలములు, మందులున్, మణిశిలల్, ఘనసారము, గంధసారమున్
దళుకుఁబసిండిసన్నిసుక, దంతముఁ, గుంకుమపూ, హరిద్ర, ము
స్తలు మొదలౌవినోదపు బ్రశస్తపుటక్కజవస్తువుల్; మఱిన్,
బులులు, సివంగులుం, జెవులపోతులుఁ, గోతులుఁ, గొండముచ్చులున్,
నలుఁగులు, తేఁచు, లేనుఁగులు, సంకులు, జింక, లెలుంగు,లాదిగాఁ

గలబహుపన్యసత్త్వములఁ, గ్రిమ్మజు, నవ్వరదాము లన్ననె
చ్చెలులను, సారె వెట్టి, పతిచేరిక కంపక మిక్కు, చేయఁగా,
గలగలమను చుఁ బాదకటకంబుల మ్రోఁత లెసంగఁ, గంకణో
ర్మ్మిలు సెలఁగఁగ బయల్వెడలి, మోదముతో, దరిదాపుటూరువ
ల్లెలు దన కిర్వుఁ బాన్వని, నడిం బ్రయాణంబునఁ జెప్పి పోవ, వీ
థులబడి నింటికింటికిని దోయజసారథి యేగుదెంచె; నా,
నెలకొనుబంధుభావమును నెయ్యముఁ బాటిలుచోట, నేలదా
ల్పులనుతలున్ విధేయతనె పూని చరింతురు పావనాత్మ; లు
ట్టులు చనుదెంచుగౌతమిఁ గను న్బయభక్తులు విస్మయూదులు
న్మలిగొనఁ జూచి, "యోజనని! నీవలనన్ మనువూందు పేదను
న్కల కిటు తీవ్రువత్తు వనకో మెప్పు" దంచును, "రాక లేశము
దెలియమి సిద్ధమై నిలున నేరము నేర" నుటంచు, "ఔత్రు మా
పోలసి నిను న్నళించుమొగమోటమి వంతున వచ్చితావా, మా
నెలవ్రు, కేము చాలుదుమె నీకిడ సత్కృతు" లంచుఁ, "దల్లిరో!
పలుకుదు లేల? నీవలనఁ బావన మయ్యెను మాగృహంబు, లీ
కలుములు నీయధీనములు, కైకొను మిన్నియు" నందు, లోపమే?
షలము నోసరగుఁ బాత్రమునఁ బట్టిడి కోటికుఱ" బటం ముఁబూ
జలు పవరించునాగరకజానపదాళి నమగ్రహించి, వా
రల దగుకల్మి గాని, తనప్రాభవముఖ్యము లెంచుకోక, మేల్
తలుపులు, ద్వారబంధములుఁ, ద్రావులుఁ, బెండెలు, వాసముల్, దసా
బులుఁ, గిటికీలు, దూలములు, బొంగులు, గుజ్జులుఁ, గంబముల్ మొదల్
గలగృహశల్యముల్, పురులు, గాదెలుఁ, గొట్టులుఁ, బొంతఱల్, మొదల్
గలకణఁ జంబులు, బెనలు, గంపులు, సెస్గలు, మిన్మ, లన్మలు
ల్వాలు, నలదంప లాది యగుపప్పులదిన్సులుఁ, గంపచేమపెం
డలములుఁ, గాయసారలు, గుడంబు, మిరెంబులు, నుప్పు చింతపం

డలు, మొదలౌ నుపస్కరములున్, నెయి, నూనె, మొదల్ చముర్లు, మూ
తలకు బిగించి వాసెనలు, దొంతులు సుట్టకుదు ళ్లమర్చి వె
ళ్ళెల నిడ, నూట గూనలవెలిఁ జెమరించెడునారదబ్బడ
బ్బలు, గజనిమ్మనిమ్మలును, వాచవి కల్లము బెల్ల ముల్లి స
గ్గ లెనపునావకాయలును, గారపుఁగాయలు, మెంతిగాయలీ,
బలుఁ దెఱఁగూరుఁగాయలును; బచ్చపులుంచిన గోఁగుచింతమా
మలకపుబానలున్, మఱియు, మట్టురు లుగ్గిళు లుట్లు బండముల్
పలుపులు మోకుసిక్కములుఁ బగ్గము లాదిగఁ ద్రాళ్ళు, ఱోళ్లు, రోఁ
కళులును, గుండములుఁ, బిడలుఁ, గానులు, బండలు, దుల్లుఁ, దెల్లు, నాఁ
గళులును, మేఁకు, లేఁడులును, గాఁడులు, గొణ్ణాలు, దబ్బిచిప్పలున్,
ములుగఱ్ఱగొఱ్ఱుకఱ్ఱలును, బుఱ్ఱలు, మోటలుఁ, గారెముల్, తలం
బులు, సిడిమాఁకు, లాకులును, బోలిరు సద్దలు, బండ్లు, గండ్లు, గా
గ్గలు, వసిగుంజ రాళ్ళు, గుదిగఱ్ఱలు, దోఁటులు, రాట్నముల్ మొదల్
గల పనిముట్టుఁగొయ్యలును; గఱ్ఱలుఁ, గత్తులు, గండ్రగొడ్డళుల్,
పలుగులుఁ, బంటకోలలును, బాఱలునుం, గొడవండ్లు, గుద్దళుల్,
గలుపులుదీయుతొల్చికలుఁ, గత్తెరలుం, దవుఁగోల లాదిగాఁ
గలకమతంపుముట్టులును; ఖడ్గము, లీఁటెలు, బాఁకులుం, గటా
రులు, నలుఁగుల్, దుపాకులు, ఛురుల్, క్షురిక లమ్మద లాయుధోత్కరం,
బలవెదు రీఁడుఁ బేము లత లాకులు నీనెలుఁ గూర్చి యల్లుజ
ల్లులుఁ, గొలగంపలుం, బుటికలుం, జిటిగూడలు, బుట్ట తట్ట బుం
గలు, బురిణెల్, వెడందపొణకల్, పెనుదాఁగరచేఁదజల్లగి
ల్కలు, కనుఁజూపురంగుఁదడకల్, గొడుగుల్, చదరల్, గుడుళ్ళుఁ, జేఁ
పులులును, జాఁపలుం, గదులబోనపుఁబెట్టెలుఁ, జేటజల్లెడల్,
దలలనుసీళ్లు గానఁబడు తవ్వలుఁ, గుంచము, లడ్డమానికల్,
పళులును, సోల లాది కొలపాత్రిలుఁ; జట్టులు, లొట్టు, లీడిముం

తలు, నయిరేనిమత్తెలుఁ, బనంటులు, బుంగలుఁ, బుస్సు, దాకమూఁ
కళ్ళలును, జల్లిమూఁకుడులుఁ, గుండలు, మండిగమంగలాలు, బం
డలములు, నాగవల్లిపిడతల్, గ్రెమిడల్, బొరుసట్టికల్, హసం
తులుఁ, గడముంత గోలెములునుం, గడవల్ మొదలైన మంటిపా
త్రలు; జిమిసీలు, లాందరులు, రంగుఁ బటంబులుఁ, బొరదంపుబు
డ్డలు, వెల హెచ్చులస్టరులు, గ్లోబులు, గ్లాసులు, వాలు సేస్లు, లాం
ప్రలు, ముకురంబు లింకను నపూర్వములౌ వివిధాచ్ఛకాచపా
త్రలుఁ; దగరంబు సత్తినుము రాగియు నిత్తడి కంచు వెండి ఘ
త్తళులు గరంచి యేర్పఱుచుతంబుగ చెంబులు, గిన్నెపళ్ళెరం
బులు, నడపంబులుం, బడిగముల్, బరిణల్, కుడకల్, కరాటముల్,
కలశము, లాబుకోర, లబకల్, తబుకుల్, కమలాలు, సిబ్బెలున్,
ఏళిగలు, సంపుటంబులుఁ, బెనంబులు, జట్టువముల్, భగోణులున్,
నిలువుటగిళాయిగుండిగలు, నీళులకాఁగులు, డేకిసాలుఁ, ద
స్పెలలు, ఘటాలుఁ, గొప్పెరలు, బిందెలు, లోవులు, గాబులుం, గమం
డలువులు, జాలవల్లులు, గళంతులు, ముంతలు, స్థాళిపంచపా
త్రలు, హరివాణముల్, గరిఁటెదబ్బర, లుద్ధరణుల్, గళాసులున్,
డెకెలును, గుంభకోణములుఁ, దిర్శిలలోటలు, జైలుజోడలున్,
విలసితకాశికాఘవుని పేరివి, జారులు, నన్నపూర్ణ ల
య్యాలరులసజ్జ సాగరము, లత్తరుదానులు, పూఁతపోఁతచేఁ
తల వసునిట్టివిన్; మిసిమిదంతము గందముఁ దేవ లాడిగాఁ
బలకలు గోసి చిత్రికలు పట్టి ఘనందుగ నీడ గాన రా
నలిపిన మాదసాల్, నగలపాదుగలున్, దసుకుల్, గలాలసా
ర్వాలు, నలమూరబీరువలు, బొక్కసముల్, వివిధంపుఁ బెట్టె, లం
దలములు, డోలిపల్లకులు, నాల్కులున్, శిబికల్, సవార్లు మే
నలుఁ, జతురంతయానములు, నాణ్యపుఁదక్తెలు, మేజలున్, గవా

చులు, గరిడీలు, పెంచులును, సోఫలు, మంచెలు, మెట్లు, మంచముల్,
గొలుసులబ్బు చక్కలును, గుమ్మలు, ముక్కాలిపీటగద్దియల్,
పలుబలిపీఠముల్; కలకలక్వణనత్రితతన్ప్రాఙ్బుత్తె
తలగొను ప్రాకిన్నెరసితార్లు, బిడేల్లును, తంబురల్; మరిక,
గల వింత నిట్టివస్తువు లనంతము; లెక్కని చేయగొందు? న
చ్చిలుమలతోనిక్కైనను వచించుచు కన్నియు నేండ్లుఁ బూన్లుసున్
వలయు; న నుంచినిం డవి; వనంబుల లంకలఁ జేల మేయుచున్
బలిసిన మెన్లు, నావులును, బర్రెలు, గొర్రెలు, లేళ్లు, మేఁకలుం,
బులులను గొమ్ములుం దెసకుపోతరిపుంబోతులుఁ, గోర్రిపు లాదిగాఁ
గలపసిమందలున్; పెరిఁగి కన్నుల కిం పగుస్తైరు, లింక నె
వ్వలసను నేవి చేసుకొనో వానిని బొంగుచు స్వీకరించియున్,
వెలలన, ఋష్ట్ల, వాకిటుల, పీఁకులఁ, దోఁటల, దొడ్ల, సందుగొం
దులఁ, దనవారిఁ జేరిచి, దొరా తెగుసంతిలి, నాలు గేను నా
ళ్లిలుమర ముస్న మేటితటిని గని, మూండటి భక్తిసంభ్రమం
బులు విరియంప, మించునగ, "మూంచవనాటికి ముట్టిచుట్టమం"
చలయినగా ప్రియసావస్థము యథార్థముగాఁ, బ్రిజ, పట్టెపట్టెలన్
వలసాలు వోవు చుండి, "మనసాటిటికి ని పనుభూతమేటికిం
బిలువని సేరటు బిటు లభించెను? బో" దనువారు, "నే అదో!
నిలువ నెమినక్కెఁ గొంచలకు నీ" ళ్ళనువారును, "శత్రుసేనయుం
బలె, నిలు ముట్టడించె దగారి; మాంబ్రిమ కే?" ట్టనువారు, "మిద్దె నే
డలు గలవారమే? దొమటల బాగును మే" మనువారు, "నాలుబి
డ్డల మిటు పడ్డపాటు పడటం గలిగెన్; నువ్వు, గొఱ్ఱ, చామ, గం
టెలు మొదలైన పంటలుమునింగెఁ గటా!" యనువారు, "జాలు మున్
గలఁకను గాళ్ళ వేళ్ళఁ బడి, క్రస్సనఁ బైరును జుట్టు ముట్టెఁ జెక్
జలమున; నీచసర్పముల సంజ మిదే" యనువారుఁ, "ద్రాగనున్

జలముఁలు లేక నాఁడు, బహుసస్యగృహాదులు మున్గి నేఁడు, మే
మిలమక నయ్యెఁ జూడుఁ; డతి యన్నిటఁ గీ'' డనువారుఁ, ''బాటికే
వులు పడి మొన్నదాఁకఁ దనపొందినలిప్పలఁ దల్పఁ దిప్ప ము
మ్మిలు వెడలించె; నల్పసిరి యిట్టిదె కా'' యనువారు, ''దీనవ
త్సలుఁ డగుసీతునాజ్ఞ పెనుసంకెల యయ్యెను గాక, భూతముల్
బలిగొన కున్నె యొండొకఁడె పాలించియుఁ'' బనువారు నై, కడుం
గళవళ మందె నెల్లెడల: గాతమి యిట్టులు పుట్టినింటివ
స్తులఁ, బెఱసొత్తులం దనదుతోయము లుబ్బుచుఁ దేరఁ గా వడిన్,
జెలువునిదిక్కు వెట్టుతొరచేత, వనాలు గినా లటంచు నే
మళుకక యేసుదే, నదుమ నయ్యయిచోఁ దెరువాట్లుగొట్టఁ, దె
ప్పలఁ బడి యీఁదుకొంచు నిజవస్తుచయంబును డాయుబోయలన్,
మలకల, మాలమాదిగల, మంగలచాకలవాండ్రి, నీండ్రిజెం
డ్రిల, మరకాంధ్ర, నొడ్డెముత్తరాచల, నీతెగవారి నెల్ల, మే
ల్పటకరమై యటం గొలుచుపాముల, జెట్టులఁ, దేళ్ళ, మండ్రిగ
బ్బలఁ గఱపించియున్, సుడుల నైచి గిరాలునఁ ద్రిప్పి ముంచియున్,
నలుఁగుల రేఁచి పంచియు, మొసళ్ళను బై కెసకొల్పియున్, భయా
కులులను జేసి పుచ్చుచును, గొండటి కూరక కనుగ్రహించి, కా
సులు, మొహరీ, ల్వరా, ల్నగలుఁ, జూఱగ నిచ్చుచు, నచ్చటచ్చటన్
గలకల నచ్చఫేనరుచి నవ్వుచు, నిండుగ నేగువాఁగు నా
తలమె నుతింప! నప్పు డిరుదట్టులకొట్టిక లిండ్లబారులై,
దళసరి పోఁతగట్లు జలదారులయంచుల ప్రక్కగోడలై,
కలసి విదిక్కులం బఱచుకాల్వగముల్ వివిధోపరథ్యలై,
వాళవాళి నేగుఘూమతరు లాఢ్యులసారటులై, బిగించుచాఁ
పలఁ బరు వెత్తుతొట్టిపడవల్ తెరువర్లయొకెద్దుబండు లై,
యలయుడుపాధిరూఢులు జవాధికసైంధవధీరసాదులై,

కలపలతెప్ప లీప్సనడకం జనుభారపుఁగంచరంబులై,
మలఁగుచు మార్గ్వశిన్, సురల మధ్యశఁ జోవుచుఁ, గ్రేవఁ బోఁచుచున్,
గలయుచుఁ, బాయు, జాఁగుచును, గన్ను మొఱంగుచు, నేగుకత్తికం
పలు మొద లైన నన్ని, బహుభంగిఁ జరించునరాదిజంతులై
యలర, ధరాపురంధ్రి కఖిలాభరణంబుల ముక్కుముంగరై
వెలయునిజాహ్వయాంకితపువిశ్రుతమండల ముఖ్యమహాపురిన్,
నెలకొను నైంద్రనీలవినిర్మితవిస్తృత రాజవీథి నాఁ,
బొలిచెను గౌతమీతటిని, ముయ్యరుమైళ్ళ వెడల్పుదై; మఱిన్,
"పొలఁకదు నింపుఁగుండ" యను తొంటి బుధోక్తి నిదర్శనంబుగా,
నల లనుమాట లేక, చదునై, నునుపై, మెఱుఁగై, రవిప్రభన్
దళతళమంచు, దృష్టిని జెదర్చుచుఁ, బచ్చనిచెక్కుగట్టునా
దల కొకయింతలోపలఁ దాఁ బ్రవహించెను నేఱు, చూడఁగా,
నలఘన యానాదిశిల్పి, పదునాల్గుజగంబులదొంతిసౌధముల్
నలిపిననాఁడు, మధ్యభువి దండున గట్టినప్రొద్దుదివ్వె పె
న్వెలుఁగతలాద్యధోభువనవేశ్మములం జొరఁబాఱ, గారుడో
పలకృత మైనచట్టుపుగవాక్షమునం దమరించునంచితా
త్యలఘువిశాలదీర్ఘవిమలాద్భుతశాశ్వతరత్నదర్పణో
జ్జ్వలఫలకం బొకో యనుప్రశంసకు నాస్పదమై తనర్చుచున్,
"వెలసి త్రివిక్రమాంఘ్రి, మలవిల్తుతల న్నెలకొంటచేతనే,
యలవడె గంగకున్ సవతులందు నధిక్యమహిమత్వ; మేను న
చ్చెలివలె నోడు" నం చటులు చేసెనొ నాఁ, దమవీకవిష్ణుదే
వశమున గోపబాలుపదపద్మములం గనుపట్టి, శంభుకో
వెలను మృకండునందనుని పేరిటిలింగము పాళిఁ బర్వుచున్, *

* రాజమహేంద్రపురమున గోదావరీతీరమున నొకవీథిచివర గోపాలస్వామి యాలయంబు నింకొకవీథిచివరను మార్కండేయస్వామియాలయంబును గలవు. శివాలయముకంటె విష్ణాలయము మెరకవీథినున్నందున పఱవ గోపాలస్వామికిఁ బాదద్వయసంబై మార్కండేయస్వామికిఁ దలమున్కయైనది.

జలధి పర్యాటకి, ధాటిం బోలుసారె యటుల్ చనుదేర, నదియమం
డలవిభిల్లప్రధానపురనాయకరాజపుహేంద్ర పట్టణ
స్థలు, మహనీయ లగ్రకులజుల్, ధనధాన్యసమృద్ధు యూపజుల్,
బలిదెల్లు, నింకం బట్ వెగలవారును, బైపారు లూరుపుచనిస్థపుం
[illegible] తూటలును, [illegible]లు, [illegible] బెంపున, సంతసన్
[illegible] చేర్చి, [illegible] తప్పుంగల [illegible], ప్ర
[illegible] బలుపన్నెముప్పినవికల్పాదముల్ పదరించి, [illegible]
[illegible] కొత్తిన [illegible] బులు నెత్తిం బూని, యిం
[illegible], [illegible], [illegible], సానాయులు, పిరణాలు, గా
[illegible]ములు, [illegible] బూర లివి యూదగా, దూర్యము [illegible]
[illegible], [illegible], భజనోత్సవ మొక్కెడ, నాగవాసపుర
[illegible] లొక్కెడ, వాహనాలబా
[illegible], [illegible] బరిసె [illegible], ని
[illegible], [illegible] దేవులందుం, బ
[illegible], [illegible], [illegible], [illegible], దుకాణాల మిచ్చి, చి
[illegible], [illegible], మేల్బాలముల్, [illegible], [illegible] బ్రాల్,
[illegible], పానకంబును, గుడంబు, నివేదనం జేసి, పంపు [illegible]
[illegible] భాగములు గూర్చి [illegible] లొసంగి, [illegible]
[illegible], [illegible] లిడి, వత్తులు లో వెలిగించి, యుల్లసన్,
"[illegible] మమ్ము [illegible] చేల్పు మన్[illegible]" నా,
[illegible] చెప్పలి [illegible], చల్లనితల్లిని సాగ నంపంగా,
"[illegible], [illegible], [illegible], నాగరకత్వరీతికిం,
[illegible] నధికం బగుమండలరాజధానిలో
[illegible], [illegible] నామమోలి, నిటువంటివి యుంటకు [illegible]
తెలలకుం [illegible], ద్వారములు దాటంగ, [illegible] గోడం [illegible],

గలుఁగులు దప్పఁ గొక్కు లెటుకేల్, చెదబూజులు గూటఁ రాలఁ, గ
ప్పులఁ బోగకట్టి లేరుపడ, బొట్లఁగ దూలము, లంత కంతకున్
గులగులలై, తమంత నిలఁ గూలఁగ నున్నను, దాత తాతతా
తలయుఁ దరంబునాఁటి దని, తా మకలించదు చేయునేత ; వా
రల కెపుడో ప్రమాద" మని, రమ్యవినూత్నహర్మ్యమందిరం
బుల నిఁక వారు గట్ట, దరిపూర్వపుఁగొంపల నేలమట్టమున్
సలిపి, యమాన పుచ్చి, తననంతరవాసరముండు, నభ్రిఖే
ప లులియ, గౌతమీతటిని బ్రొద్దునఁ బైనము సాగి, "సప్తసం
జ్ఞలు ధరియించి వల్లభుఁడు, సప్తవిభాగము లయ్యె నంచునో,
సలలితసప్తనామముల సాధ్వియు సంద్రము నేఁదుపాయలై
గలసెను; భీరు లయ్యుఁ గులకాంతలు, పావనవృత్తిభంగ మా ;
నెలవున, నుద్ధతి న్నెరపి, నెమ్మి వినమ్రమతత్తోడఁ బ్రాణనా
థులకడఁ జేరుటల్ వినమె? త్రోవ నటుల్, ధవళేశ్వరాదు లౌ
స్థలములఁ, దన్నుఁ బట్టుటకు దాఁకొనునయ్యనకట్టలాకుఁగ
ట్టల నిజశక్తిచే గడగడన్ వడఁకించుచు, విశ్వరూపమున్
బెలుచ ధరించునట్లు లర వెల్లిగ నిర్వదియైదుపాదముల్,
జలనిధినీటిమట్టముకొలందికి మించుగఁ బొంగి, నానిపా
యలలను దాఁటి, యచ్చటను దాఁ బులపుం బెనుప్రావు లై నహా
ములధృతి దూలఁబుచ్చి, రమణుల్ శరణాగతగోత్రరక్షణున్
జలనిధిసార్వభౌముని, వెసం జని చూచి, విలోలవీచిబా
హుల, నుభయాంగకంబులును నొక్కటిగా, బిగికౌఁగిలింతలన్
గలయికఁ బొంది, లోకమునఁ గాంతయుఁ గాంతుఁడు నేకదేహమున్
వలుకు స్థిరీకరింప నన, ద్వైవిధము వేరనె కాని యేమియున్
గలుగక యుండఁ బొంది పతి, గౌతమి తా సుఖ ముండెఁ; నిట్లు, కే
వలపరమేశ్వరాయత్తకృపాజనితోరుకవిత్వవైభవో
జ్జ్వల వ. సు. రాయ ధీసచివసంరచితాతతగౌతమీమహా

జలమహీమానువర్ణనప్రపుంజకమాలిక, యారవీందుమం
డలముగఁ, బాఠకోత్తమగళంబుల, లేఖకముఖ్య పాణులన్,
గొలువులఁ బొల్చి, యాశుజయ, గుమ్మని కమ్మని తావి గుప్పుచున్,
మలినఁబమాట యేటికి? సమస్తబుధావళి కింపు గావుతన్ 307

క. నభమున నక్షత్రంబులు,
గభీరనీరనిధి మణులు, ధాత్రిస్థలి సుమముల్,
ప్రభువా! నా కెపుడు భవ
చ్ఛుభగుణములు భావమునఁ స్ఫురణకుఁ దెచ్చున్. 308

ఉ. చిన్నెలు వన్నె లేర్పఱచి చేసితి పుల్గుకులంబు లెన్నియో;
కన్నులఁ గాంతు రబ్బపడి, కాని యెఱుంగరు వేళ్ళనైన; హా!
చెన్నగు వీనిరూపులును, చేష్టలు, నచ్చున నొత్తునట్లుగా
నెన్నఁగఁ జాలు నేర్పొసఁగ నెవ్వరి; కెంతటివాఁడ వీశ్వరా. 309

తే. వివిధవిషయప్రసక్తిని వేఱు వేఱు
తఱుల రచితంబు లైనపద్యములు కూర్పఁ
బడిన వసురాయచాటుప్రబంధమందుఁ
బ్రకృతిసంజ్ఞంబు రెండవప్రకరణ మిది. 310

శ్రీరస్తు

శ్రీపరమాత్మనే నమః

వసురాయ చాటుప్రబంధము

ప్రాస్తావిక ప్రకరణము

క॥ ఆకంచు నరయ కున్నం
గోకంచుఁ గువిందుఁ డెట్లు గూర్పం జాలున్?
నీకొలఁది నెఱుఁగనిమానవుఁ
డేకొలఁది కక్కఱను వచ్చు నీశ్వర! సృష్టిన్? 1

ఉ॥ నన్నయతిక్కనాదిరసనల్ గురియించినచాటుధార లీ
మన్నన నింకఁ బోలు; నఁకమాత్రముఁ బద్రిసమబ్బు దెంపు; హా!
జున్నులలోనఁ జిన్నిపువుజున్నటు, లట్టులు సద్దియంబులన్
మిన్నలు చాటువుల్, రససమృద్ధి ననిర్వచనీయమాధురిన్. 2

సీ॥ నుతసూనృతవ్రతానుష్ఠానపరతచేఁ
జండాలుకడ హరిశ్చంద్రుఁ డుండెఁ;
పితృవాక్యపాలనాన్వితమనస్కత, రామ
చంద్రుం డరణ్యవాసంబు సలిపె;
శరణాగతత్రాణపరత డేగకు శిబి
తనమేనికండలు తఱిగి యిచ్చె;

సమయభంగవిభీతి సకళత్రముగ మత్స్య
పతిబానిసీ లైరి, పాండుసుతులు;

తే. పతిహితాచరణైకసువ్రతనిరూఢిఁ,
జంద్రమతి, కృష్ణ, దమయంతి, జనకతనయ,
దాసకాయలచేతను గాసి పడిరి;
సతి కాపదయే గదా నికషణంబు. 3

క. కావుకావు మనుచుఁ గటువుగా నఱచును
బండ్లు దినెడు కాకి; పల్లవముల
మెసవుపికము కూయు మృదుమధురంబుగాఁ;
దిండి వేఱు, మాటతీరు వేఱు. 4

తే. మొలచెఁ గఱివేపమొక్కని ముదము పడుచు,
మూఁపుకొన నాకులను, గచ్చమొక్క యయ్యె;
మోముఁ గని విశ్వసించిన మోసపోదు;
రంతరంగపరీక్ష సేయంగ వలయు. 5

ఆ. సత్త్ర వ్రాసి, చిత్తు జక్కఁ జించుచోఁ,
గలుకు మరి మనంబు కలఁత పాఱు;
నారసించి మొదలఁ గార్యంబు తీర్చిన,
చిక్కు గా దొకర్తు, రెట్టివాని. 6

ఆ. ఏను పాఁటి, చెప్ప నెవ్వరుఁ గాల్పరే;
నామె తమ్మె నద్ది; యేమి కతమొ?
చింతు సత్త్ర వ్రాసి చిత్తుత్త రామాటు;
చెల్ల రాదుమాట కల్ల నిజము. 7

మ. తనశాఖాగ్రమునందుఁ బెంటిగమితో దాంపత్యసౌఖ్యంబుఁ ద
త్పరతం బొందుచుఁ, గ్రిందకూయఁ దనుకంపాహీనస్వాంతుఁడై, వింటఁ దీ

వరపుంఖము పరి పోయుటల్ గననిగువ్వల్ నువ్వె, కాలుండు ని
ష్కరుణుండై కొంటఁ దలంప, కెవ్వ డిహభోగం బెంచు నద్దృష్టముల్.

మ॥ అమృతస్థానము, మృత్యుగహ్వరము, నీ యాకాశమున్ భూమియుఁ; సౌ
ఖ్యము, దుఃఖంబు, వెలుంగు, జీఁకటి, యివి యన్యోన్య మాన్నివి సిద్ధ
ధము లం దున్నవి; పుణ్యపాపములు తత్తత్ప్రాప్తకీన మార్గాలముల్;
సుమతుల్ నిత్య మొనర్తు రూర్ధ్వగతి, కస్తోకప్రయత్నం బిలన్.

ఉ॥ తప్పులు సల్పువారి, కనుతాపము గల్గి క్రమక్రమంబుగా,
“నొప్పుగ సంచరింప వలయున్ మనకున్” కను మేల్తలంపు, లో
నుప్పతిలంగఁ జేయుటకు, నుండవలెం జెఱసాల; యందు మై,
యప్పరమేశ్వరుండు బహుశాస్తివిధాన మొనర్చు మస్తమున్.

మ॥ స్థిరవాసంబు దివంబు; బాది భువి; నిన్ శిక్షించి తోఁపించి సం బాహా
త్పరుఁ డిందుం, గ్రొఁడిగించి తోఁ, కావవి దివ్యానఁ నీ దేహమున్;
జిర మాఁ బాసికి, శ్రీగ మా సుకృతికిం, జీవా! నివాసం బిలన్;
సరిగాఁ గాలము వెళ్ళఁబుచ్చుకొని, వే స్వస్థానముం జేరుమా. 11

తే॥ వెలిదవియ లార్చి, లోదివ్వెవలన బొమ్మలు
వింతగా జంత్రికాఁడు చూపించుఁ దెరను,
గన్ను మోడ్చిన, నిద్రలోఁ గాన వచ్చు
స్వప్నమాయాప్రపంచకల్పన స్ఫురింప. 12

చ॥ ఎముకలు, రక్తమాంసములు, నిట్టి వనేకము లున్నవాని దే
హములు, వికారచేష్టలు, యథార్థతఁ జీఁకటిఁ జాపుకీలయుం
త్రమువలె, బుద్ధిగోళము, గుణక్రియ లింద్రియపంచకంబునం
గమించి, సుషుప్తి సత్యముగఁ గానఁగఁ జేయును దత్త్వదృష్టముల్. 13

ఆ॥ ఊటకలముతోడ నుపమింపఁ దగుఁ దను;
వాఁకముసిగ నూపి రాడి యాడి,

యంత మొందు; నంత నక్షరవ్యాపార
మడఁగుఁ; గష్టి మిగులు; నాశ యుడుగు. 14

క. తుంబురునారదముఖ్యాం
తంబుల జనియించుభక్తజనములశుభగే
హంబులకుం జెంత, నిశాం
తంబులు గలవరులు, పరమధాములు ధన్యుల్. 15

ఆ. నీర మింకి పోవ, నారికేళఫలంబు
గుంజు, పెంకు వీడి, కురిడీ యగును;
మోహ మంతరించి పోవును, జీవుఁడు,
దేహబంధ ముడిగి, దేవుఁ డగును. 16

ఆ. బట్టబొమ్మలోన నట్టు వాక్కుఁడు దూఱి,
చేయుగంతు, లెంతొ వింతఁ గండ్రి;
బొందిఁ జొచ్చి నలువుపురుషుచేష్టలు మెచ్చ;
పరమశక్తి నిమిత్త మతిపరిచిత్రి. 17

ఆ. కంప లేదు మరణ; మార్తిఁ బెంచును; గాన,
నంతమున మమత్వ, మనుచితంబు;
భవహరంబు; మోక్షపరమసాధన; మట్టి
యడన జీవ! తలఁపు, హరినొ హరునొ. 18

చ. అమరగ వాలఁ దోఁచుదివియద్రుఁ నిబింబము వేఁడి, నిఁచు కే
నడఁపఁగ నేరవయ్యెడుఁ దళుకాకముఖాదులవారిపూరముల్;
వెడలి యనంతస్వరూపమున వింటికి, నవ్వి హరించు దాని; నె
క్కుడగు బలిష్టసూక్ష్మమునకు, న్మఱి స్థూలముకంటెనారయన్.

క. స్థూలమునకంటె సూక్ష్మ మ
మేలబలము గలది; నీరు, వేఁడిని బాష్పం

[illegible], [illegible] [illegible];
చాలఁ [illegible] [illegible], [illegible] [illegible] మగుననే. 20

చ॥ మను[illegible] [illegible] [illegible] [illegible], దగ్గఱియుండునో
[illegible] [illegible], [illegible] [illegible] నెఱుంగ [illegible] [illegible]; [illegible]
యను[illegible] [illegible] [illegible] కనుమంతయు నందియు నంకురించునే,
[illegible] [illegible] [illegible] ఘటిల్లుటనే? 21

క॥ [illegible], [illegible]
[illegible] [illegible], [illegible] [illegible],
[illegible] [illegible], [illegible],
ల[illegible] [illegible] [illegible] యుంటిమ [illegible]. 22

తే॥ దే[illegible] [illegible] [illegible] [illegible];
[illegible] [illegible] [illegible], [illegible] [illegible];
[illegible] [illegible] [illegible]? [illegible] మాయ;
[illegible] [illegible]. 23

ఉ॥ కాల[illegible] [illegible] [illegible], [illegible] గ
[illegible] [illegible] [illegible] [illegible];
[illegible] [illegible] [illegible] [illegible] [illegible], [illegible], [illegible]
[illegible] [illegible], మనుం, జను[illegible].

క॥ కాలము [illegible] [illegible],
నే [illegible] [illegible]; [illegible] సింగిం [illegible];
వే[illegible] [illegible],
చాలో[illegible], [illegible] [illegible]. 25

తే॥ కాయ[illegible] [illegible] [illegible], గీట
కకిరిములఁ [illegible], [illegible]

మర్త్యమున మాటపొందిక మాఱిన బ్రదుకు;
బ్రాహ్మణబ్రాహ్మణేతరుల్! వానిఁ గనరె. 26

క. అనుకూలము ప్రతికూలం
బును, బ్రతికూల మనుకూలమును గా మాఱును;
మునుపు న్నిద మిద్ధ మ్మని,
యనాగతము నిశ్చయింప రనుభవరసికుల్. 27

తే. అంత యున్నది డెందమ్మునందె కాని,
సత్యరం బంతగా లేదు, వాస్తవంబు;
దుర్మతిని సీమయీలుఁగుమస్తులను గాల్చి,
త్రాల్చి రాష్ట్ర స్వదేశ్య ఖద్దరుపటాళి. 28

ఆ. కుహిత్రాగ్నికులత కానవాలో, నోర
లాయముచుల్లి; యజిననో, పిలుంద
దిసకపు; కృత్తి శిక్షజూక్, మీసాల
యయ్యలుండ్రి సోమయాజులు కలి. 29

ఆ. నేరెమ్ము కోసి, కర్పూరమ్ములఁ గొంద్రు,
బ్రాహ్మణులను బైటఁ బాఱఁ దోలి,
మాలమాదిగలనె మోలగమ్ములఁ జేర్చు,
నీమవేలయురువ పైనకలిని. 30

మ. మొగిదేక్ దోఁచె; వికాస మొందె; దెస లామోదమ్మున న్నిండె; న
వ్యాగణ జాతి ద్వని గంటఁ దుమ్మెదలు రాఁ బోచ్చెన్, నిమేషంబు-
లేం
త్రగా త్రాత్మస్క్రియ మేకమింగడప్రుఁ «గల్పు బంధు» లంచున్ శుకం;
సమా! యంటకె యంటుమావిని, దదీయేచ్ఛానిఘాంతంబుగన్.

క. కలకంఠము జూతమునం
దలమునఁ దజె మెదవు; తా మెసంగుచు దళముల్,

ఫలములు నీ కది మిగులుచు;
వలదే యామేలు వలఁప? బలిపుష్టంబా. 32

తే॥ నీలకంఠద్యుతికిఁ దోడు, నిటలమందు
భూతిచెలువంబుఁ దాల్చితి, పోతుఁబిచిక!
చిత్తమున శివసాదృశ్యచింత యున్న,
వేసముల కేమి లే, కామవిజయి వగుము. 33

క॥ విడిచిన తామరపూవా!
తడ వేటికి నలిగె దీవు? త్వత్సన్నిధి కి
వ్వాడు వచ్చినయీతుమ్మెదఁ,
గడుపు తనియఁ గ్రోల నిమ్ము కమ్మని తేనెన్. 34

ఆ॥ ఎంతదొడ్డవాఁడె, యిందిరావల్లభు
బొడ్డుఁదమ్మి కన్నముద్దుబిడ్డ;
కనుల నీరు గాఱుఁ, గటకటా! పడ నైచె,
ముల్లుకంపమీఁద మల్లెపూవు. 35

క॥ మూలంబులు, శీలింప, ర
సాలంబుల నైనఁ గావు స్వాదువు; లైనం,
బాలలదోఃపూరయుగీ
మూలంబులు, తద్విరుద్ధములు రసికులకున్. 36

క॥ వాతెర నమృతము భ్రాంతియె
శాతోదరి? కద్ది సర్వసాధారణమే;
చేత నమృతంబు గలిగిన
నాతిని కీర్తింప వలయు, నాలుక యున్నన్. 37

ఆ॥ కదల కుండ నిలిచి కన్ను మూసి జపంబు
చేయు చుంటి బకమ! చేఁపకొఱకుఁ,

జేసిగనిమమిూఁదఁ; గానవు, నీనీడ
మిూను నీటఁ జూచి, మిట్టి సురిఁగె. 38

చ. సురభికమాలతీమృదులసూనములన్ సరి గ్రుచ్చి, దాని నా
హారికి నొసంగినం బరము; సొగడి సమ్మినచో నిహంబు, గు
ర్వ్యారము ముందు దగిల్చినదు దోయకు నంటికిఁ జిత్తగించరేల్,
సరసులు తమ్ము సవ్వుటకు సారసగంధ్భుఁడు వ్రాయఁ, దస్సునే?

ఉ. ముచ్చట నాసామనోహరపుమూర్తి యొకానొకఁ డిట్టియేని, దా
నెచ్చటి కేనియుం జనుచు, నీక్షణగోచర మైన, మానవుం
డచ్చెరువాటుతో మలఁగి యా మొగమై మఱియొక్క-మాఱు దానిన్
మెచ్చుచుఁ జూచు; నట్టులె సుమీ రసవత్పదపద్యపాళముల్. 40

చ. చదివిన పద్యమందుఁ గలసార మెఱుంగఁగ లేనియజ్ఞులున్,
హృదయము హాయిఁ గన్నను, గవీంద్రుని మెచ్చక పోవు కొంటెయుం
బదవి విశేష ముండె, కృతిపద్యము లూరక కోరుచుల్ఖియుం,
గద భువి, మూఢమూర్ఖజనగార్ధభముల్; ముగు చేకరాఁతియే.

చ. అమితము లెన్ని భాషలు; మహాకవు లెందఱో దాన దాన; గ్రం
థములును గోట్లు తద్విరచితంబు; లనంతము లంమఁ జిత్రిచి
త్రములు స్వభావకల్పనలు; తద్విధి నిచ్చలు నొచ్చుచున్న నె
చ్చు, మెచదగాని కానని, వసంఖ్యపదార్థము, లౌర! సృష్టిలోన్.

ఆ. వస్తువునకు గౌరవంబు లాఘవమును,
భాషచేతఁ గూడఁ బ్రాప్త మగును;
శస్త్రముగను దోఁచు, ఛత్రిక మనిన; నె
న్నఁగను దోఁచుఁ, గుక్కగొడుగ టన్న. 43

ఆ. విందు మన్నఁ, బద్యవితతి కర్తగళాన
ననము; పాఠకాస్యమందె హెచ్చు;

గాంచ, గోద, నాసికాత్ర్యంబకమునొద్ద
స్వల్ప; రాణ్మహేంద్రియం దనల్ప. 44

సీ॥ జీవులలోనఁ జేయువని చెట్టుల, గట్టులఁ, జెప్ప నేల? స
ర్వావయవంబులుం గలమహాబలశాలుల, సింహముఖ్యనా
నావనజంతులం, బశుగణంబుల, మానిసి పట్టి యేలెడుం;
భావ మి దేమొ "నోరు గలవానిది రాజ్య" మ టన్నమాటకున్.

॥ గళమున స్వరమాధుర్యము
కలతావులఁ, బ్రాయికముగఁ గనఁబడు విదేశమున్;
వలువునె బహిరంగముగాఁ
గలకంఠము రుతము, నితరఖగములవగిదిన్? 46

॥ గాలివలన జనులకనులు మండునె? దానఁ
గలియుకొన్ని రేణువులనె కాని;
వాలనంబు కాదు వాగనం; బట్లన
నమరకుజనులు విబుధార్తికరులు. 47

॥ ఎలు గెన్ని వట్టి, నెమలిదు వారాని;
యూరుకవులను గాలి, యుగవు గాన;
చెత్త మొంత వడిన, జీర్ణిబగు నెప్పు; దే
వెంపుఁ బుట్టు, వట్టి యుండు టెందు. 48

మీఁచుమానివస్త్ర సెక్కు లున్నను, గుచిఁ
జేసి వట్ట ద్రొక్కు, మీఁ దుఁబట్టి;
వస్త్రములను దాల్చి వరను లన్నియు నున్నఁ,
బ్రిథితుఁ డొకఁడె గా నుపర్సుఁ డనఁగ. 49

నూరది, దాయుకొలఁది నూరంటు త్రాటి, నా
కర్షణంబు, కరము గాంచుపట్టు,

లిప్త వస్తులాభ మెంత చేరువ యగు,
నంత వేగిరించు నంతరాత్మ. 50

క॥ కనుసెవులకు మీాలన వే
ష్టనములు నిద్దురను రేయిటం గాఁ పగు;నే
ర్పున లో రోమప్రరోమ తె
ర సీరుఁ డిడఁ డేని ఘ్రాణరక్ష తరంబే? 51

ఆ॥ సూర్యునందు లేవు, చుక్కలందును లేవు,
చంద్రునందు, దివ్వెలందు లేవు,
కంటిఱెప్పవెండ్రుకలఁ బుట్టుఁ గిరణముల్,
వెలుఁగువెల్లి చీలి వేనవేలు. 52

ఆ॥ పసరుటాకు గిల్లి, పాలు గాఱినఁ, గుండు
నగ్రకులుఁడు; కటిక, యావు నఱికి,
యఱుత నెత్రు వఱవ నైనఁ, జింతింపఁడు;
మాంసభోజనునకు మనసు ఱాయి. 53

ఉ॥ క్రిన్నన ముక్కునం గఱచి, కాకము పిచ్చుకఁ గొంచుఁ బోవ, నా
పన్నతదార్తనాదమున, బగ్గు మనున్ మన; సట్టిపిచ్చుకే
యెన్నియొ పుర్వులం గమిచి, యిట్టటుఁ ద్రోటి విదుప్చుచుండ, ను
త్పన్నము గాదు జాలి యటు, వాయి గలట్టిదె ప్రాణిసృష్టిలో.

ఆ॥ కోడిగ్రుడ్డు తినుట కొల యంద్రు; కొబ్బర
కాయ తినుట పాతకంబు నారు,
పిల్ల గ్రుడ్డులోన; విత్తున ఫలవృక్ష;
మేది జీవహింస యిందుఁ గాదు. 55

తే॥ క్రూర యగు ధర్మదేవత; క్రూరతరము
క్రోధము; బుభుక్ష యక్కటా! క్రూరతమము;

ప్రథమము ద్వితీయ మహాపాతక భాసకము;
సాధన, నిర్ణోధి, వేధించి చూపుఁ గపటి. 56

క॥ చలిపీడల బాధ సహింప
గొలన, స్వస్థకారి, నిలిచి కృశరూపము, త
ద్దీనము నలి పినుఁగో కాక
బలిభగ్న మొనగొనిన దానిఁ; బ్రజబ్రదుకు నికేం. 57

ఆ॥ హీనము స్తైన్యవృత్తులు చేయుదొంగొల్లకొల్లయును,
మందిమనికిఁ దూరమ మరగి యుండుఁ;
బుట్టినట్టి నాఁటి నుండి మానెననిఁగ,
జూటికి తేన గ్రోలు చుంట తేర? 58

తే॥ అస్థిమంతుఁ, గోర కుంచ మృష్టాన్న మిడెడు
దాత, ఘూర్ణించు ఘోరకృతఘ్నువట్లు,
దారిఁ బడుచున్నకడు, ప్రాణనవర్ణంబు
నేఁటుస నాసింగనన్ను, నహో! చిరమిత్రవిర. 59

ఆ॥ మద్యపానగ్రహంబు తోలుమాటలఁ గాని,
శాంతవచనములను జెక్కఁ బడదు;
బట్ట మనెనుసూనెట్టిఁ జల్లువన సీస?
గోనిపిండికొలఁదిదగు మన్మ గాని. 60

శా॥ చేయుఁ జీవయోని చిత్రసర్గము నవిచ్ఛిన్నంబు, భూతాళిచేఁ
జేయించున్ నినయంబు నోర నుమనక్ ని గ్రైనమ్యోగంబునన్,
మాయాకార దానఁ జీనాదిపూర్వుపు : దకఁ, మర్యాదలం దాత్మలా
భాయత్త క్రియ చెంతనాగను మృగ్యాం భాసరాం భారయున్. 61

మ॥ కపటాఘపాత్వంబు లోఁచుఁ బక్షిజఁగు తోకార్యంబులఁ; గాని స్రై
గరు పోటున్, బరమేశుఁ జేమనసుతోఁ గల్పించినో యూర్విధిం;

బరువుం బృథ్వికిఁ బాప సిద్ధ మయి సామాన్యంపుఁజా వుండఁగ
నెరగా నత్యైన బ్రాహ్మణి బ్రాహ్మణి; కెట్లుగా సీహింన దెల్పుంగృప నీ

ఆ॥ ఇనుకకేణువులకు, నినుని యాలోకంబు
హీరశోభ దెచ్చు; హీరములకు,
నపరికాశ మిడుఁ దదాలోకవిరహంబు;
దైవసుముఖవిముఖత లిటు పరిజను.

క॥ ఫలరూపము దైవముపని;
గలుగు, నది తనంతఁ; బురుషకారం బెది, నా,
నలవయుఁ, బాదును, బందిరి,
గలచో వి త్తునిచ్చి, చక్కఁగాఁ బెంచుటయే. (

చ॥ పులికిఁ దలంకి జోయు, తరువుం ద్వర నెక్కి, దిగం దొడంగఁ గ
ల్చిలువ, వెడంద నోరఁ గబళింప బుభుక్షను వాని; నంతలోఁ
జలమున వచ్చి, గోండ్రిలుచుఁ జాఱి మొగం బెగయంగఁ, దూఱి న
రులోకట నొందు, వ్యాళయుగిద్రుంగఁ బెనంగి, మతంగుఁ డుబ్బఁగ నీ

ఉ॥ ఈయసమాన సౌరభము నెవ్వఁ డొసంగెనొ నీకు, వాఁ డహో
పోయక పోయె నేమి యొకో పూర్ణతమం బగునట్టియాయు? నా
హా! యెఱుఁగంగ నయ్యె; భవదల్పతమపరిణాయుంబె లోకముం
బాయఁగ రాని నెవ్వగలపాల్పఱుచుం; జిర మేల? మల్లికా! (

ఉ॥ ఏలతకూన నిన్నుఁ గన, నెంతటి పావనవృత్తిఁ బూనెనో;
పోలిచి చూడ, మంజుగుణపుంజమునం జెలువొందె దీవు; నే
యేల? చలింపఁ జేయవె మహిం బ్రజఁ, గేవలమార్దవంబున న్
లాలితసౌమనస్యమున లాభము లిట్టివి కావె? మల్లికా! (

ఉ॥ అంటినఁ, గందిపోయెద వటంచును నుల్లము తల్లడిల్లు; ని
న్నంటనిచో, నవజ్ఞ యగు నంచును జంకు జనించుఁ; గాన నీ

రెంటికిఁ జప్పకొంటకును, నిరీక్షణభృంగకులంబుచేత ని
న్నంటియు నంట కుంటి; మని నల్గకుమీ నవకుందమాలికా!

తే॥ కొమ్మ, లాకులు, మొగలు, ఫలమ్ము, లన్ని
ముండ్లలను నింపుకో, నెంతపుణ్య మహాహా!
పుట్టి బలురక్కసికి, వానిఁ బొరయు, కలర!
పచ్చగా నుంటి; మూనాళ్ళబ్రదిమి కేమి? 69

తే॥ పూచి చెంగట గోరంటపొదలు గలుగఁ,
దుమ్మెదా! పాడుఁగోరింతతుప్ప లాశ్ర
యించి తిరిగెద వేల? యదృష్టహీను
లకును సుఖపడుబుద్ధు లేలా ఘటిల్లు? 70

తే॥ పుష్పమై పుట్టి, జనులు నిన్ బ్రువ్వఁ దట్ట,
బ్రదుకు చున్నా విసీ! రోఁతబ్రదు కి దేల?
చెంతఁ గరవీరమును జూచి సిగ్గు పడవు;
సీమబాదము! దుర్గంధధాము వైతి. 71

క॥ భువికిం బ్రాణము గల దని
ఘనపతి చెప్పు నుద్భిదములె; రోమనఖంబుల్
శవమునఁ బెరుఁగునె? జడవ
స్తువులందుం జీవకళలు తోఁచును సృష్టిన్. 72

ఆ॥ పర్వతంబునకును బ్రాణంబు లేకున్న,
నెట్లు దానిపైని జెట్లు పెరుఁగు?
బ్రతికి యున్నవానిపైఁ గాక, వెండ్రుకల్
కుణపమందు బెరుగునె, గొఱిగి చూడ? 73

తే॥ చిన్నవారలతనుల భాసిల్లునట్లు,
పెద్దవారిమొగళ్ళ శోభిలవు నగలు;

చిటికెనకు నుంగరం బిడ్డఁ, జెలువుఁ దెచ్చు;
బొటనమనకు నది పెట్టినప్పుడు నగించు. 7

క॥ తొలిపుట్టువుసంస్కారము
గలిగినవారలకె, గుణము గలిపిన దంటుం;
జ్వాలమునుదీపము ముట్టిన,
వెలుఁగవు, చము రేమి తేమి, వలిమిడికచికల్. 7

ఆ॥ బాలుఁ, బ్రథమవర్ణపరిచయక్రియయందు,
బాల, నూత్నసురతకేళియందు,
లాలనం బొనర్పు, లాభ మటం; నాఁత్రిన
బెదరఁ గొట్టి రేని, మొదలు చెడును.

క॥ గంగానదికిన్ యమునా సంగము,
జనకాంఘ్రి కాంతిరుచికతనం బు
ట్టుంగల్మిగ, సముమంతర
పుంగల్మిగ నెంత్రు, ప్రాజ్ఞభూగోళజ్ఞుల్. 7

ఉ॥ దానపరాయణుం డగునతం డగుఁ గాక దరిద్రుఁ, డర్థికిన్
దా నెట నేనిఁ దెచ్చి యయినం ధన మిచ్చును; చందమామ తే
జోనిధి గాక పోయినను, సూర్యునియొద్ద గ్రహించి వెల్గు, రే
కానఁగ నీనిచీఁకటిని, గన్నులకున్ దయతో నొసంగఁడే? 7

ఆ॥ దాత కాలవశముచేతను లోభిన్నై,
యాత్మవృత్తి మైన దపహరించు
జాడ, బాట కేఁగునెడ, మధ్యాహ్న మొ
క్కనుకు లాగుకొనిమొ ధరణిరుహము. 7

ఆ॥ శుభపరోపకారశూన్యవిత్తాదిక,
మన్యులకును గానియట్లు, పెద్ద

యీఁదుసిడ, చెట్టునే హత్తుకొని యుంటె,
నెత్తిమీఁదఁ బొరిడ్డు నిలుచు సప్పుడు. 80

చ॥ బదనిక లుప్పతిల్లి, వనపాదపశాఖల నల్లుకొన్నయొ
ప్పిదమున, నూర్ధ్వబాహువుల, వృక్షని బొందినగోష్ఠ చుట్టుకోఁ
బొఁదలినగర్తమున్, జడలు, బూడిదపూఁతయుఁ, బుట్టగోఁచి నై,
పదమున నెత్తుఁగా సొకఁడు; పన్న ధనాశ తమూష వేసముల్. 81

క॥ హోరాసూచిం గాఁ బ్రిజ
కూరుపు విధి ముక్కరముల నునిచి, తమంతం
దా రాడ నిమిషసూచిం
గా, తెప్పల మర్చె జేబుగడియారము గాన్. 82

క॥ పెంచుచునే, పత్తుల దో
రించును సౌనకుఁడు; ద్రుంచు పృథుంబుల, నా
డించుచునే, పవనుఁడు; పా
లించుచునే, సృష్టుఁడు ప్రిజలలిబ్బి హరించున్. 83

ఉ॥ అంబుధిబాడబానలశిఖావళి తాపము దప్పె నంచు, ము
త్తెంబు, పయోజగంధి జగతీసుతనాసిక నాశ్రయించె; హా!
యంబుజసూతివాఁత విత యానః దవప్రతిమానవిప్రయో
గంబున మాడ్చె నామెలికుగాటుప్పటూరుపుటగ్గి వేఁడిముల్. 84

క॥ కాని దని తెలిసినప్పు, డర
మే ననుకో కాలిఁ, బక్కమిత్తిగఁ గనుఁగో;
మ్మేనుంగువంటిమానిసి
పీనుంగగుటయు ఘటిల్లు విటఘట్టహతిన్. 85

క॥ పశు వెఱుఁగును, బా మెఱుఁగును,
శిశు వెఱుఁగును, గానరసము; జీవులకున్ శ్రీ

త్యాశన మగునీసుధాధా
రశక్తి, మోహకులు చిగుర్చు, రాలు గరంగున్.

ఉ॥ ఇల్లిలు మార్చి, దుష్టచిత్తవృత్తికిఁ దప్పఁగ, దాఁపఁగా వలెన్
మల్లరణంబు సల్ప వలె, మాటికిఁ జావఁ దెగించి, గంపుతో
బల్లులఁ దొండ లాది యగుప్రాణులవేఁటను నేర్పఁగా వలెన్
బిల్లలఁ బెంచుకష్టమున, బిల్లికిఁ జాలినతల్లి యున్నదే?

శా॥ బాగత్యల్పము, నోగనల్పమును, విశ్వంబందు నెం; దందు:
యోగుల్ నేరుతు రేమొ కాని కన బా, గోగెల్లరుం గంద్రు;
టేఁగల్ సల్పునసత్యసాధ్యజగమత్కృష్టోపయోగశ్రీమో
ద్యోగం బెన్నక, వాని లోభులనుచున్ దూషింత్రుగా మానవు

చ॥ హీనఁగమి తిర్యగావళుల బుద్ధి, సమానగుణంబె యన్నిటన్;
సిసుఁగులమీఁదఁ దండ్రులకు నెమ్మనిఁ బ్రేమము లేమియు, స్వ
పరిసరములందు, నెందు బహుభర్తృత తల్లులకుం, గనంబడు
బసర మటన్న, నీచపరిభాషణ మాటకు, నివ్వె హేతువుల్.

క॥ ఒత్తుగ మొలచిన మొలకలు
చెత్తే సుమీ; లాభ మేమి చేకుఱదు తదు
త్పత్తిని; వైరళ్యమున నె
యుత్తమఫలములు లభించు చుండును సృష్టిన్.

ఉ॥ దూరమునుండి చూచినను, దోరపుగుండ్రనిప్రొద్దుదిట్టపూ
తీరయి, చేరఁ బోయినను, దీవియ లాంపరునందుఁ గోరకా
కారమునం దనర్చును; గావునఁ, గన్నులు దెల్పుసాక్ష్యమం
దారయఁ, గొన్నికొన్నివిషయంబు లసత్యము లయ్యెడుం జుమీ

క॥ కామాతురోగులకు బలె,
సోమార్కకు నిడుపు లగును జుమ్మీ జాముల్,

యామినులు సుషుప్తికిఁ బఱె,
వామనములుగావె యన్ని వ్యాపారులకుఁ? 92

క॥ ధారుణిని మేఁకపోతుం,
బూరేడుఁబోతు, బోఁగపుంబోతు, వృథా;
యూరయు, నీముత్తైగ సా
ధారణముగ గరున మాఁడుదానిక చెల్లున్. 93

ఆ॥ మాఁత వడము కన్ను; బోన మేమియు సైఁప;
దొకటి పలుకఁ బోవ నొకటి వచ్చు;
నొడల విఱుపు, నడలఁ దడఁబాటు, గోవాళ్ళ,
కల్ల మాక్రిమించి యున్న యువతి. 94

చ॥ జనకునిఁ దక్షకోరగుఁడు చంపినకోపముచేతఁ ద్రాఁచులన్,
మును జనమేజయుండు, పొరిపుచ్చఁగ జన్న మొనర్చు టబ్రమే?
వెనుకను వేనినో కఱచె వెత్త్రి దొకం డని, వేఁపు లన్నిటిన్
జనపతియూనతిన్ హతము సల్పుచు నుండఁగ మాలమాదిగల్.

క॥ చేఁపలవంటలకంపులు,
వేఁపులగుంపులును, గోళ్ళవిష్ఠలు, బూతుల్;
కాఁపులకొంపలపొరుగున
బాఁపలకాఁపురము, నరకపాతము సుమ్మీ. 96

ఉ॥ ఆదివరాహమూర్తి, కనకాక్షునిచేఁ బ్రిలయాబ్ధిమగ్న యౌ
భూవయితన్, సముద్ధరణముం గొనకోటు నొనర్చె; నైన దా
యావకులంబువాని, కకటా! ప్రతివాసరము, న్నిషాదని
ష్పాదితదారుణజ్వలితపావకదాహముఁ బాపఁ బోఁడు సూ. 97

క॥ పొగయణువు, లావిరణువులు,
నిగపుదుమారంపుటణువు, తే జున్నతపున్

నగముసిగనుండి దిగువడి
నెగయునణువు, లణువు లఖిల మిట్లని తెలుపున్.

క॥ మంగళసూత్రింబులయం
దుం, గౌరియురంబునందుఁ దూఁ గాడెడుబ్రో
ట్లుంగన, నెం డ్లీ డిదె యం
చుం, గుమురుల రెంటిఁ బోలుచుం బ్రకటించున్.

క॥ మొదలను వెన్నెల, చీఁకటి
పదపడి, యగు రేయి వంటిబ్రదుకునకంబెన్,
దుదనజకో, తుదకో, వెన్నెల
రొదవెడ రేవంటిబ్రదు, కనుత్తమము సుమీ. 1

క॥ గుడి గాదె నీదుశిల్పము
పిడుఁదులు, పొక్కిళ్ళు గజప బిడ్డకు వ్రాలం?
వాడ పగునొరవడి సుమి యే
మెఱుకకుఁ గానీ, త్వదీయసృష్టి; మహాత్మా!

ఉ॥ అక్షియుగంబు దేవరకు నర్కుఁడు సోముఁడు నందురే! సహ
స్రాక్షుఁడ నంచుఁ జెల్పునిగమాంతపుఁబల్కుల కేమి దారి? యా
పక్షమునన్ మదీయ మగుభావముఁ జెప్పెద, నొప్పొ తప్పొ; మీ క్కె
బుక్కులు లెవ్వొ, యన్ని భవదీక్షణముల్ గఁ దలంతు నీశ్వరా!

తే॥ వివిధవిషయప్రసక్తిని వేలు వేలు
తెఱుల రచితంబు లైనపద్యములు కూర్పఁ
బడినవసురాయచాటుప్రబంధమందు
మూఁడవ దిది ప్రాస్తావికము ప్రకరణము.

శ్రీరస్తు

శ్రీపరమాత్మనేనమః

వసురాయచాటుప్రబంధము

ప్రకీర్ణప్రకరణము.

ఉ॥ ఆవిరియగ్నియుంజర సుహార్ప్రతిబింబము; నింగునీటితో
డ్లావనరాసు; లున్నమితి సంయోగ మబ్బు; మహోపదార్థనా
నావిధజంతుకోటులు కనద్గ్రహతారలు; నైలుఁ బోల్ జగాల్
దీనర మానవిం బయలఁ దిప్పెడు దేవరఁ దెల్పు రక్షకున్. 1

ఆంగ్రీకరణములు

* హరిభజనమంజరులు.

దుర్మతిసం॥ ఆషాఢశుద్ధ ౧౧ శుక్రవారము 15-7-1921.

హరి భజియింపుర, హరి భజియింపుర
హరి భజియింపుర, హతబుద్ధీ!
మరణము దరి దాపుర మగుడు, ముక్తి
దక్కరదే కానదు కానదు రా॥హరి॥ (పల్లవి) 2

మానుము ద్రవ్యసమార్జనతృష్ణను। బూనుము మోక్షమునుబుద్ధి వితృష్ణను
నీనిజవృత్తముచే నగువిత్తము।తో సత్తింపుము తుష్టిని చిత్తము॥హరి॥

---

* ఈ హరిభజనమంజరిప్రస్తావమున నాకు స్ఫురణకు వచ్చినమత్కవిత్వారంభప్రసంగ మిట నిందుకు కొలఁదిగ ప్రస్తుత మని భావించుచున్నాను. ...దశ్రి వరమున నుపాధ్యాయపదవి గాంచకపూర్వము కొన్ని సంవత్సరములు నేను గొప్ప

వనితాంగులనాభీస్తనదేశముఁ । గనుఁగొని పొందకు కామావేశము;
దనుకొను "మాంసవసాదివికారము । తనువఖిలంబును" నని ప్రతివారము;
నళినీదళగతజలకణ మట్టులు । చల, మీజీవము చంచల మట్టులు;
తెలియుము, జగ మాధివ్యాధిహతము । కలుషశుచాహంకారకబళితము

పాఠాంతరము.

సరసిజనీదళజలకణ మట్టులు । తరళము, జీవము తరళం బట్టులు;
మరి జగము రుగభిమానగ్రస్తము । నరయుము శోకనిహతము సమస్తము॥
ధనసంపాదన మొనరించెడి తఱి । నెనయును బరిజన మెల్లను గుఱి
వెనుకను జర్జరతనుఁడై బ్రతుకుడు । మనికికి సేమము వినరాఁ డొక్కఁడు॥

మచేట దివాణమున నుంటిని. ఆగ్రామమునకు దాదాపు క్రోశము దూరములో భీమునిపాలె మను నొకపల్లెటూరు గలదు. అందు భాగవతి హరిశాస్త్రి లనుసు ప్రసిద్ధవైయాకరణు లుండిరి. వారియొద్ద వ్యాకరణశాస్త్ర మభ్యసించుటకు నానాదేశములనుండి విద్యార్థులు వచ్చి, శాస్త్రులవా రున్నది చిన్నగ్రామ మగుటవలన బ్రాహ్మణుల యిండ్లలో వారములు చేసికొని ప్రతిదిన మాయూరికిఁ బోయి చదువుకొని వచ్చుచుండిరి. ఆవిద్యార్థులలోఁ గొందఱు నొకనాఁడు మధ్యాహ్నము దివాణములో భోజనము చేయుచుండఁగా నాతో సంభాషణములో వా రొకరు చేబ్రోలుగ్రామమున సంపన్ను లగు వైశ్యులయింట జరుగువివాహమున సదస్యసంభావనకు వెళ్లినట్లును, కవిత్వపరీక్షార్థ మీయఁబడిన సమస్యను బూర్తి చేసినట్లును, చెప్పుకొనుచుండుట తత్పూర్తిని భోజనము చేయుచున్న నాకువినఁబడెను. అందుమీఁదట నాసమస్యను గుఱించి వారిని బ్రశ్నింపఁగా వ్యాకరణ భాగవతివారు దేవశాస్త్రులవారు "శ్రీదక్షపురీనివేశశ్రీభీమేశా" యనున దంపదము నిచ్చి పద్యపూర్తి గావింపుఁ డన్న ట్లుత్తర మిచ్చిరి. సమస్య యనునది విశేషార్థము గలదిగా నుండవలెనే యిది యేటిసమస్య యనుకొనుచు నిట్టివి గూడ సమస్య లనఁబడవచ్చును గాఁబోలు నని తలంచి నేను గూడ దానిని బూర్తి చేయుటకై భోజనానంతరము నాను దేవశాస్త్రులవారియొద్దకు వెళ్లి కందపద్యలక్షణము నేర్చుకొని శ్రీదక్షపురీనివేశేత్యాదిమకుటముతోఁ బదిపండ్రెండు పద్యములు చేసి తద్గురువుగారికిఁ జూపితిని. ఆపద్యములలో నాయన యేమివిశేషము కనిపెట్టిరో గాని నీ వింకఁ గొన్నాళ్లకు మంచికవి వగుదు వని నన్నాశీర్వదించిరి. అప్పటికి నావయస్సు 13, 14,

ఒడలను నా పరియుం డేడు సంతోషము! సడుగను గుణశీలము నరుగును జెంతకు;
నడఁగిన శాస్త్రములాను మనమును ! నడలను బ్రియురాలాకట్టె నగన॥
అనిశము సద్ధంబను కొను మర్థము । గనము దేని సుఖంబు; యథార్థము;
ఘనికుల కనులు కుతేన యునివలనను । వినిహితమగు నివ్విధ మెవ్వలనను॥
నిను ప్రశంసాటలని చ్చలుఁడగులము । నోసపరిసక్తైయు పకును దగులము
ముసలికిం [illegible] నొంజగులము నెసఁగుంబరము దెస నెవనికిం దగులము

సంవత్సరములు. నేను [illegible] నిప్పుడు నా జ్ఞప్తి నున్న పద్య మొకటి యుదాహరించి వ్రాయుచున్నాను.

క॥ [illegible] ! [illegible]
[illegible]! [illegible] ! [illegible]!

[illegible] సద్యోరచన [illegible] సంగతి తెలిసి నన్నప్పుడు పోషించుచున్న [illegible] [illegible] గారు [illegible] మున నన్నుఁ [illegible] భోజరాజీయ [illegible] పుస్తకము నా చేతికిచ్చి [illegible] చేయుమని యానతిచ్చిరి. ఆమె కోరినందు [illegible] [illegible] నాంధ్రీకరించి [illegible] [illegible] నాటకమునకుఁ గొన్ని మాసములకు [illegible] ‹‹ వివేకవర్ధని ›› యను [illegible] 1875 అగష్టు 20 తేదీని [illegible] ముద్రిత మయినది.

[illegible] సుదయముస [illegible] నాబల్ల [illegible] మీఁద [illegible] భజగోవిందం, భజగోవింద [illegible] కాని, [illegible] ‹‹ [illegible] ›› యను వాక్యములు మస్మృతి [illegible] నాచేఁ [illegible] రచియింపనిత్తీరున [illegible] నియమములను గూడఁ బాటించుచు [illegible] నాంధ్రీకరించితిని. నా పూర్వపద్యములకంటె నీయాంధ్రీకరణము 53 సంవత్సరముల క్రిందటిది.

ఆ లెవ్వా తె? నీకాత్మజుఁ డేఁడురా! చాల విచిత్రము సంసృతి, వేఁదుఱ!
నీలోఁ జూడుము నిజః మీా వేయన! పాలిజనుఁడ? వెటవచ్చితి? వోయన॥
సంగ మడంగును సత్సంగమయుతి! (బుంగుడు సంగము, మోహాం-
చ్ఛయహృతి;
దుగ్గిన మోహము, తో, స్థిరతత్వము! భంగుర! యటజీవన్ముక్తత్వము॥
కడచినవయసెటఁగామవికారము? । జడ మింకుడు నెక్కడఁగాసారము
నెడయనొడమి, కలదే పరివారము! పొడమిన జ్ఞానము, చెడు సంసారము॥
ధనజనయౌవనదర్పం బేలా! తునుమును గాలము త్రుటి నది; బేలా!
అని "మాయామయ మఖిలము"నిది విడి కని బ్రహ్మపదంబునఁ-
జొరు విడివడి॥హరి॥ 14

రేపులు, మాపులు, రేలు, పగళ్ళును । దేవ ఋతువులరుదెంచును వెళ్ళును
నైపుణిఁగాలము సూపెడు; నుగమఱు! నీ! పాశాసన శింపదు, పగవరు॥
ఇరువులు, మంజరులీపండ్రెండును । గురుబోధమునకు గోడులు చెందును
గరుణను వైయాకరణుని గనియును। పరమగురుఁడు శంకరుఁ డివి వినిచెను

ప్రాచ్యాంధ్రీకరణపద్యములను బోలిన వితరులవి కూడ ననేకము లుండుటం బట్టి వానివి మాని యీనవీనాంధ్రీకరణమే యిందుఁ జేర్పఁబడినది. పాఠకవినోదార్థము మత్కృత బాల్యస్వరూపప్రకటనముగా ముక్తిదాయకములో నికృత్యాదిపద్య మొకటియు, ద్వాదశమంజరిలోని దొకటియు, నిందుఁ గనఁబఱుచుచున్నాను.

ఉ॥ శ్రీకరహాస ఫేనముల చేఁ జెలు వొంది సుహాస్యధాసము
త్సేకము జన్మభూమి యయి, శ్రీమదనంతధరాధరోత్తమాం
గాకలితప్రదీప్తమణికాంతపదుండు గభీరుఁ డయ్యు, ఘం
గాపలవర్జితుం డగు దయాంబుధి దాశరథిం దలంచెదన్.

చ॥ విడిముడి గల్గఁ గల్గు జడు; పింతియ కాక, సుఖంబు సున్నయకాఁ;
గొడుకులవల్ల నైన నగు గోరము; లీగతి యేరికేనియున్
విడువక వచ్చుఁ; గాన, విడి విత్తముమీఁదియపేక్ష, మూఢుఁడా!
పెడఁగుదవంబు మాని కతిచేలావు మే లౌనఁగున్; భజింపుమా.

చతుర్దశమంజరికాబోధము.

ధనగతచింత సదా నీకాంతర!॥ యనయా! నీకు నియంత కొఱంతర?
వినుమ, త్రిజగతి సజ్జనసంగాతము। తనరు, భవాంబుధి తారణపోతము॥
జడకావులులుంఛనముండనములు వెడఁగులకివియొకి వేషమండనములు
జడులుకనికనరు; ముసుఁగుతురుయాకలు।కడుపునిమిత్తముకదపలువోకలు॥
మూర్ధముపలితంబుంగళితమునయ్యె।తుండముబోసిగతుల్ స్ఖలితములయి
దండముఁగోనిముదిదారు;నటున్నను।దండ్రియురాశవదలదాయన్నను॥
ముందట నగ్ని;పిఱుందను భానువు;। చెందును రాత్రిరిచిబుకము జానువు
సందునుబిచ్చమునఁజెయితరుతలమందునికియయునన్నాశయచంచల॥
సలిపిన గంగాసాగరగమనము। నిలిపిన నీవుల నేమముల మనము,
గలుగునె, యెత్తిన నిలజన్మశతము। తెలివినముక్తి;యి దేసర్వమతము॥
ఇరువులుసురమందిరము తరుతలము।పరిధానముత్రోల్ పఱుపవనితలము
పొరయఁ బరిగ్రహభోగత్యాగము। నెరపదు సుఖ మెవ్వరికి విరాగము?
యోగియ గానీ, భోగియ గానీ,। బాగు! సుసంగుఁడసంగుఁడు గానీ,
రాగిలుయన్మతిబ్రహ్మమునసుసుఖసాగరమున్నఁడునతమునతఁడుసఖ॥
ఇంచుక గీత పఠించెడు నెవ్వఁడు।గ్రోంచెము గంగను గ్రోలెడు నెవ్వఁడు
కించిద్దళ మర్పించు హరి కెతఁడు। కాంచఁడుశమనునికడఁజర్చనతఁడు॥
తెన్నులచింపులదికికోనిబొంతను।బున్నెమపుణ్యముపొరయనిపుంతను
జన్ను"నిసుంగున్మత్తుఁ"డసంగను।సన్నుతయోగాసంగుఁడెసంగుసు॥
"ఎ నీ వెవ్వర? మే తెంచితి వెట। నీనాతండ్రియు నీతలి యెవ రిట?"
లో నని,రోయు మలుచ! సంసారము।మూని కనసుకలవోనివిచారముఁ
"మరిమరిపుట్టుటమరిమరిచచ్చుట।మరలనుదల్లియుదరమునఁజొచ్చుట
దరిగాననుదుస్తరసంసృతి;నను।మురహార;ప్రోవుముప్రోవుముకృపనను॥
నీయెడ, నాయెడ, నేయెడ, విష్ణుఁడ। పాయుముకసినాప్తి;ససహిష్ణుఁడ!
చేయుము యెల్లెడఁ జిత్తము సముగతి। వే యూసించితి వే విష్ణుస్థితి॥28

కోరిక మోహము క్రోధము లోభము దారిదీక నుమహాత్మను బహుళలాభము
నారక మాత్మజ్ఞానవిహీనులు । చేరి పరితపించెద రట దీనులు;॥ 33
అనువినునామసహస్రము, గీతలు । కనుమదిహరిని గ్రహమును, జేతలు;
మను సజ్జనమైత్రిని నీవసయము । ధనమిడ దీనులకును, గొనివిసయము॥
కని మూఢకృత్యకారకధ్యాయికి । బొసరిచి రిహపరముల నెఱహోయికి
ననఘులు శంకరునంతేవాసులు । ఘనబోధము నిటు కరుణాదాసులు
మూలశ్లోకంబులవలెం వెలుంగున । గాలిసముంజరికల్, చిగలుగు న
వేలము; భజగోవిందములకుం గవి । హాళిని వసురాయండు పలికె నివి॥
ప్రాయంబఱువదిపై నేడేండులు । వ్రాయున విపి హరిభక్తికిం దోసులు
హా! యనుకాలపుటనున సిరిపతి । నేయమ్మున వసునిం బనిచె నరకృతి॥

(28—8—1917. ఉత్తరరామచరిత్రనాటకము ప్రథమాంకపద్యములు)

క॥ ఆకాంక్షించెదము నమో
వాకం బిది గురుజనులకుం బ్రాచీనులకున్;
మేకొని యొసగ మే మమృతను
బ్రాకటముగ నాత్మకళను వాచాదేవిన్. 34

తే॥ వశ్యవా లయి నిరతానువర్తనమున
వాణి యే విబుధుని కుండు వదనమందు,
రచిత మతనిచే నుత్తరరామచరిత;
మభినయింతుము మే మది యాంధ్రమునందు. 35

క॥ రామునిమాతలు పోయిరి
జామాత యొనర్చుచున్న జన్నంబునకున్
క్షేమమిడ ధాయి వసిష్ఠుండు
రా, మున్నె దమాంధతీపురస్కృత లగుచున్. 36

క॥ తనుజాత దశరథునకుం
జనియించెను బూర్వమందు శాంత యనంగన్;
జనపతికి రోమపాదుని
కి నొసంగె నతం డపత్యకృతికిగ నామెన్. 37

తే॥ వ్యవహరింపంగఁ దగు సర్వపద్ధతులను;
దూషణాభావ మనునది దుర్లభంబు,
పలుకులయు మఱి చిలుకలకొలుకులయును
సాధుభావంబునందు; దుర్జనులు జనులు. 38

క॥ వైదేహికిఁ గూడను నప
వాదంబు ఘటించినారు పలువలు; తత్త్క-
వ్యాదగృహస్థితి మూలం
బా దాని; కనిశ్చయంబ యగ్నివిశుద్ధిన్. 29

ఉ॥ పీనవయోనిస్నేహమున నేడ్క ఘటింపఁగ వచ్చి, యిన్నియున్
వాసరముల్ మహోత్సవమునన్ జనకుం డిటఁ బుచ్చి, యిప్డు వి
చ్చేసె స్వదేశ; మందులకుఁ జింతిలు దేవిని నూఱడింప, ధ
ర్మాసనమందు నుండి మనుజాధిపుఁ డంతిపురంబుఁ జొచ్చెనున్.

క॥ తా నిత్యానుష్ఠానవి
ధాన, మపహరించెను స్వతంత్రిత; నగ్న్యా
ధానులకున్ గార్హస్థ్యము,
చాన! బహుపత్నీత్వాయసంకటము గదా. 41

క॥ కనియెను విశ్వంభర నిను;
జనవిభుఁ డజసన్నిభుండు జనకుండు నీ; కే
నును సవిత్రుండు గురు లని పే
ర్కొనుకాలమున జెండ్ల కీవు కోడలవు సతీ! 42

క॥ లౌకికసాధుజనంబుల
నా, కర్థము ననుసరించుఁ; బ్రాచీనులు న
వ్రాక్కృతు లగుఋషులమహా
త్మ్యాకలితపువాక్కు, నర్థ మనువర్తించున్. 43

తే॥ ఆఁక పశిరిమి మే మిట, నల్లునత్రి
యాగమునఁ; బిన్న వీవు; రాజ్యంబు గ్రొత్త;
ప్రజలయనురంజనమున భానంబు నిలుపు;
స్థిరయశంబ కదా మీకుఁ బరమధనము. 44

క॥ లోకారాధనమున క
న్తోకస్నేహంబు దయయు, సుఖముం, గడకుం
భూకన్యఁ గూడ, విడిచితి;
నా కావెత లేశమును గనన్ రాదు మదిన్. 45

ఆ॥ పుట్టువుననె పరమపూతాత్మురా, లీమె
కిక్క అగునె పావనాంతరంబు?
లన్యములను శుద్ధి యర్హమా నెట్లు, తీ
ర్థాంబువులకు నైన, నగ్ని కైన. 46

క॥ పలువలు లోకులు; వారిం
గలఘను లలరింప వలయుఁ; గూడనినుశీ నిన్
బలికితిమి: తావివ్రావుం
దలఁ దాల్చుట తగును గాని తన్నం దగునే?

ఉ॥ వేలకొలంది యజ్ఞములు వేధ మొదల్ బలునేల్పు లెల్ల, ను
ద్వేలముగాఁ దపంబులను వేదహితార్థము చేసిచేసి మున్,
బోలఁగ నప్పురాణగురువుల్, చిరతత్తపోమయంబులన్
గ్రోలుస్వకీయతేజములఁ గాంచిరి వీరిఁ; గురంగలోచనా. 48

క॥ భృగుల, వసిష్ఠాదుల,
వందిత మిత్రాంఘ్రి, గౌతమాత్మజుఁడు శతా
నందుఁడు జనకపురోహితుఁ,
డిం దర్శించెనట మాకు మిందునిభాస్యా! 49

ఆ॥ జనకరఘుకులముల సంబంధ మొకనికి
నధికతరముగాఁ బ్రియంబు గాదు?
దాతయుం బ్రతిగ్రహీతయు నయ్యె, ని
త్కార్యమునఁ దనంతఁ గౌశికుండు. 50

చ॥ సుముఖి! పురోధ గౌతముఁడు చూడు మిదే, భవదీయశస్త్రహ
స్తమును, గృహీతకంకణముఁ, దత్సహితోత్సవ మొందె రాఘవా
న్వమ రెడుదాని, మానుకకరార్పితముం బొనరించు; నిచ్చఁ, ద
త్సమయమున ర్థమానముచిధంబయి, నాకు ముదంబుఁ గూర్చెడున్.

తే॥ తండ్రిగారు సజీవులై యుండ, దార
సంగ్రహము నూతనంబుగా జరిగి యుండఁ,
దల్లు లారయు చుండఁగా, నుల్లసిల్లు
నట్టియానందదినములు హా! గతించె. 52

చ॥ విరచితఁ సౌధప్రాంతములు, వెల్తుల ముగ్గులు మాను లెత్తువ
ల్లిరుతులను, ముగ్ధవీథులఁ, దలిర్చు మొగంబున శాల, వెన్నెలల్
గురియు స్వభావవిభ్రమపుఁ గోమలపున్ మధురాంగకంబులన్,
బరమకుతూహలంబు బహుశ నాకును నంబులకుం సుఖింపఁ దాన్.

ఆ॥ ఎటుకు తేనితోడ నెట సంఘటిల్లెను
మనకు సఖ్యమున సమాగమంబు,
శృంగబేర మని ప్రసిద్ధిఁ గాంచిన పేరి 54
యూర, నిదియె, యల్లగారచెట్టు.

క॥ కొడుకులకు రాజ్యలక్ష్మల
నిడి, తమవార్ధకమునందు నిక్ష్వాకులు పూ
నెడుపుణ్యవనవ్రత మిది,
పడుచుందనమందె తాల్పఁ బడె నార్యునిచేన్.

చ॥ మును సగరాధ్వరంపుహయమున్ వెదుకం, ధరఁ ద్రవ్వి, కిన్కమం
డినకపిలర్షి తేజమున నీ ఱయి పోఁ బ్రపితామహుల్, తపం
బు నగణితాత్మతాపముగఁ బూని భగీరథుఁ, డెట్టకేనిఁ బా
వనభవదంబులన్ దడిపి వారి వియద్ధుని! యుద్ధరింపఁడే?

చ॥ అలసత నొంది వత్తలయి, యధ్వజఖేదమునం బ్రిముగ్ధమై
పలుబిగికౌఁగిలింతలను బాళిని మెత్తన నొత్తినట్టిని
స్తులమృదితాబ్జనాళసమదుర్బలతావకకోమలాంగముల్,
చెలియ! మదీయ మానురముఁ జేరిచి కూర్కితి గాదె యిక్కడన్.

తే॥ గట్లు, వాఁగులదరుల, వైఖానసులని
వాసతరు లొప్పునలతపోవనము లివియె;
శములు, నీవారముష్టింపచనులు, గేస్తు,
లుందు రాతిథ్యపరు, లిండ్లయందు నిందు. 58

చ॥ ఎలమిని లక్ష్మణుండు మన కెల్లసపర్య లొనర్పఁగా, ముదం
బొలయఁ దదద్రియందు సుఖ ముండినవాసరముల్ దలంతువే?
తలఁతువె, తన్వి! యచ్చటిసుధామధురామలవారిగౌతమిన్?
దలఁచెదవే తదంతికనితాంతవిహారము లస్మదీయముల్? 59

ఉ॥ చెక్కునఁ జెక్కు హత్తుకొనఁ జేరిక మీఱఁగఁ గూరుచుండి, యొ
క్కొక్కకరంబుతోడ మన మొండొరు బిగ్గఁ గవుంగిలించి, నె
మ్మక్కువతోడ నక్రిమతమై నెవియెవ్వియొ ముచ్చటించుచో,
గ్రక్కున రాత్రియే గడచెఁ గా, తెలియంబడ కేగ యామముల్.

ఉ॥ దానవకోటిచేఁ గనకదంభమృగాకృతివంచనం గృతేఁ
జానితివృత్త, మేర్చు హృదయుం, బడి తూలిత మయ్యె; హా! జన
స్థానము శూన్య మౌట, వివశస్థితిఁ గుందెను నార్యుచెయ్యులన్,
గానవగంబు లేర్చు; నగు ఖండము వజ్రము కుండె యేనియున్.

చ॥ పెరిగినయాణిముత్తెములపేరటు, ధారగ మూజి జాజి, జ
ర్జరకణమై ధర న్నొరయుఁ, గ్రిందుగఁ, దావకబాష్పవారి; శో
కరయము హృద్భరంబు సరికట్టఁ దలంచెదు చో; చలించునీ
చెరమలచేతఁ, గెంబెదవిచే, నది త్రోన పరానుమేయ మౌ. 63

చ॥ ప్రియజనవిప్రయోగజము పెల్లుడికించున దయ్యె, నాఁడు నే
సయించితిఁ దత్ప్రతిక్రియను జల్పుమనంబున; నిప్డు మచ్చనుం
డీ మొమగుపొక్క నల్పుకరణిన్, మరలం బహుదారుణంబుగా
నయయో! తమద్గ్రశోకదహనార్చులు మర్మము లేర్చు నాహృదిన్.

—•పాఠాంతరము•—

చ॥ ప్రియజనవిప్రయోగజము పెల్లుడికించున దయ్యెఁ, దత్ప్రతి
క్రియ నెటులేన మోఘము మొనరించుతలంపునఁ జేసి యత్తఱిన్
సయించిన, లోనిదుఃఖదహనంబు పునఃప్రవిపచ్యమానహృ
ద్భయకరమర్మదుర్వ్రణముభంగిని నల్పు ననల్పవేదనన్. 64

చ॥ పటుమదమల్లికాక్షుచలపక్షమరుద్విధుతోరుదండసం
కటములు పుండరీకములః కైరవముల్ గలభూవిభాగముల్,
పొటపొట రాలి, బాష్పకణముల్ మఱి యూరెడునంతరంబునన్,
గటకట! యిచ్చటన్ వికచకంజదళాయతనేత్రి! కాంచితిన్. 65

—•పాఠాంతరము•—

చ॥ పటుమదమల్లికాక్షములపక్షము, లందు ఘటించు జెక్కలై,
కటగతిఁ బుండరీకములుఁ గల్వలుఁ, గాఁడలతో స్ఫురింపఁగాఁ

బొటబొట రాలి బాష్పకణముల్, మఱి యూరెడు నంతరంబునన్
గటకట; కంటి నీకొలఁదిఁ, గాఢమనోంబలెఁ గంజలోచనా! 66

తే॥ అంజనానందవర్ధనుం డైనయట్టి
యీమహాబాహుఁ గాంచితి, మెంతపుణ్య!
మితనివిక్రమమునఁ గదా, యెల్లభువన
ములును, మనమును, మని, కృతార్థుల మయితిమి, 67

ఉ॥ గిమ్మన నేఁడు మద్దులు, సిగ న్నిలుప న్వనీలనీరద,
యిమ్మ మ్మగుమాల్యవంత మది, యేతదహార్యము; యార్యుఁ డిచ్చుటన్
దమ్ముఁడ! చాలుఁజాలు; నిఁక తత్కపర మెత్తకు; సైఁపఁజాల; నా
కమ్మహిజావియోగ మకటా! పునరాత్తమున ట్లగుం జుమా. 68

తే॥ శీతకరమయూఖములచేతఁ జెమ్మగిల్లు
నిందుమణిహారపుం జెల్వొ మొందు భుజము,
సాధ్వసశ్రమజస్వేదజలకణంబు,
జీవ మిడునట్లు నామెడఁ జేర్పు; తరుణి! 69

మ॥ అరయం జాలసుఖంబొ, దుఃఖమొ, విమోహంబో, మఱి నిద్రయో
విరియం బాఱినదుర్విషంబొ, మదమో, విస్ఫార ఖిం కేదమో,
పరిమూఢేంద్రియ మావికారము భవత్స్పర్శంబునం గల్గి, క
ల్కి-రో! చైతన్యము, ఘూర్ణమానముగ శక్తిం జేయునున్మాలమున్

తే॥ క్లాంతజీవలతాంతవికాసనంబు,
లింద్రియవిమోహనములు, సంతృప్తికరము,
లమృతములు కర్ణములకు, రసాయనములు
భావమున, కంబుజాక్షి! నీభాషణములు. 71

తే॥ పరిణయం బాది గృహమందు, వనమునందు,
బాల్యమునయందు, మఱియు జవ్వనమునందు,

నబల! యన్యానుపాశ్రిత మైన రాము
బాహు, వుపధాన మిదె సుఖస్వాపనంబు. 72

చ॥ అమృతపువర్తి కన్నులు; గృహంబున నిప్రియ లక్ష్మి; లేమన్ప
ర్శము మెయిఁ బూయు చందనరసంబు; గళంబునఁ, జల్లనైన మృదు
త్వ మొసఁగు నీమెబాహువు సుహారములనేవళ; మెంచ, నేతదీ
యము సుఖ మేది కాదు, పరమాసహ మద్విరహంబు గాని చోన్?

చ॥ అనుగత మెల్ల వస్థల, సుఖాసుఖవేళ నభిన్న, మాత్మ కెం
దను వసుఖశ్రమ., బురుజనానపహార్యరసంబు, కాలగ
త్యనిభృతసారసత్ప్రియత నావరణాత్యయమాఢ మేది, త
త్పనితనుమానుషంబునకు భద్రము; ప్రార్థిత మెల్ల భంగులన్.

తే॥ అద్భుత ప్రాయముల శాంత మయ్యె, భూమి
జాతపరగృహవాసదూషణము, మరల
దైవదుర్విపాకమున, నంతటను నయ్యొ!
విరియఁ బాఱెను, వెటికుక్కవిసము వోలె. 75

క॥ చను వశ్రితముగ లోకారా
ధన, మేకార్యమున నైన ధార్మికులకు; న
న్నను, దనప్రాణములను, మ
జ్జనకుఁడు త్యజియించి, దాని సమ్మానించెన్. 76

చ॥ ఇనకులమందుఁ బుట్టి, ధర యేలినరాజులు, మున్ జగత్ప్రశ
స్తిని గని, శుద్ధపుంజరిత, దీపితముం బొనరించినా; రటం
దనికిన యేని, యేవ మగునానుడి నా దగుకూడికం, గటా!
చెనఁటిది మామకీన మనుజీవన మేమిటికిన్? దహింపనా? 77

తే॥ లోకములు పుణ్యములు దేవి! నీకతమున;
నీవఁడ నపుణ్యములు లోకవాకు; లకట!

యలరు నీచే సనాథములై జగములు;
నాతి! విపదబ్ధిఁ బడె దీ వనాథ వగుచు. 78

తే॥ వరిజల కిక్ష్వాకువంశంబుపట్లఁ బ్రియమె;
విధివశంబున నపవాదబీజ మొదవె;
జరిగె సంశుద్ధి యట్టు లాశ్చర్యభంగి;
నెవరు నమ్మెదు? రది దూరవృత్తము గద 79

ఉ॥ చిన్నటనాఁటనుండి కడుఁ జేరిమిడిఁ బోరిది యొనర్చి, యిప్పుడీ
యన్నులమిన్న, నిట్టిపరిణామాపృథగాశ్రియ, నమ్మి నాయెదం
గన్నులు మోడ్చి కూరికెడుగర్భిణి, మృత్యువువాతఁ ద్రోసియు చుం
టి న్నెవ మొందుపన్న, గృహానీడజసూనరియుం బలెం; గటా!

—• పాఠాంతరము. •—

క॥ ప్రోచి చిననాఁటనుండి, క
టా! చిరమైత్ర్యపృథగాశ్రియను బ్రియను, మిషన్
ద్రోచెదను మృత్యుముఖమున,
నీచుఁడు సౌనకుఁడు గృహ్యానీడజఁ బోలెన్. 81

ఆ॥ ముద్దరాల! నే నపూర్వదుష్కర్మచం
డాలుఁడను; త్యజింపు నను త్యజింపు;
మంచిగందపుంద్రుమును బని చేరితి,
విధిని దుర్విపాకవిషకుజంబు. 82

ఉ॥ ఘోరపుదుఃఖముం దెలిసికొంటకు సంఘటితంబు రామునం
దారయఁ జేతనత్వము; కటా! మఱి యెందులకేని కాదు సూ;
చీరుచు నూర కాయములఁ, జీకును ఛిద్రత లేనిప్రాణముల్,
సారపువజ్రకీలములచందమునం దనరుం దిరంబులై. 83

—• పాఠాంతరము. •—

తే॥ దుఃఖసంవేదనార్థంబ, ద్రుహిణుఁ డనిచేఁ,
దథ్యముగ రామునందుఁ జైతన్య; మకట!
చీలుచుచు మర్మములు, వజ్రకీలములకు
దీటు వచ్చెడుఁ బ్రాణముల్, స్థిరము లగుచు. 84

క॥ అలవా రెల్ల మహాత్ములు;
కలుషాత్ముఁడ; మేలు మఱచుఘాతుకుఁడను నేఁ,
దలపెట్టినఁ దన్నామము,
కొలఁ దాఁకినయట్లు వా రగుదు రనుకొందున్. 85

చ॥ ఒరగి యురస్థలంబునఁ నహో! నెఱనమ్మిక నిద్రఁ గూరునీ
స్ఫురితకఠోరగర్భభరఁ, బుణ్యసతిం, గృహలక్ష్మిఁ, బ్రేయసిం,
గరుణఁ దొఱంగి మత్కరయుగంబున నల్లఁ బొలంగఁ ద్రోసి, భీ
కరగహనంబునందు బలిగాఁ బొలదిండులపాలు చేసెదన్. 86

ఆ॥ అంచితోగ్రతపులు, యమునానదీతీర
వాసు, లఖిలలోకవంద్యఋషులు,
లవణభీతిచేఁ బలాయితులై, యిట
నిన్ను శరణు చొచ్చి యున్నవారు. 87

క॥ జనకరఘూభయకులజన
మనీషితాశేషగోత్రమంగళ మగునా
మెను, బుణ్యదేవయజనం
బునఁ గాంచితి నీవు, వినుతపూతచరిత్రన్.

(ఇతరాంకములలోనివి.)

మ॥ కరటుల్ చెక్కులతీఁట వోవ నొరయం గంపించి, వృంతాళిప
ట్టురుఘర్మంబున నల్కి రాల్చిరులఁ, జేయుం బూజ గోదావరీ·

ఝరికిం. గూలకులాయభూజతతి, కూజత్కాంతకాపోతమై
బరఁగుల్ నీడల ముక్కులంగిఱుకుచుం బక్షుల్ దివం బుర్వులన్.
ఉ॥ చూడము. గంకపత్రములు సోఁకెను తూణయుగంబు వీఁపునం,
బూడిదయుం బవిత్రమును బొల్చునురస్థలి శారవత్త్వచం,
బీడితచార్వకాంచి బిగియించిన ముంజిటిపుట్టమున్ గటిం,
బోఁడిమి విల్లు నక్షసరముం గఱుఁ బైప్పలనాఁడ మొప్పెనన్.
ఉ॥ జ్యాపటుఘోష్న, యుక్కటతరాటవిసంస్త్రిములం బెనంగొనం,
ద్రేఁపున బోలె గర్జితసదృక్షఘనఘర్ఘరఘోష మొప్ప, నీ
చాపము, గ్రాసలాలసహనన్మహిషధ్వజవక్త్రయంత్రిజృం
భోపమువిస్మయావహామహోదర మయ్యెడుఁ దక్షణంబునన్. 91

వివిధేశరాంఘ్రికరణములు.

చ॥ తొడిగిన చెప్పు కూర్చు మగు ధూర్జటిమేనికిఁ, బుక్కిలించి తా
పోసుచు జలంబు శంభున కవ్వం బరమామృతసేచనంబు; మున్
గుడిచిన సంజు శిశునకున్ నన మానుపహార; పోది మా
వ్యాపుపునఁ గాదు భక్తి? భవభక్తవతంసుఁ డహా! కిరాతుఁడున్.
మ॥ ఘనమోహాటవి సంచరించు నెపుడుం, గాంతామణీపీవర
స్తనదుర్గంబులయందు గంతు లిడు, నాశాశాఖలం దూఁగు, నా
మన సన్ నిల్కడలేనివానరము! సాంబా! భక్తి బంధించి నీ
వెనువెంటం గొనిపొమ్ము దీనిని శివా! భిక్షూ! కపాలీ! విభూ!
ఉ॥ జక్కవ లూఱటల్ గనఁగ, సాంద్ర చకోరము లారగింపఁగాఁ,
బొక్కిలి డిగ్గి తమ్మి వెలిమొగ్గరవి స్ఫురమోఁడ్పు నైన్, నగం
జొక్కపుఁ బాంచజన్య, మిరుజోతుల వెల్గెడు వెన్నకస్తవం,
గ్రక్కున నంతరాయతిమిరచ్ఛటి పాయ నపాస్తి చేసెడన్.
ఆ॥ ఓయి! చేతఁ బొత్తముఁన్న తెర్వరి! నిలు;
జ్యోతిషుఁడవా! నెజ్జవో మకీయ

పతి చిరప్రవాసి, వచ్చు నెన్నం? డత్త
యంధురాలు, కలదె యంజనంబు! 95

ఆ॥ అత్త మేలుకొన్నయది; వెలిఁగెను దివ్వె;
కంద్రు నాదుకౌతుకంబు సఖులు;
తాళు గడియు; నాథ! చాల నాఁకలిగొన్నఁ,
గేలుదోయి నారగింతురయ్య! 96

ఆ॥ అత్త మేలుకొన్న యదె! దివ్వె వెలుఁగునా!
కంద్రె నీదుకౌతుకంబు సఖులు!
తాళ మైన గడియ; చాల దూపిల్లినఁ,
దరుణి! కేలుదోయిఁ ద్రావఁ డెవఁడు? 97

క॥ చతురులు కనఁ బలుపం గల
రతిథ్యములు తథ్యములుగ; నౌను జుమీ; యు
ద్భుతముగఁ జిత్రకళాపం
డితులకు సమమునందుఁ జూపు సిమ్మోన్నతముల్. 98

ఆ॥ కనుము భాగ్యవతుఁ; గనకు పండితు శూరుఁ;
బండితులును శౌర్యవంతులైన
యట్టినాకుమారు లడవులపాలయి
గాసిలెదరు, తినుచుఁ గాయఁ గసురు. 99

క॥ కనుటఁ దలంచుటఁ దాఁకుటఁ
దనతనబిడ్డలను మీను, దామేలును, బు
ల్లును, నేదు; నిల్లె పండిత
జనవృత్తులు నని వచింతురు సర్వజ్ఞమునుల్. 100

క॥ స్తనములకాఠిన్య, మహాం
గనిరీతులకఱకుఁదనముఁ, గవితాపాకం,

బహునివి లోకములోపల
ననుభవరసికులకుఁ గాక యుండదు తెలుకా! 101

క॥ పసి యెఱుఁగును, బా మెఱుఁగును,
సిసు వెఱుఁగును గానరసము; నిస్తులకవితా
రస మెవ్వఁ డెఱుఁగు! నెఱుఁగం
గ సమర్థుం డగునొ కాఁడొ గంగాధరుఁడున్. 102

క॥ ఘుతపఠనజృంభలందుం,
బ్రితుకుము, తెమ్మనుట, చిటిక వైచుట, సమయో
చితవిధులు గురుని యెడ నేన్;
బతితుఁ డగున్ మిన్న కున్న పక్షమునందున్. 103

ఆ॥ ఇతరదుఃఖజాల మిచ్చ వచ్చినలీల
సంఘటింపు; దాని సైఁతుఁ; గాని,
విరసునకును గైత వినిపించుతలఁవ్రాఁత,
వ్రాయఁ బోకు, ధాత! వ్రాయఁ బోకు. 104

ఆ॥ ఉపనిషత్తు లన్నియును ధేనువులు, గోప
బాలకుండు పితుకువాఁడు, క్రీడి
లేఁగదూడ, బుధులు త్రాగెడువారు, గీ
తామృతంబు మహిత మగుపయస్సు. 105

ఉ॥ రాముఁడు పోరిలో భుజపరాక్రమముం బ్రకటింప, సవ్యమున్
వామ మనున్, "భుజింప మును వ, త్తని వెన్పడె దేల!"నా, "శిర
స్సేనము రావణీయ మొకతూఁకున ద్రుంతునొ! యొక్కటొక్కటిం
గా మడియింతునో" యని జగత్పతిఁ దా నడుగంగ నంచనెన్.

తే॥ సజ్జనుని చిత్తమును బోలె స్వచ్ఛ, మర్థి
లీలఁ దేలిక, యాత్మజాలింగనంబు

భంగిఁ జల్లన, తద్బాల్యభాషలట్లు
తీయ, నైనసుగంధపానీయ మిమ్ము. 107

(క॥ కోపము రాదు గదా నీ
లోపముఁ దెల్పిన, "నిచ్చలున్ నీచులతో
నే పొత్తు నీకుఁ; దొరకవు
బావనయి" ల్లనినఁ; లచ్చి పతికి ట్లనియెన్.) (సొంతము) 108

మ. కొని నాపోశనమున్ మదీయపితృ నొక్కొం; డంద త్రాబాల్య మా
ననమున్ దంతురు నాకు గిట్టనిపతిన్; నాకొంప నిచ్చల్ శివా
ర్చనకుం బోఁకుడు; రండ నిండటులు సర్వక్షోభముల్; నాథ; యే
మని వారిండ్లకుఁ బోదు? నొక్కరుఁడు కట్టా! తన్నె నన్నున్
మిమున్. 109

ఆ॥ క్రోత్తి; యీఁతకల్లు గ్రోలి కై పెక్కఁగ;
దండుమీఁద దాని నంటఁ బొడిచె
బుట్టతేలు; పైగఁ బట్టెఁ బిశాచంబు;
చెప్ప వలెన దానిచేష్ట లింక? 110

ఆ॥ గోళ్ళతోడ గోఁకఁ గొండొక సౌఖ్యంబు;
వ్రేళ్ళతోడ నలుప వేఱుసౌఖ్య;
ముడుకునీళ్ళు పోయు నుండ నిం కొకసౌఖ్య;
మెన్నిసుఖము లుంచు నెంతు దురద? 111

ఈపైపద్యము మత్కృతమైనది ప్రాస్తావికముగా నే జదివిన ప్పుడు పెదపూడివాస్తవ్యు లయ్యగారి యుమామహేశ్వరశాస్త్రిగారు చదివినశ్లోకమునకుఁ దెలుఁగు.

ఆ॥ అండకండూతి నేసుఖ మావహిల్లు,
నట్టిసౌఖ్యంబు నీకు లభ్య మగుఁ గాక;

యందుమీఁదట నేమగుసుఖ మావహిల్లు,
నట్టిసుఖంబు నీవైరి కగును గాక. 112

క॥ గుణము దిగంతములకు, మా
ర్గణతతి నీకడకుఁ బోక రాకలు సలుపున్;
గణుతింప నపూర్వమ్మై
పొణఁగె నిది విలువిద్య; నెట్లు పొసఁగెనొ నీకున్. 113

క॥ నీయనుఁగుఁదమ్ముఁడు నేఁ
దోయమ్ములఁ గడిగి యొత్తుకున్; మానిసిగాఁ
జేయును దద్రజ మంత్రి; ప్ర
భూ! యేమంతరము దారువునకున్ శిలకున్? 114

ఈక్రిందిపద్య మొక యింగ్లీషుపద్యమునకుఁ దర్జుమా.

క॥ నెరినులు తేలెడి నవ్వు
బరకలఁ బోలికను గాఁబడెడు బైఁబై;
నరుఁగ నరెము త్రియ బులు
నరయుఁ గాంక్షించునాతఁ డడుగఁ టంగెన్. 115

ది 20—9—1880 సంవత్సరప్రాంతమున విశాఖపురమండలవాస్తవ్యుఁడగు భాసూరిలక్ష్మీనారాయణకవి యనుదరుణవయస్కుఁడు శిష్టికరణకులస్థుఁడు ధారాళముగాఁ దెలుఁగుఁగవనముఁ జెప్పఁగలిగినవాఁడు రాజమహేంద్రవరము వచ్చినప్పుడు తత్కులస్థు లేలూరిలక్ష్మీనృసింహముగారు సభ చేయుంచుసందర్భములో నీక్రింది పండితరాయప్రాస్తావికశ్లోకములకుఁ దత్సభయందలిపండితులును భైలక్ష్మీనారాయణకవియును నేనును దెలుఁగుఁ జేసినపద్యములు.

"శ్లో॥ కర్పూరధూళీరచితాలవాలః
కస్తూరికాకర్దమలేపితాంగః

పన్నీరనీరై రభిషిచ్యమానః
ప్రాంచం గుణం ముంచతి కిం పలాండుః.

శ్లో॥ మా గర్వ ముద్వహ బిడాల మహీపతీనా
మంతఃపురం మణిమయం నిలయం మ మేతి
పట్టాభిషేకసమయే తు మహీపతీనామ్
బాహ్యస్థితస్య కలభస్య చ మండనశ్రీః."

ఈశ్లోకములకు భాసూరిలక్ష్మీనారాయణకవివి.

ఉ॥ చాల హిమాంబుపూరమును జల్లి, సితాభ్రపరాగకల్పితా
వాలమునందు నాటి, ప్రతివారము సారకురంగనాభజం
బాలముచేత దోహదము వాటిలఁ జేసిన, నుల్లిగడ్డ కే
లీలను సౌరభోన్నతి ఫలించునె, యెన్నటికైన భూస్థలిన్?

మ॥ నవరత్నస్థగితావనీపతిలకాంతర్గేహసంవాసవై
భవగర్వంబది యేల నీకు? నృపతుల్ పట్టాభిషేకాధికో
త్సవకాలంబున బాహ్యసంస్థితకరీంద్రంబున్ విభూషించి గౌ
రవముం జేతురు; గాని, నీ మొగము మార్జాలాధమా చూతురే?

ఆకుండి వ్యాసమూర్తి శాస్త్రులవారివి.

ఆ॥ కప్పురంపుదుమ్ము గల్పి పాదొనరించి
మృగమదంపుటసట మెదిపి నాటి
హిమజలంబు వోసి యెదుగంగఁ జేసిన
గబ్బు విడుట లేదు గదర యుల్లి.

తే॥ మణిమయం బగు రాజుల మందిరమున
నిలుతు నంచును మిక్కిలి నీల్గ కుము
మో బిడాలమ! పట్టమహోత్సవమున
బాహ్యకలభంబు మండనప్రభ నహించు.

నావి.

ఉ॥ గమ్మని, తావి గ్రమ్ముకొను కప్రపుధూళిని బాదు చేసినం,
గమ్మనివాననల్ వలచుకస్తురిపంకము పైని బూసినన్,
నెమ్మి హిమాంబుపూరమును నిచ్చలు నీరముమాఱు వోసినన్,
బొమ్మని యుల్లిగడ్డ తనపూర్వగుణమ్మును ద్రోసి వేయునా!
ఉ॥ ప్రాకటభూకళత్రుప్రవరత్నముయ బసురాణివాసమే
నాకు నివాస మంచును, ఘనంబుగఁ ద్రుళ్ళుచు మా, బిడాలమా!
స్వీకృత రాజ్యసంపదభిషేకముఁ బొత్తువు లొందు వేళ, న
వ్యాకట నున్నభద్రకంబున కే సుమి సుందరావళుల్. 117

క్రిందిసమస్యాపూర్తి కవతారిక (సొంతము)

క॥ మగపోఁడి, మగువపోఁడిమి,
మొగములఁ బెక్కిటను దోఁచు; భూతేశునిమై
నగ వగుటఁ జేసి నీకును
సగ మూఁడుఁదనంబు గలుగఁజాడయొ! నాథా! 118
మ॥ గెలుపుల్ తొమ్మిదినూర్లపైని బది, బుగ్గిన్ శూలి ఘట్టించె శీ
ర్షల, నట్లె బిఁ కాటుక, స్నఖరరంధ్రశ్రోణిఁ సృజన్మాల, గన్,
గలికీ! భూషను సాక్షిఁ జేసికొని యుత్కక్రీడ; శేషించునా
తల లీతొంబది, కన్ను లీయెనుబదిం, దథ్యంబుగా వ్యర్థముల్. 119

మిత్రసమ్మానము. 29-8-1922

క॥ ఒసఁగెఁ నిడమర్తిదుర్గా
ప్రసాదరాయనికి, షష్టివత్సరపూర్తిన్
వసురాయఁడు దుందుభిని, శ
తసమల్ వర్ధిల్లు మనుచుఁ దనభక్తమణిన్ 120

క॥ ఎనిమిదిట సఖుఁడ! నీకం
టెను నే వయసునను బెద్ద; నెయ్యము మనకుఁ
చనుదుందుభిన్ నలువది
యెనిమిదియేం; డ్లగుట నెలమి నిటు దీవింతున్. 121

క॥ సంతు, సుగుణ మైశ్వర్యము,
మంత్రి, బ్రతిభ, యుక్తిపటిమ, మధురకవిత్వా
ద్యంతరుచి, కవిత, మేల్మిని
దాంతిడ, నీశ్వరున కిరవు దుర్గయ దొరకెన్. 122

మ॥ తెనుఁగు న్నాకడ నేర్చుకొన్న మెరికా తెల్లుగ్మలుల్ సిస్టనర్
"మునిషీస్నేహితుఁ"డంచు, నొక్కనదురే, ము న్నాలకట్‌తోఁ
[టకున్,
జని • వాండర్వ్యురాఖ్య వెజ్జుఁ జొర వెచ్చన్ దెల్పి, తోడ్తెచ్చి, మ
ద్వనితన్ మన్పినసార్థకాఖ్య! కొను* చింతారత్నమున్ శంకరా!

క॥ నీవయు నద, నేయేండ్లకుఁ
గా వచ్చెను నలువ, దందుఁ గడపితి వసురా
సావాసమునఁ బరార్థము,
జైవాతృక! వక్కలంకశంకరరాజా! 124

క॥ ఆరోగ్యప్రార్థనముం
బారాయణ మాచరింపు ప్రతిదిన మిందున్;
నీరోగత నీ కిడు నది
సౌరముగతి; వక్కలంకశంకరరాజా! 125

• ఈడాక్టరుదొరసాని కొన్నాళ్ళకుఁదర్వాత ననగా 1905లోనో 1906 లోనో న్యూడార్ఫుదొరగారిని బెండ్లియాడి, యొకకూఁతుఁగని, పాపముస్వల్పకాలమునకే వ్యాధిచే నాకస్మికముగ మరణించినది

*భక్త చింతామణి.

చెన్నపురినుండి మిత్రుఁడగు బోడపాటిరాజన్నగారు వ్రాసిన పద్యలేఖకుఁ బ్రత్యుత్తరము- 1883-

చ॥ సకమలబోడపాటికులసాగరసార్థకరాజనాఖ్య! మీ
యుచితనవీనలేఖ నయనోత్పలహర్ష మొనర్చె నిన్నహా;
పిదప సహజంబెగా, తనువు లెచ్చుట సన్నను, నేస్తకాండ్రకున్
హృదయము చేరువౌట, గనిపింపదు దూరము; మిత్రరత్నమా!

శా॥ బీ. యెల్లా నసుమాటఁ జూచువలెకుం బేరారయన్ లేక, యహా
రా! యెవ్వారిటు వ్రాయువారనుచు, నే నాశ్చర్యముం బొంది, యెం
తో యానందము నొందితిన్మనమునందు న్మీకువ్రాల్ల్యూచి; యా
హా! యాహర్షము చెప్పఁగాఁ దరమటయ్యా మాటలన్? మిత్రమా!

క॥ *నాటకము పూర్తి యయినది;
యాటకు ననుకూల, మయిన, నచ్చు పడ వలెన్;
మాటలకోఁ గాదు గదా!
మూటలు నాయొద్ద లేవు ముందే మగునో. 128

క॥ మనదుర్గయ్యా, సదాశివుఁ
డును, బేరయ్య, జోగిలింగుఁడును, మొద లగువా
రనుదినము గనంబడ రా?
యనుఁగా! వారలకుఁ గుశలమం యుచ్చోటన్. 129

—• కవిత్వము •—

ఆ॥ చిన్నపోవుఁ గవిత, చెడి ముఖవర్ణంబు,
బుధులు మెచ్చకోక పోయి రేని;
కాన నాత్రపడక, ఘనయత్నమున నల్ప
ననుము గృతులు, నరసు లౌ ననంగ. 130

*వేణీసంహారము.

క॥ కవి గానిపురుషు కంటెం,
గవికష్టసుఖంబు లెఱుఁగఁ గలుగుం జుమ్మీ,
వివరించి తెలిపినప్పుడను
భవమున, గొడ్రాలు గానిభామిని సరిగా. 131

క॥ చూలాలితనముఁ, బిడపను
బాలెంతతనంబుఁ దెచ్చి, ప్రసవశ్రమముం
దూలించి, కనుము, తల్లిం
దేలించు సుఖాంబుధిం; గృతియుఁ గవి నట్లే. 132

ఆ॥ గాలి వీచి, మబ్బు గ్రమ్మి, చీఁదఱ గొల్పి,
గొప్పజల్లువాన గుమ్మరిల్లి,
హాయి గలుగఁ జేయు; నట్టులే కవి కగుఁ
బ్రౌఢకల్పనాఢ్యపద్యభూతి. 133

ఆ॥ వావి కానినతులకై వడి, జగతిలో
నాయురర్థకీర్తు లపహరించు,
నీవి యీనికృతు; లవేల యపేక్షించు,
నభ్యుదయపరంపరాభిలాషి? 134

—• చిత్రకళ •—

ది 8-4-1923 రాజమహేంద్రవరమున జరిగిన చిత్రకళాప్రదర్శనమును జూడఁబోయి తద్విషయమున, రచించినవి.

మ॥ కవితాచిత్రకలావిలాసవతు, లక్కా సెల్లియుం డ్రైసజా
హ్నవితోఁ, బార్వతితోడఁ, బోల్పఁదగు ధన్యల్ ; చక్కనైనట్టియ
క్కవయం దెక్కువతక్కువల్ దెలిసికోఁ గష్టంబ యౌ; నైన, మ
క్కువయాంధ్రం, బయిఁ బ్రక్కఁ దాల్చునిటలాక్షుం డౌనొ
(దక్షుం డటన్. 135

చ॥ ఒకపటమందు వీణియయు, నొక్కసరోరుహపాణి, యూరుమొవే
ణికొనను దోర్లతి లాగునొకనెమ్మియుఁ, జిత్రితముల్; మనోజ్ఞ
జ్ఞకలనఁ డాయ వచ్చి, యచటం జడఁ, గాళిభుజంగబుద్ధిఁ బ
ట్టుకొనె శిఖావళంబనునటుల్, కనువారికిఁ దోఁచులాగునన్. 137

కాలేజిప్రిన్సిపల్ కూల్డ్రియిదొరగారు చిత్రించి కనఁబఱిచిన వానిలో నెచ్చుగాఁ గన్పడిన చిత్తరు వర్ణనము 26-8-1917.

చ॥ అరకల రెంటి నాఁపి మడి, నాశ్రమునీడను గూర్చుండి గోం,
తిరువుసు దుక్కికాఁడు భుజియించును కూ, ళొకయింతి చేసటన్,
శిర మర వంచి పాల, యెగుఁ జెట్టుపలంబడ మూపు మేఁడిఁ, గా
తరమటు లెత్తు వాలముమొదల్ పసికేఁగి, పలుదిశల్ పరుగున్!

తే॥ పద్యమును బోలె చిత్రించు, భావపూర్తి
తం బఱచుచుఁ దోఁచునదియె, హృద్యమ్ము సుమ్ము;
దొర లిఖించినయాఁడుచిత్తరువులందు,
మడఁకచిత్తరు వెచ్చుగా మది నలరె. 138

తే॥ వర్ణలును భావవికృతులు, వానియందుఁ
జూడఁబడు నేని, నీడల కీడు వచ్చు
చిత్తరువు లుండునే? యెల్లచిత్రకరులు
వెలుఁగునకు శిష్యు లనుచు భావింతు మదిని! 139

— పరిషత్పత్రిక —

మ॥ పరిషత్పత్రిక రాజమహేంద్రమహిభృత్పట్టాభిషేకాంధ్రవ
త్సరవర్ధంతిమహాసభాభినుతపద్యవ్రాతముం జిప్పఁగా
నరసెం;జీమలు వోలె సూక్ష్మదృశు లం దానందముం గంద్రు; తేఁ
టి రసంబున్ వెలి పుచ్చ గున్న, వనవాటిం బుష్పమున్ శష్పమే

ఆ॥ బెరయురసముఁ బిండి పిల్చి పెంటను బాఱ
వేయువానిఁ గాదె పిప్పి యండ్రు?
సభ్యజనులఁ దనిపి, సంపుటం బెక్కిన
వానిఁ, బిప్పి యనుట బాగ పత్రి? 141

కం॥ పరిషత్ప్రతికిఁ దగునే
పరుషోక్తి? ఫలంబు తనకు వగ రైనం, బం
జరకీరము వినువారికి
విరసంబుగఁ దోఁచుపల్కు వెడలింపదు గా. 142

శృంగారము

సీ॥ కోనవము రాచిల్క ముక్కున నొక్కఁ గన వచ్చు
పచ్చిగంటులదొండపంటితోడ,
గండుఁగోయిలతోఁటికాటులచేఁ బాలు
సొమరించులవలీదళములతోడఁ,
గలువనెచ్చెలికానికరము లొత్తుటఁ జేసి
కందుతామరకోరకములతోడ,
ననిలాతిసమ్మర్దమునఁ జెదరియుఁ, గ్రొత్త
సిరి మించునెఱజాతివిరులతోడఁ,
తే॥ బ్రథమపాథోలవంబు లభ్రమున జాఱ
మొనయుగేదంగిపూమొనమురువుతోడఁ,
బోలిచి, తలఁచినమాత్రాన వలపు గొలుపుఁ;
దెలియ, దిది యేమివింతలేఁదీఁగ యొకో? 143

కం॥ పలుమొనలజిగు లకరులుగఁ,
బలుకులు తేనియగ, ముసరుభ్రమరకములతోఁ

దిలకామోద మెసంగం,
గల, వేకువ నొక్కవికచకమలము దోఁచెన్. 144

ఆ॥ పాలవెల్లిఁ బచ్చిపగడంపుమొలకను
హత్తె నేని యాణిముత్తియంబు,
లీడు వచ్చు నేమొ, యీసస్మితానన
భాసురోష్ఠదంతపంక్తిరుచికి. 145

తే॥ పుష్పవతులైన వెనుకను పూపపిందె
లేర్పడుట సాజ మౌఁగదా మొల్లలతల;
వింత! యీలతకూనకు వెనుకఁ గాక
ముందఱనె యవి బటువులై పొటమరించె. 146

తే॥ ముగుదనెమ్మేనియొప్పిదమునకు నడ్డు
పడినబాల్యంబుపైఁ, బుష్పబాణుఁ డలుక
పొడమి, యడరించునెత్తమ్మిమొగడజోడు
గుండ్లబార న, నెదఁ దోఁచెఁ గ్రొత్తచనులు. 147

క॥ భావింతు యువతికుచములు
లావణ్యపయోధివీచులం బుద్బుదముల్
గా వెనుక; నిప్పు డవి త
ద్గ్రావంబులో యంచు శంకఁ గలిగించు మదిన్. 148

తే॥ కమలములపొత్తు సరసి జక్కవలకవుఁ
బగలు గలిగించుట గద స్వాభావికంబు;
కామినీమణి! లావణ్యసీమ వైన
నీయెడ నదేమొ విపరీతనీతిఁ దోఁచు. 149

చ॥ వలకయి నడ్డి నానుకొని, వామకరంబున దక్షిణాంసముం
దలిజలకుంభమంచును సుతారముగా మునివ్రేళ్ళఁ బట్టి, మా

ద్దొలికెడు బాహుమూలరుచియుం జనుగుత్తులు నాన కొల్ప, ఱె
ప్పలు పయికెత్తి చూచె విటుఁ బైదలి, బేడిసబెళ్కుఁజూపులన్.

మ॥ నిను వీఁ డేమియుఁ జేయ లేదు గద; తన్వీ! నీవు సన్మార్గవ
ర్తినియుం బోలె, శిరంబు వంచుకొని దారిం బోవుచుం, బోక, వ్రి
క్కను గూర్చుండెడిసవీని, స్నేహవిషదిగ్ధం బైనవాల్చూపుటేఁ
టెను వక్షంబున నేటవాలుగ వధూటీ! నాటి వేధింతువే? 151

సీ॥ వాఁడిగోళ్ళ నొసంగి వ్యాఘ్రసింహములకుఁ,
గొమ్ముమేటీఁటియ లేనుఁగుల కమర్చి,
దృఢవిషాణంబులు వృషభంబులకు నిచ్చి,
ఖరఖురంబులు ఘోటకముల కునిచి,
కుంభీనసములకుఁ గోఱలు దయచేసి,
వృశ్చికమ్ముల కిడి విసపుఁగొండి,
నీడోద్భవములకు నిశితచంచువు లుంచి,
తొండముల్ ఘటియించి తుమ్మెదలకుఁ,

గీ॥ ప్రకృతి, ప్రజలకుఁ దనవగ్గ బయలు పఱుప,
నట్టి వుడిగి, ప్రసాదించె నబలలకును
గలికిచూ; పది యామె, క్రేఁగంటఁ బఱపు
మాత్రి, మూర్ఛ మునుంగనిమగలు గలరె! 152

చ॥ వడి కెదు రెక్క నేరక, ప్రవాహములోపలి బేడిసల్, కడుం
దడఁబడి మిట్టుచున్, వెనుకఁ దగ్గుతెఱంగు గనంగ నయ్యె; న
య్యెడ ననురాగ ముబ్బి యితరేతరదృక్ప్రతిరోధకంబుగాఁ
బడఁతియుఁ బల్లవుం డొకరిపట్టున నొక్కరు జంకుచుం గనన్.

క॥ శరములఁ బఱపి, పరస్పర
శరముల మరలించుబిరుదుసరిజోదులమా

దిరి, దోఁచె, మిథున మితరే
తర మారంభమునఁ బ్రేమ తలకొని చూడన్. 154

క॥ నునుఁజికిలిమెఱుఁగువాలిక
కనుదళుకులు, మదనుపదనుగలములుకులలా
గునఁ గరము నురము మెఱమఁగఁ,
గనుఁగొని రోక రోకరిఁ జోరవఁ గామిని ప్రియుఁడున్. 155

తే॥ కలువపూవులు విలసిల్లఁ, గలితసాంధ్య
రాగమున లేఁతవెన్నెల ప్రాఁకినట్లు,
వెలఁది, తెలివాలుఁగన్నులఁ బ్రియునిఁ జూచి,
పలుమొనలకాంతి కెమ్మోవిఁ బొలయ నవ్వె. 156

తే॥ ఉల్లమునఁ బుట్టి పట్ట రాకున్న ప్రేమ
మల్లెపూవులు గుప్పిళ్ళఁ జల్లినట్లు
బెళుకుఁదెలివాలుఁగన్నులతళుకు లెసఁగ
ఱెప్ప లల్లార్చి ప్రియుఁ జూచె నప్పొలంతి. 157

తే॥ ఎఱ్ఱగాఁ గాఁచి గిన్నెఁ దోడిడ్డపాలు,
గడ్డ కట్టినకమ్మనికలుపు కాదు;
ముదిత కెన్నాళ్ళనుండియో మదిని బేరు
కొనినయనురాగమున కది గుఱుతు కాని. 158

క॥ మగువనునుసిగ్గులేనగు
మొగమును గను చుండ, రేయి మొగుడునె కన్నుల్?
జగతిని ముకుళింపవు గద
తొగపువ్వులు చందమామ తోఁచి వెలుంగన్. 159

చ॥ కనకము తన్ను లోకులు సుగంధము లేనిది యంట కెంతయుఁ
గనలుచుఁ జంపకాకృతిని గైకొన, నప్పుడు కూడఁ దేఁటి యం

టని దిది యేటిపూ వన, బడంతుక మే నయి పుట్టి, సర్వభూ
జననయనాళు లెంతయును సంతసిలం గొఱ లేక భాసిలున్. 160

క॥ ముక్కురఁ దాల్పనిసుందరి
ముక్కునుతన్, స్నానసమయమున సలిలంపుం
జుక్క నిలిచి, నను విడ కని
యక్కఱఁ బ్రార్థించుము త్తియము నా, మెఱసెన్! 161

క॥ రమణీరమణులు కూడుచుఁ,
దమతమరతిమేల్మి తారతమ్యముక్రొ వా
దము లాడ నగలరవమున,
రమణిని రతిరాజు కాంచిరవళిని మెచ్చెన్. 162

సీ॥ హిమవారిపూరసంకుమదాదిసంకీర్ణ
చందనచర్చికాసౌరభంబు,
సద్యస్సమానీతసంఫుల్లమల్లికా
చాంపేయ ముఖ్యపుష్పములతావి,
కనకరేఖాకల్పఘనవేణికాకల్ప
కైతకదళనముత్కరపు వలపు,
పర్యంకపార్శ్వ స్థపాంచాలికాకరా
గరుధూపవర్తికాపరిమళంబు,

గీ॥ నాదిమసమాగమాప్రతిమానురాగ
తల్పసంగతమిథునమిథఃకపోల
ముకురలిప్త ప్రబోధనామోద, మొకటఁ
గమ్మవాసనలహరి ఘ్రాణమ్ముఁ దేల్చె. 163

చ॥ కళపెళఁ గామువహ్నిశిఖఁ గ్రాఁగెడు రాగరసంపుటూష్మముం
బలె, సెక లీనునూర్పు లతిమాత్రములై నిగుడంగ, నంగముల్

సలసలలాడ, గోర్కు లెద సందడిలన్, బయి మానవుంబిగిఁ
బౌలయలుకం దపించుతరుణుల్, మరకాఁగులు మారుకల్మికిఁ.

—• చెన్నపురప్రదర్శనము •—

ఉ॥ ద్వారములందునద్దపురవాకులలో వెలిజంటతల్పులున్,
బేరజ లన్నిటన్ మెఱపువీవనదివ్వెలు వేత్రపీఠముల్,
బీరువ లద్దముల్ దెరలు వెల్ల పటాల్ తగుచోఁ గుళాయిలున్,
గూడువిశాలహర్మ్యళి మొకకోనఁ బురిం బస రాయపేటలోన్.

చ॥ నడుమను మండువాపగిది నాలుగులాజులు; వానిఁ జేరి న
ల్గడలను నాల్గు పెన్గదులు, కచ్చిత మన్నిట బల్లకూర్పు, ద
ద్దడపుసౌధ మంతపయిఁ, దన్మ్రఖపట్టము గచ్చుఁగంబపున్
వెడఁదసరెత్తుడాబ, బసపేరు వెలింగ్టను రాయపేటలోన్. 166

॥ ఉఱుము లుండవలదె మెఱుముతో ననియో, స
రంబి చేసె దర్దడంబు మాని,
మించుటవ్వెలబసమేడకు నధికారి,
కూర్కుహార లులుక గుబగుబలకు. 167

ఆ॥ అయిదుభూతముల నయత్నసిద్ధము లాది
మాంతిమంబు లెందు; యంత్రశక్తిఁ
గలుగు మలఁగు మూఁడు వలయుచో నడిమివి,
చెన్నపట్టణమునఁ జిటికలోన. 168

చ॥ తళుకను మించుదీపములు, దప్పినడంచుకుళాయిధారలుం,
బలితపువైద్యుతవ్యజనమారుతసంచలనంబు గల్గి, చు
క్కల తెరువున్ స్పృ[illegible]బహుగానసభాన్వితసౌధరాజి, రా
జిలుబహుచిత్రవర్ణములఁ జెన్నపురిన్ దొరయున్ ఘనౌఘమున్.

॥ నీళుల ధూమనావలును, నింగి విమానములట్లు, నిద్దపు
శ్శిలవిశాలరథ్య గమనించెడువాయుసమాన వేగపుం

బుప్రవింత మోటరులు సారటులుం బెనుట్రాముకారులుం,
ల నసాయకాదులు బహుళంబుగ జెన్నపురీవిహారికిన్. 170

ంబుధిసిర మాలవిశిఖావళిచే బడబానలంబుచం
ంబున, భాగ్యవర్ద్రివిణాతండ మజస్రము చిత్రవస్తుమూ
ంబునఁ బీల్చునాంగ్లవణిగాపణముల్ తవణిల్లుసౌధరా
ంబులు సింధుసంగనకు జన్మగృహంబులు చెన్నపో్రలునన్ 171

దధికల్లోలముల ఘోష మొక్కటి ప్రక్కఁ
రము మోటాదుకార్లచప్పుడొక వంక,
ల మొనరించుపీనులఁ బికము దేర్చెఁ
లఁగి రక్తాక్షి మాఘానఁ జెన్నపురిని. 172

డమినీలాలయొడ్డాణమున మెఱుంగు
వలు చెక్కినచక్కనిజవహారంబు
ఁ గనంబడుఁ, జెలియలికట్ట విఱుగు
ప్లికల్లోలముల బెడఁగాడునురుఁగు. 173

కుగునకుఁ బందె మిసుకొని,
రె పేరిటెయూటతల్లిఁ దాఁకినతరఁగల్,
రుఁగు నెపంబున నలుపుం
రెహాసము శరధి, వెనుకపసుభంగములన్. 174

దురను దాఁపసిల్లినసుహృత్తు నొహో యని పెద్దనవ్వుతో
ద గదియించుమానవులయిష్టజనాదరచేష్ట దోఁచెడున్
ంద; దరిఁ బ్రాకి వెన్కకును మళ్ళుకరళ్ళను గూడుపట్లఁ బె
ాద వెసు ఘోష ఫేనములఁ, నూర్మ్ములు రా జలరాశి వేఁకున్. 175

కె వెలుఁగ నస్తమింప, గృహవీథులు సౌధము లబ్ధివేల, దీ
ావళియుత్సవం బభినవాగతులన్ దలఁపింప, భర్మరా

జీవపుఁదోరణంబు లనఁ జెల్లుహజారంగుమెఱుంగుదివ్వెలన్,
శ్రీవిభవాభిరామ మగుచెన్నపురంబు మనోహరం బగున్. 176

చ॥ లకటకధావదశ్వఖురటంకపుటాంచలఘట్టనార్భటిన్,
జెకుముకిఁ బోలె రాకటికినేలను బెల్లడరన్ మిణుంగురుల్,
నికటధరాతలంబఁ బకర నేమిపరిభ్రమణంబులం, బృహ
చ్ఛకటఘటావిహారములు సాగును సాగరవేల సంజలన్. 177

సీ॥ వాలుగామయ మతివైశాల్య మగు వేల,
నిఱికి కూర్చున్న చూపఱ నెఱికలు
నీలవినీలంపునీర, మూడాడను
దలలపై వెలిపాగ లలలనురువు,
లై యొప్ప నిశ్శబ్ద మావింతకంధిని
గంధికిఁ దోడుగాఁ గాంచునట్టి
భాగ్య మబ్బెను జెన్నపట్టణంబున మాకు
గాంధిమహాత్మునాగమమునాఁడు;
మొన్న వచ్చిరి కన్నాట్ప్రభుండు సతియు;
నుత్సవంబులమీఁదనే యుత్సవములు;
చెఱఁ బడియు, రాజధానినే చెందె భూరి
గౌరవము జోగి; దైవసంఘటన లరుదు. 178

ఉ॥ పున్నమనాపునం గలువపూదొర వెన్నెల గాయుచుండ; వా
రాన్నిధి ప్రత్రిశీతలకరస్పృశిఁ జెంగటఁ బొంగుచుండ, వి
ద్యుత్ప్రభదీపముల్ వెలుఁగుచుండఁగఁ, జల్లనిసైకతస్థలిం
గన్నులపండు వయ్యెఁ బ్రజ గాంధిని జెన్నపురిన్ గణించుచోన్.

చ॥ పడమర భాగ్య, ప్రాగ్దిశను వల్లభుఁ డెల్లగ నోలి రెంటి కే
ర్పడుటను, గౌతమీనికట రాజమహేంద్రపురీలలామమున్,

కడలిప్రతీరమం దునికిఁ గాంచినచెన్నపురాధిరాజముల్,
బెడఁగయి సర్వసంపద లభీష్టసుఖంబు లిడుం బ్రజాళికిన్. 180

చ॥ పలువురు చేరుపట్లఁ బరభాషను ముచ్చటలాడుకోమియున్,
దల శిఖ నుంచుకొంటయును, ద్రావిడులం గని యాంధ్రు,లాంధ్రవి
ప్రులఁ గని పంక్తిభోజనముఁ బొందికయున్, మసిగట్టుకొంటయున్,
నలయుని మెచ్చి నేర్వఁ, బసినాఁ డ్రవలెన్ భుజియించు ద్రావిడుల్.

చ॥ తనరతనాలపేటిక విధాతృఁడు దాఁచిన జీవరత్నముల్,
జనములఁ దేల్చు నద్భుతరసంబున, నీఁదుచు గాజుఁదొట్టులన్;
గనుచును నిర్నిమేషులనఁగా నలువున్ బహుచిత్రమీనముల్
చెనపురి; దన్మయత్వమునఁ జేసుఖ టబ్రమె తాదృశస్థితుల్. 182

ఉ॥ నీళులగాజుఁదొట్టులను నేర్పునఁ దార్చెడు ప్రాణవాయువుం
బీలుచుఁ గొంచుఁ, జెన్నపురి, మ్రింగుచు మాంసపుఁ దునుక, విచ్చు పె
న్నోళుల శ్వాసకోశములు నుం జిఱుపంక్తుల దోఁప నీఁదుబ
ల్మీలవిహారచేష్ట, లనిమేషపు స్రష్టులు, దర్శనీయముల్. 183

సీ॥ ఊర్వి నోఁతుగఁ బాఱునూడ లెత్తెగుంజ,
లడ్డదిడ్డంబుగా నలముకొనఁగ
పెదపెద్దశాఖలు పెండెవాసంబులు,
రవిరశ్మి వేఁడిమి దవుల నీని
పచ్చనిపర్ణముల్ పటలంబు, వలమైన
నట్టనడిమిబోదె నిట్టరాను,
గుబురుగా దిగుగుజ్జుఁగొమ్మనేర్లు లత్తర్లు,
పండులు మెఱపుధీపాళిబుల్లు,
శిథిలాతపచ్ఛాయ తివాసి గాఁగఁ,
గడలిదరి నడియాతేటికడ సృజించె

నానిబీసెంటుదివ్యబోధాశ్రమమున
గొప్పవట మనుపెనురచ్చకూట మనుఁడు.
చ॥ అనుఁగగువిశ్వసుందరబహద్దరుతోఁ జని చెన్నపట్టణం 184
బున హయికోర్టులోఁ బని మ్యూజియ, మానిబిసెంటునాశ్రమం
బును, గనిమారలైబ్రిరిని, ఫోర్టును, పార్కు, బటానికల్వనం
బును, విక్టోర్యహాల్, గుజిరిమూరుబజారులు, బీచిఁ జూచితిన్.
చ॥ రతనములం దొకండ వని రాజమహేంద్రమునందుఁ బోలె, గ
ణ్యత మదరాస్వకీళ్ళగణమందును నందను గంటి లక్ష్మణా!
ప్రతిభ త్వదీయ మెంచి వసురాయఁ డొసంగువకాల్తునామ, స్వీ
కృతి యొనరింపు మిత్రమ! రమేశుదయన్ జయ మస్మదీయ మా.

— వివిధములు. —

తే॥ పద్మముల విప్ప నిండను, బదియకాల
డబ్బులను బోసి, బల్ల నిడంగ, సుట్టి
చేర్ల దగి రేయి డబ్బులు చెదర కుండఁ,
జిప్ప నట్టకస్సైఁ జేర్చి చిత్ర మెలుక. 187
ఆ॥ గోలకొండతురకకొడుకు బాఁపనిఁ జూచి
"యొందు నీదు దేవుఁ డెవఁడు" ననిన,
నిన్నుఁ జూపి కాదె జన్నిగట్టినాఁడు
తురకత్రుళ్ళడంచె దూలగొండి?
ఆ॥ ముక్కు నోరు నొక్కఁడె మొక్కకు; నేనుంగు 188
కరముతోడఁ బోలెఁ గాలితోడ
గాలి నీకుఁ బీల్చుఁ; గాన జిల్లు లమర్చుఁ
గుండునడుగుప్రక్కఁ గుమ్మరీడు.
క॥ మాయింటి కాఁడుఁబడుచును, 189
మీయింటికిఁ గోడలుం జుమీ వైదిక! యా

గేయాంధ్రకవిత; కాదేన్
మీయెడ నద్దాని కపరిమితభయ మేలా! 190

క॥ ఏఁబదియేఁడులరాజ్ఞీ
జూబిలిపద్యముల నంటిఁ జొక్కుచు, "వచ్చెం
జా బొక్కనేబుల్కో" నని,
దూఁబఱమొందుభిని "రెంటిత్రో" నన నలసెన్. 191

క॥ హిందూదేశంబునయం
దుం దొరతన మర్థకాంతు నూతనపఙ్క్తిఁ బెం
పొందించికొన్న పెక్కురు
లం దుందుభి చాటి పేర్చెలా! నిలుపుకొనెన్. 192

—• రైలు •—

క॥ తనదరికి ధూమశకటము
చనుదెంచె నటన్న నంతనను గాదేన్, నం
దనఁ దక్కఁగఁ బొంగిటు ఫా
ల్గునమున మును గనిరె వినిరె గోదావరికిన్? 193

ఉ॥ ప్రాణము లేని దిట్టు పొగబండి గమించెడు నాఁడు వేగమై,
ప్రాణము గల్గి పాఁకుకొనఁ బాడియె మా? కని, మ్రాఁకు లిర్గడం
బ్రాణములట్లు తివ్వుచను బాఱఁ దొరంకొనెఁ గొన్ని క్రేవఁ గం
ఖాణములట్లు కాచ దిరుగం దొడఁగెన్ మఱి కొన్ని దవ్వులన్.

ఆ॥ ధూమశకటవేగ మేమని వర్ణింతు,
భూమిఁ గంటఁ బడుచుఁ బోవునట్టి
వేవి గాని సాటి రావు దానికి నదే;
దానివంటి దొకటె దానినిపె. 195

క॥ పలికకన్నం బ్రతిభా
శాలి ప్రధానుండు లేక జరగదు ధరణీ

పాలనము; చెంతఁ దంతిత
పాల నిలక రైలునడక భద్రం బగునే! 196

క॥ అపసవ్యత, సవ్యతఁ, బా
దపతతి తిరుగు చెడఁ దోఁచఁ దనకుడి నెడమన్,
విపరీతత్వరను సరీ
సృపగతి పొగబండి యొరఁ జేయుం బాంథున్. 197

క॥ వలకడకో డాకడకో
కులాలచక్రంబు దిరుగుఁ; గువలయ మిరుపా
యలయి లఘుధూమశకటపుఁ
గెలఁకుల విపరీతగతుల గిరగిరఁ దిరుగన్. 198

ఆ॥ నీరుఁ ద్రావి కడుపు నిండ, నీలితు రాయి
వాయువశతఁ గా నిరాయతంబు,
కుంజరోన్నతంపుటింజనంపుహయంబు,
ఘోషహేషఁ బఱచుఁ గుతుక మడరఁ. 199

తే॥ కుముదములుఁ దారకలు నీట సమతఁ దోఁచి
పండువెన్నెలలోఁ బొగబండికెలన,
వెనుక కవి ముందు కివి పోవు; వేగ మున్న
వారి కారయఁ జెఱి యొక్కదారి కాదె! 200

ఆ॥ కలువతీఁగెలార! కాంతునితో రేయి
సలుపుజాగరంబు చాల దొక్కొ,
కన్ను మోడ్ప రేమి కత? మింత ప్రొద్దెక్కె;
రైలురొదను నిదుర రాదొ మీకు.? 201

— రేవుపొగయోడ. —

చ॥ తటమును జేరఁ గిమ్మనక దాని కెడంబయి పెద్దయార్పుతో,
చిటునటు ధూమనావ తెర లెత్తెడు గాతమి నాడు టొప్పెసం

బటుకుచు మాన నబ్బినను మానుచు నబ్బమిఁ బోరువెట్టుచున్
జటులతఁ దల్లిమీఁగడుపునం దగురక్కసిపిల్లలాఁ ఘనన్. 202

తే॥ రేవు దాఁటెడు ప్రజలు, పోఁగ్రిక్కిఱియఁగ,
వడికి నెదురెక్క నేరక, వఱదయేట
మందగతి నేగుచున్నస్టీమరును జూడఁ,
బూర్ణగర్భాలసాంగనాస్ఫురణ మయ్యె. 203

—గోదావరీధూమనౌకావిహారము—

చంపకమాలిక.

సలలితతారణాబ్దమున శ్రావణమాసపుశుద్ధసప్తమిన్
నెల పని యాదివారమునఁ జేవలిసోమయమంగువేంకటా
చలనిడమర్తి దుర్గయలు, సఖ్యము పేర్మిని జోగిలింగ, మీ
నలుగురు, సుబ్బరాయ! పొగనావను బొబ్బరిలంక కంపెనిం
గలసి షికారు పోవుదము గౌతమిపై నిపు డీవు రమ్మటం
చెలమిని నన్నుఁ బిల్వ, "తగ వేయిది? యే ఘటు లేమి వచ్చి తి
ప్పలు పడునాఁడు చూడ, కవి పాచుక గట్టునఁ బడ్డ గాంతురా?
బళి" యని ప్రావృషేణ్యఘనవర్ధితజీవన నానదిం గనం
దలఁపునఁ గోరుచుం, బద పదం డని, నేనును వారితోడఁ బా
కలకడఁ రేవుఁజేటులను గైకొని, ముచ్చట లాడుచుండ, గూ
బ లదరఁ గీచుకీచు మని పైనవుటీల వినంబడంగ, బి
ట్టులికి కలంబు నెక్కుడుఁ, దదుగ్రమహాద్భుతయంత్రశక్తి నా
కలవిమె తెల్ప? నేరికిను మాంతయు జంకనివారు నందు జో
జ్జలు కదల న్వడంకి, రవశత్వము నొందెను నావు లెడ్లు; హే
షలు సలిపెన్ హయంబులును; జానపదుల్ పటమందు బొమ్మల
ట్లలరిరి; త్రాఁచుఁబాము ను రయంబున మెంటు దెగ వ్రేయునేఱు పా

యలు వడిమెన్; బిఱిందికడ నంటంగఁ గట్టినచిన్నినావ, పే
రలలను దల్లితోఁ బయన మౌపసిపిల్లయుఁ బోలె వెన్కఁ దో
ట్రిలుచును రాఁ గడంగెను; గడించివిచిత్ర మిదేమొ యూఢిగా
దొలుతఁ దటంబున న్నిలువఁ, దోఁచెఁ జరాచరభేదబుద్ధి వ
స్తులయెడ, నప్పు డన్న, నది నంతయు సత్యము గాక యేదియో
ప్రలయము పుట్టినట్టులు, ఖరాజము, లిండ్లును, మేడలున్ మను
ష్యులవలెఁ బర్వు లెత్తె; నపు డూర్ధ్వతతీవ్రతరంగఘోష, పీ
నులఁ బడనీయదయ్యె; దరి నోళులు సూపుచు నార్చుకుంటిగ్రు
డ్డులయతిదీనవాక్యముల; లోపల నుండక నిర్భయంబుగా
నలుఁగడఁ డాపుపైఁ దిరుగునాగరికాళికి, విస్ఫులింగముల్
వల దని బుద్ధిఁ జెప్పి గదులం జొరఁబెట్టెను; నిట్లు యంత్రపుం
బలమునఁ లోపలన్ గుబగుబధ్వనులుం, బయి నాళరంధ్రని
ర్గళదురుధూమపుంభుగభుగధ్వనులున్, వెనుకన్ ఝరంబునం
బలుజలచక్రవిభ్రమఘుమంఘుమవార్ధ్వనులుం జనింపఁగా
వెలువడి ధూమనావ, శరవేగమునం జనుచుండు నప్పు, డ
వ్వలిదరినుండి వచ్చుపడవల్, పెనుగాలికి నెత్తినట్టి చాఁ
పలఁ గర మేటవాలగుచు, వంగి సలాములు సేయుభృత్యులుం
బలె నెదు రయ్యెఁ; నంత నొకవైపునఁ బైపయి మింట వింతవ
న్నెలగఱు లల్లలార్చుచును, నీళులజాడలు దేఱి చూచుచున్
మెఱుఁకువ నిల్చినిల్చి, నదిమీఁదఁ దటాలున వ్రాలి, తోన తే
చులకుముకోల్ సనర్చెను, వసుంధర బంతులు దూలులాఁగు; వే
ర్వేలనను, గుంపులై పెఱిఁడ వచ్చెను క్రమ్మఁకల కానఁ జెంది, బో
రలను బరుండి తెప్పల, శిరంబు లొకించుక యెత్తి, కాలుసే
తుల సలిలంబు వెన్కకును ద్రోయుచు, నెవ్వడిఁ బోవుచుంత కా
జలఘుజవంబుతో నెరకునై చను పెద్దమొసళ్ళలాగునం

బొలిచిరి; లాఁతిచోటఁ, బెనుఁబ్రోవుగఁ గొట్టుక వచ్చు తెట్టెపైఁ
బొలుపుగ నిల్చి యుండుఁ బురువుల్గినుకాకులబారు, కట్టుమ్రాఁ
కులపయిఁ దెప్పవాండ్రిమసికుండలతీరున నుండె; నొండుచోఁ,
గలఁకను జెంది యున్నయుదకంబున దట్టపునురువ్వ, మఱ్ఱియూ
డలవలెఁ గాఁగుపాలను దడంబుగఁ గట్టినమీఁగడన్ మదిం
దలఁపఁగఁ జేయుచుండె; నొకదారిని, మెప్పులు గుబ్బుపచ్చికల్
దళముగ మొల్చి యున్నదిబ్బలంకలచుట్టును, నీళ్ళయోర యో
గులవలెఁ గూరుచున్న వెలికొంగలు, పచ్చలరాగిడీలకుం
బొలఁతులు సుట్టుమల్లెవిరిముగ్గసరంబులఁ గేరుచుండె; ని
ట్టులు నదిసొంపు, చూపరు నెటుల్గదల న్మదలంగనీక, పె
న్నిధులను బద్ధవస్తువులనుం బలె దిద్దిరఁ ద్రిప్పుచుండఁగా,
బలిమిఁ బెనంగులాడి పురివంకకు దానిని నే మరల్చుచున్,
గొలనఁ బరిభ్రమించి యళి, కొందొక ప్రస్ఫుటపుండరీకమం
దెలమిని వ్రాలునట్లు, లలదృష్టిగు మారుతఘాతగాతమీ
సలిలతరంగఘట్టితలసత్సితదండవిధాయిసౌధమం
దలరుచు నిల్చి, దానిసొబగా మెతగాఁ గని, ♦ యాల, నల్లకా
పలకలకట్టడంపునదిపారమునం దెగువన్, ఘనాఘనో
జ్జ్వలబహుపొచ్చతుమ్మమున వ్రాలి, ఘనాణపుజజ్జికోర్లు నె
మ్మెలకును సంతసించు, చటుమీటిట *నార్ట్మను పూరికప్పటో
ప్పాలనిమఁజాల్పుటుప్పరిగమూర్ధమునన్ క్షణమాత్ర ముండి, మున్
పెలుచను నాంజనేయుఁడు సువేలమునుండి త్రికూటపర్వత
స్థలమున దూఁకినట్టులు, పదంపడి యచ్చటనుండి దృష్టి, వే
వలకడ కట్టె కర్మిమ్మటి, చివాల్నఁ ♦ దపాలకచేరిమేడయా

♦ ఈనదీతీరప్రదేశపుగుబ్బలు అనేకములు రైలు వచ్చినపిమ్మట మాయినవి.

*ఇతఁడు 1884 సంవత్సరమున మిషన్ హైస్కూలు స్థాపించిన యమెరికా పాదిరి. నాయొద్దఁ దెలుఁగు నేర్చిన వాఁడు. ♦ ఇది గుండువారి మేడ.

దల కొకయుంజ వేసి, యట దాపున నున్నయనల్పశిల్పసం
కలితవిభాసురోన్నతమ్మృకండుసుతేశ్వరగోపురంబులం
గలుగు ననేకచిత్రములఁ గాంచుచుఁ, గ్రేవను వాలఖిల్యమో
గులవలె వెన్నముద్దపులుఁగుల్ తల క్రిందుగ వ్రేలుచింతచె
ట్లులవయి వ్రాలి, వెండియు నిటుల్ నదియోరనె పెద్దసత్ర, మ
వ్వల నెఱజాలదిబ్బ, లటుపై నలధాన్యపుఁబాక లాదిగాఁ
గలిగిన వన్నియున్ గుఱుతుగా గ్రహియించుచుఁ బోయిపోయి, కో
మలతరగారుడోపలసమాజమయావృతియట్లు చుట్టు నా
ర్మోలచిన *సీమచింతకుఱుమొక్కలవెల్లువ వెల్లుదాన, నే
బలమున రాణ్మహేంద్రవరపట్టణ మిప్పుడు నాఁడునాఁటికిం
గళలను శుక్లపక్షశశికైవడి వర్ధిలుచున్న దింకవ
ర్ధిలఁగల, గట్టికాలెజి యతిప్రమదంబునఁ గాలుమోపుచున్,
గలకలనవ్వుదానిముఖకాంతికిఁ, బున్నమచందమామవె
న్నెలకును గల్వపూలవలెనే కనుదోయి వికాస మొందఁ, నె
చ్చెలులను దట్టి, "చూచితిరె స్నేహితులార! నభంబునందుని
శ్చలముగఁ బక్షయుగ్మమును జాఁచుక గౌతమియొద్ద వ్రాలఁగా
నిలిచినరాజహంసివలెనే పొడకట్టెడు శాస్త్రపారశా
లలలితరూప మీపురి కలంకరణం బది గాదె!" యన్న, వా
రలు "సరిగాని నీ వది మరాళి యటంటివి గాన, మాకు న
య్యలఘుతరోపమానము తనంతన కల్గెను; మేము దానిపి
ల్లలమె కదా?" యటన్న, "సఖులార! ద్విజుల్ నుడి మీరు; దానిపి
ల్లలె యనిపించుకొంటకుఁ దలంచిన, గండు కవీంద్రు" లంచుఁ, గా
శలి యిటు నర్మగర్భసరసప్రియవాక్కుల ముచ్చటించుచున్,
"వెలయఁగ భోజరాజముఖవీక్షఁ గవిత్వము పుట్టినట్టులే

* 145 వపుటలో వర్ణింపఁబడినవివే.

కలిగిన విట్టిమాట లిటఁ, గాలెజిఁ జూడఁగఁబట్టియే సుఁడీ;
పలుకువెలందినట్టువకుఁ బట్టగునీరమణీయమందిరం
బిల గలయంతకాలమును నిల్చి యొనంగుత" మంచుదీవనల్
వలుకు చతికర్రిమించి, యటుపై నొకగుట్టను, జూపుమేరలో
విలసిల దూర్పువైపున హావేలియొకం; డది చూచి, పూర్వమా
స్థలమునఁ బాళెముల్ దిగుటఁ దగ్గృహమునుం బడవాలు వానమున్
సలుపఁగఁ గట్టె రంచు, మునుమున శ్లోకకొండము సెప్ప వించు, న
వ్వల ధవళాద్రినెత్తమున స్వామిజనార్దనునాలయంబు న
గ్మ్రలిఁ గని, రాజశేఖరచరిత్రమునం* గవిలింగ, మచ్చపుం
బలుకులఁ జేటఁ దెల్లముగ వ్రాసినయంశములం దలంచుచున్,
జలపరిమాణసూచిపవసంఖ్యలతో నదినుండి లాకులో
పలికిని బోవుదారి కిరుప్రక్కలఁ బాఁతినరెండుకంబముల్,
తలదనుకన్ మునుంగ వఱదన్, బయిఁ దోఁచెడువానిగుమ్మటం
బునసుఁజక్కనుండి యలబొబ్బరిలంకకుఁ బోయి, కన్నను
బ్బులఁబడిగాపులున్న జనముం గొని, యంతటఁ బొద్దుగ్రుంకఁగ;
వెలికిని రిత్తగాఁ బగటివేళఁ గనంబడి, రాత్రివేళఁ జు
క్కలగమితోడఁ గ్రిక్కిఱిసి కానఁగవచ్చునభంబు వోలె, న
గ్గలముగ స్థూలనాళపుముఖంబున వెల్వడి యెల్లవారిచూ
డ్కులకును బాష్పరూపమున గోచరమౌఘనధూమ మప్పు డ
త్యలఘురుచిస్ఫులింగమయమై ప్రతిబింబముచేత గౌతమీ
జలములఁ జిచ్చుఁబేర్వెలుచుచందము నేర్పఱుపంగ, ధూమనౌ
తిలకము వెంట మన్కి కరుదెంచెడు నంచు నుతించుచున్, కౌతూ
హలమున గంట గంటయుర కందఱమనుం బరమేశు సత్కృపా
కలనముచేత రాత్రికి సుఖంబుగఁ జేరితి మింద్లు క్రిమ్మజన్॥ 204

(112 పాదములు)

---

* కందుకూరి వీరేశలింగము.

తే॥ భరతఖండంబునను గూడఁ బ్రాఁక కుండఁ,
బశ్చిమమునను చల్లాఱె భండనార్చి;
జరిపె సాక్షిగ దాని కుత్సవము లిచటఁ,
గాళయుక్తిఁ గార్తికసితై కాదశిఁ బ్రజ. 2

తే॥ మంచియర్థంబు గలయేఁడు మంచి నీదు;
చెడ్డయర్థంబు గలయేఁడు చెడుగు నీకు;
వినర దొరఁకొనె నానంద విసపుగుండ్లు;
కమ్మలడ్డుమమ్మఁ జిమ్మఁ గాలయుక్తి. 2

(4-9-1922)

ఉ॥ "చిత్రవధంబు మెట్టపయిఁ జేసిరి ము" స్సనురాణ్మహేంద్ర చ
రిత్ర మదృష్ట; మిప్పు డిది దృష్టము; ప్రాయపువాని నెవ్వరో
గాత్రముఁ జీల్చి, పాణిపదఖండములుం, దల, మొండె, మిద్ధమ
త్స్వాత్ర, రసంబు నుష్ణానిచి, పాఁతిరి చిత్రపువారిదొడ్డిలోఁ; —

లయగ్రాహి. ఓడ, తెంచాఁపవడి లేడిపరు వెత్తుతటి
బేడిస యొకందు విధి మూఁడి నది మిట్టెం;
దోడన తటస్థపడి గోమువడ రివ్వ యను
నీడజము, దాని ముకుతోడ వెసఁ బట్టెన్,
సోడునను, దాని నఖ మూఁకకొనఁ దాఁచి, సిడి
జాడ గరుడం బెగసి వేడుక యొనర్చెన్;
బీడ పడ లేక పెనఁగాడి,విడిపించుకొని
దాఁడుటికె రివ్వ, నది బేడిసయు రాలెన్. 20

చ॥ జలముల మీను మిట్టుటలుఁ, జంచున దానిని రివ్వ పట్టుటల్,
తల నఖ మూఁకుకోఁ బులుఁగుఁదన్ని సువర్ణుఁడు రెంటి నెత్తుటల్

విలవిలలాడి రివ్వ విడిపించుక పోవుట, లూడి యేటిలో
నలశకులంబు రాలుట, లి వన్నియు నొక్కక్షణంబులోఁ జుమీ.

రాజమహేంద్రవరమునఁ గందుకూరి వీరేశలింగము పంతులుగారు, 1881 సం. డిసెంబరునెల 11 తారీఖున శ్రీపునర్వివాహములు జరిగింపఁదలపెట్టిన సందర్భమునఁ గాకినాడపురవాస్తవ్యుఁడగు పైఁడా రామకృష్ణయాఖ్యధనికవైశ్యుఁడు పంతులుగారి కార్యమునకుఁ బ్రోత్సాహకరముగా నలువదివేలరూపాయలు విరాళమిచ్చెనఁట, ఆ సందర్భమున నతనిఁగూర్చి రచించినపద్యము.

ఉ॥ నీరధిఁ గట్టె రాముఁ; డవనీస్థలి ముంచునభర్తృకాశ్రుదు
ర్నీరధిఁ గట్టితి; వొకటి నేర్పునఁ గాచె వితంతుగర్భమున్
గూరిమిఁ గృష్ణుఁ; డిప్డు పదికోటులు గాచెద వీవు; రెంటికిం
గారణ మెన్నఁ బైఁడి; యటు గావున, సార్థక మాయె నీయెడం
బేరును నింటిపేరు; నినుఁ బేర్కొన రా దెటు రామకృష్ణుఁడా!

ఆ॥ విధవ సధవఁ జేయ వీరేశలింగంబు,
గ్రామ్య రమ్యఁ జేయ రామమూర్తి,
కందుకూరుగిడుగుకలశాబ్ధులను గల్గి
రగ్రవర్ణు లిర్వు రాంధ్రభూమి. 211

తే. సంబి రెడ్డి కమ్మరి కరణము పురోధ
మంగలియుఁ జాకలియు మాలమాదిగలును
గుమ్మరి తలారి వడ్రింగి సుమ్స్త్రి కొటిక
లందు బారబలావతీ లనెదువారు. 212

క॥ వానినకడవలఁ గుమ్మరి
చానలు దొంతరలు వెట్ట సందిటఁ బట్టం,
బై నానెఁ జనులు, తమవలె
వానిఁ బయోధరము లగుచు వర్ధిలుఁ డను నాన్. 213

తే॥ ఈడునకుఁ జిన్నదై కాకినాడనగరి,
యెమ్మెలను మీఱు రాజమహేంద్రిపురిని;
బహుచుబోగపుఁజానకుఁ బసలు మెండు;
ముసలిముత్తైదువకు నింత పసుపుబొందు. 214

సీ॥ రైలుఘోషకు జంకి మూలమూలల దాఁగె,
బంగరడ్డలగూఁటిపల్లకీలు;
బ్యాండుమేళముకంటెఁ బడ సిగ్గు పడెఁ, బెండ్లి
తోరణా లదరించువీరణాలు;
మాయమై పోయె ముద్రామంత్రములదాడిఁ,
దాళపత్రాలు గంటాలు నోఁటులు;
నగ్గిపుల్లలపెట్టియలయార్భటికి విచ్చ
మొగ్గ లయ్యెను జెకుముకులు, టూలు;
నాటకలములపాళీలపోటి కోడి,
బాతునెమిలీక లంగిళ్ళు పాసి పోయె;
నప్పుఁ బ్రతిశిల్పమును బూర్వశిల్పమునకు
నబ్బురంపువిశ్వామిత్రు లాంగ్లజనులు. 215

———

క॥ గానసుధఁ దనుపుఁ గర్ణము
ఫోనోగ్రాఫున కమర్చుబూర; వికచమై
తా నెత్తావిని గుల్షబు
సూనము తాదృశము నాసఁ జొక్కించు నిసీఁ. 216

—సుందరుఁడగునొకనవనాగరకుని మోము—

తే॥ కత్తిరించిననీలాలకముల నెనసి
బవిరిగడ్డంపుఁజెంపలసవురు మీఱు

క్రొమరుజిగి మొగి మింద్రనీలములఁగుండ్రి
చట్టమున నిగ్గుటద్దంబునట్టు లలరు. 217

క॥ అలల ముడుంగుచు సాగుచుఁ
దల క్రిందుగఁ గాల్వనీటఁ దాళంబులనీ
డలు, పాతాళమునకుఁ జను
పలుదలలబిలేశయములపగిదిఁ దనర్చెన్. 218

ఉ॥ రోఁకటితోడ దోర్లత లుఁరోజము లాడ నతోన్నతంబు లా,
చూఁక నడల్చుపోటులకు వాంకృతులూఁతగఁగాళ్ళు ముందుకుం
దూఁకెడువీఁకఁ జూచియువతుల్ వలయంబుగఁ బాడుచుం బదా,
లూఁకున వడ్లు దంత్రు చెమటోడికలన్ జిలకట్లు నానఁగన్. 219

చ॥ చుఱచుఱఁ గోరమూపులను జూచి, గిణిల్లని ఱంకె వేసి, ముం
గొఱిసెల నేలమువ్వి, కొనకొమ్ముఁ బవాలుమ్మనిమన్ను గ్రొచ్చుచున్,
జిఱుబుఱు మంచు, మూత్ర మవనిన్ స్రవియింపఁగఁ, దోకమట్ట లే
త్తెఱఁబయికెత్తి, యొండొకటి డీకొనియెన్ వృషభంబు లీనునన్.

ఉ॥ వెళ్ళినతోల్కరిన్ వఱదవెల్లువఁ గొట్టుక వచ్చి, యేటిప్ర
క్కి ల్లైగఁ బ్రాఁకి, దాఁగి పగ లెల్లను గప్పున, మాపు క్రిందికిం
జల్లగ జాఱి, ప్రక్కలదెసం జనుత్రాఁచును బట్టెఁ జేతితోఁ
బిల్లలతల్లి; హా! కడుపుఁ బ్రేమకుఁ బ్రాణము గడ్డిపోఁచ గా. 221

ఉ॥ తారణపుష్కరాన, జలదంబులు క్రమ్మినచిమ్మచీఁకటిం,.
జోరులు బొక్కఁ ద్రవ్వి తనసూనునిప్రక్కఁ బరున్నకోడలిం
భూరివిభూషణం దిగిచి మోసికపో, విని దానికూయి, ని
ర్భీరుత వాండ్రఁ దాఁకి విడిపించె స్నుషం; బటుసాహసల్ సతుల్.

చ॥ తలుపున సన్నబెజ్జములదారి బగల్ వెలివెల్గు, చుట్టు ని
ర్మలకిరణప్రసారమును మధ్యము శూన్యము నొంచు, లోన న
వ్వలనికి సూటిగా నిలుచువారికి దవ్వునఁ దోఁచు, మిక్కిలిన్
వెలుతురు గల్గుచుక్కలు దివిన్ రవి గ్రుంకినపిమ్మటం బలెన్.

క॥ నీ రరిగెడుతూము లధో
ద్వారములు, హజార మగు వదన, మటఁ గిటికీ
లారయఁ గన్ను; లగారా
కారము మైఁ బోలు; గవ్వ కర్పరముఁ గురుల్. 224

క॥ కనుముక్కులు సుమి వాతా
యనములు గృహలక్ష్మి; కట్టు లగుచో ఘటియి
ల్లును రే లటఁ దగ వనకు; త
దనిమిషతామహిమ సఖ్య మాపాదించున్. 225

ఆ॥ పటుజపాను బెనుదుపానునఁ బరిమార్చె;
జలధి ముంచె దరి విశాఖనగరిఁ;
గాకినాడపురిని గాంగ్రెస్సువ నలర్చె;
నెత్రి గ్రిక్కనేటి నెఱపను లివి. 226

చ॥ ఎనిమిదివేండ్లు ముప్పదిపయిం గలయీడునఁ గాకినాడ వ
చ్చె నఖిలభారతీయసభ, సేతుహిమాచలపూర్వపశ్చిమాం
బునిధులనడ్మి దేశములపూరుషసింహులరూప వేషవ
ర్తనములఁ జూప, బాపురే! పురం బపురూపపుఁజిత్రమై తగన్

క॥ వెల్లిగొని యెల్లనీరుం
బల్లమునకుఁ బాఱునట్లు ప్రజ చనె రైళ్ళం
బెల్లువడిఁ గాకినాడకు
నుల్లసిలుచు నఖిలభారతోర్వీసభకై. 228

క॥ పున్నమ యమవస యయ్యెను,
వెన్నెల యిరు లయ్యెఁ, జంద్రబింబము త్రుప్పై
యున్నపెన మయ్యె, మాఘము
న న్నెత్తురుగ్రుక్కనేఁట నాలుగుగడియల్. 229

ఆ॥ చదల గాలియోడ, సంద్రానఁ బొగయోడ,
భూమి రైల్సయికిలు మోటరులును,
శీఘ్రయానము లివి శ్రీమంతులకు నాంగ్ల
పాలనంబునం ద్రిపథముబందు. 230

ఆ॥ అరదములును, వ్యోమయానంబులును, యోగ
పాదుకములు మంత్రపాదలేప
ములును, వాయువేగములు మనోవేగముల్,
ముజ్జగముల రాజమునుల కాది. 231

ఉ॥ కుమ్మరు లెల్ల గ్రొచ్చి మను, గుండలు వాన, దినక్రమంబునన్
గుమ్మరగుంటపేర మఱుగుంజెఱు వేర్పడె రాణ్మహేంద్రిమ
ధ్యమ్మునఁ; గాలెజీ క దిపు డాటపరంగము; కాఁగర్భచి
త్రమ్ములు, మించుదివ్వెలసుధామము కృష్ణసినీమ యాదరిన్.

తే॥ చుట్టును దమస్సు, దేజస్సు నట్టనడుమ,
గలిగి, చిటిగాజుకుప్పెను వెలుగుదివ్వె,
కృష్ణమార్జాలనేత్రసాదృశ్యమునకు
నర్హమై యంద మొందుఁ దిరియామయందు. 233

ఉ॥ కొండలనుండి తోరమగుకూర్మి ననారత మేఱు లొచు మా
యండలఁ బాఱుతావకపయస్సును రేవ లారఁ గ్రోలుచున్,
దండిగ బెంచుకొన్నాడలు తల్లిరో! భారతభూమి! నీకుఁ గా
కుండిన, మాకు మాతఋణ మొండొకలాగున నీఁగ జాగునే.

ఆ॥ మబ్బులో నీరసమె, మావిపండ్లరసంబు
నిమ్మపండ్లరసము నింబరసము;
నాత్మకళ యొకండె యన్నిటఁ; దత్త్వంబు
పాధిఁబట్టి భిన్నభావ మొందు. 235

ఆ॥ క్రుంకు వేవెలుంగుఁ గొలిమిని సంజకెం
జాయ మొగులుఁ దగడు సమయ మనెడు
కమ్మరీఁడు గ్రావఁ దెమ్మెరతి త్తూఁద,
నెగయుపొగలు నడరు, లిరులు నుసులు. 236

తే॥ సలుపఁగఁ బ్రమాణ ముజ్జ్వలజ్వనకీల
నిలుచుసీతామహాదేవి నెమ్మొగంబుఁ
గాంచున ట్లుండుఁ, గట్టెఱ్ఱకాంతిఁ బూర్ణ
చంద్రబింబంబు దర్శింప జరమసంధ్య. 237

చ॥ చద లనుజాలముం, బొడుపుజాబిలిజాలరి, యంతరాళ మర్ణ
హ్రదమున వైచి, దాని నిరు లన్బరదక్ వదలింపఁ దేటకా
ముది యను నీటిలోపలను బుల్మి, కరంబులఁ జుక్కమీల ని
య్యదన హరించె నాఁ బలుచ నాయెను వెన్నెలరేయిఁ దారకల్.

చ॥ అరుణపురస్సరుం డయి సహస్రకరుం డకు దేరఁ దేర, ముం
దరఁ దెలిపై, యమానదరిదాపువిభావరిచందమామ వై
ఖరిఁ గనుపట్టుసాంద్రమిహికావృతి, యుత్తరుతోఁ గిరీటి రా,
గురుపతిసేన వీఁగు తెఱఁగుం దలపించెను మాఘపున్నెలన్. 239

మ॥ ఫలభూజాతములార! మెక్కఁడను మీపాలింటికిన్ వచ్చె నీ
వలచెండాటలు నిట్టుకావము; లయో! వజ్రప్రహారంబులన్

గులభూధ్రంబులు వోలెఁ గూలెద రిటుల్ గొడ్డండ్రఘాతంబులన్;
నిలుచున్ మీబహుళోపకారసుకృతుల్ నిచ్చల్ రసజ్ఞాత్మలన్.

మ॥ జననం బన్నను మీదె జన్మము మహీజాతంబులారా! జగం
బున; జీవంబున నున్నయప్పు డది తమ్ముం బాసి చన్నప్డు మీ
తనువుల్ లోకహితక్రియార్థవినియుక్తంబుల్; మిముం గన్నదే
జనయిత్రీమణి; మాతృయావనవనస్వాహాధవుల్ దుర్భవుల్. 241

సమస్యలు (సొంతములు)

క॥ లోలతఁ గుమ్మరిగుంటఁ, గు
లాలజు లను సెండవేళలం దరిఁ బోయన్,
జేలము విడిపోయినయొక
బాలకు, జంబాల మపుడు బట్టయ్యెఁ జుమీ. 242

మ॥ పడకింటం బాలయల్కఁ జన్నపడఁతిం బల్మాఱు ప్రార్థించియుం,
బడయం జాలక తత్ప్రసాదము, పదాబ్జాతంబులన్ వ్రాలఁగా,
నడుగందం దగిలెన్ వ్రజం; బతివ త్రోయన్ లేవలేఁ, డయ్యెడన్
మెడకుం గాలికి లంకెయై పెనఁగి రామానాక్షియుం భర్తయున్.

1886 సం॥ ప్రాంతమున నేను కొంతవఱకు రచించిన హరి
శ్చంద్రచరిత్ర నిరోష్ఠ్యము, ఉ, ఊ, ఒ, ఓ, ఔలుకూడ విడిచినది
నష్టమైనది ఈక్రిందిపద్యము దానిలోనిది. ఆశ్రమవర్ణనము.

సీ॥ ఎన లేనినన తేనె యని తా నలరఁ గాని
మెలతేఁటి తెగ త్రాగ నేగ దచటఁ,
దెలినీటిచలిడిగ్గియల దగ్గఱఁగఁ గాని
తెగి యంచ దిగ నెంచి తెరల దచటఁ,
గసిగందనిరసాలకిసలాళిఁ గనఁ గాని,
కలకంఠి తిన నానఁ గదల దచటఁ,

దనియంగ నెర గాంచి, దరిఁ జేరఁగనె కాని,
నెఱచిల్క చెనకంగ నెగయ దచట,
తే॥ సంగజారాతిరీతి నెసంగినట్టి
యచటిజడదారిరాయలయాన గనక;
యనికిఁ దలఁకెడి హరి కరి యంతకన్న;
నింక జింకల గింకల నేల యెన్న? 244

1875 సం॥ ప్రాంతమున, ద్విపదకావ్యముగా నేనారంభించి రచించిన సావిత్రీచరిత్రము నష్టమయినది. ఈక్రిందివి నాకిప్పటికిని జ్ఞప్తియం దున్నతద్గ్రంథపాదములు

ద్విప॥ .... కలుగ దయ్యెను వ్రేలికణుపెఁడుబిడ్డ;
పాలబుగ్గలు, పకపకనవ్వుమోము, । లాల యొల్కెడుకోమలపు ముద్దునోరు,
కలికికాటుకరేక, కస్తూరిబొట్టు, । జలకమార్చి యిడురక్షాతిలకంబు,
గలుగుపొత్తులనూనెకందు, నిద్దురను । నులుకు చేష్టచు నవ్వుచుండు కన్విందుఁ
బలితంపుఁ గుంద రూపఱఁ జేయుమందుఁ । దిలకించుతండ్రి య దృష్టమే మందు. 245

శిశుమరణచింతనము

ఆ. గాసి వెడలి మాతృగర్భంబు, పదునొకం
డవదినంబునందు నవనిగర్భ
మందుఁ జొచ్చి; తకట! యనుఁగుఁగూఁతుర! మేలె
తల్లికడుపుకన్న ధాత్రికడుపు? 246

క॥ పదిదినము లింట నున్నను,
బదినెల లుదరమున నున్నఫలమే గా, కే

మదనంబు నాదుకన్నుల!
కుదయించితి దుహిత! చెనఁటియుషపాదమునన్. 247

ఆ॥ వసుపునూనె లూరఁ బంచిపెట్టుట లేదు;
బారసాల లేదు; బంధుజనులు
పొగులఁ, బేరు లేక పోయితి శుద్ధినాఁ,
డల్పఋణము దీఱ; ననుఁగుబిడ్డ! 248

ఆ॥ తలఁపునుండి గెంట దలఁగవు; నిసుఁగ! నీ
కెట్లు సంఘటిల్లె నింతబలము?
ప్రేమపాశ మీశుఁ డేమిటఁ జేసెనో
కడిఁదియినుపగొలుసుకన్న గట్టి. 249

క॥ ఋణమోచనజన్మమొ, కా
రణజన్మమొ, యేదొ నీకుఁ బ్రాప్తించెను; ద
త్తఋణ మది దీఱె; జగద్ర
క్షణుకృప నీకఁ బొందవీవు జన్మము శిశువా! 250

తే॥ అవయవము లేఱుపడి, గర్భమందు శిశువు
పొదలు చుండంగ, మదిఁ దోఁచి పొదలె మమత;
కారణం బేమియో, మంటఁ గలయ నిసుఁగ,
మమత మడియక మనసును మంటఁ బెట్టు. 251

క॥ వెలుఁగుం జీఁకటి జగతికి
గలిగించెడునీశుఁడే సుఖము దుఃఖంబుం
గలిగించు; దత్ప్రయోజన
మలఘుమతుల్ గందుర్; కాన రల్పప్రజ్ఞుల్. 252

క॥ ఎందులకుం దయసేసితొ
కందు, మ ఱెందులకుఁ దోస కైకొంటివొ, నా

కుం దెలియదు; కుం దెడపి, ము
కుంద; త్వదీయాంఘ్రిలం దగుల్పు తలంపున్. 253

—• నిర్యాణములు •—

16 జూలై 1888 సం॥ సర్వధారిసంవత్సర ఆషాఢశుద్ధ
అష్టమి సోమవారము.

రాజమహేంద్రివాస్తవ్యులైన బసవరాజు గవర్రాజుగారి మరణమునుగూర్చి

ఉ॥ రాక్షసజాతుఁడై కనికరంబును సత్యము శౌచ మూనెనున్;
వీక్షణ సేయ నీతఁడు విభీషణుఁడో, బలితాత యొక్కొ నా,
నక్షయదైవభక్తి నలరారినబీ. గవరాజు, సర్వధా.
రీ! క్షణమాత్రి నాకమున కెత్తుక పోయితె యద్భుతంబుగన్.

ఉ॥ మాకును గూర్మిసోదరుఁడు, మాన్యబుధప్రకరంబువిందు, న
స్తోకతరావదాళిఁ గని తోల్గఁడు సత్పథ మింతయుం, గళల్
రాకను సొక్కు సోబసవరాజుకళాబ్ధిజగౌరరాజు, నీ
వాఁకొని మ్రింగితే ప్రథమ యామములోన నె మృత్యురాహువా.

—• దామరాజు బసవరాజు 1-3-1903 •—

మ॥ చెలికాఁడా; విధి వక్రమార్గుఁ డయినం జేయంగ లేనట్టిచె
ట్టలు చూపట్టునె? చిన్నిపూవుమధు వుట్టన్ బంధుమిత్రాళితోఁ
బలు కాడంగలనిన్ను నిప్పు డధరస్పందంబు దూలించి, ని
చ్చలవుంబొమ్మను జేసె; హా! బసవరాజా! దామరాజాన్వయా!

మ॥ కలరే నీవలెఁ బుట్టుభోగు లిలఁ బెక్కం? ద్రొక్కన్నెఁడు తే
మలఁతం జెందితొ పిత్రిసంతరము; విద్యాశాలివై, పాఠశా
లల నెన్నింటనొ మేటియొజ్జనము సత్ప్రం జాలి, విద్యార్థివ
త్సలుఁ డన్ ఖ్యాతి వహింపవే? బసవరాజా! దామరాజాన్వయా!

మ॥ కలితప్రౌఢిమ బోధనాభ్యసనవుం గాలేజిలో నొజ్జవై,
యలయుద్యోగము మాని, మిత్రమణి దుర్గామాత్యసాహాయ్యవుం
బలిమిన్ బట్టణశుద్ధిశోధకసభన్ బల్ కార్యదర్శిత్వ మీ
వలఘుల్ మెచ్చ వహించవే! బసవరాజా! దామరాజాన్వయా!

మ॥ మొలకన్ నాటినవాఁడు దాని దగునేపుం జూడ నిచ్చల్ కుతూ
హలి యౌనట్టులు, కార్యదర్శిపదమం దారూఢునిన్ జేసి, యం
దలఘుస్థైర్యుఁగ నిన్నుఁ గోరుజలదుర్గామాత్యుఁడయ్యెంపుమేల్
జలవర్ణాళికఁ బోయితే! బసవరాజా! దామరాజాన్వయా!

మ॥ ఫలకాలంబునఁ జెట్టుపై నశనిసంపాతంబునుం బోలె, నా
దలపై మృత్యువు దూఁకెనే! యకట! పుత్రప్రాప్తికాలంబునన్?
జలితాసుం డగుచుండి, ప్రొద్దు లగునీజాయన్ విలోకించి, యెం
తలఁతం బొందితివో హృదిన్! బసవరాజా! దామరాజాన్వయా!

మ॥ కొలికిం జాఱెడునశ్రు లొత్తుకొనుచున్ గూర్చున్నయీపౌరమం
డలియం దెందఱు నీకు బంధుగులో, యెందఱ్ మిత్రులోఁ, [యొందఱొ
జ్జలో, యెందఱ స్మతిశిష్యులో, యెఱుఁగవా! జాలిం బడంబోకు డం
చలరింపంగదె వీరలన్; బసవరాజా! దామరాజాన్వయా! 261

మ॥ పిలుచన్ నోచ్చిననోరఁ బిల్వఁడని తా బేదార్లు, ప్రాణంబులన్
బలి వెట్టున్ బని వచ్చెనే నని సఖుల్, పౌరంబులన్ నూఱిగొం
తులలోఁ బోయు నటంచు శిష్యులు నినున్ గొండాడుదుర్; త్వత్పట
చ్ఛలమై తత్ఫలమేర్పడెన్; బసవరాజా! దామరాజాన్వయా! 262

మ॥ గెలుపున్ బట్టపరీక్షయం దొదవె; దక్కెన్ సెక్రెటేరీపదం;
బిలు సౌధంబుగ మాఱె; జాయకును జూలీశుండు నిల్చెన్; విధుల్
విలయం బొందె; సుఖింతు విఁక నని యువ్విళ్ళూరుచో, నీపయిం
జలపాదించెనె మిత్తి! హా! బసవరాజా! దామరాజాన్వయా! 263

మ॥ కలుగుం గావుత నీకు శైవమతదీక్షాప్రాప్యమోక్షంబు; నీ
కుల మాచంద్రదినేశతారక మెసంగుం గాత; నీచిత్రి మీ
లలితాత్యద్భుతవస్తుదర్శనపుశాలన్ నిల్చుఁ గాతన్ సదా;
జలజార్యంకపదార్చకా! బసవరాజా! దామరాజాన్వయా! 26

సీ॥ దామరాజాన్వయోదన్వన్నిశాభర్త
బసవరాజలచేత విసపు గుఱుపు
వాడమి, యీభువనంబు విడిచినఁ, దజ్జ్ఞాప
కంబుగాఁ జిత్రిపటం బొకండు
చేయించి, మునిసిపాల్ చేరుమాన్ మొదలైన
వారలు శుభకృత్సంవత్సరమున
మాఘాంతదశమి సమరుభానువాసర
మందు, మ్యూజియముపెన్ హాలులోనఁ
బెద్దసభ చేసి, కర్జంబు విన్నవించి,
గౌసెనను దీసి, తచ్ఛాయ కంటఁ బఱుప,
జదివె నీపద్యనవక మానసమయమందు,
నందువడ్డాదిసుబ్బరాయాహ్వయుండు. 26

రాయబహద్దరు కందుకూరి వీరేశలింగముగారిని గుఱించిన
చరమ పద్యములు 1919.

మ॥ జననం బొందెను రాజమహేంద్రపురి; శిష్యత్వంబునన్ దత్పుర
ఘనవిద్యాలయమందె విద్యఁ గఱచెం; గాలేజి సద్వీటనే
తెనుఁగో జ్జయ్యో; ఘన తవిశ్రుతిని నందే కాంచె సంస్కర్తనాన్
గానిపోదే విధి! లింగసూరిఁ, దుది దగ్ధుం జేయఁగాఁ జెన్నపోల్.

ఆ॥ రత్నలింగకవులు, రాజమహేంద్ర చె
న్నపురి పండితులుగ నాఁడు మాఱి;

రట్లు మూఁడెఁ దచ్చితారోహణపదంబు;
లదిర! దైవఘటన లతినిభృతలు. 267

తే॥ క్రైస్తవశకంబు విధిసోమరత్నభువుల
జఁగుసిద్ధార్థివైశాఖచరమపక్షు
పుంత్రయోదశిఁ గుజవారమునను జనియెఁ,
గందుకూరివీరేశలింగకవి దివికి. 268

క॥ సుకృతులు దుష్కృతులును, బ్రా
యకముగ నిహజీవనమున నెల్లర కొదవున్;
సుకృతుఁడె కని యీశుఁడు లిం
గకవీంద్రుని యాత్మ కిడుతఁ గైవల్యంబున్. 269

క॥ జబ్బుగ నుండియె మనియెను
డెబ్బదిరెండేండ్లు; ధీపటిష్ఠత నెన్నేఁ
గబ్బములు వ్రాసి, ప్రజమన
ముబ్బించెను లింగకవి, నిరుపమానుఁ డనన్. 270

— —

శ్రీ త్రిశేషులైన కొక్కొండ వేంకటరత్నము పంతులుగారింగూర్చిన
చరమపద్యములు—1915.

— .. ...! శిరసాఁగములం దొలఁకుదుఃఖాశ్రుల్ గనన్, భారతీ!

బ్రహ్మశ్రీ దివాకర్ల తిరుపతిశాస్త్రికవిగారి మరణమును గూ
గౌతమీగ్రంథాలయపక్షమున (16-12-1920) జరిగిన సభల
నగ్రాసనాధిపతి గానుండి చదివినపద్యము.

తే॥ అరయ, రవి, యాదివాకరుఁ డస్తమించి,
తోఁచు నిజరూపమునను బ్రొద్దుటను మరల;
నకట! కవి, యీదివాకరుఁ డస్తమించెఁ;
దొంటిగతి నింకఁ దా మనకంటఁ బడునె? 2

ఆంధ్రగీర్వాణసాహిత్య ఖనులును, మత్పితృసఖులును, నా
గురువులును, దపశ్శాలులునైన బ్రహ్మశ్రీ భాగవతి. వాసుదేవదీక్షి
తులవారి నిర్యాణమును గుఱించి. (వేణీసంహారములోని పీఠికచివర
జేర్పఁబడిన పద్యశ్లోకములు రెండును వీరురచించినవే.)

క॥ దొడ్డమ పేటా! నీదగు
దొడ్డరతన మభ్రమణిని దొలుచుక చని శ్రీ
బిడ్డనిఁ జేరె వ. సు. గురువు,
పెద్దలతోఁ గలసి యుండ బిడియంపడె నాన్. 27

—మిత్రుఁ డైనకస్తూరినరసింహరాయమంత్రి, తన్నిర్యాణము—

శా. శ్రీకాంతామణి పేరిపుణ్యయువతిం జేపట్టి, సోమోదయై
కాకల్పం బగునోడరేవుకులమం దై యిల్లటంపల్లుఁడున్,
వే కాంచెన్ వసుకౌస్తుభప్రభవగో వేణీరసోన్మగ్నతన్,
మాకస్తూరినృసింహరావు నిజనామం బొంద సార్థక్యమున్. 27

క. అప్పాల మునిఁగినముప్పుం
దప్పించె వరాహమూర్తి ధర; కట్టిద యా
నొప్పమి దొడ్డమ్మముతా
కిప్పుడు కస్తూరినృసింహుఁ డెడఁపెఁ దలెత్తన్. 27

తే॥ నవహారిశ్చంద్రనిర్మాత, నవయుగంధ
రుండు, నవతిమ్మరసు, మంత్రి మొంచు గురుని
తో విచారింపఁ, గ్రిందు దుందుభి నెనంగ
జ్యేష్ఠశుద్ధత్రయోదశి నేగ దివికి. 277

మ॥ సిరి రూపొంది నరించిన ల్లైనయఁ దన్ శ్రీ శ్రీమహాలక్ష్మినుం
దరి, కస్తూరినృసింహరావు పెరిగ్గై, నాఁడాది సంస్థానమున్
హరియున్ దాఁకను నేలె, సార్థకసమాఖ్యన్; సల్పెఁ రాజా'సుతున్;
మరి లక్షల్ ముడిచెన్; స్మరించు చుఁబగన్ మైఁబాసె నిశ్చింతతన్.

క॥ పింగళయందుం జననం,
బాంగిరసాబ్దమునఁ బరిణీయము, దుందుభియం
దుం గడయూరుపు, నసురా
సంగాతికి నారసింహసచివాగ్రణికిన్. 279

క॥ మనె నలువదినాల్గేండ్లనమున;
మనుమల మనుమరాండ్రు మునిమనుమల నె
త్తైను; వీడెఁ దాల్చు పొర బలెఁ
దనువు; న్నరసింహరావు ధన్యుండు గదా. 280

క॥ పరమాత్మునిఁ డనాయాసపు
మరణము గలిగించినట్లి, మచ్చిరసఖక
స్తురినారసింహమంత్రికిఁ,
గరుణఁ బ్రసాదించుఁ గాతఁ గైవల్యంబున్. 281

జమీన్దారిణి శ్రీవాడ్రేవు రంగనాయకాంబగారు, ఆమెనిర్యాణము.

22-6-1911

చ॥ ముదిమి శిశుత్వ, మొక్కటని ము న్విను మాటకు లక్ష్యమయ్యె, దె
బ్బదిమధుమాసముల్ గడపు పండితరాజ్ఞికి రంగమాంబకుం

గుదురుగఁ గూఁతుకూఁతుపెదకూఁతుకొమారునిపుట్టువేడుకన్
ముడతలు డోలికోత్సవము ముచ్చట దొడ్డమపేట సల్పుటల్. 282

ఉ॥ బిడ్డలబిడ్డ, లర్థిఁ దమబిడ్డలబిడ్డలతోడఁ దొట్లలో
నిడ్డచిరాయురాలు, కయి కెమ్మ్మక లేదని యర్థు లాడఁ జే
ర్పడ్డవదాన్యురాల్, క్షుధితుపాలికి వంటకు, నన్నపూర్ణ, హా!
దొడ్డమపేటరాజ్ఞి, శివుతోఁ గనె నైక్యము భీమనాథుతోన్. 283

క॥ వనితగను నవతరించిన
యనఘాద్వైతప్రబోధ మావెలుఁ గెగసెన్,
మునుఁగుడిసను, దొడ్డమపే
టను, దీపావళిబెడంగటన్ బగలె కనన్. 284

ఆ॥ ఏఁబదేండ్లకంటె నెక్కుడుగా బ్రహ్మ
చర్యమునఁ దపంబు సలిపి, వాడ
రేవురంగమాంబ, ప్రియు సుందరేశునిఁ
గలసికొనియె దివిని గాలయుక్తి. 285

తే॥ సతగుడులమొదలిసమ, నాశ్వయుజదర్శ
భానుదినమునఁ, దత్త్వజ్ఞ వాడరేవు
రంగమాంబ దొడ్డమపేటరాజ్ఞి, మోక్ష
సౌధ మెక్కెను, జతి యెక్క జరఠవపువు. 286

ఆ॥ దహనతాప మాఱ ధర్మోదకములు నే
త్రాంజలులను బోషకాంబ రంగ
మాంబ కొసఁగి, తత్సమాధి రాతను జెక్క
వ్రాసె వసుఁడు చరమపద్యము లివి. 287

— వసురాయమాతామహీనిర్యాణము —

క॥ పువ్వులతే ర్వసురాయని
యవ్వకు, బాలాంత్రశేషమాంబకుఁ; బండై

నొవ్వక రాలెను శుభకృ
82 త్సవ్వత్సరపుష్యపుర్ణ్మకలిద్వాదశి రేన్. 288

—• శ్రీ శ్రీవిక్టోరియాభారతచక్రవర్తినీ నిర్యాణము •—

ఉ॥ తొమ్మిదిజీవరత్నములఁ దోరపు*బంగరుజూబిలీని, హృ
ద్యమ్మని యెల్ల రుల్లసిలఁ దాపినయోవసురాయహస్తమా!
83 యెమ్మెయిఁ జెక్కెదో యిపుడు, మృత్యువిమోచితరాజ్యభారయై
యిమ్మెగఁ జక్రవర్తిని శయించుసమాధిపయిన్ సువర్ణముల్?

ఉ॥ అచ్చపుఁగ్రొవ్వత్తికొన నంటినదీపపుమొగ్గ, చూడఁగా,
సచ్చరితానువర్ణనము సల్పుతటిన్ గవిబుద్ధి, రూడిగఁ;
84 గచ్చిక నంటుదివ్వె కెనగా యది యొండెడ; మేల్స్మరించి, నే
మచ్చికఁ జక్రవర్తినిసమాధి కొసంగెదఁ బద్యహారముల్. 290

మ॥ పదియుందొమ్మిదనూర్లయేం డ్లరుగఁ బ్రాప్తం బౌశతాబ్దంబ! నీ
వుదయం బొందితి మాతృగండమున; నయ్యో! నిన్నుఁ గన్నట్టియి
85 ర్వదిరెన్నాళ్ళకె, నీయరిష్టమున సర్వత్మ్రమహారాజ్ఞి స్వః
పదముం జేరె, నిజప్రజానిచయ మేడ్వం బంచఖండంబులన్.

సీ॥ పంచఖండేశ్వరిఁ బంచత్వ మొందించి,
శార్వరీ! సార్థకసంజ్ఞ నైతి;
86 కన్నిటిజడి సర్వఖండాలఁ గురియించి,
నవశతాబ్దంబ! యన్వర్థ మైతి;
క్షమ కెగ్గు చేసి, మంగళవారమా! పాప
శీతలక్షణ సమర్థించుకొంటి;
87 విను మీజుపెనువెల్గుఖిల సీమఁ గుంకించి,
బలుప్రదోషమ! పేరు నిలుపుకొంటి;

* 15వ పేజీ చూడుఁడు.

తే॥ మీరు నల్వురు పాతకుల్; మిమ్ముఁ గూడి
యక్కటా! చెడె శుభనామ యగుధనిష్ఠ,
బ్రతికినన్నాళ్ళు మీఫాలపట్టికలకు
మైలబొట్టు, విక్టోర్యాసమాధిచట్టు. 292

ఉ॥ జాబిలితేటవెన్నెలలశారదశర్వరిఁ గన్నకన్నులం,
జీబుటమాసచీఁకటిసిసిం గనుభంగిని, సీమరాణిహాం
జూబిలినాఁటియుత్సవముఁ జూచినచూపులు, నా పెఖుట్టికం
భూబిలమందుఁ బూడ్చుదినపుందురవస్థను గంటి మక్కటా! 293

సీ॥ బడులలో విద్యార్థిబాలుఁ డొక్కఁడు లేఁడు;
కచ్చేరులను వ్రాఁతకాఁడు లేఁడు;
బాజారులో నుప్పుపప్పఁగడియు లేదు;
సంతచావడిఁ గూరసరకు లేదు;
కాటాలయొద్దను గిఱ్ఱుతూనిక లేదు;
కొట్లదగ్గఱఁ గొల్చుకొలత లేదు;
దాతిపై సమ్మెటఘాత మన్నది లేదు,
పట్టెడపై సుత్తిపెట్టు లేదు;
తే॥ పట్టణము లేమి, యూళ్ళేమి, పల్లె లేమి,
యాత్మఁ బాసిన దేహంబు ననుకరించె,
మేటివిక్టోర్యసార్వభౌమీమతల్లి
చెల్లి, భూగర్తమున నత్తమిల్లునాఁడు. 294

శా॥ ప్రాదుర్భూతవిషాదవేదనల, వార్తాపత్రికాళుల్ త్వదీ
యౌదార్యాదిగుణంబులం బనవు, చత్యంతంబు శోకింపఁగా
నీదేహచ్యుతి, కోడుకజ్జునుపుఁ గన్నీరో యనం దోఁచె, హిం
దూదేశోత్తమచక్రవర్తినిరో! త్వద్దుర్వర్తమానాంకముల్. 295

చ॥ పదిపదియేండ్ల కొక్కమఱి ప్రాయుప్రజాగణనంపులెక్క, నె
న్నిమిదొ మఱితొమ్మిదో పదులు,నీఘనవిక్టోరియాఖ్య దోఁచు;హా!
యిది మొదలందుఁ దత్త్రిజగదీడితనామము గాన రాదు గా;
చెదరదె త్వత్కుటుంబజనచిత్తమి దెంచినఁ? జక్రవర్తినీ. 296

సీ॥ అలదిగంతాలజా బరగంట కందించు
తీవ యున్నది మాకు; నీవు లేవు;
గంట కొఱామడ గడపుసౌఖ్యపురైలు
త్రోవ యున్నది మాకు; నీవు లేవు;
ఖండాంతరముల శీఘ్రముగఁ జేర్చెడుధూమ
నావ యున్నది మాకు; నీవు లేవు;
పానుపట్టులలోనఁ బావనగౌతమీ
సేవ యున్నది మాకు; నీవు లేవు;

తే॥ హా! హిమాచలసేతుపర్యంతధరణి
మండలైకాతపత్రసామ్రాజ్యరాణి!
ప్రాజ్ఞవిక్టోరియామహారాజ్ఞి! జనని!
చనినదానవె మహిఁ బాసి స్వర్గమునకు? 297

సీ॥ ప్రాప్తవృత్రాసుహృద్బ్రహ్మహత్యాంశ మే
యంబ నీ కెడపె శుద్ధాంబుఝరుల,
హాయిగా నొదలల్ వేయు పెక్కేఁడు లీ
వెత్తఁగా నాయె నేయింతికతన,
రంగువంతెనల మేల్ రతనాలపాపట
చేర్చ, నేరాను కై సేసె మిమ్ము,
శ్వాపదక్రవ్యాదసంపర్క ముడిపి, త్రై
ర్థికమైత్రి మీకు నేయుక ఘటించె,

తే॥ అక్కటా! భూతధాత్రి! యనంతచక్రి!
జీవధనులార! వసులార! చెల్లిపోయె
నట్టిమాచక్రవర్తిని; యామెకీర్తి
తనయ నేఁడరె తలి తండ్రి దాదు లగుచు. 298

ఉ॥ కుంటక ధర్మపుంగవము గోత్రఁ జనంగ, యుగాది నేతె నే
పంటవలంతిఁ జేఁ, దతనిపాలన మెంతన, నాల్గు నర్వదేం
డ్లుంటివి రాచగద్దియ, నహో! "కలి షష్టి"యటంచు కల్లగన్;
వింటిమె నిన్నువంటిరమణిన్? విక్టోరియచక్రవర్తినీ! 299

మ॥ సరిగద్దెన్ వసియించుని న్గని, హరిశ్చంద్రాదికోర్వీశు లా
ర్వ్యరునొండొర్వ్యల మోముచూచుకొనుచున్ రోషేర్ష్యలం గాంతురో
పరితీర్ణాజజగత్పురాపరిచితత్వత్కీర్తి సోత్కంఠులై
కరముం గేలఁ దెమల్ప వత్తురో, యెఱుంగన్; రాజ్ఞి! విక్టోరియా!

మ॥ భవదర్థంబు ప్రసిద్ధయుద్ధములలోఁ బ్రాణంబుఁ గోల్పడ్డశూ
రవరుల్, నీకు సమీకతూర్యములతోఁ బ్రత్యుద్గతుల్ సల్పఁగా
దివిఁ, బ్రత్యర్థిధరాతలేశ్వరులు, గద్దెల్ డిగ్గి యగ్గింత్రో, యా
హవసన్నద్ధతఁ గాంతురో మరల; నన్వర్థాఖ్య! విక్టోరియా! 301

చ॥ మనుమల, మన్మరాండ్రు, మునిమన్మలఁ, నెత్తెనుఁ న తుఁగాంచినఁ;
"దినకరుఁ డస్తమింపఁ" డను దేశము నేలెఁ, బ్రభుత్వ మెంచినన్;
దనయుని, జ్యేష్ఠు నిల్పె స్వపదంబున, రాజ్యసమాప్తిఁ జూచినన్;
వినము ను గానముం జగతి విక్టోరియాసమభాగ్యశాలినిన్. 302

చ॥ విజయము దెల్పు పేరు, నలపేరికిఁ జాలిన దామహారాజ, మ
కుజనభయంకరాజమునకుం దగుశాంతియు, శాంతి కర్హమౌ
నిజవిజిఘాంస్వనిగ్రహము, నీకుఁ గాక కిటువంటిపొందికల్
విజ కనె నెందు? స్వర్భవనభాగ్వివిక్టోరియచక్రవర్తినీ! 303

ఉ॥ ఆఫ్రికట్రాన్సువాల్ రణజయక్షణజత్రిజగజ్జిగీషయై
క్షీవప్రీతఁ దత్సమిద్ధృతవిశిష్టవపుస్సుభటాళి మున్నుగా
నవప్రతిమప్రతాపమున నాకముపైఁ జనునామె జైత్రియా
త్రాప్రియత న్నుతింపక, యతజ్ఞులు రాజ్ఞి గతించెనం, ద్రయో!

శా॥ లండన్‌పట్టణ మాబిడంగను మహాలాభంబుఁ గోల్పోయె, నో
హిందూగహ్వారి! నీకు నేమి కొదవయ్యె న్నేఁడు? విక్టోరియా
ముం దున్నప్పటికంటె నున్నతపదంబుం బొందె; నిన్ గోరి ముక్
సందర్శించినయామెనందనుఁ డహో! నాథుండు నీ కిత్తఱిన్.

ఉ॥ ఒప్పాలకుప్ప, యామె మహి నుండఁగ వ్రాలిన వెన్నిసార్లు కన్
ఱెప్పల వన్ని స్త్రీపురుషనిర్మలవర్తన కొజ్జ లయ్యె; హా!
చెప్పెడి దేమి విక్టోరియజీవచరిత్రమహత్వ? మక్కటా!
తప్పెఁ గదా ధరాప్రజకుఁ దాదృశలాభము దివ్యమూర్తి గాన్.

శా॥ కోశీశు ర్వెట్టినయట్టితీరు గలముక్కుం, గొప్పకన్నుం, ధను
ష్కోటిం గా దనుభ్రూవుఁ, గుండలపుశష్కుల్యాభకర్ణంబు నై,
పాటలోగ్రపున నేకపార్శ్వ మగుత్వన్మాత్ర్యాస్య, మస్మన్మనో
వాటిన్ నాటె, స్వపక్షచిహ్నముగ; నిర్వాణాఢ్య, విక్టోరియా!

ఉ॥ నాణెములందుఁ, బత్త్రముల, నాణెపుఁజీట్లఁ, దపాలబిళ్ళలన్,
రాణి, మఱింబటంబుల, నిరంతరముంగనుచుంటి; మయ్యో! ని
ర్వాణపదంబుఁ జేరె నని క్రాఁగకు; హిందుధరిత్రి! తద్బహిః
ప్రాణము సప్తమైడ్వరుడు నామెకుమారు భజింపు మింపుగన్.

ఉ॥ మానవమాత్రశక్తి మహిమండల మేలునె? మానవీనభూ
జానికి సప్తమైడ్వరుడుచంద్రిన కీశుఁ డమానుషక్షమా
జ్ఞానబలప్రతాపము లొసంగి, చిరాయురనామయత్వసం
తానసమృద్ధు లిచ్చి,నిరతం బహితంబు హతం బొనర్చుతన్.

శ్రీ శ్రీసప్తమైడ్వర్డుచక్రవర్తినిర్యాణము (6—5—1910)

ఉ॥ తూరుపునందు దైత్యగురుతో నరుదేరఁగఁ దోఁకచుక్క, సా
ధారణచైత్రమందుఁ గడద్వాదశి శుక్రదినంబు రాత్రి, వి
క్టోరియరాణిపెద్దకొడుకున్ భరతావనిచక్రవర్తి, భూ
భారము డించి యెడ్వరుడు స్వస్థతఁ గాంచె జగంబు చింతిలన్.

ఆ॥ నేల పూలతోడ, నింగి చుక్కలతోడ,
సాగరంబు ఫేనసమితితోడ,
నిండి యుంటఁ జూడ, నీయలంకారప్రి
యత్వ మభవ! కరతలామలకము. 311

చ॥ బహుళచమత్కృతిస్ఫురితభావరసాభరణప్రబంధమున్
సహృదయుఁడై నటన్నఁ, గవి, శ్రాంతికదే ఫలమంచునెంచు; న
న్వహము మహాకవీంద్రులు సహస్రముఖంబుల మెచ్చుచుందురే
మహితభవత్ప్రపంచకృతి మాటికి; నే మనుకొందు ? యీశ్వరా.

ఉ॥ రాతిరి యెల్లఁ గూరి నిదురన్ మృదుశయ్యను దల్లియొద్ద, వ
ర్వాతను లేచి తండ్రియెదురన్ జర లాడెడుబిడ్డఁడుం బలెం,
బ్రీతిని మాయకౌఁగిటను మిక్కిలి మూఢత నుండియుండి, నే
నీతఱి నీదుమ్రోలఁ జరియింతు మెలంకువ నొంది యీశ్వరా.

తే॥ వివిధవిషయప్రసక్తిని వేఱువేఱు
తఱుల రచితంబులైనపద్యములు కూర్పఁ
బడినవసురాయచాటుప్రబంధమందుఁ
గ్రాల్తురీయప్రకీర్ణప్రకరణ మిద్ది. 314

శ్రీ ర స్తు.

శ్రీపరమాత్మనే నమః.

వసురాయచాటుప్రబంధము.

స్వ వి ష య ప్ర క ర ణ ము

ఉ॥ తల జడగుంపు, దాన నెల దైవతటిపున్నది, నెన్నొసంట మం
ట సెగయుకన్ను, కంఠమున నల్పు, నురంబున సర్పహారముల్,
మొలఁ బులితోలు, మై మసనపుంబసుమం, బటుకైఁ గపాలమున్,
వెలఁదుక సామెయిం, గలుగువిగ్రహ మేఁ గనుమోక్షి కాంచెదన్.

శా॥ శ్రీరామామణిపేరిసాధ్వి వరియించెం; గాంచె నన్ జ్యేష్ఠు సు
బ్బారాయాహ్వయు, నచ్చనాఖ్యు, సుతులన్; బ్రఖ్యాత మా
పాండితిం
గోరంగిం గఱపెం గుమారులకుఁ దెల్లుం గూర్మిఁ బెక్కండ్రకున్;
సూరిన్ సూరపరాజమంత్రిఁ దెలుతున్ జోడించి కేల్ మద్గురున్.

చ॥ జ్వరమును బక్షఘాత మును, బ్రాయ జనాభను మన్నెపూళులం
దిరుగఁ, విరోధికృత్సమఁ జనెం దివి కచ్చన, మామకప్రియా
వరజుఁడు జ్యేష్ఠమాససితపక్షమునన్ నవమిన్, గుమారు లి
ర్వురఁ, సతిఁ, గూఁతు లిర్వురఁ, గురున్నను ముంచి విచారనీరధిన్.

విశ్వరూప స్తవము

క॥ శ్రీకృష్ణ! విశ్వరూపం
బాకొలువునఁ దాల్చినప్పు డమగఁగఁ బుట్టుం

జీకునకుఁ గన్ను లిచ్చితి;
వా కిడు తత్త్వము సలుప వసురాయసికిన్. 4

ఉ॥ మీసము గడ్డమున్ నరసి, మే లనుభూతిని విద్య నేరుపన్
వాసిని గన్నదొడ్డబడిపంతులు, మాయయగారితోడ సా
వాసమునన్ కురంగపురి వర్తిలు, చేనవయేఁట నక్షరా
భ్యాసముఁజేసెఁ గీర్తికులుఁ, డన్నవరాజు; దలంతుఁ దొల్గురున్.

ఉ॥ ప్రేముడి నాంధ్రపండితకవిన్ ననుఁ జేయఁగ, నాంధ్రశబ్దచిం
తామణి షష్ఠహాయనమునన్ జదివించి, ఫలంబుఁ జూడకే
యామరలోక మొందితిరి; హా! పిత! సూరపరాజమంత్రిసు
త్రామ! హరిస్తవం బిది, సుతగ్రథితం, బవధారు సద్గురూ! 6

ఉ॥ పుట్టుక దృష్టి నష్ట మయి పుట్టినయంబికపట్టి, తన్నుఁ జే
పట్టి యతర్కితంబుగ సభం గను లిచ్చినవిశ్వరూపునిన్
బట్టఁగ రానిహర్షభయభక్తులు, నద్భుత, మొక్కపెట్ట లోఁ
దొట్ట, గగుర్పు గద్గదిక దొట్రు వడం గయి, మొక్కె యిట్లనున్.

ఉ॥ శ్రీకరుణాసముద్ర! యదుసింహ! వికుంఠపదాధినాథ! లీ
లాకలితావతార! కుటిలద్విషదంతక! బంధురక్షణాం
గీకృతదూతభావ! నినుఁ గేవలమానవుఁగాఁ దలంచుమా
ప్రాకృతకృత్యముల్ సయిఁపఁ బ్రార్థన; నిశ్చల! భక్తవత్సలా!

మ॥ పరపృథ్వీశులు పాదపీఠము భజింపన్, సర్వభూచక్రమున్
బరిపాలించితిఁ; గాంచితిం దనయులన్ బ్రఖ్యాతులన్ నూర్వురన్;
జిరభోగానుభవంబు నొందితిని; లక్ష్మీనాథ! యుష్మత్పదాం
బురుహాలోకము నేఁడు నా కిడుముదంబుం గూర్ప దం దేదియున్.

మ॥ కను మర్త్యుం డతిఘోరసంతమసపుంగారాగృహంబందు బం
ధనముం గొన్నిదినాలె, సల్పి యపరాధం బుత్కటం; బచ్యుతా!

చనియెన్ బాల్యము; జాఱెజవ్వనము; హా! సంధిల్లి యుగ్రాకృతిన్
ననుమ్రింగెన్ జర; యుంటి నట్టిచెఱ నిన్నా; ళ్ళెంతపాపిష్ఠుఁడన్.

మ॥ చదువున విన్కి, నారకము స్వర్గము, నన్యజనంబు లిట్టి ది
ట్టిది యనుచుం గ్రహింతురు; ఘటిల్లుఁ బరంబున వారికం దెదో;
తదుభయరూపముల్ హృదయదర్పణసంగతిఁ బ్రత్న నూతనా
స్మదనుభవాకృతిం బొరసె; మాధవ! రెంటిని గంటి నే నిటన్.

మ॥ “చెడుగుల్ గూడ, నెఱుంగ నేర్చిన, మహాశ్రేయోనిమిత్తంబు”ల
న్నడుగున్ నిక్కువమంచు నెన్నుదును; నిన్నున్ సర్వభూతాత్మకున్
వెడఁగుల్ గట్టెద మంచు నాకొడుకు లీవేళం గడంగం గదా
యుడిగెన్ నాచెఱ; గంటిఁ బెన్వెలుఁగు; ధన్యుండన్ జగన్నాయకా.

ఉ॥ కాళుల వ్రేళులం గలుగు కన్నులు, నాకిపు డాననంబునన్
గ్రాలుటఁ జేసి, క్రొత్తలును బ్రాఁతలుఁ గ్రొత్తలె యై పదార్థముల్,
చాలఁగ వింత గొల్పెడు; బలా! బలువింతలవింత, యీజగ
జ్జాలము నీశరీరమున సర్వముఁ దోఁచుట; పూరుషోత్తమా! 13

చ॥ కనులిటు నీప్రసాదమునఁ గల్గినదానికిఁ దో, డనంత! మ
జ్జనకునికిం బలెన్ గవనచాతురియున్ లభియించెనేని, త్వ
త్తనుభువనాద్భుతప్రథమదర్శనజాతవినూతనాత్మభా
వనశుభవర్ణనాప్రతిమబంధ మొనర్పనె సత్ప్రబంధమున్? 14

చ॥ వెలుతురుచీకువాలులకు వేఁడిమియే గలభేద, మంచు లోఁ
దలఁచెడుపుట్టుగ్రుడ్డికిఁ, బదార్థవిభేదము, వర్ణభేద, మం
దులపరిమాణభేదముఁ గనుంగొనుశక్తి నిమేషమాత్ర నా
కలవడునట్లు చేసితి; మహాత్మ! భజింతు భవత్పదాబ్జముల్. 15

ఉ॥ స్థావరభేదముల్, సకలజంగమభేదములున్, వచింపఁ జే
ళ్ళే వినుచుందు; నైనను గ్రహింపఁగ నేరను సంజ్ఞి దృష్టిచే;

నావిషయంబునన్ మఱదుక నయ్యనిసుంగ; మదాంధ్యమున్ బలెన్
దేవ! తదజ్ఞతన్ దొలఁచి తెల్పవె నీమెయిచిత్రమూర్తులన్. 16

చ॥ ఇమిడుచుశక్తి నీది పరమేశ్వర! యద్భుతగోచరంబు; వి
శ్వము భవదీయదేహమున, స్వల్పపుబీజమునన్ వటావనీ
జము బలె సంతరించి; తెది సాగదు నీ వెద నెంచ? నాదునే
త్రమున నజాండ మెల్లఁ జొరదా? వరదా! మురదావనీరదా! 17

ఉ॥ పొక్కిలిదమ్మిలోనినలుమోములసామి విరించియో? కుడిన్,
మిక్కిలికన్ను గల్గి, యరమేఁ జెలి గాత్రిద్దార శంకరుండో? నీ
యక్కునఁ బొల్చుతల్లి సిరియా? మొగమందలిజోతు, లర్కుఁడుం
జుక్కలఱేఁడు నొక్కొ? వినుచొప్పిటుగాంచితి; నేఁ గృతార్థుఁడన్

ఉ॥ వాకొన రావు నీ; క్షైదుటివస్తులఁ గొన్నిటిఁ బోలునట్టి వె
న్నో కలలందు నంధతఁ గనుంగొనిన ట్లివు డేస్మరించెదన్;
జీకుగఁ బుట్టనో వెనుకఁ జెందినమేనుల? వానివాసనల్
గా కవి యేమి? గంటి నినుఁ; గాంచ నిఁకన్ భవదుఃఖ మీశ్వరా!

ఉ॥ స్థానము వీడి, యెక్కడనొ జాడయుఁ దోఁపక తా నడంగినన్,
మేనును వీను బంధుసరణిన్ దనకార్యము నిర్వహించుటన్,
వానిన యిప్పుడున్ దడవు వస్తువివేకముకై భవత్కృపా
దానము నాదుచూపు; పరతంత్రత దానికిఁ బాపు; శ్రీపతీ! 20

చ॥ మఱచినవిద్యమాదిరిని, మాధవ! సృష్టిచరాచరాత్మకం
బెఱుకకు వచ్చె నీమహిమ, నీక్షణమే యభిధాయుతంబుగన్;
గొఱఁతలుఁ దీర్ప భక్తులకుఁ గొంగుఁబసిండివి నీవ; నీకడన్
మొఱ వృథ గాదటన్నమునిముఖ్యులవాక్కది నిక్క మచ్యుతా!

॥ అంబుజమిత్రమండలము నద్దపుబిల్లను జేయఁగల్గుతే
జంబున వెల్గునిన్ గనెడుచర్మపుఁజక్షువులున్, జిరానుభూ

తిం బడయం దరం బగుత్వదీయపుసృష్టివరిజ్ఞయున్, నిమే
షంబునఁ జొందఁ బన్నె మెచి నల్పితినో తొలుబాముననన్? హరీ!

శా॥ బృందారాజహరాద్యమర్త్యవృతు నిన్, భృగ్వాదులన్, బుత్రిలన్,
గాంధారిన్, హితబంధులన్, విదురునిన్, గాంగేయు, ద్రోణాదులన్
గందమ్ముల్ వికసింపఁ గంటి నిటు; భాగ్యం; బైహి కాముష్మికా
నంద మ్మొక్కటఁ గల్గె నీకరుణఁ జెందన్; నందహ్మానందనా!

శా॥ పాదాంభోజమృణాళనాళముక్రియన్ భాసిల్ల మిన్నేఱు, గ్రీ
వాదీవ్యన్నిజహారవల్లరులశేవం గ్రాలఁ దారావళుల్,
రోదోంతఃపరిపూర్ణ, నీతను వహో! రోమాంచముం గూర్చి కృ
ష్ణా! దృష్టుల్ మిఱుమిట్లు గొల్పు; నుపసంహారం బిఁకన్ సల్పవే.

చ॥ తలతల మంచు మించు లమితంబులు గా నుదయించి, పై హఠా
ద్విలయము నొందఁ, గేవలత విన్ననఁ దోఁచువినీలమేఘముం
బలె, నొకదర్శనీయ మగుభావమునం గనుపట్టె, దింతలో
మలఁచిమహోజ్జ్వలాకృతిని; మాయ త్వదీయ మమేయమవ్యయా

ఉ॥ తెల్లనితమ్మిరేకు, లెలదేఁటులెక్కలుఁ, గెంపు, నిండుజా
బిల్లిని, మల్లెమొగ్గలను, వెన్నెల, సింగము, నంటిబోదెలన్,
నల్లనివానమేఘము, నొనర్చుటకున్, విధి కాది రుక్మిణీ
వల్లభ! మాదిరుల్ మది భవన్నయనాదులుగాఁ దలంచెదన్. 26

ఉ॥ బంగరుఁజేల మంగమున, బన్నసరంబు లురంబునందు, ర
త్నాంగదముల్ భుజంబుల, రథాంగము గేలఁ, గిరీటముం బ్రధా
నాంగమునందు, నుంగరము లంగుళులం, గలమోహనాంగ! ని
న్నంగన లెంత, యోగులు నిజాత్మలఁ బొంగి కవుంగిలింపరే?

ఉ॥ పొత్తులకందువై కెడపెఁ బూతనఁ; గానల నాల మేపుచున్
నృత్తము సల్పెఁ గాళియునినెత్తిపయిన్, మథురాపురంబులో

మత్తగజంబు మల్లులను మామను జంపె, ననంగ, నట్టిలో
నోత్తరుఁ జూడ నోఁచ, ననునుత్తల మిత్తఱిఁ బాసెఁ గేశవా!
మ॥ తనయప్రేమ, మదంతరాత్మహితబోధంబుల్ చెవిం బెట్ట, కే
ననయంబుల్ ప్రియసోదరాత్మజులెడన్ వ్యాజంబునం జేసితిన్;
ననయుల్ సాధులు వారు, క్రూరుననునిచ్చన్ గోముఖవ్యాఘ్రమం
చనుకో; రుల్లము వొత్తుకఁ; నిక్కొలకుఁ బ్రాయశ్చిత్తమున్నే? హరీ!
ఉ॥ భానునిరాకఁ జీఁకటిని బాసినబైలును బోలె, లోనియ
జ్ఞానము నీదుదర్శనమునన్ నిమిషంబున విచ్చుమొగ్గగా,
మానసమొప్పె నిర్మలతమై నిపు; డెప్పుడ దిట్ల యుండ, నీ
మేనికి జీవయాత్ర విరమింప వరం బిడు ముక్తినాయకా! 30
ఉ॥ "దైవపరుండు గా వలదు; దా నలుపన్ వలె సర్వపౌరుషం;
బావల దాని దిద్దు విధి" యం చెఱింగింప, నెఱింగియున్ ఫలం
బీ వవతారమూర్తివి హరీ! సభయం దిటు నంధి కెన్నియో
త్రోవలు ద్రొక్కి; తీజడమతుల్ విన; రేల వృథాశ్రమం బిఁకన్?
ఉ॥ "ఇలతలబర్వు డించుటకు నెత్తితి వీ వవతార"మందు; ర
క్కలసము దీఱ నొక్క కలిగెం బలువేఱిమి వీరి కిట్టు లి
క్కలమునఁ; దప్ప దేది గన, ఘోరపుసంగర; మయ్యెడున్ మహా
ప్రలయము; ధర్మమున్నకడ ప్రాలు జయ;మ్మని నిశ్చయించితిన్.
మ॥ కొలువుల్ వీడక మున్న చేయు మరలం గ్రుడ్డిన్ ననుం గృష్ణ! వే
వెలుఁ గబ్జాకరమట్టు; లీకనుల నే వీక్షింప నీ కన్యముల్;
నలినాక్షా! వెలిఁ జీఁకటయ్యెఁ ద్రుటి; నైనన్ దొంటియట్లొందకు
మ్మల, మానందము గందుఁ గంచు నిను బ్రహ్మాండాధిపున్ లోవెలిన్.
అంధుఁడ నాకె కాక యిపు డందఱకుం జగ మంధకారమే;
సింధుసుతామనోహరుఁడ! శ్రీహరి! హస్తిపురంబు వీడితే?

బంధుసుహృత్కుమారపరివారచమూపసహాయభూమిభృ
త్సింధురసైంధవాదులకుఁ జెల్లెనె యొక్కటఁ గాల మక్కటా!

క॥ అనె; మీఁదటివృత్తాంతము
జనకా! భువి నున్నయపు డసకృదావృత్తుల్
వినిచితిరి మీర యొరులకు
వననిధిగంభీర మైనవాచాధాటిన్. 35

క॥ భవహారము విశ్వరూప
స్తవ మిది వసురాయకవి పితకు స్వస్థునకున్
జెవి నిడియెఁ బొడమఁ బ్రిమదా
శ్రిపు సూరపరాజమంత్రిసుత్రాముకున్. 36

క॥ కొలవడినకనుల నిడినన్
గతివేల్పును బుట్టుకడ్డి గని పొగడినయీ
చిఱుఁగబ్బము వసురాయం
డఱువదిరెండేండ్లయీడునందు రచించెన్. 37

క॥ తారలు నభమున నెటు లటు
తారాసంఖ్యాక మైన స్తవపద్యంబుల్
ధారిణి నివి శోభిల్లును
సూరపరాజాత్మభవవసుకవికృతంబుల్. 38

—♦ జనాదికము ♦—

సీ॥ పుట్టుక పాసెర్లపూఁడిలంకను, దండ్రి
బందుగులింట నానందయందు;
మొత్తనిపొత్తుల నత్తమిల్లుట, శైశ
వక్రీడ, పదారొండువత్సరముల

ప్రాయంబు దనుక, నారంగ మాకోరంగిఁ;
గన్నవారలవియోగంబు నటనె;
యక్షయ మొదలు పరాన్న మేడేండ్లు దొ
డ్డమ్మపేట దివాణమందు; శ్రీము
ఖాబ్దమున సొంతకాఁపుర మక్కొటికనె,
ప్రథమజాయావియోగహృద్వ్యథయు; భావ,
రాణ్మహేంద్రంబునందు నాంధ్రంపుటొజ్జ
పదవి; వసురాయచరితంబు ప్రథిత మవల. 39

క॥ ఆనందను, శ్రావణమున,
భానుదినోపేతశుద్ధపంచమితిథిఁ, జి
త్రానక్షత్రదిఁ, గుళీ
రానన్, సుదృఢాయుఁడు వసురాయఁడు పొడమెన్. 40

చ॥ ఇనుఁడు బుధుండు లగ్నమగు నెండ్రిని జంద్రుఁడు మంగళుండుఁ గ
న్య, నళిని గేతువున్, మకరమందు గురుండు, వృషంబునందు రా
హ్వినతనుజాతులున్, మిథునపింటను శుక్రుఁడు; వక్రులందు నిం
దునితనయుండునుం గురుఁడునున్; వసురాయనిజన్మపత్రికన్. 41

ఉ॥ గాత్రమిఁ గట్టి కాలువలు కాటను ద్రవ్వినకాలమందు సం
భూతుఁడ నైనవాఁడఁ బదుమూఁడగు నేఁడులయ్యా మతల్లికిన్;
మాతకు లేమిఁ బాలచట మంటిని మోసెడునుప్పరమ్మలే,
ప్రీతిని నన్నుఁ జన్గుడిపి పెంచిరఁ, యేమి ఋణానుబంధమో? 42

మ॥ జననం బాది పదేండ్లు మామకనివాసం బయ్యెఁ గోరంగి; యా
వెనుకన్ దొడ్డమపేట యయ్యె నటులే; వేయేండ్లకున్ రాణ్మహేం
ద్రినివాసంబును నేఁటి కేఁబదికిఁబై దాఁటెం గదా; యెనఁ, బాం
గును విన్నన్ హృది, పిన్ననాఁటి నెల వా కోరంగివర్ణత్రయిన్. 43

ఉ॥ మిఱ్ఱంగ ననుంగుఁదండ్రి, నపమృత్యువుఁ గమ్మరపాకయొద్దఁ గో
ఱంగిని, నోడలంగరుగ రాతిరి నిల్పినక్రూర*దుర్మతీ!
నింగన, నర్వదార్ణ్నరుడు నిండిననాచిననాఁటిదుస్సహం
పుంగడగండ్లు తోఁచి, తనువుం గరుపాఱఁగఁ జేయు నిప్పుడున్. 44

తే॥ పండితుఁడు, నల్వదేఁడులప్రాయమునఁ, బ
లాఢ్యుఁడు, పరోపకారి, మాయయ్య, లంగ
రెత్తి దుర్మతిఁ గోరంగి మృత్యువాత
బడియెఁ, దెగి పేర్చు లస్మదభాగ్యశిశుత. 45

చ॥ ఒదవుట నీకడం బితృవియోగపుదుర్దశ యేడ వేఁటనే,
మొదలను రెండువేలదినముల్ పువు లమ్మినసౌధవీథులం;
బిదపను గట్టె లమ్మితిని వేయిదినమ్ములు; నాఁటి నేఁటి నీ
బ్రిదిమియు నిట్లె; స్థాయులె కురంగపురీ! మన సంపదాపదల్? 46

శా॥ కోరంగిం బిననాఁటఁ దండ్రి తలి మాకుం గూఁకటుల్ గొల్చి చే
యారం బొమ్మలపెండ్లి సేయఁ, బదురా ఊరనేట నీడేఁజీ, సం
సారం బస్థైనమాప్తిగాఁ బ్రసవమై, జాతంబు కోఁ గిట్టఁ, ద
న్నారీరత్నము వేఁకమం బనవుచున్ స్వర్గామమున్ వీడితిన్. 47

ఉ॥ చలువయొనర్ప వేసి యొకచాకికి రాజమహేంద్రమందు దు
వ్వలువలు, వానికోసరము, వచ్చినకొత్తచు శిష్యుఁడేచు బోఁ,
దులువయొకండు దూలుచు నెమర్పడిచాపముగొట్టెఁ బ్రాగినన్;
నిలువఁ జనన్ బ్రిమాదములు, నీచులు యుండులవాని తెన్నులన్. 48

— స్వగృహము. 1895 —

సీ॥ స్వాతంత్ర్యభూతలస్వర్గసౌఖ్యావహా,
మిలు జేఁడులకు సొంతగృహము నూవె;
వరగేహవాసాగ్రినిరయదుఃఖాపహా,
మిలు జేఁడులకు సొంతగృహము నూవె;

---

* దుర్మతినామకసంవత్సరము

పృథుగృహచ్ఛిద్రగుప్తిస్నేహధూర్వహ,
మిలుఱేఁడులకు సొంతగృహము సూవె;
కాయయాత్రాకష్టకంటకోపానహ,
మిలుఱేఁడులకు సొంతగృహము సూవె;
గీ॥ మధురసంపక్వదోరుహమధులిహమ్ము,
నిల్లుఱేఁడులకును సొంతగృహము సూవె;
నైకదివ్యఫలామరానోకహమ్ము,
నిల్లుఱేఁడులకును సొంతగృహము సూవె. 49

సీ॥ సుందరాకృతిఁ దాల్చి ముందు నిల్చి ప్రమోద
కంధిఁ దేల్చుస్వకాయకష్ట మిల్లు;
శీతవర్షాతపవాతభీతి నడంచి
తాల్మిఁ బ్రోచెడికన్నతల్లి యిల్లు;
దేహధర్మమునందు నూహ పాఱినతోన
మీఱునారటముపేరూఱ టిల్లు;
నతిథి నభ్యాగతి నాదరించుమహోప
కారబుద్ధికి సహకారి యిల్లు;
తే॥ పేరుఁ బ్రఖ్యాతి రాఁగలదారి యిల్లు;
సప్తసంతానములతోడ సాటి యిల్లు;
సంచితార్థంబులకు నెల్ల శరణ మిల్లు;
చాల నుడు లేల గార్హస్థ్యమూల మిల్లు. 50

సీ॥ "గ్రాస మన్యులదైన, వాసంబు తనది గా
వలె" నన్నలోకోక్తిఁ దలఁచి తలఁచి,
"యిల్లు లేనమ్మ తా హీనత 'పశు" నన్న
యోఁడుసామెత సారె కరసి యరసి,

"పరగృహావాసంబు నిరయకల్పం" బను
పండితవాక్యంబుఁ బట్టి పట్టి,
పిల్లి పిల్లలఁ బోలెఁ బెల్లుసంసారంబుఁ
దరలించి యిల్లిల్లుఁ దిరిగి తిరిగి 51

తే॥ యీసడంబులఁ బడి పడి, యిఱికి యిఱికి,
విసిగి, వేసారి, యీశ్వరు వేఁడి వేఁడి,
యిరుపదేం డుండి రాజమహేంద్రనగరి,
నిపుడు మన్మథ వసురాయఁ డిల్లు గట్టె.

ఆ॥ గజమునొద్ద గున్నకలభంబుగతిఁ, బాగ
యోడ వెనుకఁ జిన్నయుడుప మట్లు,
రాణ్మహేంద్రనగరి ట్రైనింగుకాలేజి
మేడకుడిని, వసునిమిద్దెటిల్లు. 52

—— నూయి ——

శా॥ నూయీ! నేజయనామశాబ్దమున నిన్నుం ద్రవ్వఁగాఁ బూని టెం
కాయల్ గొట్టితి; వానితోయములె తత్కాలప్రభావంబుచే
నాయెం గావలె నక్షయంబు లిట నీయందుం, ద్వదర్థంబు రూ
పాయల్ నూర్వ్యయపెట్ట, నీ వమృతకుంభం బైతి మాపాలికిన్.

క॥ నీ వున్నా, వన లున్నద;
బావీ! నీక్రింద వెచ్చపడ్డ శతముపై
వేవేలు వచ్చువడ్డిగ
భావింతుం, దావకీనపానీయంబుల్. 54

——

ఉ॥ ఉత్తరమందు వడ్లమరలొరులు, దూర్పున రైలుఘోషతోఁ
గ్రొత్తగ సాగుచున్నయపురూపపుఁ "గృష్ణసినీమ" గొల్లుఁ, డో

లోన్నత్తులు నాటకంపువెలఁదుక్కలనమ్మఁగ యామ్యమందు, నీ
గత్తర లింటి చుట్టు; నెటు గంటికిఁ, గూరుకు పూర్వయామినిన్.

— పుత్రజననాదికము —

చ॥ భవుకము; చాంద్రమాననలవత్సరమార్గశిరంపుశుద్ధపున్
నవమిని, వేకువన్, రవిదినంబున, నుత్తరభాద్రరిక్కమూఁ
డవచరణంబుఁ దాఁకినఘటన్, వసురాయనికిన్, సుశీల స
త్యవతికిఁ గల్గెఁ బుత్రుఁడు, చిరాయువు వంశకరుం డితం డనన్.

క॥ చనుమఱక్రింద మఱొకచిఱు
చనుమఱవలెఁ దోఁచు మచ్చ, సరవిని వసురా
యనికిం, దన్నలసంభవ
తనయునికిన్, వామమందు దక్షిణమందున్. 57

చ॥ లగనమునందు శుక్రుఁడు తులన్; రవిసౌమ్యులు వృశ్చికంబులో
నఁ; గుజవిధుంతుదుల్ ధనువునన్; శశిమీనమునందు; మేఁకయిం
ట గురుఁడు; కేతువాంఛ మిథునంబున; మందుఁడు కర్కటంబునం
దు; గురుఁడు వక్రులరఁ జుడుమనున్, వ.సు.నీశ్వరు జన్మపత్రికన్
8-6-1921 దుర్మతి సం॥ జ్యేష్ఠశుద్ధతదియ బుధవారము

సీ॥ శ్రీవేదమూర్తు లాచెళ్ళపిళ్ళాన్వయ
వేంకటవిద్వత్కవీ! జోహారు;
వసురాయఁడు సఖుండు ప్రార్థనాపూర్వక
విజ్ఞప్తి మీకుఁ, గావించుకొనెడు;
నెదవయేఁ బాట నక్షరస్వీకార
మస్మత్కుమారున కవసరంబు;
ఎడల మీయోజ్జనం బొదవిన, వానికిఁ
గరతలామలక మాఁ గళ లటంచు

తే॥ ఈశ్వరుఁడు నాకుఁ దోఁపింప, నితని, సుతుని
మాతులుని, బంపితిని మీసమకుమునకుఁ;
ప్రార్థనము వృథ పుచ్చక బయలుదేఱి
వచ్చి హితుకోర్కి యీడేర్ప నలయు రేపు. 59

సీ॥ శ్రీవేదమూర్తి తాఁ చెళ్ళపిళ్ళాన్వయ
వేంకటవిద్వత్కవిప్రథితుఁడు
తండులంబుల నిండుతళియ, మధ్యమ యొక్క
నుంగ్రపంగుళిఁ బట్టి, యోనమాలు
వరుస నొక్కొక్కఁడే వ్రాయించి చదివింప,
నక్షరస్వీకార మైన వేఁట,
దుర్మతిజ్యేష్ఠముతో లుపక్షపుఁ జతుర్థి,
నమరేజ్యవారోదయము పునర్వ

తే॥ సుప్రయుక్తకర్కటమున, సుతున కీశ్వ
రప్రసాదరాయనికి శుభప్రదముగ
జరిపె వసురాయకవి, తాను సతియు, బంధు
మిత్రకవిబుధాశీర్వాదమేదురముగ. 60

ఉ॥ ఐదువివాహముల్ వరుస నాబ్దికమాత్రఫలంబు లైన, నే
నాదను నల్వదెన్మిదివయస్సున నాఱవపెండ్లి యాడఁగా,
గాదిలికూఁతురుం గొడుకుఁ గల్గిరి; దానికి వడ్డి, దుందుభిన్
శ్రీదయితప్రసాదమునఁ జిన్నికుమారుఁడు పుత్రిపూర్ణకున్. 61

తే॥ దుందుభిని, భాద్రపదకృష్ణమందుఁ, దదియఁ,
బంగుదిననిశఁ, బ్రథమభప్రథమపంఘ్రిఁ,
బ్రథమలగ్నమ్మున జనించెఁ బ్రథమపుత్త్రిఁ,
డనుఁగు గుడిపాటిసూర్యనారాయణునకు. 62

ఉ॥ ఇందుఁడు మేషలగ్నమున, హేళి మృగేంద్రమునందుఁ, గన్యలో
మందుఁడు సౌమ్యరాహువులు మఱియునుం, దులశుక్రుఁ, డుర్వరా
నందనుఁ డొక్కఁడుం ధనువునన్, మఱి మీనమునందుఁ గేతు, వీ
యందమునం గ్రహాళి వసునాత్మజతొల్సుతుజన్మపత్రికన్. 63

క॥ ఎఱజీడిమావిపిండెను
జిఱువి తోకఁ డిపలఁ దోఁప సృజియించినవాఁ
డొఱ పగుతిలకాలకముం
గుఱు తిడె వసురాయదుహితకుఱ్ఱవితలస్పై. 64

6-4-1921 రౌద్రి సంవత్సరఫాల్గుణ బ ౧౩ బుధవారము.

పుత్రికయగు చి॥ సౌ॥ అన్నపూర్ణయత్తవారియూరగు
కోరుకొల్లునకుఁ బయనము సేసినసందర్భమున రచించినపద్యములు.

క॥ తాడేపలిగూడెముకడ
జోడెద్దులబండి యెక్కి, సూనుఁడు నేనుం,
జేడియ, యాబిడపెదతల్లి,
దోడేగురుఁ గోర్కొలనికిఁ దొడఁగితి మేగన్. 65

ఆ॥ గణపవరము చేరెఁ, గమలాకరం బాదుఁ
గన్నమూయుచుండఁ గంచరంబు;
ఉండి చేరెఁ, జుక్క లుప్పరంబునఁ దోఁపఁ;
జెఱుకువాడఁ జేరెఁ, జీఁకటిపడ. 66

క॥ పాలున్నతల్లిపిల్లల
పోలిక గా, నుండికొల్వపాడుగున దాళ్వా
చే లెన్నొ, పొట్ట నిండం
బాలను బోసికొని యేపుమైఁ జూపట్టెన్. 67

ఆ॥ గాలి మబ్బు వాన గలయమినసతమినన్ర,
దారి దప్పి, పేరెడారి బీతు

గూరి, తిరుగుబాటసారిమూదిరి, వేవె
లుంగుమేలు నెవఁ డెఱుంగఁ జాలు? 68

తే॥ రాద్రితుదినాఁటిభీకరరాత్రి నుండ
వలసెఁ గోర్కొల్లుదరిని గోపాలపురిని;
నందు నాగేశశాస్త్రి వృద్ధాదరించి
మఱపు రానియాతిథ్యము మా కొసంగె. 69

తే॥ కూర్మి విందుతాడేపల్లిగూడెమందు
గయుఁడు తొలిమజిలీ సల్పెఁ; గాన దారి
సౌఖ్య మగు ననునూహకు సాక్ష్య మొదవె
మును జెఱకువాడ, గోపాలపురిని వెనుక. 70

తే॥ ప్రాప్తనూతనవర్షదుర్మతిని మొదలి
నెల, మొదలిపక్షమునను, మొదలిదినమున,
మొదలిరిక్క, మొదలిసారి, మొదలిపట్టి
రమణునూ ర్కొరుకొ ల్వసురాయఁడు కనె. 71

క॥ శనివారదుర్ముహూర్తము
చనునంతకు నూరిబయలిజామాతృరసా
లనవారామమునం దా
మనిసిరిఁ గని, కంటి మవల మాబంధువులన్. 72

చ॥ ఇలుకడ బైలుదేఱునపుడే నెద వేఁడితిఁ, బానకాలమం
గళగిరినారసింహుని, "సుఖంబుగఁ బైనము సాగనిమ్ము, గా
డిలిసుతఁ బూర్ణఁ దోడుకొని దేవరకొండకు వచ్చునట్లుగా
సలుపు," మటంచుఁ; బ్రస్తుతము సామి ద్వితీయము నడ్డె నేలొకో?

క॥ అల్లునిమంచితనం బది
తెల్లని కాకి యనుకొంచు, దేవుని మ్రొక్కం

జెల్లింప మంగళాద్రికి
వెళ్లక, మళ్లితిమి తొల్లి వెళ్లినదారిన్. 74
చ॥ పదకవితల్ రచించుహరిభక్తుఁడు, పూర్ణననాంచభర్త, సం
పద గలగేస్తు, వృద్ధడవివంశ్యుఁడు, లక్ష్మయ, తాళ్ళపాలెమం
దుదయమె దారిలో మముఁ బ్రియోక్తుల బంధులనాఁగ స్వీయమా
సదనమునందు విం దధికసత్కృతి సల్పెను దాను బిడ్డలున్. 75
చ॥ కువకువఁ గూయుకోయిలలకూఁతలచేతను వీనువిందు, న
న్నువవలిగాలికందువలనున్న నితాఁకున మేనివిందుఁ, గ
మ్మనలపుఁ గుమ్మరించుకుసుమమ్ములజృంభల నాసవిందు, వే
కువనె ఘటిల్లు; విందు లిటు గొల్లలు వేంకటరామయా! భవ
ద్భవనమునన్ వసంతమునఁ బాంధులకున్, వసురాయహృత్ప్రియా!
క॥ అన్న కఱవయ్యె ననుమా
యన్నివిచారంబు దూర మాఁ జేరువలో
నున్నత్రిదశసము నిన్నున్
బిన్నం గనఁ, జెఱకువాడ వేంకటరామా! 77
తే॥ ఆత్మనలరించు నిష్కళంకానురాగ
మెటు లొదవె వసురాయనియెడలఁ జెఱకు
వాడ వేంకటరామయాహ్వాయున? కైన
సంభవిల్లదె చెఱకున స్వాదురసము? 78
చ॥ కొలఁకువెడందనోర్వసలకున్ నలుమూలలఁ దాఁకునెండమం
టలఁ దెర లెత్తి క్రాఁగునెసటం గలయంబడి క్రిందు మీఁదుగా
మిలమిలలాడు చొళ్ళుదుకుమీలరుచిం గన మూఁగువెల్లకొం
గలొ యనఁ దోఁచె వేసవిని గణ్పవరహ్రదపుండరీకముల్. 79
క॥ ఇలు వెడలినయారేన్దిన
ముల కే మేవురము భద్రముగ నిలు సేరం

గలిగితిమి సకల, శ్రీయుం
గళగిరినరసింహదేవు కారుణ్యమునన్. 80

వీడుకోలుసంభ్రమము.

(1916 సం॥రం జూలై నెలలో నేను బోధనాభ్యాసకళాశాలనుండి శాస్త్రకళాశాలకు మార్పఁబడినపుడు జరిగినసభలోఁ జదివినవి.

క॥ శ్రీహరి,యిట వసురాయ
స్నేహంబునఁ గూడుకొన్న శిష్యులకుఁ,గదు
త్సాహసహకారిసుజన
వ్యూహమున,కభీష్టసిద్ధు లొసఁగుం గాతన్. 81

శా॥ నాతోఁ బుట్టితి వన్న హేతువున నిన్ మాతోడఁబుట్టంచు,నేఁ
బ్రీతిన్ నీకనుముద్దుబిడ్డలకు మచ్ఛ్రీసూక్తులం గూర్చితిన్;
ఖ్యాతిం గాంచినబోధనాభ్యాసనవిద్యాశాల! యెం దుండినన్,
జేతోబంధము నాకు,నీసుతులకు,న్నీకుం,దృఢం బే సుమీ. 82

మ॥ నియతిం బ్రైమరిపేరఁ బుట్టి,పయి నిన్నిస్పేట హైస్కూలు,యూ
నియనాఖ్యోన్నతపాఠశాల వయి, ట్రైనింగ్ కాలెజీనా మహో
దయముం బొందితి;బోధనాభ్యాసనవిద్యాశాల! భవ్యత్వదా
శ్రియనిశ్రేణి లభింప,నెక్క రెవరు న్నుచ్చస్థాన మస్మాదృశుల్?

మ॥ పిడుగుంబాటునఁ దోఁచుదోసమునవో పేర్మాత్రె; నైసన్ నిలం
బడె నీ కెప్పటిగౌరవం;బడె భవత్ప్రాగున్నతిం గూర్చెడున్;
దడవుం గా దిఁక, జార్జిభూవిభుజయధ్యానంబుతో నే విసం
బడు నిన్ గూరిచి,బోధనాభ్యాసనహర్మ్యంబా! శుభోదంతమున్.

మ॥ అనుఁగుంబాలకబోధనాభ్యాసనవిద్యాసౌధమూర్ధన్యముం
డనవిద్యార్థికుమారులార! మనడెందాలం దొలంకాడు హె

చ్చనురాగం, బధికోష్మ మభ్రిసలిలంబట్టుల్, బయల్పుచ్చఁ దా
ననుకూలించుట, నస్మదీయవిరహం బన్యోన్యహర్షంబ యా. 8

మ॥ వనమం దొక్కకిరాతుఁ డాది గురుభావం బొందుమృద్విగ్రహం
బునఁ గావించుచు, నేయ నేర్చి స్వకృషిం, బూజించె నయ్యొజ్జఁ జి
త్తనసంశిక్షితు లైననాగరకవిద్యార్థుల్, పెడంబాటు వే
ళ నుపాధ్యాయునెడం గృతజ్ఞతను దెల్పన్ సల్పరే సద్విధుల్.

మ॥ తలిదండ్రుల్ దయఁ బెంచు దేహము నుపాధ్యాయుండు చేపట్టి, యు
ర్మిలి దానిం బురుషార్థసాధనముగా, శ్రేయోనిధానంబుగా
జలుపుం; గాన శుభద్వితీయభవమున్ సంస్కారరూపంబునం
గలుగం జేయుగురుండు, శిష్యునకు సత్కారార్హుఁ డెక్కాలమున్.

మ॥ చదువున్ నేర్పునతండు ఛాత్రునకు సాక్షాద్దేశికుం; డొజ్జకుం
జదువు న్నేర్పునతండు గౌణగురుఁ డెంచం; బాలురారా! బడి న్
మదికిన్ మీఁచిరమైత్రి నౌననుభవజ్ఞానాదికంబున్ నెన
ర్వ్యాదలన్ నేఁడ లపోసి, కోరుదు శుభంబుల్ మీకు వాలాయమున్.

ఉ॥ భక్తియొ ప్రేమయో గలుగుపట్టుల, వారికి దేనియందు నా
సక్తియొ దాని నల్పుటయ శ్లాఘ్యతమం బగు; బాలురార! యీ
యుక్తిఁ దలంచి, నం దనుప నూహ యొనర్చెద రేని, శ్రద్ధమై
రక్తి వహింపుఁ డాంధ్రమున; రం డట కీ రిట గెల్చి చెచ్చెరన్.

చ॥ ఇరువదియేండ్ల కెక్కుడుగ నీబడి నల్పుమదీయ మొజ్జనం
బరసినకృష్ణనాములయు, నర్జునమూర్తులయున్, మహాకృపం,
జిరపరికాంక్షితోత్పదము చేకుఱె రాజకళాలయంబునన్,
బురజనపారకోపకృతిఁ, బొందుగ నందఱ కేఁ గృతజ్ఞుఁడన్. 90

కరుణాపేశలమానసా! శుభగుణాకారా: యుపాధ్యక్షు! సో
దరవాత్సల్యపరస్పరప్రియసహోపాధ్యాయవర్గంబ! ని

ర్భరభక్ష్యభక్షణచాతురీవివశభావచ్ఛాత్రసంఘంబ! యీ
యరె నా కానతి, మీదుసన్నిధిని బాయం, బోఁగళాశాలకున్.

ఆ॥ పోవ నూరు విడిచి పొరుగూరికి; మదీయ
గృహము బడికి సన్నిహితమె; గాన
వచ్చి పోవు నపుడు నిచ్చఁ గం చుందు; మె
ప్పటిప్రియంబె నిలుపఁ బ్రార్థనంబు. 92

21-6-1913 పై వరుసలోని చివరదంత మూడఁగా రచించినవి.

ప్రమాదీచ సం॥ జ్యేష్ఠబహుళ 3 శనివారము.

చ॥ ఎడలఁగఁ బాలపండ్లు, మొలకెత్తితి వెన్నఁడొ పిన్ననాఁడు; నేఁ
గుడిచెద నిష్ట మాబిజునుఁ గూడను, గూరలు, పప్పు, లప్పడాల్,
వడెములు, వేఁగుభక్ష్యములు, వాచవిగింజలు, నీబిగిం; గటా;
యుడిగము నేఁబడే శ్శలిపి యూడితివే వసురాయదంతమా! 93

చ॥ తెలివి ప్రకాశమాన మగు దేహబలంబునఁ జేసి; దేహపుం
బలము ప్రవర్ధమాన మగు మర్త్యన కిష్టపదార్థభుక్తి చే;
వలయుపదార్థముల్ దినుట త్వత్కృటిమున గదా; యింత యేల! నీ
చెలిమిన భక్ష్యభోజ్యరుచి జిహ్వ కలంతివె నీవుః దంతమా! 94

ఆ॥ పోయి వచ్చువస్తువులవియోగంబునఁ
బుట్ట దారటం, బ వెట్టి వైన;
నీవిధంబు నరయఁ, దావకవిరహంబు
తరమె విస్మరింప? దంతవరమ! 95

క॥ స్థానభ్రంశము నొందిన
చోఁ, నఖములు దంతములును శోభిల; వైనం
గానమె గౌరవ మెనయం
గా నవి, వ్యాఘ్రముల వైన, గజముల వైనన్? 96

తలపైని జూరుపెంకు పడఁద్రోసిసకాకినిగూర్చినది.

శా॥ నాకుం దానపువేళ సోఁడునను బెట్టగాయంబుగాఁ ద్రోసి, తో
కాకీ! యెత్తిలుచూరుపెంకు, నభియోగం బుండ దట్ట్రుత్రుళ్ళచే
నీకట్టగానని చేష్టలన్ సలిపె దీ; వే మాయో, మం దిందుకున్
లే కున్నే? నిను గచ్చపప్పు నిడి నీల్గింపండె యేబోయఁడో? 97

స్వప్నమునందు వర్షము కురియుట చూచి వర్ణించినది.

మ॥ మచతురంగాకృతిమింటఁబన్ను మొగుళుల్ ఝూంఝుమరుద్వేగసం
గతి నుద్రిక్తము లౌచు, నొండొకటి వీఁకం దాఁకఁ, జంచత్తటి
చ్చితహేతుల్ మిఱుమిట్లు గొల్పఁ గనులన్; ఘోద్గారవంబుల్ చెవుల్
సతతంబుం బదిరం బొనర్చఁ; గుడిఁ గీలాలంబు వాఱెన్ భువిన్.

1882, సం॥లో నేను శ్రీసూక్తివసుప్రకాశక మను గ్రంథము రచించునప్పుడు దానియందలిద్వితీయభాగములోనియేఁబదినాలుగవ పద్యము నొకరాత్రి భోజనముచేసి యారంభించి

చ॥ చతురుఁడు దూరభీరుతయు సమ్ముఖశూరత చూపు, పంచనా
చతురుఁడు కేవలం బతనిచర్యలకున్ విపరీతకార్యుఁ డు—

అనిపూర్వార్థమును ముగించితిని గాని, నే నాపుస్తకమందుఁ జేసికొన్ననియమముచొప్పున నయ్యంశమునకుఁ దగినలోకదృష్టాంతము స్ఫురింపదయ్యెను. అందుచేత నా రేయి యంతయు నామనస్సు తత్సాదృశ్యముకొఱకు లోకమంత గాలించినది కాని, నిద్రలేమి తక్క నందువలన ఫలితమేమియుఁ గనంబడదయ్యె. అట్టిసమయమునఁ గవనమహిమను గూర్చి యీక్రిందికందము రచించితిని.

॥ అమృతకవనంబులకు సా
మ్యము కేవల మొక్కమధురిమనె కాదు సుమీ,

సుమనోజీవనములు నై
యమరత్వము ననిమిషత్వ మవి యొదవించున్. 99

1884 సం॥రం లో ఆర్ట్‌మన్ అనునమెరికా దేశీయుఁ డగు నొకపాదరీ రాజమహేంద్రవరములో మిషన్‌హైస్కూలు స్థాపించెను. ఆదొరకు నే నప్పుడు తెలుఁగు నేర్పుచుండినందునను, జీత మెచ్చుగా నిచ్చెద నని యాయన చెప్పినందునను, బైతరగతులకుఁ బాఠము చెప్పఁ జేకూఱు ననునుత్సాహమునను, నంతకుఁ బూర్వము నే నున్నయిన్నీసుపేట నడిమితరగతిపాఠశాలయందలి పదునేను రూపాయలవేతనము గలయుపాధ్యాయత్వమునకు విడుదల యిచ్చి, యిరువదియైదురూపాయలజీత మేర్పఱచిన యీక్రొత్తయుద్యోగ మునఁ బ్రవేశించితిని. అప్పాఠశాలయందు నామిత్రులు నిడమర్తి జలదుర్గాప్రసాదరాయాదులు కూడ నుపాధ్యాయత్వమునఁ గుదిరి యున్నందునఁ గొన్నిమాసములు వేడుకగాఁ గాలముగడచెను; గాని యప్పాదిరీదొర యాసంవత్సరము సెప్టెంబరు 17 వ తేదీరాత్రి యా సన్నమరణుఁడు కాఁగా, నిఁక ముందు పాఠశాలగతి యేమగునో యని నాఁడు మిక్కిలి విచారము కలిగినది. కొంతసేపు మిత్రుల మందఱము, కలిసి మాటలాడికొని ప్రొద్దుపోయినపిమ్మట నిండ్లకుఁ బోయి శయనింపఁగా, దెల్లవాఱుజామున నీక్రిందిపద్యమున వర్ణింపఁబడినచొప్పున నాకొకస్వప్నము వచ్చినది.

తారణ సం॥ భాద్రపద బ ౧౩ బుధవారము. 18-9-1884.

ఉ॥ కాఁపుర మున్నయింటిపెణకం, గలలోన హఠాత్కరాళకీ
లాపటుజిహ్వ లార్చు చనలం బెగయంగను, గుండె వ్రక్కలై
యాపద కంగ లార్చితిని; నంతటిలోఁ బయికప్పు మ్రగ్గె; నా
హా! పరమాద్భుతంబు, చెడ దఁ దొకవస్తువు; మేలు కాంచితిన్.

ఈకల నిక్కల యయ్యె. ఇంటికప్పు కాలిపోయినట్లే పాఠశాలాధిపుఁడైనయాదొర యారాత్రియే కాలధర్మము నొందెను. ఇంటియందలిపదార్థ మొకటియేనియుఁ జెడనియట్లే బడియందలి యెవ్వరికిని జీవనహాని కలుగదయ్యెను. ఆర్ట్‌మర్ దొరగారు గతించిన తోడనే మిషన్ వారిచేత నిరాకృత మైనను డీట్రిక్కు అనుమతి యొకపాదిరీదొరచేత 1885 సం॥ మునను, నైకమత్యముగలతదుపాధ్యాయులచేతనే 1886, 1887 సంవత్సరములను బోషింపఁబడి, పూర్వోక్తమైన మిషన్ హైస్కూలు తుదకు 1888 వ సంవత్సరమున యూనియను హైస్కూలునఁ జేర్పఁబడెను. (చూ. ప్రశంసాప్రకరణము పే. 76) ఈయూనియను హైస్కూలే 1894 సం॥ లో ట్రెయినింగు కాలేజిగా మాఱెను. (చూ. స్వవిషయప్రకరణము పే 267, ప. 83) స్వప్నము లిట్లు కొన్ని భావిఫలసూచకము లని తెలుపుట కీవృత్తాంతము వివరింపఁబడియెను.

చిత్రభాను సం॥ భాద్రపదమాసములో (1882 సెప్టెంబరు) నాకు ద్వితీయకళత్రవియోగము ప్రాప్తించినది. కొన్నినెలలు జరిగిన పిమ్మట బంధుమిత్రులు పెక్కండ్రు నన్ను వేఁడియు గార్హస్థ్యమునఁ బ్రవేశపెట్టుటకై యోజించిరి. తృతీయవివాహమునకు నాకుఁ గూర్ప నాప్తు లూహించినకన్యకను జూడ వలయు నని యభిలాష పుట్టి, నాకు మిత్రుఁడును గన్యకకు దగ్గఱచుట్టమును నైనయొకనితో నామనోరథము తెలియఁబఱిచితిని. అప్పు డతఁడు పున్నమ వెళ్ళినతరువాతఁ గన్యకను దద్బంధువు లీయూరు తీసికొనివత్తు రప్పుడు చూడ వచ్చు నని చెప్పెను గాని యెన్నిపున్నములు వెళ్ళినను నతనిమాట నెఱవేఱదయ్యెను. అందువలన నొకనాఁ డీపద్య మతనియొద్దఁ దద్విషయమున రచించి చదివితిని.

క. పున్నమవెన్నెల తేఁడే
మెన్నోమాఱులు లభించె నీక్షించుటకుం;
గన్నులు కాయలు గాచినఁ,
గన్నియ నెమ్మోము చూడఁ గలుగదు సఖుఁడా! 101

ఈక్రిందిపద్యము నేను గొన్నియేండ్లక్రిందట రైలులోఁ బ్రయాణము సేయుచు రచించి, కాకినాడలోఁ బోలవరపుజమీందారు కొచ్చెర్లకోట వేంకటకృష్ణారావుగారును దివాకర్ల తిరుపతిశాస్త్రిగారును గూడుచున్నచోట గుండలించి పదము విడిచి మిగిలిన దంతయుఁ జదివి, విడిచినపదమును బూరింపుఁడని వారి నిరువుర నడిగితిని. తిరుపతిశాస్త్రిగారు పూరింప లేకపోయిరి. వేంకటకృష్ణారావుగారు 'కలువ' యనిపూరించిరి. అదియే నాయభిప్రాయము.

తే॥ కన్ను మోడిచి పగళులు గాఢనిద్రఁ
గనును; గను విచ్చి రేలు మేల్కాంచుచు నుండు;
నిది నిశాటాంగనయె; కాని యొడలఁ బాంథ
హృదయపుటభేదనము సేయు నెట్లు? (కలువ) 102

— —

1885 సం॥ ప్రాంతమున నేను ముద్రింపించిన శ్రీసూక్తివసుప్రకాశిక మనునీతిపద్యగ్రంథమును బాఠశాలలోఁ బఠనీయముగా నేర్పఱుచుటను గుఱించి, యాకాలమున యూనివర్సిటీపరీక్షలకుఁ దెలుఁగుగ్రంథములను నియమించునధికారము గల సమర్థి రంగయ్యసెట్టిగారికిఁ, దన్ముద్రితగ్రంథము పంపుచు వ్రాసినపద్యము.

చ॥ పుటలనుమళ్ళలోనఁ గొని పోసినవాఁడ సువర్ణబీజముల్;
పొటుకునఁ జిన్కు లేక యవి పొట్లుచు నున్నవి; రంగనాథ! య
క్కటికపువర్షముం గురిసి, క్రిక్కనవాని ఫలింపఁ జేసెదో;
యిటులిఁకఁ జేయఁబోకు మని, యీవ్యవసాయము మానిపింతువో?

చింతచెట్టు.

సీ॥ * బడికిఁ గొంపో వచ్చుబంట్రౌతుఁ గనుఁగొని
పినవాఁడు ననుఁ జంకఁ బెట్టుకొంటి,
† కంఖాణశకటవేగంబు నాఁగి, యనేక
హేళ్యసార్థముగఁ బ్రాయమున మనిచి,
‡ తడుగు, లాదల, శారదాతప మోర్చ్వ, నా
తిథ్య మిచ్చితి సేద దేర ముదిమి,
ననుదిన మపు డిప్పు డనక జిహ్వకఁ జారు
భావంబునను దుష్టిపఱుచు చుంటి,
గీ॥ సవ్యకోరంగి; రామచంద్రపురదక్ష
వాటికారథ్య; గోపూరిబాహ్యసీమ;
నచటు నిచ టన కెల్లెడ; నామ్లభూజ!
నీఁకు వసురాయఁ డేదారి నీబుణంబు?॥ 104

---

* 1864 వ, సంవ॥ కోరంగిలో నింగ్లీషుపాఠశాల స్థాపింపఁబడినది. ఆకాలమున బాలికాపాఠశాలలోనిపిల్లలను బ్రతిదినము బడికిఁ దీసికొనిపోవుట కొక యాఁడునౌకరు నేర్పఱిచినట్లుగా నాదినములలో నింటింటికివెళ్ళి బాలకులను బూఁట ప్రాఁటకు బడికి హాజరు పెట్టుటకై యొకమగనౌకరును బెట్టినారు. ఇప్పటివలె బడి పదిగంటలకుఁ గాక, తెలుఁగు బడులవలెఁ బ్రారంభమున నుదయకాలమందే తెలుఁ బడుచుండెడిది. ఒకనాఁడు నన్ను బడికిఁ దీసికొనిపోవుటకై యానౌకరు మాయింటివైపునకు వచ్చుచుండఁగా వానిని దూరమునఁ జూచి బడికిఁ బోవుటకు నిష్టములేక పొరుగింటివారిచింతచెట్టెక్కి వానికిఁ గనఁబడకుండ దాఁగుకొంటిని. ఆవిషయ మిందు సూచింపఁబడినది.

† 1886 సం॥ర ప్రాంతమున నేను వేసవిసెలవులలో రామచంద్రపురము తాలూకాలోని మాచాడ్డమపేట గ్రామమునకుఁ బోయితిని. అప్పు డట సంస్థానాధిపతురా లగు శ్రీ శ్రీ వాడ్రేవు రంగనాయకమ్మగారి తృతీయపుత్రిక వ్యాధిగ్రస్తురాలుగ నుండుటచే నామెకు వైద్యము చేయుడాక్టరునిమిత్తము దివాణమువారి గుఱ్ఱపుబండి ప్రతిదినము రామచంద్రపురము వెళ్ళి వచ్చుచుండెను. గుఱ్ఱముమిక్కిలి

యున్నతము, బలిష్ఠము. బండియు దానికిఁ దగినదే. రెండును గ్రొత్తగాఁ జెన్నపట్టణమునుండి హెచ్చువెల యిచ్చి కొనితెచ్చినవి.

ఒకనాఁ డుదయ మా వైద్యుఁడు దొడ్డమ్మపేట వచ్చి మందిచ్చి తిరిగి రామచంద్రపురము వెళ్ళుచుండఁగా నప్పు డప్పురమున సబురిజస్ట్రారుగ నున్న బోడపాటి రామలింగేశ్వరప్పగారను మిత్రునిఁ గలిసికొని మాటలాడునభిలాషతో నేను గూడ నాబండి నెక్కితిని. బండిని నడుపునొకరు పెద్దవాఁ డొకఁ డున్నాఁడు గాని, నాఁడు వాఁ డెక్కడకో పోయినందున వానికొడుకు సుమారు పదుమూఁడుపదునాలు గేండ్లయీడు గలవాఁడు తండ్రిపనికి సిద్ధపడి వచ్చెను.

బండి కదలి పావుగంటలో దాక్షారామము దాఁటి రామచంద్రపురము రోడ్డుమీఁద నెక్కి శరవేగమున నేగుచుండెను. వేగాతిశయమునకు సంతసించి బండిలోని డ్రెస్సరు "వహవా! కుఱ్ఱవాఁ డయినను వీఁడు కోచిమాన్ పనికి మిక్కిలి తగినవాఁ" డని నాతోఁ బ్రశంసింప నారంభించెను.

అప్పు డటు ప్రశంసించునతని నోటిమాట నోట నుండఁగనే బాటపయిని నెవ్వడిం బోవు నాబండికుడివైపుముందుచక్రము పెడిల్లుమని యొకతూమువాతెన పక్కగోడకుఁ దాఁకెను. ఆతాఁకుతో నొకయడుగు వెనుకకు జాఁకి బండి త్రుటిమాత్ర మట నాఁగెను. తోడనే మే ములికిపడి బండి దిగ నెంచితిమి. కాని యాక్షణమే గుఱ్ఱముకాళ్ళు నాలుగును మా ప్రాణము లయిదింటితో నొక్కసారిగాఁ బయికి నెగిరెను. దానిదవుడు నెవఁ డాఁపఁగలఁడు. బాటపొడుగున నిరుప్రక్కల దగ్గఱదగ్గఱగా నున్నగున్న నేరేళ్ళమొదళ్ళను నినుపయిరుసులకొనలు దగిలి పెద్దపెద్దపెచ్చు లెగిరి పడునట్లు హాయగల ననుసరించి బండి యిటు నటుఁ బామునడకను బఱచుచుండెను.

రోడ్డుకెలఁకుల నున్న వివిధవృక్షముల చిక్కనికొమ్మలు పందిరి వేసినట్లు లొక దానితో నొకటి యొత్తుగా నత్తుకొని యుండుటవలన బండిపయిని గూర్చుండి పరుగు నాఁపుటకు సత్తువకొలఁదిని బట్టి కళ్ళెమును బిగలాగుచున్న తురకకుఱ్ఱవాఁ డొకచెట్టుకొమ్మ తలకాయకుఁ దగిలి వెలగకాయలాగున నూడి క్రిందఁబడెను.
అప్పు డాగుఱ్ఱముచర్య చెప్పవలసినదేమి?

ఆ॥ కోఁతి, యీఁతకల్లు గ్రోలి కైపెక్కిన,
దంమమీఁద దాని నంటఁ గాడిచెఁ
బుట్టతేలు, పైఁగఁ బట్టెఁ బిశాచంబు,
చెప్పవలెనె దానిచేష్టలింక

అన్నట్టులుండెను.

రామచంద్రపురమునొద్ద నొకపెద్దకాలువ యున్నది. దానిమీఁద బల్ల కూర్పున వంతెన యొకటి నిర్మింపఁబడినది. క్రిందనుండి రహదారీపడవలు మొదలైనవి కొయ్యలతోఁ గూడఁ బోవలసివచ్చినప్పటికి నావంతెనవల్ల నాటంకము కలుగ నేరదని చెప్పవచ్చును. అది అంత యెత్తుగా నుండుటచేత దానితోఁ గలుపవలసినయారోడ్డు వంతెనకడను మిక్కిలి యెత్తయి యొడ్డొఅకముగా నుండెను. అచ్చో దానియుభయపార్శ్వములును గొండలోయలవలె నగాధములయి ముండ్ల తుప్పలతో నిండి రోడ్డుమీఁదఁ బోవుబండు లేమాత్రము సూటి దప్పి యొత్తిగిల్లినను వానిపాలికి మృత్యుదేవతావివృతాస్యగహ్వరము లని పేర్కొనఁదగి యుండెను. వేసంగి యగుటచే నప్పుడు మరమ్మతునిమిత్తము కాలువ కట్టివేసినారు. నీరంతయు నిగిరిపోయినది. వంతెనమీఁదనుండి క్రిందికిఁ జూచువారికిఁ గన్నులు దిరుగుచుండెను. కాలువతోడిపాటుగా వంతెనయు నప్పుడు మరమ్మతునకు వచ్చి పొట్లపండులాగున నుండెను.

ఇఁక రెండుమూఁడు నిముసములలోఁ బూర్వోక్త మయిననిరంకుశాశ్వ మీవంతెనమీఁద నెక్కఁగలదు. కావున బండిలో నున్న మాయాయుష్కాలపరిమాణము గూడఁ దావన్మాత్రమె యని నిశ్చయించికొని యనన్యాయత్త మయినచిత్తముతో నాపద్బాంధవుఁ డైనపరమేశ్వరుని ధ్యానించుచుంటిని. అంతలో వెండియుఁ బెడిల్లుమని యొకభయదధ్వని చెవిని బడినది. కట్లన్నియుఁ దెగి కాలువ దిగి పాఱిపోయెడిగుఱ్ఱమును, రోడ్డుప్రక్కచింతమ్రానికిఁ జక్రము తగిలి యాపార్శ్వమంతయు నూడి కూలఁబడినయద్దాలతలుపులక్రొత్తసవారిబండియుఁ గంటఁ బడినవి. ముక్కుపట్టు లెగిరిపోయినమాప్రాణములు మరల వచ్చి నను పట్టఁ బడినవి

* ఈయంశమందు సూచింపఁబడినది.

అనోకహ మనఁగా శకటగతినాఁపునది యనువృక్షపర్యాయపదము.

ఇట్టి విషయములుకొన్ని స్మృతియందుండుటచేతనే, స్వవిషయప్రకరణములోని 40 వపద్యమున 'సుదృఢాయు'డను విశేషణము చేర్పఁబడినది.

§ ప్రకృతి ప్రకరణము 255 పద్యము, చూడుఁడు.

విప్రలంభము.

క్రీ. శే. నాతృతీయకళత్రముపేరు విజయలక్ష్మి. ఈమెజన్మస్థాన ముంగుటూరు * పుట్టినింటివారు తల్లాప్రెగ్గడవారు. విజయలక్ష్మి జనకుఁడు, సర్వారాయఁడుగారు. ఆయన కడచినస్వభాను సంవత్సరములో (క్రీ. శ. 1883) ఘోరవ్యాధికారణమున జీవితాశ లేకయప్పటికిఁ బెండ్లియీడు వచ్చి యున్నతనపుత్రికను దగినవరున కిచ్చి కన్యాప్రదానపుణ్యము మూటగట్టుకొని పరమపదము చేరవలయు ననుకోరికతో నుండఁగా, ద్వితీయకళత్రవియోగము నొంది

* ఈసందర్భమున నాకుఁ గర్ణగోచర మైనచారిత్రవిషయ మొకటి యిట వ్రాయుచున్నాను. పై తల్లాప్రెగ్గడవారిమూలపురుషులలోఁ బ్రకాశరాయఁ డను నొకప్రఖ్యాతుఁ డూరిలో విశేషభాగ మాక్రమించునంతటి పెద్దదివ్యభవనము కట్టినాఁడఁట. ఆయనబాంధవవర్గములోనివాఁ డైనతురగా రామకవి యొకప్పుడు చుట్టరికమును బట్టి చూడ రాఁగాఁ, బ్రకాశరాయఁడు తాను నిర్మించినభవన మాయనకుఁ జూపుచు, బావమఱఁదిపరిహాసమున కొకగదిలో నాకవిని విడిచి, తా నవల వచ్చి కార్యాంతరవశమున నాయనమాట మఱచిపోయినాఁడఁట. పిమ్మటఁ బద్మవ్యూహము పన్నిన ట్లున్నయాయింటిలోనుండి యీవలకు వచ్చుదారి గానక రామకవి ప్రకాశరాయనిఁ బిలిచి పిలిచి తుదకుఁ బ్రాణము విసిగి తిట్టుఁగవి యగుటచేతను సార్థక మగున ట్లీక్రిందిరెండుపద్యములను జెప్పినాఁడఁట.

తే॥ అంగణము లెన్ని, కేళీగృహంబు లెన్ని,
యోడుబిల్లలయిం డ్లెన్ని, మేడ లెన్ని,
కట్టెఁ గా కేమి సూర్యప్రకాశరాయఁ?
డుంగుటూరిండ్ల రాకాసు లుండవచ్చు.

చ॥ ఇరువదిచేతులుం దలలుఁ నింతియ తక్కువ; యంతె కాని వీఁ
డరయఁగ రావణాసురునియంతటివాఁడు ప్రకాశరాయఁ, డీ
శ్వరపదభక్తికిన్, సమరశక్తికి, ధర్మముపై విరక్తికిం,
బరవనితానురక్తికిని, బ్రాహ్మణవృత్తి హరించుయుక్తికిన్.

రామకవిశాపమువలన నప్పటియుంగుటూరుగ్రామము పాడుపడిన దనియు, వేఱొకచో మరల నాయూరు నిర్మింపఁబడిన దనియుఁ జెప్పుదురు.

దాదాపు ముప్పదిసంవత్సరములవయస్సులో నున్ననన్నుఁ గూర్చి, రాజమహేంద్రవరములో నాయొద్దఁ జదువుకొనునాయూరివిద్యార్థులు కొందఱు, ఒకనాఁటివేకువ నాయనతో ముచ్చటించిరఁట. కాని పూర్వాచారపరాయణత్వమును బట్టి కడిగిన కాళ్లు కడుగుట కిష్టము లేక సర్వారాయఁడుగారు తొట్రుపడు చుండఁగా, నప్పుడు నిద్ర లేచి విజయలక్ష్మి తనతల్లితో నేమో చెప్పుచున్నట్లు మాటల సవ్వడి వినఁబడి, యమ్మాయి యేమి చెప్పుచున్న దని భార్య నాయన ప్రశ్నించె నఁట, మఱేమియు లేదు. తా నేఁడు నెక్కె నట్లు కల వచ్చిన దనుచున్న దని యామె ప్రత్యుత్తర మిచ్చె నఁట. తనతొట్రుపాటు సమయమున నీస్వప్నవృత్తాంతము శుభోదర్క మైనయుపశ్రుతిగా గ్రహించి, యీకన్య కవికుంజరపరిగ్రహము గావలసినదే యని, సంశయరాహిత్యమునొంది నా కాకన్య నిచ్చుటకు నిశ్చయించుకొనినారఁట.

విజయలక్ష్మిని బెండ్లియాడినపిమ్మట నలచరిత్రములోని "దమయంతి తానత్యంతకాంతిరూపాభిజాత్యవిమలగుణసమృద్ధి వెలుఁగుచు" అనువాక్యము తత్సుందరివిషయమున నాకు స్మరణకు వచ్చుచుండుటంజేసి కాఁపురమునకు వచ్చిననాఁటఁగోలె నామె నాదరపురస్సర మగునను రాగాతిశయమున లాలించుచుఁ, గాలక్రమమున నేన్నుమై విదుషిం గావించితిని. ఆంధ్రగ్రంథములలో నేదేని పద్యకావ్యమొకటి యామె కిచ్చి యది సాంతముగాఁ జదివితి నని యామె యన్నప్పు డందలివిషయములుకొన్నిటిని గుఱించి ప్రశ్నించి, తృప్తికర మైనప్రత్యుత్తరము వడసినపిమ్మటఁ దదీయాభిలాషానుసారముగా ముగించినప్రతిపుస్తకము నామెకు బహుమాన మిచ్చినట్లు పద్యరూపమున నాయాయికావ్యములపై వ్రాసి ప్రోత్సాహము కలిగించుచు వచ్చితిని. మద్గ్రంథకోశమునం దిప్పుడు కానవచ్చిన రెండుమూఁడు

పుస్తకములయందుఁ బత్రికలయందుఁ లిఖితములై కనఁబట్టునట్టిపద్యము
లిక్రిందఁ గనఁబఱచుచున్నాను.

మ॥ చెలఁకుం బౌనకముం బఠేన్, విజయలక్ష్మీ! కాండషట్కస్ఫుర
ద్వర రామాయణ కావ్యపుణ్యకథ నాస్వాదించితీ, వేదదీ
క్షు రుచిన్ మానసములో [illegible] దివి యాగ్రంథంబు; నీ వందుకు
న్పరి [illegible] పిం [illegible] చు నీవు నీకు బహుమానం బిచ్చితిం జేయుసీ!
25-2-1885

శా॥ వారస్త్రీరచితమ్ము ను మ్మనిని తెల్పన్ రాధికాసాంత్వనం,
బౌరా! యెట్లది చేయఁ గల్గె ననుచున్ సాంతంబుగాఁ జూచి, ఛం
దోరీతుల్ సెలవిండు, పద్యములు నేనుం గూర్చి మీ చిత్తమం
తే రంజింపఁ జేయ, నంటి; మేల్ విజయలక్ష్మీ! కొమ్మ యీపొత్తమున్
18-3-1890

శా॥ రంగారాజుచరిత్ర పాటగను గూర్పంబడ్డదే కాని, యీ
భంగిం బూర్వము గద్యపద్యమయకావ్యం బుంట యూహింప; న
న్నుం గౌతూహల మొప్పఁగాఁ జదివి తెంకోఁ మోపికం; దీని నీ
కుం గావింపితిఁ బారితోషికముఁ; గైకో నిమ్మఁ గాంతామణీ
22-3-1892

ఈమె, యొకనాఁ డుదయించుచున్న చంద్రునిఁ జూచి తనకుఁ దోఁచిన భావమును, దెలిపి, దానిని బద్యము చేయుఁడని నన్నుఁ గోరఁగా రచించినది—

ఉ॥ లోకములోనఁ గొండొకఖలుం డుదయింపఁ, గ్రమంబుగాఁ దదీ
యాకృతితోన వర్ధిలుఁ జుమా మలినాశయవృత్తి కూడ; దో
షాకర! నేఁడె యిందులకు సాక్ష్యముఁ దేఁబని లేదు చూడుమీ;
నీకళ లెక్కు వౌకొలఁది నీదుకళంకము హెచ్చుచుండదే? 108

తనలావణ్యాదులను వర్ణించుచు నప్పుడప్పుడు నేను వ్రాసిన పద్యములయెడల మిక్కిలి మక్కువ గలదై వానిక్రింద నాప్రియురాలు "ఇవి విజయలక్ష్మిమీఁదిపద్యములు విజయలక్ష్మివ్రాలు" అని స్వహస్తముతో నాచాటుపద్యపుస్తకమున నప్పటి కున్నపద్యములిన్నని లెక్కించి వ్రాసికొన్నది. ఆవ్రాఁలు చూచి యామె కంతటి యాసక్తిఁ గలిగించినయాపద్యములను బొత్తిగా నెత్తివేయుటకుఁ గాని, వానియందలిపేరు మాత్రము మెత్తివేసి వేఱువిధముగాఁ బూరించుటకుఁ గాని, మనసు కొలుపక, పరిస్థితులనుబట్టి బుట్టినవానిని బుట్టినట్లుగా నాపద్యముల నిందుఁ బ్రకటించుచున్నాను.

విజయలక్ష్మి ప్రహ్లాదమూర్తి యనునొకకుమారునిఁ గని స్తన్యపుబిడ్డ 18 మాసములవాఁడై యుండఁగా 18 సంవత్సరములప్రాయమున జన్మస్థలములోనే ఖరసంవత్సరమున స్వర్గస్థురాలైనది.

మ॥ అజునేర్పాటులు మార్ప రామి, ఖరవర్షాషాఢశుద్ధాష్టమిన్
గుజవారంబున, నుంగుటూరఁ బతియున్ బుత్రుండు మాత్రాదిబాం
ధుజనంబుల్ పరితాప మొందఁ, బదునేనున్ మూఁడు నేఁడ్లీడుగ
ల్గి, జరత్కాంతగతిన్ జనెన్ విజయలక్ష్మీదేవి స్వర్వాటికిన్. 109

సతీస్మృతి పుట 18.

కన్నపుత్రుఁడు ప్రహ్లాదమూర్తియు వివాహితుఁడై రాజమహేంద్రవరకళాశాలయందుఁ బ్రథమశాస్త్రపరీక్ష కాసంవత్సరము పోఁడగినతరగతిలోఁ జదువుచుఁ బందొమ్మిదవయేఁటఁ బ్లవంగసంవత్సరమునఁ గాలధర్మము నొందెను.

మ॥ ధరకున్ వచ్చి విరోధిమార్గశిరశుద్ధంపుంద్వితీయాంశవన్, ౧
నరి వర్ధిల్లి, ప్లవంగభాద్రపదకృష్ణద్వాదశీరాత్రి, స్వః
పురికిం బోయితి; రాకపోకల శ్రమంబుం గంటివే కాని, యే
పరితోషంబును బొందవీ భవమునం బ్రహ్లాద యేకాత్మజా!!

సుతస్మృతి పుట. 2

శృంగారపద్యప్రకటనవిషయమున నుపక్రమింపఁబడిన యీ యుపోద్ఘాతము ప్రస్తావానుప్రస్తావములమూలమునఁ గరుణాప్రసంగముతో నుపసంహరించి పాఠకులకు విషాదము గలిగింపవలసివచ్చినందులకు నెంతయుఁ జింతిల్లుచున్నాను. కానిండు. చీఁకటిలో నుండి చూచినప్పుడే చిన్నచుక్కలు గూడఁ దేజోవంతములై కానఁబడఁగలవు.

ఆ॥ కువలయంబు నేలుకొనుచున్నదంటయుఁ,
జక్రవర్తితనము జరుగుదంట,
తామరల కెదిర్చి తగుదిట్ట, తనజట్టు;
సార్థ విజయలక్ష్మిసంజ్ఞ సతికి. 109

ఉ॥ మానిక మన్న నిన్ను నవమానము సు; మ్మది కాంచనంబునం
గాని తనర్ప; దట్లె కనక మ్మనినన్ మణిఁ దాల్ప కొప్ప; దిం
తీ! నగ లేకయే తనరు నీ కెది దీ టని రోసి కాంచెదం,
దేనెలు చిందు చిప్పడె వనిఁ వికసించినపుష్పమంజరిన్. 110

క॥ కనుబొమ్మల పైనలుపుం,
గనీనికల లోనినలుపుఁ, గాటుకనలుపుం,
గనకాంగితళుకువాల్దెలి
కనుదమ్ముల, కెంతొ వింతకాంతి ఘటించున్. 111

ఉ॥ కాటుకనిగ్గులోనఁ దెలిగన్నులబెళ్కులు, నల్లమబ్బుతో
డ్పాటున నీలనీల మగువాఁగున మిట్టెడుమీలతళ్కులన్
సాటికిఁ బిల్వఁ, జెల్వ, సరసం బగుచూ పొలయించు నాపయిం,
గోటను నీటుగాఁ గుటిలకుంతలముల్ సవరించు చోరయై.

మ॥ బిగువుంగుబ్బలగుత్తపున్ రవికపైఁ, బింబోష్ఠి, కెంపెక్కఁ గ్రొం
జిగురుం గ్రేణి యొనర్చుపాణి నిడి మున్, చెల్వొం జిరాకాంక్షితం

బగుక్రేఁగంటిమెఱుంగుఁజూపు, మెఱపోయన్ భ్రాంతి దోఁపంగసో,
యగ మార న్నిగిడించె నాపయిని; దూపై యద్ది వేధించెడుఁ.

చ॥ కరతలపీడనంబునను గందనిచక్కనిపూలచెండ్లు, క
ప్పురమున రూపు నేపు చెడిపోవనిపచ్చనినిమ్మపండ్లు, మేల్
పరిమళసంపదల్ గలిగి వర్ధిలుబంగరుగిండ్లు, నీకు నే
పరమతపంబునన్ గలిగెఁ? బ్రాయముచే ననుకొందు; సుందరీ!

చ॥ ఒకనిసిఁ దాను మేలుకొని యుండి నవోఢ, కడిందిసిగ్గునన్
ముకుళితనేత్రి యై నిదురపోయెడులాగునఁ బిల్వ నూరకుం
టకుఁ గలుషించి, నేను మఱి రే యటు సేయ, సబాష్పనేత్రగో
ళక యయి వెచ్చనూర్చినవెలందుకమో మెదఁ బాయ దెప్పుడున్.

తే॥ గాసెన దొలంగునద్దంబుకరణి, మబ్బు
మఱుఁగు దొరఁగినజాబిల్లిమాడ్కి, నీటి
పైకి వచ్చిన విరిదమ్మిపగిదిఁ, దలుపు
తెఱవ నెన్నఁడు దోఁచునో తెఱవ మోము? 116

ఉ॥ తెక్కలు గల్గినన్ నెగసి తీవ్రున, నిక్కడ నున్నయట్టు లా
చుక్కలతేనిమండలము చుంబన మే నొనరించి వత్తుఁ గా;
గ్రక్కునఁ, బాదలేపనము గల్గిన, నాహృదయంబు చల్లగా,
నక్కట! శీతశైలశిఖరాగ్రములం దమి వ్రాలి, వత్తుఁ గా. 117

ఉ॥ దుస్సహ మావియోగశిఖిధూమము పైకొనెనో, యహర్నిశం
బుస్సురు మంచు నేఁ దలఁచు చుండిన, నీశుభమూర్తి నామచే
త స్సనుదర్పణంబునను దాఁ గన రా; దకటా! తలోదరీ!
లెస్సగ దూరమందలిచెలిం గలఁ గాంతు రఁ; టెంతధన్యులో.

ఉ॥ తారకలార! యీవిరహితారకలున్ నిసి యెల్ల మీవలెం
గూరుకు లేనివై యిపుడు కూడను తెప్పల మాటుకో; విసీ!

మీరలు వేఁగఁబోక నిటు మిన్కుమినుక్కనుకున్కుపాట్లతో
జాఱెద రేల? వీనికడ జాఁగరణంబును నేర రాదొకో? 119

ఉ॥ అక్కట! పుట్టినింటి కిపు డంగన యేగినసందుఁ జూచి, నన్
జిక్కులఁ బెట్టుమన్మథునిచేఁతల కారట మెచ్చి, పాన్పునన్
బొక్కుచు వేఁగుదాఁక నిసిఁ బోయినపోకలఁ జూచి పోదు రే
చుక్కలు! మీరు, నాటకముఁ జూడఁగ వచ్చినవారికైవడిన్.

చ॥ కలకలనవ్వునీమొగముఁ గన్గొనురాత్రులఁ బోలె, నిప్పుడున్
మెలఁతరో! నిద్ర లేమి సమమే కనుదోయికి; నైన శోభలోఁ
గలదు కొఱంత; నిక్క మిది, గల్వలు వెన్నెలతేనిసన్నిధిం
బలెను దమిస్రలన్ నిదురఁ బాయవె! యొప్పవు గాక ప్రేయసీ!

ఉ॥ అద్దము చేతఁ బట్టుకొని యాకసమందలిచంద్రుఁ బోలె, నీ
ముద్దులుమూటగట్టునగుమోమును సన్నిధి చేసికొందు నీ
వొద్దను లేక యున్న; నిసి నుల్లము నీయెడఁ ద్రిప్పి; యందు కో
ముద్దియ! సాక్షియుగ్మమిదె, మూఁతయెఱుంగనికన్నుఁజెందొగల్

చ॥ హృదయ! యహర్నిశంబు మదిరేక్షణపై వలపూఁడి నీవు పో
యెదుసరి, యామెయున్నయెడ; కెచ్చుగఁ గన్నులనశ్రులూరెడున్
నిదురను వానిచెంతఁ ద్రుటి నిల్వఁగ నీయక పాడుచేసె, దే
మి? దకట! చెడ్డక్రోఁతి వన మెల్లను గాలిచె నన్నపోలికన్. 123

ఉ॥ కోడిని బట్టి కూర కని కుత్తుక గోసిన దోస మున్న దే
యాడుచుఁ బాడు చిద్దఱము హాయిగఁ గూడి వసించు రేయి, వా
యోడకకొక్కు రోయని, యయో! త్రుటిలోనన, యిప్పుడే మొకో
యేఁడులఁ బూఁడులుం గడవ నెంతకుఁ గూయదు ప్రాణనాయికా!

సీ. పంటికొద్దియు నొక్క పానంబుఁ జేసితి,
గంటి మాత్రము మోవిఁ గాన రాదు;
గాఢంగఁ జనుమొనల్ గాఁగిలించితి వెదఁ,
గస్తూరి యంటుట గాన రాదు;

గిలిగింత లెన్నని గొలిపితి కొనగోళ్ళ,
గాయంబు నెఱకులఁ గాన రాదు;
తావిగందంబు నత్తరువుఁ బూసితి మేన,
గ మ్మనువల పేమి గాన రాదు;
తే॥ కోర్కి తీఱంగఁ వేడ్క నన్ గూడి తీవు;
మానసంబున కూఱట గానరాదు;
ఇంద్రజాలంబు మించిన దీవిధంబు;
కన్ను విచ్చిన నీరూపు గానరాదు. 125

మ॥ కనకాంగీ! చిగురాకు గేరుచును, ధిక్కారించుచుం జక్కెరన్,
గన నానీయధరంబు, మన్మదనతృష్ణాసన్నిపానంబు, నే
గొనబుంగోయిలలీల, రాచిలుకబాగుం గాన రా నానుచున్,
ఘనమోహంబున నంతలోఁ దెలిసితిం, గన్నీరు మున్నీరు గాన్.

ఉ॥ ఆమనియైంద్రజాలికుఁ, డనంగుఁడు పయ్యర యంగు సేయఁగా,
మామిడికొమ్మకేల, సుమమంజరిపింఛియముం గదల్చుచుం,
దా మధుపాళిఝుంకృతులఁ దందన పాడుచుఁ, దావిచొక్కునన్
నామది మోహపెట్టె, లలనామణి! యెల్లెడ నిన్నె చూపెడున్.

చ॥ కలదు గదా మతంబు, వెలిఁ గాంచుప్రపంచము మిథ్య; వాసనల్
తలఁపునఁ బట్టి తోఁచు నటు దా మని, దానికి, దారుకాణగాఁ
గలలను గాక, రాతిరి పగల్ పనులప్డును, నాదుడెందమం
దలియలివేణి దూరగ గనంబడు ప్రోల, విలాసభూషయై.

చ॥ ఎడఁద త్వదీయ మెట్టిదో యదృష్టము; జానుగ సానుగుణ్యపున్
విడియపుఁజెల్మిచేత ద్విగుణీకృత మాభవదోష్ఠరాగ, మో
పడఁతి! మదాత్మరాగమును బల్మిని దెచ్చెను దీమ మాచు నీ
యడుగుఁజిగుళ్ళచెంత కిపు; డల్లనఁ బెంచెదొదాని, ద్రుంచెదో?

ఉ॥ పానుపునందు నొంటిగను బండుకొనంగను, రేయి నా కయో!
తానఁ ద్రియామ యయ్యె, నయుతప్రహరాయత యయ్యెడుం జెలీ;
యేను వియోగసాగరము నీగతి నీఁదుచు నుండఁ, బైగనీ
వానలు, గోరుచుట్టుపయి భారపురోఁకటిపోటు లన్నటుల్. 130

ఉ॥ అంబుధరంబు నీతుఱు, మపాంగనిరీక్షణముల్ మెఱుంగు, లైం
ద్రం బగువిల్లుభ్రూ, వమృతధారలు వాక్కులు, నైననాదుడెం
దం బనుచాతకంబునకుఁ, ద్వద్విరహంబు సమాగమంబె ఘ
ర్మంబును, వానకారును, జుమీ విజయేందిర! మన్మనోరమా!

ఉ॥ కుంపటి, తేళ్ళపుట్ట, యుడుకుంబెన, మల్గులపేర్పు, రేఁగుము
ల్కంపలతోడ్గు, వేసఁగియెడారి, కటా! చలిచీమగుంపు, బ
ల్లంపపువాయి, సూదులకరండమునుం బెనుఁబాముచుట్ట, చె
ల్వంపుమిటారి నావిజయలక్ష్మికి దవ్వగునాకు శయ్య రేయ్.

చ॥ ఒకపనిమీఁద నొక్కరొకయూరికిఁ బోయినయప్పు, డచ్చటన్
మొకమెఱుఁ గున్నవారిఁ గని ముచ్చట లాడక రారు; చారుహ
ల్లకకుముదాసితోత్పలకలాపజలాశయ ముంగుటూరిలో,
ముకురకపోల నాయనుఁగుముద్దులగుమ్మకు భద్రమే? శశీ! 133

మ॥ మరుఁడా! నల్లెరుమీఁద బండివలె బల్మైఁ జీవు నామీఁది కే
యరుదెం; తాకనకాంగిమీఁదను భవజ్జ్యార్భాటముల్ చెల్లవో?
విరి వాఁడి విశిఖాలు నేలఁ బడ; న న్వేధింప; కెళ్లైనఁ, జ
క్కెరబొమ్మం గొనితెమ్ము నావిజయలక్ష్మిన్ నీకు మేలయ్యెడున్

ఉ॥ గందపుఁగొండనెత్తములఁ గాఁపుర ముండినబోయవాండ్రతోఁ
బొం దొనరించి, నేర్చితివి పో పవమానుఁడ గొప్పవిద్య; నీ
ముందఱఁ బాంథసంతతికి బొత్తిగ నిల్వఁగ రాక యున్నదే;
యెందుకు వారిమానధన మెల్ల హరించెదు దోఁపుకాఁడ వై.

ఉ॥ దక్కినపున్సముద్రమును దాఁటిన దాఁటెనుగాక, మిక్కిలిన్
మక్కువతో లనన్మథువనంబున గంతిన గంతెఁ గాక, వీఁ
డక్కట! మందు; డెక్కరణి నాపవమానకుమారుఁ బోలెడున్ ?
స్రుక్కు వియోగులన్ మిగుల స్రుక్కఁగఁ జేయును సోఁకుదయ్యమై
చ॥ ఎదపయి నత్తమిల్లి తరుణీ! పురుడించితి ముందు కుందమున్;
హృదయములోనఁ దోఁచి యిపు, డేమిది కుంతము నైతి? త్వద్రసా
స్పదసరళత్వ మెల్లఁ బరుషత్వము నొందె వియోగవేళ; హా!
మృదు వతితీక్ష్ణ మండ్రు బుధు; లియ్యెడ నానుడి తథ్యమే గదా!
చ॥ గుబగుబఁ గ్రమ్మినట్టు లగు గుండియ, లూపిరి పుచ్చభారమా,
నబల! వడంకుఁ, గాఁగు, నొడ, లాఱెడుఁ గుత్తు, కెలుంగు రాల్ప [డున్,
నిబిడ మగు న్నిడూర్పు, గమనించినఁ గాళులు తేలిపోవు, నీ
సొబగు మనంబునం దలఁచి చూచినమాత్ర; నిదేమిమాయయో!
క॥ నుడివెదవు మధురవాక్కులు;
కడకన్నులఁ బ్రేమ మొలుకఁ గాంచెద; వైనన్
బడఁతి! నినుఁ దలఁచుకొన్నను,
గడగడ నాదేహ మేమొ కంపము నొందున్. 139
ఉ॥ కొండవిధంబునన్ బరు వగున్ హృదయంబునఁ జింత, దీని నో
యండజయాన! త్రోయఁదరమా మరి యొంటను? నీకు నాపయిన్
మెండుగఁ బ్రేమ యుండినను, మీటిన ఖం గను నీయెడందపై
కొండ లురంబుఁ జేర్పు మనుఁగుంజెలి! లాగదె యేనుఁ గేనుఁగున్?
చ॥ గడు వనునొద్దు దవ్వులను గంటఁ బడన్, ధృతితో వియోగపుం
గడలిని నీఁదియీఁది చిరకాలము, డస్సినవాఁడ నౌట, నో
పడఁతుక! చేరు వాకొలఁదిఁ బారము, భారము మేర మీఱుచున్
గడె యొకయేఁడుగా మదికిఁ గానఁగ నయ్యెడుఁ నియ్యెడన్ జెలీ!

చ॥ ఇరు నెల లొక్కపక్షము సహించినదాన, విఁకొక్కరేయి యీ,
విరహమహాభరంబు సైఁపు మన, వెచ్చఁగ నూర్చెద వేమొ! డెందమా!
స్మరణకు వచ్చె, నిన్నుఁ బలుమాఱిటు రేపును మాపఠించుముం
దర నడియాస పెట్టుటను, దద్వ్యధమే యనుకొందు విప్పుడున్.
చ॥ పొడుఁగునఁ బాలుగోవునకుఁ బోలెను, డెందమ! పూఁటపూఁటకున్
బొడవెడుఁ బ్రేమ జవ్వనికిఁ బూర్వము దా నుపభుక్త మాచునే
యది యిఁక వెల్లివాఱు విరహంబున నం చనుకోకు; మిప్పుడున్
బొడుఁగునపాలె సాటి; యది బొంకన, నీతడ వేల బోటికిన్?
ఉ॥ పావడ పల్కులాడ, జరబాజొలెపయ్యెఁట జీరులాడఁ, గ
మ్మావిని లేఁతనవ్వొలయుముద్దులమో మలరింపఁ గల్వలన్,
గావరుఁ డైనసూనశరుగర్వము ధూలిచి యేలఁ జాలులీ
లావతిఁ జొక్కి నావిజయలక్ష్మిని గాంచునదృష్ట మెన్నఁడో?
ఆ॥ పచ్చకప్పురంపుఁ బలుకులు వోలె, నా
కనులఁ జల్లసేయఁ గలవి యగుట,
భాసురాంగి! నీవు వ్రాసినవర్ణముల్
సారెసారె కేను జదువుకొందు. 145

కీర్తిశేషురాలు కలకంఠకంఠి నాద్వితీయజాయ కోరఁగా
1878 సంవత్సర ప్రాంతమున రచించిన కీర్తన
కాళియమర్దనము.

కళ్యాణిరాగము—ఆదితాళము
నీలవేణీ! యాలకింపవే-కాళియ మథనము.
లోలలోచన! మధురచరితమే॥

పల్లవి
శీలవంతుఁ డైనపరి-క్షిన్న రేంద్రునితోడఁ గరుణా
శాలి యగుశ్రీశుకమహాఋషి-శౌరికథలను దెలుపు చిట్లనె॥నీ॥

చరణములు.

పాలుపెరుఁగుల బంతిచలుదులను-జెలికాండ్రుఁ దానును-
మేలముల బంతంబు లాడును-భుజియించి కొండొక-
కాలమున బలుఁడొకఁడు దక్కఁగను, దనతోడిగోప-
బాలకులు దను వెంబడింపఁగను-ముద మొదను బొదలఁగ-
నాలమందలఁ దోలుకొని పెను-ఆలు జాలుగ గరఁగ మురళీ-
నాళములఁ బూరించుచును గో-పాలకృష్ణుం డడవి కేగెను
॥ నీల ॥ ౧

అడవిమొగముల వెడల నడఁచుచును-గడుమేపు లడరెడు-
కడలకును గదుపులను ద్రోలుచును-నెడనెడనునటఁ జిఱు-
గుడులు మొద లగునాట లాడుచును-నొకఁడొకనిఁ గడవఁగఁ-
బుడమి వడఁకఁగ వడిగఁ బఱచుచును-గడుదడవు వారి-
వడువునను నెండలను బడుటను-బడలి వడగొని యడుగు
తడఁబడఁ-
దొడుకుగమితో యమునయందలి-మడువునొద్దకు నొడలు
సేర్చిరి ॥ నీల ॥ ౨

మడుఁగులోపలిజలము లెప్పుడును-గాళీయుఁ డనంబడు-
పడగదారివిషానలంబునను-గళపెళ మటంచును-
నుడుకుచును బొంగుచును నుండెడును-గావునను దానఁ
దడిసి వీచెడుగాలి సోఁకినను-గడుపొడవునను దివిఁ-
గడచిచనియెడుపక్షియైనను-దడయ కప్పుడయొడలు దెలియక
నుడిసి యానదినడుమఁ బడిమడి-సెడును; గడమవి నడవ
నేటికి ॥ నీల ॥ 3

నీరువట్టున నరుదెంచిన-పసిగావుఁజిన్నికు
మారు లావులు హరియు, మించిన-తొందరను దెలియఁగ

నేర కాకాళిందివంచన-యుదరంబులను ద
ద్వారిపూరము చేత నించిన-నది యేమొ యపుడే
వీరు వారన నేల! యానది-వారి గ్రోలినవార లెల్లను
సారసాక్షుఁడు దక్క, నిర్గత-సారులై హృతజీవు లయిరి.
॥ నీల ॥ ౪

ఎడలి యసువులు కీలు పసచెడిన-మరబొమ్మ లోయన
నోడలు వడఁకుచుఁ, బుడమిపయిఁ బడిన-తోడుకులను గొల్ల
బుడుతలను గని కరము నెయ్యమునఁ-దనయెడఁదలోపలఁ
బొడమి పొదలెడుకనికరంబునఁ-గృష్ణుండు సర్వే
శుఁడు మహాత్ముఁడు దేవుఁడాశ్రిత-సులభుఁడగుటఁ గటాక్ష
వీక్షా
చ్ఛలసుధావర్షమునఁ దన్మృతి-నుడిపి పొగడఁగఁబడియె
నయ్యెడ ॥ నీల ॥ ౫

బ్రదుకఁ జేసినపిదప యదుకులుఁడు-ఘనహృదయమున నా
హ్రదమునను గాళియుఁ డనెడుఖలుఁడు-గలఁ డని యెఱింగి
కదిరి ముదిరినకినుక పెనఁగొనుచు-నీగూఢపాదము
మదము సదమద మైనఁ గా కెపుడు-ముద మొదవు యమునా
నదియుదకమకలుషముగాది-య్యదనజంతుసముదయమున కా
పద దొలంగ మదీయబలసం-పదను ఫణిఁ జదిపెద నటం
చనె ॥ నీల ॥ ౬

నీరజాక్షుం డటులు దలపోసి-త త్తీరనీప
భూరుహారోహణము వెసఁ జేసి-పింఛంబుతోఁ గచ
భారమును దోరముగ ముడివేసి-కటిసూత్రమును దిగ
జాఱకుండఁగ మిగుల బిగిఁ దీసి-నిజభుజముఁ జఱచి

దారునను గుప్పించి యవ్వసు-ధారుహాగ్రమునుండి మడువున
ధీరుఁ డయి గుబగుబని నాదము-బోరుకలఁగ గుబాల్న
దుమికెను ॥ నీల ॥ ౭

దుమికి, కరపద తాడనంబులను-నమ్మడుఁ గలఘుకర
ఘుమఘుమధ్వనిఁ బొంగఁ గలఁపఁగను-గాళియుఁడు ఘూత్కా
రములు నిగుడఁగ నెగడి, కడుపగను-వీఁడెవఁడొ సంక్షో
భముగ నాహ్రదమునను నీఁదెడును-నాకడిమి యెఱుఁగఁడు
నిమిషమునను మదీయవిషదహ-నమున భస్మము సేసి, శమనుగృ
హమున కనిచెద ననుచుఁ గఱచియ-ధముఁడు హరియెడలను
బెనంగొనె ॥ నీల ॥ ౮

కాటువడి నిశ్చేతనునిఁ బోలి-యగపడెను కృష్ణుని
పాటు గనిగోగణము కడుజాలి-నంభారవంబులు
మాటికిని జేయుచును దృణపాళిఁ-గొఱుకుటలు మాని
చేటు వడి యుండంగ గోపాళి-యతిదుఃఖమున హా!
యేటిబ్రతు కామేటిపన్నగ-మేటిలో మనసఖునిఁ గఱచెను
గాటముగ, రక్షకులు మన కి-చ్చోట నెవ రని సోలి
వ్రాలెను ॥ నీల ॥ ౯

వేతలకు వేలకును మందలను-నయ్యెడను మహో
త్పాతములు గనఁబడెను ముందఱను-నది చూచి మిక్కిలి
భీతు లయి నందాదు లందఱును-స్త్రీబాలవృద్ధస
మేతు లయి డెందములు వందురను-గోవిందుఁ డెవ్వారి
చేత నేసియు గోపగోసం-ఘాతములతోఁ జిక్కెనో యని
కూఁత లిడుచును నడవి ఘూర్ణిలు-ఘోషమున ఘోషంబు
వెడలిరి ॥ నీల ॥ ౧౦

తరళమనములతోడ నట్టులను-హరిశరభకరిభీ
కరవనంబుల కరిగి చెట్టులను-నడుగుచును జనిచని
సురుచిరము లగునిసుకతిట్టలను-గోగోపబాలక
ఖురపదంబులనడిమిపట్టులను-హలకులిశముఖశుభ
కరసురేఖల నమరుమార్గా-భరణములు హరిచరణములు గని
సరణి యిదె యని యరయు చందఱు-సరయముగ నదిఁ
దఱియవచ్చిరి ॥ నీల ॥ ౧౧

వచ్చి తత్సరిదంతరంబునను-వాఖిలకాల
వ్యాళదీర్ఘ శరీరరజ్జునను-బంధింపఁగాఁబడి
చచ్చినట్టులు చెయువు లేమియును-లేకున్న వెన్నల
ముచ్చుఁగని కన్నీరు జాఱఁగను-గోపికలు నందుని
మచ్చెకంటిని బొదివికొని వగ-హెచ్చి కృష్ణా! నచ్చి
ప్రాణము
లిచ్చినారము వానిఁగొని నీ-వెచ్చటికిఁ బోయి తని యేడ్చిరి
॥ నీల ॥ ౧౨

అప్పు డడలునఁ గడుపు దరి గోయ-యశోద, నందను
తెప్ప లార్పక చూచి ధృతి పాయ-వాయన్న! నిన్ని
డెప్పరపుసప్పంబు పెనవ్రేయ-ననుఁ దలఁచుకొంటివె?
చెప్పవేమిర? నీకుఁ బగ సేయు-చూహృదయముల నె
ల్లప్పుడును జగ మంత నీవే-యనుచునుందుము నీవు వోయిన
యప్పు డిది మా కేల? యని హ్రద-మందు నందఱు దిగఁ
దలంచిరి ॥ నీల ॥ ౧౩

మరణకాంక్షను మసఁగు చోరఁబాఱు-వారలను జూచి
సరభసంబుగ బలుఁడు విడఁ డీరు-మఱి మీఁదెఱుఁగరు
గురుజనులు దైన్యమున కెడ మీఱు-ధైర్యమున కిది యవ

సరము నిలునిలు: డనుచుఁ బలుమాఱు-బోధించి యాఁగెను
సరళమతి నాతండు హరిదళ-సరి యెఱుంగును గాన, నాతట
సరసి జాతుం డటులు భక్తుల-నరయుటకు నిరుగడియ
లుండెను ॥ నీల ॥ ౧౪

పిమ్మటను హరి మేను పెంచుకొను-నొక టొకటిగా భుజ
గమ్ము నావృత్తులను విడివడెను-నవు డేమి చెప్పుదుఁ
దమ్మికంటి తదీయపుచ్ఛమును-బట్టుకొని తకతై యు
ధిమ్మనుచు శతఫణము లదరఁగను-జరణద్వయాభర
ణమ్ములెల్లను గల్లుగల్లన-నెమ్మిఁ దాండవకేళి సలుపము
దమ్మునను దేవతలు సుమన-స్సమ్ము గురిసిరి పొగడి రంకలు
॥ నీల ॥ ౧౫

అటులు కృష్ణుఁడు నటన మాడుచును-నుండఁగను భుజగము
జొటజొటను ముక్కులను నోళులను-నాలికెడు విషముతో
డటము చెడి మూర్ఛిలఁగ నేడ్చుచును-దత్సతులు మాపెని
మిటిని గావవె దేవ! నీయెడను-నితఁ డాచరించిన
యటమటము లపచారములు మి-క్కుటపుదయ క్షమియించి
యనన
క్కటిలుఁ జంపక నీవు బంధులఁ-దటినిఁ జటుకున విడిచి
పొండనె ॥ నీల ॥ ౧౬

వ్యాళభీరువు లెల్ల నెల నెలను-ఫలభక్ష్యములు వృ
క్షాళిమొదళులఁ దమకు బెట్టఁగను-ఫణు లడలుచును గరు
టాలమంతున కందుఁ బాలిడును-నే న ట్లిడమిఁ గా
తాళమున నన్నతఁడు దఱుమఁగను-నది శరణుచొచ్చితి
బైలువడి నే బ్రదుక లే నన-జాలివడి మత్పాదచిహ్నితు
జోలికిని గరుడుండు రాఁ డని-కాళియుని వెన్నుఁడు
వెలార్చెను ॥ నీల ॥ ౧౭

ఆదరంబున దీనిఁ జదివినను-వ్రాసినను విన్నను
లేదు వారికి భయము విషమునను-నని పలికి మెల్లన
నీఁదుకొనుచును వచ్చి యొడ్డుననుం-దనుఁ జూచి యధికా
హ్లాదమున బాష్పములు గురియుఁగను-మున్నట్టినందయ
శోదలాదిగఁ గలుగుబలఁగము, చుట్టు రాఁగను భద్రముగ వ
డ్డాది సుబ్బారాయ వరముఁడు మోదమున వ్రేపల్లెఁ జేరెను
నీలవేణీ యాలకింపవే-కాళియమథనములోలలోచన మధుర
చరితమే ౧౧౬ 116

—— ——

—• నృసింహపంచాశిక. •—

1908, సంవత్సరము డిసెంబరు నెల 21 తేదిని చెన్నరాష్ట్రపరిపాలకుఁ డయిన సర్. ఆర్థర్ లాలీప్రభువు గుంటూరుపురమునకు విచ్చేసెను. అయ్యవకాశవిశేషమునఁ దత్ప్రభుసమ్మానసంఘపౌరజనులు తమపురమునకు నా రాకన పేక్షించుట తటస్థించినది. నేనును వారప్రార్థన మంగీకరించి ప్రభుగౌరవార్థము సంఘపక్షమునఁ గొన్నిపద్యములు రచించి సభాంతరమునఁ జదివి ముద్రిత మయిన తత్ప్రతి మధిపునకు సమర్పించితిని.

అట్లు నే నక్కడకుఁ జనినప్రయోజనము నెఱవేఱినతోడనే మరల రాజమహేంద్రవరమునకు రావలసినవాఁడ నయినను, దత్కాలమున నూతనముగా నప్పురమున స్థాపిత మైనగుంటూరుమండలకరగ్రాహికచ్చేరియందు సిరస్తాదారుగా నున్నవారును, దత్పూర్వము గోదావరీ మండలములోనిదిగా నెంచఁబడు గోపూరుగ్రామము నివాసమైనవారును, నాకు మిగులఁ బూర్వపరిచితులును, విశేషించి పూర్వోక్తసమ్మానసంఘముచే నే నాహూతుఁడ నగుటకు హేతుభూతులు, నయిన మ॥ రా॥ రాచర్లసుబ్బారావుపంతులుగారు తమ

నూతనమండలమునఁ జేరినదియు మండలరాజధానికిఁ జేరువనున్నదియు, నగు మంగళగిరి మహాక్షేత్రమునకుఁ, దత్కాలసంప్రాప్తమయిన ముక్కోటిపర్వదినమున శ్రీపానకాలనృసింహస్వామివారిని సందర్శింప మా రావులపర్తి వేంకటాచలపతిరావు మొదలగు నమక్రిందియుద్యోగస్థులతోడ సకుటుంబముగా నేఁగ బయలుదేఱుచు సాదరముగా నన్నుఁ గూడ నాహ్వానము చేసినందున, యాదృచ్ఛికముగాఁ ఘటిల్లించిన యమ్మహాలాభమునకు సంతసిల్లుచు వారిని గలసి యరిగి, తద్దివ్యస్థలసందర్శనమున నేత్రసాఫల్యము గావించుకొంటిని. పిమ్మటఁ గొండ యెక్కి మేముందఱ మంచలియాలయమున స్వామిసమ్ముఖమున నిలిచితిమి. నిలుచునంతన, తద్వేళావిశేషమో, స్థానవిశేషమో, నాయదృష్టవిశేషమో, కారణ మేమో చెప్పఁజాలనుగాని, నాకప్పు డద్భుతమయిన యొకానొకయావేశము గలిగినది. మఱియు నప్పటికి దాదాపు పదునైదు పదునాఱుమాసముల క్రిందట నాకు సంప్రాప్తమైన యేకపుత్త్రవియోగశోక మాకస్మికముగా నత్తఱి హృదయకుహరమున భగ్గున దరికొన్నది. ఎదుటఁ గనఁబడు వేలుపు నృసింహమూర్తి యగుటయు గతించినపుత్త్రుఁడు ప్రహ్లాదమూర్తి యగుటయునే, తదాకస్మికశోకాగ్నిప్రజ్వలనమునకు ముఖ్యకారణము. అప్పుడు మండుచున్న మానసముతోడను, గాలువలుగట్టు కన్నీళ్ళతోడను, గద్గద మగు కంఠస్వరముతోడను, నాదురవస్థ గోచరింప ఝడితిస్ఫురితము లయిన నృసింహస్తవపద్యములు కొన్ని తత్రత్యభక్తజనములనయనము లశ్రుజలపూరితములుగాఁ జదువ దొరఁకొంటిని. పంచాశికలోనిచివర నాలుగుపద్యములు మాత్ర మప్పుడు రచించినవి కావు. ఇదియే నృసింహస్తవప్రస్తావము.

క॥ శ్రీనాథ! శోణితము మును,
పానక మావెనుకఁ, గ్రోలవా? "నరనుతికిం
బూనిననాలుకఁ బొగడెద
వా న!" న్నన కీవు; మంగళాద్రినృసింహా. 147

క॥ పద్మాకంబు పసిఁడికుండలుఁ,
బద్మాకొం డంతస్థు లున్నతోర్ధ్వగోపురమున్,
బద్మాకాండవకీలకపు
వ్యాదినము చొరఁ గంటి; మంగళాద్రినృసింహా. 148

క॥ కలఁ గరిపై నను నేఁ గను
ఫలమో, రజతహరిపీఠిఁ బ్రభుకుంజరు, మం
జులకుంజరనిభగిరి నిను,
నలరుచుఁ గనుఁగొంటి; మంగళాద్రినృసింహా. 149

క॥ ఏనుంగురూపునం గిరి
గానంగా నగుట బ్రమసి కాదేని, యిటన్
మానిమనోగుహ నిడునడు,
గానం గత మేమి? మంగళాద్రినృసింహా. 150

క॥ స్థావరసంతిర్యక్కులు
దేవరయాకార మాటఁ దెల్లము సేయున్,
గ్రావముపైఁ దావకమూ
ర్త్యావిర్భావంబు; మంగళాద్రినృసింహా. 151

క॥ ఈయవతారంబున, భవ
దీయము లౌనాయుధములు, ద్విషదురువక్షో
పాయకరశాతనఖరము
లై యమళతఁ గొలుచు; మంగళాద్రినృసింహా. 152

క॥ కుటిలరిపువిపులవక్ష
స్తటిఁ దఱపించినను, జెప్పఁ జాలఁ; గటా; యి
చ్చటు, త్వన్మృదుపదకమలా
భ్యటనమునకుఁ దగునె? మంగళాద్రినృసింహా. 153

క॥ నరులు మృగప్రాయత సం
చరించుటలు గాంచి, వారి శాసింపఁగ న
చ్చెరు వగునీరూపమున వి
హరింతునని యెంతు; మంగళాద్రినృసింహా. 154

క॥ కానిక నీకుం బెల్లపుఁ
బానకమే యనఁగ నేల? భక్తులు కల దే
దే నొకఁ డర్పింతురు; కొను
మా నాకవనంబు; మంగళాద్రినృసింహా. 155

క॥ నీనామము కలకండము
గా, నాకవనంబు విమలకమలము గాదా?
పానక మేతన్మేళన;
మానుము చెవులార; మంగళాద్రినృసింహా. 156

క॥ గవి నిడి గుడపానక, మేఁ
జెవి నిడి నుడిపానకంబు, శీలింపఁగ, రెం
డవ దిత వనుకై వడిఁ, గ్రా
యవె నీ వాద్యంబు? మంగళాద్రినృసింహా. 157

క॥ ప్రోగు వడుఁ బుట్లుకరబడి,
నీఁగకు సిలి యిడవు గుడము; నెవ రెం తిడినన్
ద్రాగి దరమె పానక; మా
హా! గడుచిత్రంబు; మంగళాద్రినృసింహా. 158

క॥ నీకడుపున బడబానల
మ్మై కాఁక మఱుఁగుఁ; గాన నన్వాహము సనం
ఖ్యాకములు పానకపుశే
ర్లాకడఁ జే రడఁగు; మంగళాద్రినృసింహా. 159

క॥ పానకమును దినదిన మీా
వానెడుశంఖంబు దక్షిణావర్త, మరి
ప్రాణహరపాంచజన్యమ
యా; నన్యము గాదు; మంగళాద్రినృసింహా; 160

క॥ మొదట శిలాస్తంభంబున
నుదయించుటఁ బ్రియము శైల మునికి నీ; కిం
దుదకము కఱ; వెటు మనుఁ బ్రజ?
హ్రదము బ్రసాదింపు; మంగళాద్రినృసింహా 161

క॥ నీ వున్న తావునను బ్రజ,
నేవకుఁ గోటానఁ గోట్లు చేరుం, గానన్
జీవనతృణకాష్ఠసమృ
ద్ధావని గావలదె మంగళాద్రి! నృసింహా. 162

క॥ తానము, పానము, పాకము,
పానక, మొనరింపఁ గష్టపడుప్రజ కెప్పుడున్
వానతతిఁ బోలె ధారల
నానందం బొసఁగు మంగళాద్రి; నృసింహా. 163

క॥ ముప్పదిబారలపగ్గం
బప్పులు చేఁదుకొన నూతి కఁట! యీముప్పుల్
దప్పంగఁ జేయునకు నీ
రప్పా! రప్పింపు మంగళాద్రి,నృసింహా. 164

క॥ రా, వేంకటగిరిపతి నీ
కోవెలకున్ మంగల ధనికులసాహాయ్యం
బావహిలుటఁ ద్రివ్వించిన
దావాపిం బ్రోవు మంగళాద్రినృసింహా. 165

క॥ సుదృఢరిపుహృదయగిరితట
భిదురభవన్నఖరరోచి, వివిధభయధ్వాం
తదివాకరకర, మెట నా
కది తోడగుఁ గాక; మంగళాద్రినృసింహా. 166

క॥ పెంపుడుఁజిలుకను దమప్పే
రింపుగఁ బలికించుకొందు; రిడుదురు ఫలు; మా
సొంపున నీ కందములఁ బ్రి
యంపడి నుడివింతొ? మంగళాద్రినృసింహా. 167

క॥ గుంటూర్మెచ్చిన నను నీ
గుంటికి రప్పించుకొంటి గురువత్సలతన్;
దంటయవతారమూర్తి వ
టంటకుఁ దగియుంటి; మంగళాద్రినృసింహా. 168

క॥ నుడిగించి పుత్రశోకము
నుడిగింపఁగ నిరుడె "యాపదుద్ధారక" యం,
చడిగింతు నేఁడు దయతో
నడఁగింపఁ గొఱంత; మంగళాద్రినృసింహా. 169

క॥ ఇచ్చి కయికొంటి ప్రియము
వచ్చినయేకాత్మజుని భవద్భక్తాఖ్యున్;
బిచ్చ మిడు కొడుకు నీవే
రచ్చిఋతకు నిడుదు మంగళాద్రినృసింహా. 170

దానము సద్వస్తువు నిడఁ
గా నగుఁ, గొనరాదు మగుడఁ, గటకట! యాయు
ర్హీనుని మును పొసఁగితి; మే
లౌనందను నీవె; మంగళాద్రినృసింహా. 771

కం॥ మఱఁ డెట్టు లైన, భాషా
వఱఁ డుండుట వెలితి లేదు ప్రభున; కయో! మ
ద్దురవస్థ యెఱుఁగవే? దయ
నరసి కొఱంత దీర్పు; మంగళాద్రినృసింహా. 172

కం॥ కీలాలము కీలము భూ
గోళఖగోళములఁ బఱపుగోరం గోఱన్,
బాలేందునిరుచిఁ జూపి మ
దాలోకమలర్తు; మంగళాద్రినృసింహా. 173

కం॥ అగ్రమున దివ్యమంగళ
విగ్రహు నినుఁ దొలుతఁ గనినవిఘటిక నెఱుఁగన్,
జాగ్రత్స్వప్నమొ, దే
వాగ్రణి! వివశతను; మంగళాద్రినృసింహా. 174

కం॥ వెలిపట్టుగొడుగు, లిరుఁగెలఁ
కుల వీచోపులుఁ, గిరీటకుండలముఖభూ
షలు, గరుడవాహ, మెన్నఁగ
నలవియె నీకివి? మంగళాద్రినృసింహా. 175

కం॥ చేతాళపుఁబతిమను గాఁ
జూతున్ నినుఁ గనుల; నైనఁ జోద్యము, హృదికిన్
జ్యోతిర్మయుఁడుగఁ దోఁచి, మ
హాతమ మడఁగింతు మంగళాద్రినృసింహా. 176

క॥ అంతరచిన్మూర్తి నిజ
స్వాంతములం గనుచు, విగ్రహార్చనమును ధీ
మంతులు గావింతురు స
ర్వాంతర్యామి వని మంగళాద్రినృసింహా. 177

క॥ ఈకుండలమకుటాదులు
నాకొలఁదిని బట్టి నీకు నగలందుదు; గా
కాకాశభూవిభున కవి
యాకల్పము లగునె? మంగళాద్రినృసింహా. 178

క॥ వెలుఁగుల నన్నిటి మ్రింగెడు
తలమానిక, మెల్లమేల్ రతనముల నెల వా
మొలనూలు, దివికి భువి కీడి;
తెలుపవె నీలచ్చి? మంగళాద్రినృసింహా. 179

క॥ హేమంతం బుపహారము
హేమపుదామములసామి కిచ్చెనొ యనఁగాఁ
జేమంతి బంతిసరు లిం
పౌ మెడ నీ పూనఁ; మంగళాద్రినృసింహా. 180

క॥ నీ మంజుళసుస్నిగ్ధ
శ్యామలతను వనునవీనజలదంబునకున్
జేమంతిసరము లోకరయొఱ
పౌ మెఱపులు గావె? మంగళాద్రినృసింహా. 181

క॥ చతురర్థంబులఁ బూరుష
తతికి నిరంతరత నిచ్చుదాతవు గానఁ
జతురాయతబాహువులు ద
యతో ధరించితివి; మంగళాద్రినృసింహా. 182

క॥ భవదభయవరదహస్తము
లవి యూర్ధ్వాధఃప్రసారులై; యనిశముఁ గ
న్నవఁ గట్టినయట్టులు నా
177 కవు, చూఱట నొసఁగు; మంగళాద్రినృసింహా. 183

క॥ నీరూపము ధ్యానించినఁ,
జేరెంచినఁ, జరితములను వినినఁ, జదివినన్,
నా ఔపులకములకు నీ
178 రార ముదశ్రువులు మంగళాద్రినృసింహా. 184

క॥ అవతారములం దుగ్రమె
యవుఁ గాకిది, భక్తశత్రుహరసద్యోభీ
ష్టవదాన్యము నాశ్రితపా
179 ణ్యావలంబము గాదె? మంగళాద్రినృసింహా. 185

క॥ భ్రమరములటు పదకోకన
దములం దులసీదళములు త్వన్నామసహ
స్రము చెలఁగ వ్రాలుశుభసమ
180 యము పుణ్యులు గందురు; మంగళాద్రినృసింహా. 186

క॥ ప్రాపంచికసుఖసమితిం
డీ పించుక లేదు; ననుఁ ద్వదీయమనోజ్ఞ
శ్రీపాదకమలమధులి
181 డ్వ్యాపారునిఁ జేయు మంగళాద్రినృసింహా. 187

క॥ మచ్ఛమవై కచ్ఛపమై
యచ్ఛపుఘోణివయి నిలిపి తదుగంటఁ గ నీ
కచ్ఛతురాగమధరధర
182 లచ్చెరుపడ బుధులు; మంగళాద్రినృసింహా. 188

॥ తిర్యగవతారముల కిది
పర్యవసానం బటన్న భావము నరసాం
కర్యంబునఁ బ్రకటించితి;
వర్యాంత్రిచ్ఛేది! మంగళాద్రినృసింహా. 189

క॥ కడపటిసంధ్యారక్తిమ
నుడుపతికళ చదలఁ బోలె, నురురక్తాక్త
ద్విడురఃఫలకంబున సొం
పడరదె నీనఖము? మంగళాద్రినృసింహా. 190

క॥ భూమి రజఃకణికాకృతి,
వ్యోమం బళిరీతిఁ, బత్పయోజములకుఁ గా,
వామనుఁడ వైతి, వదితి మ
హాముని యుష్పాంగ; మంగళాద్రినృసింహా. 191

క॥ నీ వద్రి సార్థకాఖ్యము
గావింపఁ దలంపు గొంటి కాఁబోలు; జనుల్
సేవింప వచ్చునంతనె
యావహిలుఁ శుభము; మంగళాద్రినృసింహా. 192

క॥ కొండంతయూస, దేవర
కొండను సకుటుంబ మెక్కఁ; గోరిక చక్కం
బండింపు; మనంతబ్ర
హ్మాండసృజనకర్త! మంగళాద్రినృసింహా. 193

క॥ పూపను దోఁపించితి; ఫల
రూపము సరి నేఱుపఱిచి ప్రోవఁగదె కృపా
కూపారా! నిరపాయత;
నాపన్నశరణ్య! మంగళాద్రినృసింహా. 194

స్వవిషయప్రకరణము

క॥ వినువక నాసంప్రార్థన
ససిగా విని నళను నీ వొసఁగినసుతునకున్
లసదీశ్వరప్రసాదా
ఖ్య సలిపి కృతి నైతి; మంగళాద్రినృసింహా. 195

క॥ భవదవ్యాజకృపాసం
భవవరపుత్రాన్వితముగఁ ద్వద్గిరికిన్ స
త్యవతీపూర్ణాసహితం
బవశ్య మరుదెంతు; మంగళాద్రినృసింహా. 196

క॥ వసురాయవిరచితం బీ
నృసింహపంచాశికాఖ్యకృతి రవిచంద్రుల్
వసుధ గలంతటికాలం
బన మెసఁగఁగ నిలుపు; మంగళాద్రి! నృసింహా. 197

తే॥ బ్రతికినన్నాళ్లుఁ దావకపాదసేవ,
పావనం బైననిర్దైన్యజీవనంబు
మమత యొసఁగుననాయాసమరణము తుది,
దేవ! కారుణ్యమునఁ బ్రసాదింపు వరము. 198

చ॥ పవ లెటు సంచరించినను, బంధుకొనం జనునట్లు మాపటన్,
భవహరు నీశు నిర్మలమనంబునఁ దల్చును భద్రనిద్రకై,
తవిలి ప్రపంచయాత్ర బహుధా జరిగించిన జీవితంబునన్,
భవదవసానవేళ భవబంధహరున్ మది నిల్పు మర్త్యుఁడా! 199

తే॥ వివిధవిషయప్రసక్తిని వేఱువేఱు
తఱుల రచితంబు లైనపద్యములు కూర్పఁ
బడినవసురాయచాటుప్రబంధమందుఁ
పంచమము తుది స్వవిషయప్రకరణ మిది. 2(

సరస్వతీ పవర్ ప్రెస్, రాజమహేంద్రవరము